www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 7-7-2024 | పేజీలు: 16 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 82 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, ఆషాఢమాసం, శుక్లపక్షం; తిథి: విదియ తె. 5.00 తదుపరి తదియ; నక్షత్రం: పుష్యమి పూర్తి; వర్జ్యం: మ. 1.13 -2.54; దుర్ముహూర్తం: సా. 5.05-5.57; అమృతఘడియలు: రా. 11.19-1.00; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 5.50; సూర్యాస్తమయం: 6.49 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఓటమి నేర్పని పాఠం!



ప్రజలు తనను ఎందుకు గెలిపించారో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచించుకోవాలని జగన్ సెలవిచ్చారు. ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని, మంచి చేసి కూడా ఓడిపోయానన్న వింత లాజిక్‌ను కూడా తెర మీదకు తెచ్చారు. ఎన్నికల్లో గెలిచిన వారు ఎందుకు గెలిచామని ఆలోచించడం ఎక్కడైనా చూశామా? ఓడిపోయిన వారు కదా ప్రజలు తమను ఎందుకు ఓడించారో సమీక్ష చేసుకుంటారు! ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని చెప్పుకోవడం ఆయన మానసిక స్థితికి అద్దంపడుతోంది.

వైసీపీలో రాజకీయ అవగాహన ఉన్నవారు ఎవరైనా మిగిలి ఉంటే జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించే ప్రయత్నాలు అర్జెంటుగా చేయాలి. తన పాలన ఎలా సాగిందో, 61 శాతం ప్రజలు తనను వద్దని ఎందుకు అనుకున్నారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయకపోతే వైసీపీకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందా?

గత ఐదేళ్లలో రూల్ ఆఫ్ లా లేకుండా పాలించిన జగన్మోహన్ రెడ్డి.. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలు అనడం వింతగా ఉంది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా పూర్తి కాలేదు. కానీ, జగన్ రోత పత్రికలో మాత్రం రోజూ ఏడుపులూ పెడబొబ్బలే కనిపిస్తున్నాయి.

ప్రజలు తనను ఎందుకు ఓడించారో గుర్తించడానికి నిరాకరించడం వల్ల జగన్‌కే నష్టం. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? కేవలం పది శాతం ఓట్లు అటు వెళ్లడం వల్ల ఓడిపోయామని చెప్పుకోవడం ఆత్మవంచన కాక మరేమిటి? 2019 ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లు రావడానికి కూడా ఆ పది శాతం ఓట్లు అధికంగా రావడమే కారణం కదా? ఈ ఎన్నికల్లో ఆ వ్యత్యాసం 16 శాతానికి పెరిగింది.

ఒకరోజు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారి ధనుంజయ రెడ్డి 'రేపు ఉన్నత విద్యపై సమీక్ష పెట్టుకుందామా?' అని కొంత మంది అధికారులు ఉన్నప్పుడు జగన్ రెడ్డిని ఉద్దేశించి అడిగారు. 'ఏమిటీ? ఉన్నత విద్యపై సమీక్షా? ఆ సమీక్ష చేస్తే ఓట్లు వస్తాయా?' అని జగన్ ప్రశ్నించగా... 'రావు' అని ధనుంజయ రెడ్డి నసిగారు. వెంటనే జగన్ 'పోనీ నోట్లు, అంటే డబ్బులు వస్తాయా?' అని ప్రశ్నించారు.

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తాను ఓడిపోవడం వల్ల దేశ రైతాంగానికి నష్టం వాటిల్లిందని, కేంద్రంలో తన నాయకత్వంలో 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' ఏర్పాటు చేద్దామనుకున్నానని కేసీఆర్ చెప్పుకొన్నారు. 'నా ఓటమి దేశానికే నష్టం' అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఈ మాటలు విన్నవారికి కేసీఆర్ మానసిక స్థితిపై సహజంగానే అనుమానం వస్తుంది.

కొత్త పలుకు -ఆర్కే విశ్లేషణ 4లో..





సీఎంల సమావేశంలో చంద్రబాబు, రేవంత్, టీ మంత్రులు పొన్నం, దుద్దిళ్ల, భట్టి, ఏపీ మంత్రులు అనగాని, జనార్దన్, దుర్గేశ్, ఏపీ సీఎస్ నీరబ్ కుమార్

విభజన సమస్యల పరిష్కారానికి రెండు కమిటీలు

సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి భేటీలో నిర్ణయం

ముందడుగు!

- తొలుత సీఎస్‌లతో అధికారుల కమిటీ
- 2 రాష్ట్రాల నుంచి ముగ్గురేసి అధికారులు
- రెండు వారాల్లో ఈ బృందం చర్చలు
- ఈ స్థాయిలో సమస్యలు తేలకపోతే ఇరు రాష్ట్రాల మంత్రులతో కమిటీ
- వారు పరిష్కరించిన సమస్యలకు ముఖ్యమంత్రుల ఆమోదం
- డ్రగ్స్ కట్టడికి అదనపు డీజీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు
- విలేకరులతో ఉమ్మడిగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అనగాని

విభజన సమస్యలపై సానుకూలంగా సీఎంల భేటీ

హైదరాబాద్‌లో గంటా 45 నిమిషాలు చర్చలు

హైదరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి రెండు తెలుగు రాష్ట్రాలూ ముందడుగు వేశాయి. ఇందు కోసం రెండు కమిటీలు వేయాలని సీఎంల సమావేశం నిర్ణయించింది. ఇరు రాష్ట్రాల మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ నియమిస్తారు. ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కమిటీ వేస్తారు. ఇందులో ఒక్కో రాష్ట్రం నుంచి సీఎస్‌తో కలిపి ముగ్గురేసి అధికారులుంటారు. తమ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలపై ఈ కమిటీ దృష్టి సారిస్తుంది. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే.. మంత్రులతో మరో కమిటీ వేయాలని సీఎంలు నిర్ణయించారు. ఈ మంత్రుల కమిటీ పరిష్కరించిన సమస్యలకు ముఖ్యమంత్రుల స్థాయిలో ఆమోదించాలన్న నిర్ణయానికి వచ్చారు. రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సాయంత్రం 6 గంటలకు

మిగతా 14వ పేజీలో...

చిన్న చిన్న సమస్యలపై పేచీలు వద్దు!

- ఎవరి మనోభావాలూ దెబ్బతినకూడదు
- ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకూడదు
- పూర్తి సమ్మతితో పరిష్కరించుకుందాం: బాబు
- ఆ ఐదు 'విలీన' గ్రామాలు తెలంగాణకు!
- ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తమపట్నం ఇవ్వాలన్న రేవంత్
- కేంద్రానికి లేఖ రాసేందుకు సీఎంల అంగీకారం

14

చేతికి ఇసుకంటకుండా!



వెంకటరెడ్డి స్కెచ్చే స్కెచ్చు!

వనరులను కాపాడి.. ఖజానాను పెంచాల్సిన అధికారి.. సర్కారు పెద్దలతో కుమ్మక్కయి.. ఇసుక అక్రమాలను పెంచి పోషించిన తీరు విస్మయానికి గురిచేస్తోంది. ఈ అక్రమాలు చేసిన వారిని అడుగడుగునా కాపాడుతూ.. చిన్నస్థాయి అధికారులను బాధ్యులను చేసేలా వ్యవహరించిన తీరు మరింత విస్తుగొలుపుతోంది. ఆయనే వెంకటరెడ్డి. రక్షణ రంగంలో పనిచేసిన ఆయనను తీసుకొచ్చి గనుల శాఖలో డైరెక్టర్‌గా గత సీఎం జగన్ నియమించారు. దీనికి కృతజ్ఞతగా ఆయన అదే జగన్ అస్మదీయ కంపెనీలకు ఇసుకను దోచిపెట్టేలా అద్భుతమైన స్కెచ్ వేశారు. రేపు ఎవరైనా ఈ అక్రమాలను తవ్వితీసినా.. సదరు కంపెనీలు చిక్కుకోకుండా.. కిందిస్థాయి అధికారులు బుక్కయ్యేలా అదిరిపోయే స్కెచ్‌తో అక్రమాలకు ఊతమిచ్చారు. చేతికి ఇసుకంటకుండా గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి సాగించిన 'ఇసుక అక్రమాల స్కెచ్' ఇదీ!!

- జగన్ అస్మదీయ కంపెనీలకు ఇసుక తవ్వకాల కాంట్రాక్టులు
- అనుమతులు, ఈసీలు మాత్రం జిల్లా గనుల అధికారుల పేరిట
- ఫీజుల చెల్లింపూ వారితోనే
- ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ నుంచి కూడా భారీగా నిధుల మళ్లింపు
- అక్రమాలు తవ్వితే.. చిన్నోళ్లే బలి
- ఇసుకను తవ్వి.. కోట్లు గడించిన జేపీ, ప్రతిమ, జీసీకేసీలు సేఫ్
- వెంకటరెడ్డి స్కెచ్‌పై సర్వత్రా విస్మయం
- సుప్రీంకోర్టుకు చేరిన నివేదికలు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

అయిన వారికి వనరులను దోచిపెట్టడంలో గత జగన్ సర్కారు తీరే వేరు. పైకి అంతా బాగున్నట్టుగా.. అత్యంత పారదర్శకంగా చేస్తున్నట్టే ఉంటుంది. కానీ.. కొంత లోతుల్లోకి వెళ్తే దోపిడీలు, అక్రమాలు.. ఎవరూ ఊహించని విధంగా బయటపడుతుంటాయి. ఇలాంటిదే ఇసుక వ్యవహారం కూడా. ఇసుక తవ్వకాలను అప్పటి సీఎం జగన్ అక్రమ పద్ధతుల్లో అస్మదీయ కంపెనీలకు కట్టబెట్టారు. అయితే.. ఇవేవీ పైకి కనిపించవు. ఎందుకంటే.. ఈ అక్రమాలను పరాక్రమంగా తీర్చిదిద్దిన ఘనత గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డిదే. ఇసుక తవ్వకునే కాంట్రాక్ట్ దక్కించుకున్న

మిగతా 13వ పేజీలో...

రేపటి నుంచి ఉచిత ఇసుక

- సీఎం ఆమోదానికి ఉత్తర్వుల ఫైలు.. ఒకరికి రోజుకు 20 టన్నులే
- లేబర్, రవాణా చార్జీలు భరిస్తే చాలు
- గనులశాఖకు చెల్లించాల్సిన ఫీజులు మాఫీ
- బుకింగ్, చెల్లింపులు అంతా ఆన్‌లైన్‌లోనే..

ప్రైవేటుగా ఇసుక **అమ్మకాలపై నిషేధం**

13



కడప రిమ్స్ ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్

చంద్రబాబూ.. హెచ్చరిస్తున్నా!

మా పార్టీ వారిపై దాడులు ఆపండి

- పులివెందులలో ఇలాంటి సంప్రదాయం లేదు: జగన్
- ఈ బీజం తిరిగి టీడీపీకే చుట్టుకుంటుందని వ్యాఖ్య
- అధికారంలో ఎల్లకాలం ఉండరని హితవు
- కడప రిమ్స్‌లో వైసీపీ కార్యకర్తకు పరామర్శ
- పోలీసు ఆంక్షలు.. గంటపాటు రోగులకు నరకం
- ఆస్పత్రి ఆవరణలో సీఎం సీఎం అంటూ శ్రేణుల నినాదాలు

13

అయోధ్యలో బీజేపీతో పాటు రామాలయ ఉద్యమాన్నీ ఓడించాం

- గుజరాత్‌లోనూ ఆ పార్టీకి అయోధ్య గతే
- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ఓడిపోతుంది
- ఇది తథ్యం.. రాసిపెట్టుకోండి: రాహుల్

12

షెడ్యూలే ప్రకటించలేదు, వాయిదా ఎక్కడిది?

నీట్ యూజీ నిరవధిక వాయిదా వార్తల్ని ఖండించిన కేంద్రం

12

నెలాఖరులో నీట్ యూజీ కౌన్సెలింగ్!



13

గుంతకల్లు రైల్వే డీఆర్ఎం వినీత్ సింగ్

రైల్వే ప్రాజెక్టులకు అవినీతి చెదలు!

- వంతెన నిర్మాణ పనులకు లంచం డిమాండ్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సీబీఐ అధికారులు
- డీఆర్ఎం సహా ఐదుగురు రైల్వే అధికారులు అరెస్టు
- లంచం ఇచ్చిన ఇద్దరు కాంట్రాక్టర్లు కూడా..
- డీఆర్ఎం, సీనియర్ డీఎఫ్ఎం ఇళ్లల్లో సోదాలు
- పెద్దమొత్తంలో నగదు, నగలు స్వాధీనం
- నిందితులకు 14 రోజుల రిమాండ్



ఏపీకి ఐఏఎస్ రాజమౌళి

- మూడేళ్ల డిప్యుటేషన్‌కు కేంద్రం సమ్మతి
- రేపు రిపోర్టు చేయనున్న రాజమౌళి
- సీఎంవోలో ఆయనకు కీలక బాధ్యతలు
- కేరళ కేడర్ అధికారి కృష్ణతేజకీ లైన్ క్లియర్
- డిప్యుటేషన్‌ను రేపు ఆమోదించే అవకాశం

12

23న కేంద్ర బడ్జెట్

జూలై 22 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ సమావేశాలు

12

మళ్లీ మంచిరోజులు!

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం!

అమరావతి, పోలవరానికి నిధుల పెంపు?

- బాబు చొరవతో కేంద్ర వైఖరిలో మార్పు!
- ఐదేళ్లూ ప్రాజెక్టులపై శ్రద్ధచూపని జగన్
- ఢిల్లీకి వచ్చినా స్వప్రయోజనాలపైనే దృష్టి
- కేవలం అప్పుల కోసమే బుగ్గన వినతులు
- అంటీముట్టనట్టుగా వైసీపీ ఎంపీల వైఖరి
- చంద్రబాబు సీఎం కావడంతో కదలిక


వరద జలాలతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే





జగన్ అలా..

గత ప్రభుత్వంలో జగన్ పలుసార్లు ఢిల్లీ రాక. మోదీ, అమిత్ షాలతో ఒంటరిగా, రహస్యంగా భేటీ. వ్యక్తిగత కేసులు, సొంత సమస్యల గురించే ప్రస్తావన. మీడియాతోనూ మాట్లాడని వైనం.



చంద్రబాబు ఇలా..

ఎంపీలను వెంటబెట్టుకుని మోదీ, షా, కేంద్రమంత్రులతో భేటీ. రాష్ట్ర కేడర్ ఐఏఎస్‌లతో సమావేశం. వాణిజ్య, పారిశ్రామిక వర్గాలతో భేటీ. రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని పిలుపు.

న్యూఢిల్లీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచిరోజులు రానున్నాయి. జగన్ పాలనలో అటకెక్కిన కీలక ప్రాజెక్టులు తిరిగి పట్టాలెక్కనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి నిధుల మంజూరులో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులు పెంచే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని

మిగతా 13వ పేజీలో...

శరవేగంగా దిగువ కాఫర్ డ్యాం స్లూయిజ్ పనులు

రెండ్రోజుల్లో గేట్ల అమరిక పూర్తి!

13

వైసీపీ కారుచౌకగా ఆగ్రోస్ స్థలాన్ని కొట్టేసింది

దాన్ని తిరిగి సంస్థకు ఇప్పించండి.. ఉద్యోగుల లేఖ

13

CREATING WORLD CLASS PROFESSIONALS



26 Years Excellence

EAPCET & ECET CODE: **NSPE**

1297+ PLACEMENTS FROM 87+ COMPANIES (AY 2023, 24)

Highest Package **14.5 LPA**

Average Package **4.5 LPA**

TOP RECRUITERS

COMPANY NAMES	OFFERS	SALARY (LPA)
accenture	108	4.6/6.5
SAVANTIS	141	3.5
HCL	61	4.25
tcs TATA CONSULTANCY SERVICES	52	3.35/7
amdocs	33	5.3
vodafone	23	4.5
coapps	57	4.0

COMPANY NAMES	OFFERS	SALARY (LPA)
Tech Mahindra	25	3.25
L&T Infotech	18	4.0
HEXAWARE	16	4/6
ITC Limited	10	4.2
ICICI Bank	26	3.83
UST	18	4.25
Prolifics	9	4.0

COMPANY NAMES	OFFERS	SALARY (LPA)
Neebal Technologies	9	4.5
Deloitte.	11	4.5/5.0
Clarivate™	3	8.10
IBM	2	7.25
PEPSICO	2	5.6
SYNOPSYS®	1	8.0
<epam>	1	12.0

nirf 251-300 RANK BAND 2022

NBA NATIONAL BOARD OF ACCREDITATION Tier - I

ACCREDITED WITH GRADE A+ NAAC CYCLE-2

AAA+ CAREERS360

THE WEEK ALL INDIA RANK 2024 138

INDIA TODAY ALL INDIA RANK 2024 190

TOP 3rd Private Engineering College in AP - as per TOI Education Survey -2024

COURSES OFFERED

B.Tech: CSE, CSE(AI), CSE (AI&ML), CSE (Cyber Security) CSE (Data Science), CSE (Working Professonals), ECE, IT, EEE, ME, CIVIL

M.Tech: CSE, DSCE, DECS, PID, TE, MD, SE, VLSI&ES

MCA (2 Years Programme)

MBA (Dual Specialization)



NEC NARASARAOPETA ENGINEERING COLLEGE (AUTONOMOUS)

Kotappakonda Road, NARASARAOPETA - 522601, Guntur Dt., Andhra Pradesh.

Ph: 9154686203, 9154686204

e-mail: info@nrtec.in | www.nrtec.in | /nrtenggcollege

GROUP OF INSTITUTIONS

SRI MITTAPALLI COLLEGE OF ENGINEERING (AUTONOMOUS)
NH-16, GUNTUR. Ph. 90004 47117, 92477 45046
www.smce.ac.in
EAPCET & ECET CODE: **MPLG**

NARASARAOPETA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES (AUTONOMOUS)
NARASARAOPET, Ph: +91 98481 51522, +91 98490 34838 | www.nips.edu.in
EAPCET & ECET CODE: **NSPP**

SRI MITTAPALLI PHARMACY COLLEGE
NH-16, TUMMALAPALEM, GUNTUR.
Ph. 90004 47117, 92477 45046
EAPCET & ECET CODE: (Proposed)

WE DO THE BEST

TURN YOUR DREAM INTO REAL @ CHALAPATHI

- Industry-Collaborative Curriculum for career readiness
- Partnerships with over 75 organizations, including University of Maryland, Eastern Shore, USA
- Chalapathi Drug Testing Laboratory and Pradhan Mantri Aushadhi Kendra, Approved by the Government of Andhra Pradesh, for Student Skill Development.
- International, National, State, University Level Awards and societal recognitions for faculty and students
- 80% Job placements (12.4 LPA highest package) and 20% pursuing higher education.
- Consistently ranked in the Top 100 by NIRF nationally.
- WiFi enabled lush green campus.
- University-Approved Research and MSME Incubation Centers, with over 1300 research papers, 150 Books/Book chapters and 100 patents published, including 15 patents granted.
- Internships provided by Industry leaders and training on recognized Global Certifications.
- Smart classrooms for effective learning.
- Centre of Excellence: Virtusa; Industry labs: Altium, Cadence.
- Consistently in top 10 performing Institutions in AP & TS in internships (AICTE - Eduskills).
- Convenient bus service from Guntur and nearby areas.
- Dedicated on-campus hostels for boys and girls.

nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK 89th RANK 2023

ISPOR

DSIR RECOGNIZED

Recognised under 2(f)&12(B) of UGC ct 1956

Skill

NBA NATIONAL BOARD OF ACCREDITATION Accredited by NBA

ACCREDITED WITH A++ GRADE NAAC NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL

AICTE EduSkills TOP 10 PERFORMING IN INTERNSHIP

TIMES Engineering Institutes Ranking Survey 2024 7th RANK 2024 in Andhra Pradesh

COLLABORATIONS

INDUSTRY

- Member of SAP University Alliances
- CodeChef platform for Programming Skills
- Databricks University Alliance
- Altium Academia Partner
- Cadence University Program
- Autodesk Education

ACADEMIA

- EC-Council (Cyber Security) Academia Partner
- University of Maryland Eastern Shore, USA
- Greyhound Chromatography, United Kingdom (UK)
- Quest International University, Malaysia.

SKILL ORIENTED TRAINING

STEP 01 — **Core Skills:** MERN Stack, Python, Java & .NET full stack. Altium PCB Design, CADENCE - VLSI, Infosys Springboard

STEP 02 — **Global Certification Training:** Salesforce Developer, Microsoft Azure, Amazon AWS, Certified Ethical Hacker, Service Now Developer, SAP S/4 HANA, CISCO CCNA.

STEP 03 — **29 Practical Skill-Oriented Courses** for Manufacturing/ Analytical/Preclinical and Clinical activities.

LAM CAMPUS

CLPT — Chalapathi Institute of Pharmaceutical Sciences
Estd. 2004
AUTONOMOUS
Ph: 0863 2524124, 94401 01685
www.chalapathipharmacy.in
COUNSELING CODE CLPT

CIET — Chalapathi Institute of Engineering & Technology
Estd. 2007
AUTONOMOUS
Ph: 83338 00596, 83338 00597
www.chalapathiengg.ac.in
COUNSELING CODE CIET

MOTHADAKA CAMPUS

CITY — Chalapathi Institute of Technology
Estd. 2008
AUTONOMOUS
Ph: 95055 05566, 88866 30355
www.city.ac.in
COUNSELING CODE CITY

Chalapathi College of Pharmacy
Estd. 2024
Ph: 94 924 78 685
principalccp@gmail.com

VISION - 9966 547 998

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

■ ఆర్కే RK



కొత్తపలుకు

ఓటమి నేర్పని పాఠం!

"వాడిని అలా వదిలేయకండిరా! ఎవరికైనా చూపించండిరా!' అని 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే చిత్రంలో రావు రమేశ్ కేరెక్టర్‌కు ఒక డైలాగ్ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు రోజుల క్రితం చేసిన ప్రకటనలు విన్న వారికీ, చదివిన వారికీ ఈ డైలాగ్ గుర్తుకు వస్తే తప్పు పట్టాల్సిందేమీ లేదు. ఎన్నికల ఫలితాలు చూసి హిమాలయాలకు వెళ్లిపోదామనుకున్నానని వైరాగ్యం ప్రదర్శించిన జగన్‌రెడ్డి ఈ మధ్య కొంత తేరుకొని ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు అడుగు బయట పెట్టారు. 2004కు ముందు వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న గౌరు వెంకటరెడ్డిని పరామర్శించేందుకు కర్నూలు జైలుకు వెళ్లారు. ఇప్పుడు తండ్రి బాటలో జగన్మోహన్‌రెడ్డి పిన్నెల్లిని జైల్లో పరామర్శించారు. పరామర్శల తర్వాత జైలు బయట ఆయన విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రావు రమేశ్ డైలాగ్‌ను గుర్తుకు తెస్తున్నాయి. ప్రజలు తనను ఎందుకు గెలిపించారో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచించుకోవాలని జగన్‌రెడ్డి సెలవిచ్చారు. ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని, మంచి చేసి కూడా ఓడిపోయానన్న వింత లాజిక్‌ను కూడా తెర మీదకు తెచ్చారు. ఎన్నికల్లో గెలిచినవారు ఎందుకు గెలిచామని ఆలోచించడం ఎక్కడైనా చూశామా? ఓడిపోయినవారు కదా ప్రజలు తమను ఎందుకు ఓడించారో సమీక్ష చేసుకుంటారు! ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని చెప్పుకోవడం ఆయన మానసిక స్థితికి అద్దంపడుతోంది. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? కాకి పిల్ల కాకికి ముద్దు అంటారు. అలాగే అధికారంలో ఉన్నప్పుడు బటన్లు నొక్కడమే ప్రజలకు చేసిన, చేయాల్సిన మంచి అని జగన్ నమ్మినట్టున్నారు. అందుకే మంచి చేసి మరీ ఓడిపోయామని ఆయన చెప్పుకొంటున్నారు. వైసీపీలో రాజకీయ అవగాహన ఉన్నవారు ఎవరైనా మిగిలి ఉంటే జగన్మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కలిగించే ప్రయత్నాలు అర్జంటుగా చేయాలి. తన పాలన ఎలా సాగిందో, 61 శాతం ప్రజలు తనను వద్దని ఎందుకు అనుకున్నారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయకపోతే వైసీపీకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందా? జగన్‌రెడ్డి ఈ అసంబద్ధ వాదన చేస్తున్నప్పుడు ఆయన పక్కన అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ మాత్రమే ఉన్నారు. వారి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంచివాడు కనుకే నాలుగు పర్యాయాలు ఎన్నికల్లో గెలిచారని కూడా జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ఆయనకు అనుకూలంగా ఓట్లు పడనివ్వడంలేదనే కోపంతో ఈవీఎం పగలగొట్టారని జగన్ చెప్పేయడంతో ఈ కేసులో పిన్నెల్లి మరింతగా ఇరుక్కుపోయారు. ఓట్లు పడకపోతే ఈవీఎంలను పగలగొట్టేయవచ్చునన్న ధోరణిలో జగన్ మాటలు ఉన్నాయి. రాష్ట్రంలో తమ పార్టీ కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని, వాటిని ఆపాల్సిందిగా తాను కోరడం లేదని, తనకూ టైం వస్తుందని హెచ్చరిస్తున్నానని జగన్ ప్రకటించారు. గత ఐదేళ్లలో రూల్ ఆఫ్ లా లేకుండా పాలించిన జగన్మోహన్‌రెడ్డి దాడులు, దౌర్జన్యాలు అనడం వింతగా ఉంది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా పూర్తి కాలేదు. కానీ, జగన్ రోత పత్రికలో మాత్రం రోజూ ఏడుపులూ పెడబొబ్బలే కనిపిస్తున్నాయి. తల్లికి వందనం, ఆడపడుచులకు ఆర్థిక చేయూత వంటి పథకాల జాడ ఏదని ఆక్రోశిస్తున్నారు. మరో అడుగు ముందుకెళ్లి 'మీ రాష్ట్రానికి రాలేం బాబోయ్' అని సాఫ్ట్‌వేర్ కంపెనీలు అప్పుడే ప్రకటించాయంటూ మరో దిక్కుమాలిన వార్త వండి వార్చారు. ఇలాంటి వార్తే జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పత్రికలలో వచ్చి ఉంటే నీలి మీడియా, కూలి మీడియాతో పాటు పేటీఎం బ్యాచ్ రెచ్చిపోయి ఉండేది.

> ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని చెప్పుకోవడం జగన్ మానసిక స్థితికి అద్దంపడుతోంది. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? కాకి పిల్ల కాకికి ముద్దు అంటారు. అలాగే అధికారంలో ఉన్నప్పుడు బటన్లు నొక్కడమే ప్రజలకు చేసిన, చేయాల్సిన మంచి అని జగన్ నమ్మినట్టున్నారు. అందుకే మంచి చేసి మరీ ఓడిపోయామని ఆయన చెప్పుకొంటున్నారు. వైసీపీలో రాజకీయ అవగాహన ఉన్నవారు ఎవరైనా మిగిలి ఉంటే జగన్మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కలిగించే ప్రయత్నాలు అర్జంటుగా చేయాలి. తన పాలన ఎలా సాగిందో, 61 శాతం ప్రజలు తనను వద్దని ఎందుకు అనుకున్నారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయకపోతే వైసీపీకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందా?

మంచీ... చెడూ..

ఎన్నికల ప్రచారం సందర్భంగా మంచివాళ్లు అని జగన్ పరిచయం చేసిన అభ్యర్థులందరూ ఓడిపోయారు. పిన్నెల్లి కూడా మంచివాడైతే ఐదో పర్యాయం కూడా గెలిచి ఉండాలి కదా? ఇంతకూ జగన్ డిక్షనరీలో మంచివాడు అన్న మాటకు నిర్వచనం ఏమిటి? ఆయన నిర్వచనాన్ని ప్రజలు అర్థం చేసుకున్నట్టు లేరు. అందుకే ఆ 'మంచి' వాళ్లను తుక్కు తుక్కుగా ఓడించారు. ప్రజలకు మంచి చేశానని జగన్ చెబుతున్న మాటలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ప్రజల దృష్టిలో మంచి వేరు — జగన్ దృష్టిలో మంచి వేరు. అందుకే ఆయన చెప్పుకొనే మంచి ప్రజలకు రుచించలేదు. ప్రజలు తనను ఎందుకు ఓడించారో గుర్తించడానికి నిరాకరించడం వల్ల జగన్‌కే నష్టం. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? కేవలం పది శాతం ఓట్లు అటు వెళ్లడం వల్ల ఓడిపోయామని చెప్పుకోవడం ఆత్మవంచన కాక మరేమిటి? 2019 ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లు రావడానికి కూడా ఆ పది శాతం ఓట్లు అధికంగా రావడమే కారణం కదా? ఈ ఎన్నికల్లో ఆ వ్యత్యాసం 16 శాతానికి పెరిగింది. అందుకే ఆయనకు 11 సీట్లు మాత్రమే వచ్చాయి. నిజమైన మంచి అంటే ఏమిటో గుర్తించడానికి అంగీకరించనంత కాలం వైసీపీకి భవిష్యత్తు ఉండదు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారుల వద్ద జగన్మోహన్‌రెడ్డి చేసిన ఒక వ్యాఖ్య ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఒకరోజు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారి ధనుంజయరెడ్డి 'రేపు ఉన్నత విద్యపై సమీక్ష పెట్టుకుందామా?' అని కొంత మంది అధికారులు ఉన్నప్పుడు జగన్‌రెడ్డిని ఉద్దేశించి అడిగారు. 'ఏమిటీ? ఉన్నత విద్యపై సమీక్షా? ఆ సమీక్ష చేస్తే ఓట్లు వస్తాయా?' అని జగన్ ప్రశ్నించగా... 'రావు' అని ధనుంజయ రెడ్డి నసిగారు. వెంటనే జగన్ 'పోనీ నోట్లు (అంటే డబ్బులు) వస్తాయా?' అని ప్రశ్నించారు. దీంతో అవాక్కవడం అధికారుల వంతయింది. ఇలాంటి దిక్కుమాలిన ఆలోచనలు చేయడం వల్లనే ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డి చిత్తు చిత్తుగా ఓడిపోయారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదనుకుంటా!

కూటమిపై అందరి కళ్లు...

ఈ విషయం అలా ఉంచితే, చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కావస్తోంది. అత్యంత భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయి. అదే సమయంలో అధికార పక్షం పోకడలపై కూడా ప్రజలు కన్నేసి ఉంచారు. కొద్ది రోజుల క్రితం జరిగిన రెండు సంఘటనలు కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేవిగా ఉన్నాయి. రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భార్య ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం మొదటిది కాగా, తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దగ్గరుండి మరీ ఒక భవనాన్ని కూల్చివేయించడం రెండవది. ఈ రెండు సంఘటనలు అధికార దుర్వినియోగానికి సంబంధించినవే. మంత్రి భార్య అయినంత మాత్రాన వారికి ప్రత్యేక సౌకర్యాలు, ప్రొటోకాల్ ఉండవు. అయినా మంత్రి రాంప్రసాద్ రెడ్డి భార్య అధికార దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేసి విమర్శలపాలయ్యారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మంత్రిని మందలించారు. ఇక కొలికపూడి శ్రీనివాసరావు విషయానికి వస్తే, నిబంధనలకు విరుద్ధంగా ఎవరో భవనాన్ని నిర్మించారని చెప్పి ఆయన స్వయంగా దగ్గరుండి, అధికారులు వారించినా వినకుండా సదరు భవనాన్ని పడగొట్టించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమయ్యే భవనాలపై చర్యలు తీసుకోవాల్సింది అధికారులు మాత్రమే. మహా అయితే ఎమ్మెల్యే ఫిర్యాదు చేయవచ్చు. అంతేగానీ దగ్గరుండి మరీ కూలగొట్టించే అధికారం ఎమ్మెల్యేలకు ఉండదు. ఈ సంఘటనపై కూడా ముఖ్యంత్రి చంద్రబాబు స్పందించి శ్రీనివాసరావును పిలిపించుకొని మందలించారు. అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు జాగ్రత్తగా మసలుకోవాలి. లేని పక్షంలో అట్టు తిరగేయడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో రూల్ ఆఫ్ లా అమల్లో లేకుండా పోయిందని, అరాచకం ప్రబలిందని, నాయకులు అహంకారపూరితంగా వ్యవహరించారని నమ్మడం వల్లనే ప్రజలు ఎన్నికల్లో కూటమికి బ్రహ్మరథం పట్టారు. ఈ కారణంగా నాటి దుశ్చర్యలను ప్రజలు గుర్తుకు తెచ్చుకొనే పనులేవీ కూటమి నేతలు చేయకూడదు. అలా చేయడం వల్ల జగన్మోహన్‌రెడ్డికి రాజకీయంగా జీవం పోసినవారు అవుతారు. పిన్నెల్లి వంటి వారిని జైలులో పరామర్శించడం వల్ల జగన్‌కు రాజకీయంగా మైలేజీ రాదుగానీ, వైసీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు, దౌర్జన్యాలు జరిపితే మాత్రం ఆయనకు అవకాశం ఇచ్చినట్టే అవుతుంది. పాలన ఎలా ఉండకూడదో జగన్‌రెడ్డి అందరికీ తెలియజేశారు కనుక కూటమి నేతలు అధికార దర్పానికి, అధికార దుర్వినియోగానికి దూరంగా ఉండాలి. లేని పక్షంలో వారికే నష్టం!



> ఎన్నికల ప్రచారం సందర్భంగా మంచివాళ్లు అని జగన్ పరిచయం చేసిన అభ్యర్థులందరూ ఓడిపోయారు. పిన్నెల్లి కూడా మంచివాడైతే ఐదో పర్యాయం కూడా గెలిచి ఉండాలి కదా? ఇంతకూ జగన్ డిక్షనరీలో మంచివాడు అన్న మాటకు నిర్వచనం ఏమిటి? ఆయన నిర్వచనాన్ని ప్రజలు అర్థం చేసుకున్నట్టు లేరు. అందుకే ఆ 'మంచి' వాళ్లను తుక్కు తుక్కుగా ఓడించారు. ప్రజలకు మంచి చేశానని జగన్ చెబుతున్న మాటలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ప్రజల దృష్టిలో మంచి వేరు – జగన్ దృష్టిలో మంచి వేరు. అందుకే ఆయన చెప్పుకొనే మంచి ప్రజలకు రుచించలేదు. ప్రజలు తనను ఎందుకు ఓడించారో గుర్తించడానికి నిరాకరించడం వల్ల జగన్‌కే నష్టం. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? కేవలం పది శాతం ఓట్లు అటు వెళ్లడం వల్ల ఓడిపోయామని చెప్పుకోవడం ఆత్మవంచన కాక మరేమిటి? 2019 ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లు రావడానికి కూడా ఆ పది శాతం ఓట్లు అధికంగా రావడమే కారణం కదా? ఈ ఎన్నికల్లో ఆ వ్యత్యాసం 16 శాతానికి పెరిగింది. అందుకే ఆయనకు 11 సీట్లు మాత్రమే వచ్చాయి.

నవ్విపోదురుగాక...

ఇప్పుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విషయానికి వద్దాం! తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తాను ఓడిపోవడం వల్ల దేశ రైతాంగానికి నష్టం వాటిల్లిందని, కేంద్రంలో తన నాయకత్వంలో 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' ఏర్పాటు చేద్దామనుకున్నానని కేసీఆర్ చెప్పుకొన్నారు. 'నా ఓటమి దేశానికే నష్టం' అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను ఓడిపోయినందుకు మహారాష్ట్రలో రైతులు బాధపడ్డారని అక్కడి నాయకులు తనతో అన్నారని కూడా ఆయన సెలవిచ్చారు. ఈ మాటలు విన్నవారికి కేసీఆర్ మానసిక స్థితిపై సహజంగానే అనుమానం వస్తుంది. ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. కేసీఆర్ ఈ మౌలిక సూత్రాన్ని విస్మరించి ఏకంగా భారత ప్రధాని అయిపోదామని ఆకాశానికి నిచ్చెనలు వేశారు. ఉట్టి కొట్టడానికి ఎగరలేనివాడు స్వర్గానికి ఎగురుతానని అన్నట్టుగా ఆయన మాటల ధోరణి ఉంది. తెలంగాణలో తనను తిరస్కరించబోతున్నారన్న వాస్తవాన్ని గుర్తించకుండా జాతీయ పార్టీ అంటూ హడావిడి చేసి తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకున్న కేసీఆర్ ఆ దిశగా గట్టి ప్రయత్నం కూడా చేయలేదు. శాసనసభ ఎన్నికలకు ముందు మహారాష్ట్రతోపాటు ఒకటి రెండు పొరుగు రాష్ట్రాలకు చెందిన క్షేత్రస్థాయిలో బలం లేని నేతలు కొందర్ని పిలిపించుకొని హడావిడి చేశారు. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అన్న నినాదాన్ని అందుకున్న కేసీఆర్, మహారాష్ట్ర తప్ప మరే రాష్ట్రంలోనూ పర్యటించలేదు. ఢిల్లీలో జాతీయ పార్టీ కార్యాలయ భవన్ నిర్మిస్తున్నట్టుగా మందీమార్బలంతో వెళ్లి హడావిడి చేశారు. ఇప్పుడు లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం కూడా లేకుండా పోయింది. స్వయం ప్రకటిత జాతీయ నాయకులకు ఉత్తరాది రాజకీయాలలో చోటు ఉండదు. ఈ విషయాన్ని తెలుసుకోకుండా తనకు తాను జాతీయ నాయకుడినని ఆయన ప్రచారం చేసుకున్నారు.

> నాటి దుశ్చర్యలను ప్రజలు గుర్తుకు తెచ్చుకొనే పనులేవీ కూటమి నేతలు చేయకూడదు. పాలన ఎలా ఉండకూడదో జగన్‌రెడ్డి అందరికీ తెలియజేశారు కనుక కూటమి నేతలు అధికార దర్పానికి, అధికార దుర్వినియోగానికి దూరంగా ఉండాలి. లేని పక్షంలో వారికే నష్టం!

నాడు ఎన్టీఆర్ అలా...

1989కి ముందు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్‌కు చైర్మన్‌గా వ్యవహరించారు. అప్పట్లో ప్రతిపక్షాలకు చెందిన హేమాహేమీ నాయకులైన దేవీలాల్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్‌వంటి వారు కూడా ఎన్టీఆర్‌తో కలసి నడిచారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వంతో విభేదించి బయటకు వచ్చిన విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నేషనల్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. 1989 ఎన్నికల్లో కేంద్రంలో వీపీ సింగ్ ప్రధానమంత్రిగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. అనూహ్యంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ అధికారం కోల్పోయారు. దీంతో జాతీయ స్థాయిలో ఎన్టీఆర్‌ను పట్టించుకున్నవారే లేకపోయారు. ఎన్టీఆర్ చేతుల మీదుగా ఎదిగిన నేషనల్ ఫ్రంట్ ఏర్పరచిన ప్రభుత్వంలో ఆయనకు చోటు లభించలేదు. ఎన్టీఆర్‌ను ఉప ప్రధానిగా నియమించాలని తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించగా నాటి ప్రధాని వీపీ సింగ్ ఖాతరు చేయలేదు. ఎన్నికల్లో ఓడిపోయిన వారిని ఉప ప్రధానిని చేయడం కుదరదని తేల్చి చెప్పారు. రాజకీయాలు అంటేనే నంబర్ గేమ్. సంఖ్యా బలం ఆధారంగానే కేంద్రంలో అధికారంలో వాటా లభిస్తుంది. ప్రతిపక్షంలో కూర్చున్నా సంఖ్యా బలం లేకపోతే గౌరవం లభించదు. ఎన్టీఆర్‌కు ఎదురైన ఈ చేదు అనుభవం కేసీఆర్‌కు తెలియంది కాదు. అప్పుడు కేసీఆర్ తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. జాతీయ రాజకీయాలలో దక్షిణాది వారి ఆధిపత్యాన్ని ఉత్తరాది వారు అంగీకరించరు. కారణం... ఉత్తర భారతానికి అధిక సీట్లు ఉంటాయి. తెలుగు వాడైన పీవీ నరసింహారావు ఐదేళ్లపాటు ప్రధానిగా కొనసాగగలిగారంటే, అందుకు కారణం ఆయన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు కావడమే అన్న అభిప్రాయం కూడా ఉంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ నేల విడిచి సాము చేస్తున్నారని అప్పట్లోనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల్లో ఓడిపోయి ఏడు మాసాలు దాటుతున్నా తన ఓటమికి కారణాలేమిటో గుర్తించడానికి కేసీఆర్ ఇష్టపడకపోవడం ఆశ్చర్యంగా ఉంది. పైగా ఈ దేశ రైతాంగమంతా తన నాయకత్వం లభించనందుకు బాధపడుతున్నట్టుగా బిల్డప్ ఇచ్చుకొనే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. మిగతా రాష్ట్రాల రైతుల విషయం తర్వాత చూద్దాం! శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రైతులు కూడా కేసీఆర్ పార్టీని బండకేసి బాదారు. జిల్లాలకు జిల్లాలు తుడిచిపెట్టుకుపోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయారు. ఒకప్పుడు తెలంగాణలో తిరుగులేని నాయకుడిగా చెలామణి అయిన తనను ప్రజలు ఇంతలా ఎందుకు తిరస్కరించారన్నది తెలుసుకొనే ప్రయత్నం చేయకపోగా దేశ ప్రజలు తన నాయకత్వం కోసం అల్లాడిపోతున్నారని గొప్పలకు పోవడం వల్ల ఆయనే నవ్వులపాలవుతున్నారు.

ప్రజలు పంపిన సంకేతాలు...

2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటి నుంచే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు తమలోని అసంతృప్తి తెలియజేస్తూనే ఉన్నారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. అయినా పట్టించుకోకపోగా జాతీయ పార్టీ అంటూ ప్రగల్భాలకు పోవడంతో 2023 నాటికి అంతకు ముందున్న అసంతృప్తి ప్రజాగ్రహంగా మారి పరాభవం చవిచూడాల్సి వచ్చింది. కాలం కలసి రాకపోతే ఆలోచనలు కూడా పెడమార్గం పడతాయి కాబోలు. రాష్ట్రంలో తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటో తెలియక బీఆర్ఎస్ శ్రేణులు ప్రస్తుతం అల్లాడిపోతున్నాయి. వారిలో ఆత్మవిశ్వాసం ప్రోదిచేసే ప్రయత్నం చేయకుండా ఎర్రవల్లిలోని తన ఫాం హౌజ్‌కు రోజూ కొందరిని పిలిపించుకొని 'నేను ఓడిపోయానని దేశమంతా బాధపడుతోంది' అని చెప్పుకోవడం కేసీఆర్‌కే చెల్లుతుంది. ఈ స్పీడ్ యుగంలో ఎవరికోసం ఎవరూ ఏడవరు. ఇంట్లో వాళ్లు పోతేనే నాలుగు రోజులు గడిచాక పనుల్లో పడి మరచిపోతున్నారు. అపర చాణక్యుడినని చెప్పుకొనే కేసీఆర్‌కు ఇవన్నీ తెలియవా? అద్దం, పొడవు మాటలు చెప్పడం కేసీఆర్‌కు అలవాటే! అందుకే ఆయన మాటలను విశ్వసించని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పక్క చూపులు చూస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు తనను వదిలిపోకుండా ఉండేందుకు కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. దీంతో ఆయన భారతీయ జనతా పార్టీకి చెందిన ఒక కీలక నేత సహాయాన్ని అర్థించారు. ఆ కీలక నేత రంగంలోకి దిగి... బీఆర్ఎస్‌ను వదిలిపోతారని ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసి 'మీరు పార్టీ మారాలనుకుంటే భారతీయ జనతా పార్టీలో చేరండి. లేదంటే బీఆర్ఎస్‌లోనే ఉండండి. కాదూ కూడదని కాంగ్రెస్ పార్టీలో చేరితే తర్వాత పరిణామాలకు సిద్ధంగా ఉండండి' అని హెచ్చరించినట్టుగా తెలిసింది. బీజేపీతో రాజకీయంగా చేతులు కలపడానికి కేసీఆర్ ఇదివరకే సిద్ధపడిపోయినట్టు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తరఫున బీజేపీకి చెందిన కీలక నేత రంగప్రవేశం చేసి ఫిరాయింపులను నిరోధించే పనిలో పడ్డారు. అయినా సదరు ప్రయత్నాలు ఫలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద తమపై అనర్హత వేటు పడకుండా ఏం చేయాలన్న దానిపై ప్రస్తుతం వారు తర్జనభర్జన పడుతున్నారు. ఈ విషయంలో స్పష్టత వచ్చాక భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఉంటాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పాదుకొల్పాల్సిన కేసీఆర్ గొప్పలకు పోవడం వింతగా ఉంది. ఫాంహౌజ్ నుంచి అడుగు బయటపెట్టకుండా... రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు అప్పుడే విసిగిపోయారని చెప్పుకొంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు. తాను కోల్పోయిన తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనే ప్రయత్నం చేయకుండా, దేశంలోని రైతులందరూ తన నాయకత్వం లభించలేదని ఆవేదన చెందుతున్నారని చెప్పుకోవడం ఎండమావుల వెంట పరుగెత్తడమే అవుతుంది.

> స్వయం ప్రకటిత జాతీయ నాయకులకు ఉత్తరాది రాజకీయాలలో చోటు ఉండదు. 1989కి ముందు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్‌కు చైర్మన్‌గా వ్యవహరించారు. అప్పట్లో ప్రతిపక్షాలకు చెందిన హేమాహేమీ నాయకులైన దేవీలాల్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్‌వంటి వారు కూడా ఎన్టీఆర్‌తో కలసి నడిచారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వంతో విభేదించి బయటకు వచ్చిన విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నేషనల్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. 1989 ఎన్నికల్లో కేంద్రంలో వీపీ సింగ్ ప్రధానమంత్రిగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. అనూహ్యంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ అధికారం కోల్పోయారు. దీంతో జాతీయ స్థాయిలో ఎన్టీఆర్‌ను పట్టించుకున్న వారే లేకపోయారు. ఎన్టీఆర్‌ను ఉప ప్రధానిగా నియమించాలని తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించగా నాటి ప్రధాని వీపీ సింగ్ ఖాతరు చేయలేదు. ఎన్నికల్లో ఓడిపోయిన వారిని ఉప ప్రధానిని చేయడం కుదరదని తేల్చి చెప్పారు. ఎన్టీఆర్‌కు ఎదురైన ఈ చేదు అనుభవం కేసీఆర్‌కు తెలియంది కాదు. జాతీయ రాజకీయాలలో దక్షిణాది వారి ఆధిపత్యాన్ని ఉత్తరాదివారు అంగీకరించరు.

అజరామర జనహితుడు

> దేశానికి ధాన్యాగారంగా భాసిల్లిన తెలుగునేల 1994 నుంచి 2004 మధ్య వరుస కరవులతో తల్లడిల్లింది. పదిమంది ఆకలి తీర్చే అన్నదాత.. సాగుపై ఆశలు కోల్పోయి, అప్పుల భారంతో బలవన్మరణాలకు పాల్పడ్డాడు. మహా ప్రస్థానం పాదయాత్రలో అడుగడుగునా ఎదురైన ఇలాంటి ఘట్టాలు వైఎస్‌ను కదలించాయి. అధికారంలోకి వస్తే గోదావరి, కృష్ణా జలాలను ప్రతి ఎకరాకు అందించి, కరవు రక్కసిని తరిమికొడతానని ఆ సందర్భంగా బాస చేశారు. 2004 మే 14న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తక్షణమే... అనేక ప్రాజెక్టులకు కార్యరూపం ఇచ్చారు.



జనరంజక పాలనలో వైఎస్ఆర్ (డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి)కు వైఎస్ఆరే సాటి. మహాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాలు, ఈతిబాధలు తెలుసుకున్న సిసలైన నేత వైఎస్ఆర్. ఒక వైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిని కొనసాగిస్తూ... అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో పేదల ముఖ్యమంత్రిగా (2004–09) కీర్తి గడించిన మహానేత. వైఎస్సార్ 2004లో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా రాష్ట్రవ్యాప్తంగా 1,467 కిలోమీటర్లు నడిచారు. ఆ సమయంలో రైతులు, చదువుకోడానికి పేద విద్యార్థులు పడుతోన్న కష్టాలను చూసి చలించిపోయారు. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. సుపరిపాలన సాగించారు. అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పేదరిక నిర్మూలనకు పరిష్కారం విద్య, ఆరోగ్యమేనని గ్రహించిన వైఎస్... ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను తీసుకొచ్చారు. 108, 104 సేవలతో ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేశారు.

విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న వైఎస్.. వైద్య విద్య పూర్తిచేసి వైద్యవృత్తిని స్వీకరించారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. తొలిసారిగా 1978 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఇదే నియోజకవర్గం నుంచి మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా, కడప లోక్‌సభ నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. పోటీచేసిన ప్రతి ఎన్నికల్లోనూ విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారే మంత్రి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేశారు. తొలిసారి 1983 నుంచి 1985 వరకు, తిరిగి 1998 నుంచి 2000 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1999 ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఉన్నారు. ఈ సమయంలోనే వినూత్న రీతిలో పాదయాత్ర చేసి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రజలందరి ఆదరణ పొందారు కాబట్టే.. తిరిగి 2009 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు దక్కించుకోవడంతో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే కేవలం సీఎం అయిన మూడు నెలలకే సెప్టెంబర్ 2న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ప్రజాసేవలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయింది. అలాగే ఆయన మరణాన్ని తట్టుకోలేని ఎన్నో వందల గుండెలు ఆగిపోయాయి. మహానేత వైఎస్ హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే.. పేద ప్రజలు, రైతుల గురించి ఆయన ఎంతగా పరితపించారో అర్థమవుతుంది.

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పనిచేసింది తక్కువకాలమే అయినా... ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టించారు. ఈ సమయంలో ఆ మహనీయుని సమర్థత గురించి పూర్తిగా నెమరు వేసుకోలేం కాబట్టి.. ఒక విషయం గురించి చెప్పుకుందాం. దేశానికి ధాన్యాగారంగా భాసిల్లిన తెలుగునేల 1994 నుంచి 2004 మధ్య వరుస కరవులతో తల్లడిల్లింది. పదిమంది ఆకలి తీర్చే అన్నదాత.. సాగుపై ఆశలు కోల్పోయి, అప్పుల భారంతో బలవన్మరణాలకు పాల్పడ్డాడు. మహాప్రస్థానం పాదయాత్రలో అడుగడుగునా ఎదురైన ఇలాంటి ఘట్టాలు వైఎస్‌ను కదలించాయి. అధికారంలోకి వస్తే గోదావరి, కృష్ణా జలాలను ప్రతి ఎకరాకు అందించి, కరవు రక్కసిని తరిమికొడతానని ఆ సందర్భంగా బాస చేశారు. అందుకే 2004 మే 14న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తక్షణమే... అనేక ప్రాజెక్టులకు కార్యరూపం ఇచ్చారు. సముద్రం వైపు ఉరకలెత్తుతున్న గోదావరిని... పరుగులిడుతున్న కృష్ణమ్మను... కదలిపోతున్న వంశధారను తెలుగు నేలలకు మళ్లించి... సస్యశ్యామలం చేయడానికి అలుపెరగకుండా శ్రమించారు. ఐదేళ్లలోనే రూ.53,205.29 కోట్ల వ్యయంతో 17 ప్రాజెక్టులు సంపూర్తిగా, మరో 24 ప్రాజెక్టులను పాక్షికంగా పూర్తి చేసి 18.48 లక్షల కొత్త ఆయకట్టుకు నీరందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. 2.07 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు. ఉమ్మడి రాష్ట్ర సాగునీటి చరిత్రలో ఇదో రికార్డు. 2004–05లో రాష్ట్ర బడ్జెట్ అంచనా వ్యయం రూ.51,142.92 కోట్లు. కానీ, రూ.1,33,730 కోట్ల వ్యయంతో ఒకేసారి 86 సాగునీటి ప్రాజెక్టుల పనులకు అనుమతిచ్చేశారు. కొత్తగా 97.69 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించడంతో పాటు 23.53 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రణాళిక రూపొందించారు. 2004లోనే ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మొదలెట్టారు. 2005లో దీనికి పర్యావరణ అనుమతులు వచ్చాయి. కాలువల తవ్వకం పూర్తి చేశారు. గిరిజన ప్రాంత ప్రజల తరలింపు, వారికి పునరావాసం కల్పించడానికి సంబంధించి కేంద్ర గిరిజనశాఖ అనుమతులు 2007లో లభించాయి. అటవీ ప్రాంత వినియోగానికి సంబంధించిన తుది అనుమతులు 2010లో వచ్చాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో ఘనతలు ఆయన హయాంలో జరిగాయి. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) రెండుసార్లు (2004, 2009) అధికారంలోకి రావడంలో కీలక భూమిక వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ ఎంపీలు ఎన్నికవడంలో వైఎస్ పాత్ర మరువలేనిది. అప్పట్లోనే ఆయన రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తన ధ్యేయమని ప్రకటించిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

ప్రస్తుతం ఆనాటి కాంగ్రెస్ వైభవం ఏమైపోయిందనే విషయానికే వస్తే... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌ను ధిక్కరించి వేరు కుంపటి పెట్టుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్ వారసుడిగా అభిమానించారు. పర్యవసానంగా వైఎస్సార్ మాదిరిగానే ఆయన కుమారుడు కూడా జనరంజక పాలన అందిస్తారని భావించి ఆయన పార్టీ వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గారు. తత్ఫలితంగానే వైఎస్సార్‌సీపీ 2014 ఎన్నికల్లో నవ్యాంధ్రప్రదేశ్‌లో బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. ప్రజలు ఆశించిన రీతిలో పాలన అందించడంలో టీడీపీ విఫలమవడంతో వైఎస్సార్ బొమ్మ పెట్టుకుని... ఒక్క ఛాన్స్ అంటూ ఓట్లడిగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించిన సంగతి తెలిసిందే. కానీ ఐదేళ్లలో వైఎస్సార్ ఆశయాలు, ఆలోచనలకు భిన్నంగా వైఎస్ జగన్ విధ్వంసకర, కక్షపూరిత, అంతులేని అవినీతి పాలన చూసిన ప్రజలు 151 సీట్ల నుంచి 11కు దింపేసిన సంగతి మనం చూస్తున్నాం. ఇంత ఓటమిలోనూ వైసీపీకి 39శాతం పైగా ఓట్లు వచ్చాయంటే... అదంతా వైఎస్సార్‌పై అభిమానం ఉన్న ప్రజలు వేసిన ఓట్లేననడంలో సందేహం లేదు. అదంతా కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుగానే భావించాల్సి ఉంటుంది. గత ఐదేళ్ల వైసీపీ పాలన అంటే వైఎస్ వారసుడిగా భావించిన జగన్ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. జగన్ పాలనలో భూతద్దం వేసి వెతికినా... వైఎస్సార్ పాలన ఆనవాళ్లు కూడా కనిపించవు. అందుకే ప్రజలు పూర్తిగా తిరస్కరించారు. చివరకు ఆయన కుటుంబసభ్యులు కూడా వైసీపీకి ఓటు వేయొద్దని చెప్పారంటే పరిస్థితి ఏ విధంగా ఉందనేది అర్థం చేసుకోవచ్చు. నామమాత్రంగా నాకు కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ జగన్ రాజకీయ అజ్ఞానం, అహంకారం ఆ పార్టీ కొంప ముంచిందని భావిస్తా.

2019లో వైఎస్సార్ వారసుడిగా జగన్‌ను చూసి పట్టం కట్టిన ప్రజలు వైఎస్సార్‌కు ఆయనకు ఏ విషయంలోనూ పోలికలేదని గుర్తించి... ఇంటికి పంపేశారు. ఇక్కడ నేను చెప్పొచ్చేదేమంటే వైసీపీలో ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ గట్టిగా ఆలోచించాలి. ఎవరికీ అంతుపట్టని మనస్తత్వం ఉన్న కేవలం ఓ వ్యక్తి నాయకత్వంలో ఉన్న వైసీపీకి భవిష్యత్తు లేదన్న సంగతి గుర్తించాలి. అసలు సిసలు వైఎస్సార్ వారసురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటున్న విషయాన్ని గమనించాలి. వైఎస్సార్‌ను అభిమానించే నాయకులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాలి. వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చుకోవడానికి, మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పునరుజ్జీవానికి కృషి చేయాలని ఆ మహానేత జయంతి సందర్భంగా ఆకాంక్షిస్తున్నా.

■ **కొలనుకొండ శివాజీ**
ఏఐసీసీ సభ్యులు

(రేపు వైఎస్ఆర్ 75వ జయంతి)

ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ రాజీనామా

ఎచ్చెర్ల, జూలై 6: రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. గతేడాది నవంబరు 18న డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలాజీ తన రాజీనామా పత్రాన్ని ఆర్జీయూకేటీ చాన్సలర్‌కు మెయిల్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫారము-6ఎ
చట్టం నెం. 30/2013 లోని సెక్షన్ 11(1) మరియు రూలు 19 (1) క్రింద
ప్రాథమిక ప్రకటన

ఆర్.సి.నెం. Lands. 9/268/2023. తేది : 06-07-2024

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజిట్ నెం. 100/KST/2024, తేది : 06-07-2024

ఈ దిగువ పేర్కొన్న షెడ్యూల్ దాఖలా భూములను కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలము కరగ్రహారం గ్రామము నందు ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తము అనగా " గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ మచిలీపట్నం అభివృద్ధి"లో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణము చేయుట కోసం య. 1.68 సెంట్లు భూమి అవసరమని కృష్ణాజిల్లా కలెక్టరు వారు భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్ట పరిహారము పొందే. హక్కు పారదర్శక చట్టం లోసెక్షన్ 11(1) నిబంధనలననుసరించి మరియు సవరణ చట్టం, 22/2018 అనుసరించి ఇందకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీ చేయటమైనది.

భూసేకరణ సవరణ చట్టం 22/2018లోని అధ్యాయం III A సెక్షన్ 10 (A) (e) ప్రకారం మరియు G.O. Ms. No. 562 రెవెన్యూ (భూసేకరణ) విభాగం, తేది. 13-11-2018లోని చాప్టర్ III (A) లోని రూల్ 10 (a) ప్రకారం సామాజిక ప్రభావ అంచనా అధ్యయనం మినహాయించబడింది మరియు భూసేకరణ కోసం ప్రాజెక్టుకు అవసరమైన కనీస భూమి మాత్రమే ప్రతిపాదించడమైనది.

ఈ భూసేకరణ కారణముగా నిర్వాశితులయ్యే కుటుంబాలు ఏమియూ లేవు.

కావున పైన పేర్కొన్న చట్టము సెక్షన్ 12 అనుసారము సంక్రమించిన అధికారములను కృష్ణాజిల్లా కలెక్టరు వారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, మచిలీపట్నం వారు, వారి సిబ్బంది మరియు వారి పని వారలను, ఈ దిగువ పేర్కొనబడిన భూములు భూసేకరణ కై పై సెక్షన్ క్రింది ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పైచట్టము లోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి జిల్లా కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము / కొనుగోలు (క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేటమైనది.

పై చట్టములోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏవేని అభ్యంతరములు / ఆక్షేపణలు వున్న యెడల, సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, మచిలీపట్నం వారి వద్ద భూమి విషయములో భూమి ఉపయుక్త మరియు ప్రజాహిత ప్రయోజనముల పై అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

ప్రాజెక్ట్ పేరు : "గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ మచిలీపట్నం అభివృద్ధి"లో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణము చేయుట ప్రయోజనం కోసం.

గ్రామము : కరగ్రహారం　　మండలం : మచిలీపట్నం　　జిల్లా : కృష్ణాజిల్లా

వ. నెం.	గ్రామము	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	సేకరణ క్రింద ప్రాంతం (ఎకరములలో)	ప్రయోజనము గల వ్యక్తిపేరు, చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / రకాల సంఖ్య మరియు క్షుణము వివరములు
1	కరగ్రహారం	93-7	2.55	0.02	కారెడ్ల అంజని కుమార్ & కారెడ్ల ఉమా మహేష్	93-7	93-7	93-7	92	తాటి చెట్లు-1
2		93-7	2.55	0.27	అందే మోహనరావు తండ్రి : ప్రకాషరావు	93-7	93-7	93-7	92	తాటి చెట్లు-2, వేప చెట్లు-1, మొత్తం-3
3		93-7	2.55	0.01	పోసిన ప్రసన్న అంజనేయులు తండ్రి : రామచంద్రరావు	93-7	93-7	93-8	93-7	---
4		93-8	0.78	0.13	పోసిన ప్రసన్న అంజనేయులు తండ్రి : రామచంద్రరావు	93-8	93-8	94	93-7	తాటి చెట్లు-1
5		94-2	4.06	0.04	వన్నెంరెడ్డి కోటికుమార్ తండ్రి : భాస్కరరావు & ఇతరులు	94-2	94-1	94-1	94-1	తాటి చెట్లు-5
6		94-4	0.61	0.17	శ్రవణం ఈశ్వరరావు & ఇతరులు	94-1	94-4	94-1	93-8	తాటి చెట్లు-15, నేరేడు చెట్లు-1 చింత చెట్లు-1 మొత్తం -17
7		95-1	4.92	0.16	మోటుపల్లి జ్ఞాన మారుతి ప్రసాద్, తండ్రి : నరసింహారావు	95-1	95-1	95-1	94-1	అరటి చెట్లు-3 చింత చెట్లు-1 మొత్తం -4
8		95-1	4.92	0.06	శ్రవణం కోటేశ్వరరావు తండ్రి : మల్లేశ్వరరావు	95-1	95-1	95-2	95-1	పాపి ట్రీ-1, మామిడి -1, మొత్తం-2
9		72-1M	0.54	0.11	పెమకోటు విజయసాయి గౌతు తండ్రి : పేటు వెంకట సుబ్బారావు	72-1M	72-1M	72-2	95-2	నేరేడు చెట్లు -2
10		69-1	6.43	0.11	తుమ్మల అనిత,భర్త : మండవ వెంకట ఆదిత్య	69-1	69-1	69-1	72-2	తాటి చెట్లు-6, నేరేడు చెట్లు-2 మొత్తం : 8
11		69-1	6.43	0.14	మాకర్ల సత్యవతి, భర్త : గోపాల కృష్ణరావు	69-1	69-1	69-1	69-1	తాటి చెట్లు-2, సపోటా చెట్లు-4 మొత్తం : 6
12		69-1	6.43	0.19	వన్నెంరెడ్డి వెంకట సుబ్రమణ్యేశ్వరరావు తండ్రి : వన కటుబురావు	69-1	69-1	69-1	69-1	తాటి చెట్లు-8, కొబ్బరి-2, ఉసిరి-5 మొత్తం : 15
13		69-1	6.43	0.08	వన్నెంరెడ్డి నరసింహారావు తండ్రి : సుబ్రమణ్యం & ఇతరులు	69-1	69-1	69-1	69-1	తాటి చెట్లు-12
14		69-1	6.43	0.19	పంచకర్ల వెంకట రమణా రావు, తండ్రి : సుబ్బారావు	69-1	69-1	65-1	69-1	తాటి చెట్లు-9
		మొత్తం		1.68						

సం/-డి.కె. బాలాజీ, IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, కృష్ణాజిల్లా, మచిలీపట్నం

తిరుమలలో ఆగని దళారుల దందా



- ఆధార్ ఫొటో మార్చి గదులు అద్దెకు
- ఆపై రూ.100 గది రూ.వెయ్యి చొప్పున భక్తులకు
- విజిలెన్స్ అదుపులో దళారీ

తిరుమల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో దళారీల దందా కొనసాగుతోంది. టీటీడీ అధికారులు కఠినంగా వ్యవహరిస్తుండటంతో రూటు మార్చి పనికానిచ్చేస్తున్నారు. కొండకు వచ్చే భక్తులను ఏమార్చి వారి నుంచి తీసుకునే ఆధార్ కార్డుల్లో ఫొటో మార్చేసి గదులు పొందుతున్నారు. ఆపై రూ.వంద గదిని భక్తులకు రోజుకు రూ.వెయ్యి చొప్పున ఇస్తున్నారు. తిరుమల కొండపై భక్తుల సౌకర్యార్థం దాదాపు 7,500 గదులు ఉన్నాయి. వీటిలో సగ భాగాన్ని ఆన్‌లైన్ ద్వారా కేటాయించి సంబంధిత జెరాక్స్‌లతో వచ్చిన వారికి తిరుమలలోని ఏఆర్పీ కౌంటర్‌లో కేటాయిస్తారు. అలాగే పద్మావతి, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో భక్తులకు సిఫారసు లేఖలపై గదులు కేటాయిస్తారు. ఇక, ఎలాంటి సిఫారసు లేని సామాన్య భక్తులకు సీఆర్వో జనరల్ కౌంటర్‌లో గదులు కేటాయిస్తారు. భక్తులు ఆధార్ కార్డును చూపించి, సెల్ ఫోన్ నంబరు, పేరు ఇచ్చి కావాల్సిన ధరలో గదికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కౌంటర్‌లోని సిబ్బంది రిజిస్ట్రేషన్ చేసుకున్న రసీదును భక్తుడికి అందజేస్తారు. ఆ తర్వాత భక్తుడు ఇచ్చిన సెల్ ఫోన్ నంబరుకే కేటాయించే గది వివరాలు మెసేజ్ రూపంలో వస్తుంది. దాని ఆధారంగా భక్తులు ఆ కాటేజీ వద్దకు వెళ్లి నగదు చెల్లిస్తే గదిని కేటాయిస్తారు.

దళారీ ఏం చేస్తున్నాడంటే..

దళారీ తొలుత ఓ ఆధార్‌పై రూ.100 గదిని తీసుకుంటాడు. ఆ గది తాళం తీసుకుని తిరిగి సీఆర్వో వద్దకు వసాడు. అక్కడ గది కోసం ఇబ్బంది పడుతున్న భక్తులను గుర్తిస్తాడు. వారి వద్దకెళ్లి తన వద్ద రెండు గదులు ఉన్నాయని, కావాలంటే ఒకటి ఇస్తానని సామాన్య భక్తుడిలా నమ్మిస్తాడు. ఆ తర్వాత కేవలం తాళం మాత్రమే ఇచ్చి రోజుకు రూ.వెయ్యి అని వసూలు చేస్తాడు. ఆ సమయంలో భక్తుల నుంచి ఆధార్ జెరాక్స్ తీసుకుంటాడు. గది ఖాళీ చేసే సమయంలో తిరిగి దళారీ అక్కడికి చేరుకుని తాళం తీసుకుని భక్తులను పంపేస్తాడు. సాధారణంగా ఓ గదిని తీసుకుంటే 48 గంటల పాటు బస చేసే అవకాశముంటుంది. ఈ క్రమంలో రెండ్రోజులకైతే రూ.2వేలు తీసుకుంటాడు. ఆ తర్వాత భక్తుల ఆధార్ జెరాక్స్‌లో ఫొటో మార్చి- తన ఫొటో పెట్టి ఆ జెరాక్స్‌తో మళ్లీ మరో గది ఇలాగే పొంది బ్లాక్‌లో విక్రయిస్తున్నాడు.

ఒక్కడే నెలలో 28 గదులు

ఈ తరహా అక్రమానికి పాల్పడిన అనంతపురానికి చెందిన నవకిషోర్ అనే వ్యక్తిని విజిలెన్స్ అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతనొక్కడే జూన్‌తోపాటు జూలై 5వ తేదీ నాటికి దాదాపు 28 గదులు ఇలానే పొందినట్టు గుర్తించారు. ఈ తరహాలోనే దాదాపు 25 నుంచి 30 మంది దళారీలు అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిసింది.

నారాయణలో అధ్యాపకులుగా ఐఐటీయన్లు

- 180 మందిని నియమించుకున్న సంస్థ

హైదరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తమ విద్యా సంస్థల్లో అధ్యాపకులుగా ఐఐటీయన్లను నియమించుకున్నామని నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం వెల్లడించింది. విద్యార్థులకు అర్థవంతంగా, విశ్లేషణాత్మకంగా బోధించే ఉపాధ్యాయులు/అధ్యాపకుల కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీలలో బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ పూర్తి చేసిన 180 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపిక చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. అన్ని పోటీ పరీక్షలకు అత్యంత కీలకమైన గణితం, రసాయన, భౌతిక శాస్త్రాలతో పాటు బయాలజీ సబ్జెక్టులకు సంబంధించిన 180 మంది ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను నారాయణ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నియమించుకున్నామని విద్యా సంస్థల సీఈవో పునీత్ కొత్తప తెలిపారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ మాట్లాడుతూ- రాబోయే కాలంలో అవసరాలను దృష్టిలో పెట్టుకొని నేటి నుంచే వనరులను సమకూర్చుకోవడం నారాయణ ముందు చూపునకు నిదర్శనమన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ.. ప్రతి టీచర్ తప్పనిసరిగా కలిగి ఉండాల్సిన ముఖ్య లక్షణాల గురించి వివరించారు. కాగా రాబోయే 90 రోజుల్లో ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులకు తరగతి శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వబోతున్నామని ఆ సంస్థ వెల్లడించింది.

సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలి: ఫణిపేర్రాజు

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిర్వీర్యమౌతున్న సహకార వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఫణి పేర్రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం విజయవాడలోని సహకార భవన్‌లో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. జనరల్ సెక్రటరీగా జె.సురేష్‌నాయుడు (గుంటూరు), ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.వెంకటేశ్వర్లు (ప్రకాశం), జోనల్ సెక్రటరీగా ఎం.శ్యాంప్రసాద్‌రెడ్డి (అన్నమయ్య), వైస్ ప్రెసిడెంట్‌గా వి.సత్యనారాయణ(తూర్పు గోదావరి), హెడ్ ఆఫీస్ నుంచి కె.శివయ్య, కె.రాజు, బి.గీతావాణి, కె.సుభాష్‌చంద్ర అజాద్, జె.హుస్సేన్ బాషాను సెక్రటరీలుగా ఎన్నుకున్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

- నలుగురి మృతి, ఒకరికి తీవ్రగాయాలు

రాయచోటి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు వద్ద కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై ట్యాంకర్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. కడప నగరానికి చెందిన ఐదుగురు స్నేహితులు శుక్రవారం అర్ధరాత్రి మద్యం సేవించి కారులో రాయచోటికి బయలుదేరారు. సుమారు ఒంటిగంట సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారు చిట్లూరు పంచాయతీ హరిజనవాడ సమీపంలో ముందు వెళ్తున్న ట్యాంకర్‌ను వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులోని హోంగార్డు పూజారి ఆంజనేయులు నాయక్(28), డ్రైవర్ అఫ్రోజ్‌ఖాన్(35), షేక్ అలీమ్(35) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలైన జితేంద్ర (24), షేక్‌ఖాదర్‌బాషాను రాయచోటి తరలిస్తుండగా జితేంద్ర మృతి చెందాడు. రాయచోటి ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించారు.



వరుడు కావలెను



★ రెండవ మ్యారేజ్ / విడో / 45y / Govt. Job / Own Villa / Rents / Lands / మంచి ఆస్తి, ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. ఫోన్ : 9676896226 AJH-002493

★ రెడ్డి 2nd మ్యారేజ్ / కుల, ఆస్తి, ప్రసక్తి లేదు / Qly: డిగ్రీ, ఎత్తు : 5.4 / సొంత వ్యాపారములు (ట్రావెల్స్ & షాప్స్) కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd ఫోన్ : 9032596676 AJH-002493

★ రెడ్డి 2nd విడో (కుల,మత, ఆస్తి) ప్రసక్తి లేదు. / Age:31, Own House, Agriculture Land గల అందమైన సాంప్రదాయ వధువుకి 1 లేదా 2వ వరుడు కావలెను. ఫోన్ : 9573797905 AJH-002493

★ 58y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. ఫ్యామిలీ పెన్షనర్ / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్/ సొంత ప్రాపర్టీ / ఏలాంటి బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్ : 7995376608 AJH-4039

★ 60y / రెండవ పెళ్ళి / విడో / Fair / Govt. RTD / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్/ సొంత ప్రాపర్టీ / ఏలాంటి బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను.(కుల / ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-4039

★ OC / కుల పట్టింపు లేదు / 43y/5'5"/ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ / బెంగుళూరు / మధ్య తరగతి వధువుకి engineer / doctor వరుడు కావలెను. డైరెక్ట్ : 9182734077 AJH-4039

★ కాపు /54y/5'5"/PG/Govt. Job / VRS / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్ / వెల్ సెటిల్డ్ / ఎలాంటి బాదర బందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8498936945 AJH-4039

★ SC మాల /ఏకైక కుమార్తె / B.Tech(IT) / స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆఫీసర్ (SSC)/మంచి జీతం / 5'4" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8897389698 AJH-15746

★ వడ్డెర /B.Tech/ Govt. Asst. ఇంజినీర్ / ట్రాన్స్‌కో / మంచి జీతం / 5'5" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9618861 AJH-15746

★ SC మాదిగ / B.Tech / Govt. Asst. Exq. ఇంజనీర్ / మిషన్ భగీరథ / మంచి జీతం / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7032058965 AJH-15746

★ బ్రాహ్మణ / 27y / 5'3"/ డిగ్రీ / Pvt. జాబ్ / అందమైన వధువుకు తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్ : 9701743336 AJH-15746

★ కమ్మ / 28y / 5'4"/ Software Developer / Granite Business / మంచి ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్ : 9493443837 AJH-15746

★ కుల ఆస్తి ప్రసక్తి లేని/ 45y / విడో / Govt. PR & RWS / మంచి జీతం / సొంత ఇల్లు, పొలాలు / మంచి ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8143837929 AJH-15745

★ రెండో పెళ్ళి/ విడో / 55y / ఫెయిర్ / ఆంధ్ర / Hyd. లో సొంత ఇల్లు (రెంట్స్), Own Lands పిల్లలు లేని వెల్ సెటిల్డ్ ఏ బాదరబందీలేని వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్ : 8519803423 AJH-15745

★ కమ్మ 30y / 5'4"/ కుల ఆస్తి పట్టింపు లేదు / BSc అగ్రికల్చర్ / Fair / ఓన్ అపార్ట్‌మెంట్ / కొబ్బరితోట / ల్యాండ్ / గల అందమైన వధువుకు వరుడు కావలెను. అర్జంట్ . వాట్సాప్ : 9642664671 AJH-001973

★ కుల ఆస్తి పట్టింపు లేదు / చౌదరి / 42y / 5'6"/ లేట్ మ్యారేజ్ / డాక్టర్ / రేడియాలజిస్ట్ / మంచి ఆస్తి గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 8096038221 AJH-001973

★ వెలమ, తెలగ, కొగట వీరక్షత్రియ : Age 25 to 40 సం॥రాలు, 10 To డిగ్రీ చదివిన అమ్మాయిలకు ఆంధ్ర, తెలంగాణాలలో ఏదైనా జాబ్ లేదా బిజినెస్ వరుడు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

★ కుల పట్టింపు లేదు / 45y / Widow / పిల్లలు లేరు / ఫ్యామిలీ పెన్షన్ / మంచి జీతం / ఆంధ్ర / అందమైన వధువుకు వరుడు కావలెను. గుంటూరు ప్రాధాన్యత. (మీటింగ్ పెట్టబడును) ఫోన్ : 7075948409 AJH-002493

★ ముదిరాజ్ (BC.D) :24 సం॥ రాలు,B.Tech., మంచి జీతం, స్థిరాస్తి, 5.4, ఫాదర్ రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయి, ఒక బ్రదర్ ఉన్న అమ్మాయికి సాఫ్ట్‌వేర్ లేదా గవర్నమెంట్ జాబ్ అబ్బాయి కావలెను. హైదరాబాద్ సెల్ : 76010 21292 AJL_186396

★ బ్రాహ్మణ / 27y / 5'4" / 10th Class మరియు 34y / 5'4" / Inter 1st మ్యారేజ్ వధువులకు వరులు కావలెను. 2nd మ్యారేజ్ also OK. పౌరోహిత్యం also OK. ఫోన్ : 9347422789 AJH-002494

★ బలిజ : మొదటి సంబంధం, 26 సం॥ రాలు, డిగ్రీ, 5.3, అలాగే బలిజ రెండవపెళ్లి 32 సం॥ రాలు, సొంత ఇల్లు ఉన్న అమ్మాయిలకు ఏదైనా జాబ్ లేదా బిజినెస్ వరులు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

★ కుల పట్టింపు లేదు / 50y / Widow / ఆంధ్ర / GVT Job / Good Salary / ఒక పాప settled in UK. వధువుకు వరుడు కావలెను. తిరుపతి, కడప, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. ఫోన్ : 9989350417 AJH-002494

★ రెడ్డి : వయస్సు : 26 సం॥రాలు, 5.4, సొంత ఇల్లు, డిగ్రీ, 2 ఎకరాల పొలం, ఫాదర్ వ్యవసాయం, స్థిరాస్తి ఉన్న అమ్మాయికి మంచి వరుడు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

★ కుల పట్టింపు లేదు / 58y / Widow / GVT/RTD/Good Salary/ Own House / Rents / పిల్లలు లేరు / ఏలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9182070372 AJH-002494

★ చౌదరి (కమ్మ) : 1st మ్యారేజ్, వయస్సు 27 సం॥రాలు, సొంత ఇల్లు, ఫాదర్ బిజినెస్ ఉన్న అమ్మాయికి మంచి సాంప్రదాయ వరుడు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

★ కమ్మ / 48y / విడో గెజిటెడ్ జాబ్ ఆస్తులు గల అందమయిన వధువుకు 50 సం॥గల అందమైన గవర్నమెంటు జాబ్ గల కమ్మ వరుడు కావలెను. ఫోన్ : 9490689579 AJH-001973

★ మున్నూరు కాపు : 26 సం॥రాలు, డిగ్రీ, సొంత ఇల్లు, ప్రైవేట్ జాబ్, ఎత్తు 5.4, బ్రదర్ మ్యారీడ్, వ్యవసాయం ఉన్న అమ్మాయికి సాంప్రదాయ వరుడు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

★ కుల పట్టింపు లేని విడో, 58 Yrs చామనఛాయ, Govt ఉద్యోగి, సొంత ఇల్లు గల పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. సెల్ : 79890 41603 AJT_4093

★ రెండవపెళ్లి, కులపట్టింపులేదు : వయస్సు :30 (1994), M.Com., 5.4. విడో, హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్, పిల్లలు లేరు. ఆంధ్ర, తెలంగాణాలలో ఏదైనా గవర్నమెంట్ జాబ్ లేదా సాఫ్ట్‌వేర్ వరుడు కావలెను. సెల్ : 76010 21292 AJL_186396

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386

వధువు కావలెను



★ బ్రాహ్మణ /46y/విడోయర్ / ఒక బాబు / మంచి ప్రాపర్టీ / కుల పట్టింపు లేదు / గవర్నమెంట్ పెన్షనర్ గల వరునకు వధువు కావలెను. డైరెక్ట్ - 7093165687 / 7396945912 AJH-4039

★ వడ్డెర / కట్న ప్రసక్తి లేదు /B.Tech/C.Govt. ఇన్స్‌పెక్టర్ / కస్టమ్స్ Dept./ Good Salary / 6' ఎత్తు / 29 సం.ల వరునికి వధువు కావలెను. ఫోన్ - 9618008271 AJH-15746

★ ముదిరాజ్ / M.Tech / Govt. Exq. Tax Asst./ కమర్షియల్ & స్టాటిస్టిక్ / మంచి జీతం / 5'11" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ - 9618007652 AJH-15746

★ 2వ పెళ్ళి / B.Tech, MS / సివిల్ ఇంజనీర్ / మంచి జీతం / 5'7" ఎత్తు / 38 సం.ల పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15746

★ కుల పట్టింపు లేదు / 35 సం. / ఏకైక కుమారుడు / MBA / ప్రైవేటు ఉద్యోగం / ఎత్తు 5'5" / తల్లిదండ్రులు లేరు / ఏ బాదరబందీలేని అందమైన అబ్బాయికి 1వ & 2వ వధువు కావలెను. డైరెక్ట్ Cont. 9398463641 AJH-15745

★ కుల, ఆస్తి పట్టింపు లేదు / విడో / 57 Y / సెంట్రల్ Govt. జాబ్ / ఓన్ బిజినెస్ / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ, ఎలాంటి బాధరబంది లేని వధువుకు వరుడు కావలెను. సంప్ర. 81252 50397 AJB-257

★ ముదిరాజ్ : హైదరాబాద్ :1993, B.Tech., ఫైనాన్స్ మంచి సంపాదన, రెండు ఇల్లు, మంచి ప్రాపర్టీ ఉన్న అబ్బాయికి ఏదైనా బీద కుటుంబ అమ్మాయి అయినా పర్వాలేదు. కట్నం ప్రసక్తి లేదు. సెల్ : 76010 21292 AJL_186396

కళ్యాణ వేదిక

★ ఫ్రీ రిజిస్ట్రేషన్ : అన్ని కులాల Govt. / SWE / డాక్టర్స్ / NRI / బిజినెస్ / PVT / 2nd పెళ్ళి సంబంధాలకై నిజాయితీగా సర్వీస్. ఈ ప్రకటన 100% నిజం. ఫోన్ : 9866775306 AJH-002494

★ మాదిగ వివాహ ప్రత్యేకత. డాక్టర్స్ / ఇంజనీర్స్ / గవర్నమెంట్ /Pvt.Job / బిజినెస్ / మీరు కోరిన పెళ్ళి సంబంధాలకు సంప్రదించండి. సికింద్రాబాద్. ఫోన్ : 9347046175 AJH-001973

★Free Registration హిందు / మాల / మాదిగ క్రిస్టియన్ వధూవరుల Online స్వయంవరం July 14th Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 /9533608887 AJH-4039

★ కావ్య మ్యారేజ్ లింక్స్ : 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్స్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ (స్త్రీలకు ఫ్రీ). ఫోన్ : 7702526428 AJH-4039

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matchesకై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-4039

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-15745

★ వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 14-07-2024న ఉ. 9 గంటలకు 65వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గంటలకు 20వ పునర్వి వివాహ పరిచయవేదిక. విజయవాడ KBN కాలేజీలో జరుగును. మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కూడా కలదు. సంప్ర: 99895 00130 AJB-285

★ ML, MD, క్రిస్టియన్‌కులు, పద్మశాలి, కులపట్టింపులేని వధువు వరుడు కావలెను. 98480 49875. AJD 186538

తెలుగు మ్యారేజ్ బ్యూరో

20 YEARS
అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధాలు కుదర్చడంలో 20 ఏళ్ళ అనుభవం మా సొంతం
www.telugumarriagebureau.com
◆ Hyderabad, ◆ Vijayawada, ◆ Guntur, ◆ Gudivada, ◆ Ongole, ◆ Khammam, ◆ Bellary
Cont : 9885403777,9885141566,9885141155

వధువు కావలెను

★ కమ్మ ; 31 5'11. MCH(Gastro) 100Cr, ★ 27, 6'2, MS(ortho), 70 Cr, ★31, 5'7, MD (Pulmanary Medicine), 50 Cr. ★ 96425 86868.

★ కమ్మ ; 29, 6'2, MCH (Urology), 50Cr, ★ 29, 6'2, MCH (Gastro entrology), 50Cr, ★ 32, 6'0, MCH (Plastic Surgery), 50 Cr, ★ 29, 6'1, (Neurosurgeon), 50Cr, ★ 9848486191.

★ కమ్మ ; 27, 5'7, MS(GS) Own Hospitals, ★ 28, 6'1, MD (GM), 50 Cr, ★ 34, 5'10, MD (GM), 50Cr, ★ 29, 6'1, Fellowship in orthoscopy (own hospital) ★ 9885141569.

★ కమ్మ ; 28, 6'0, MS (GS), 100Cr, ★ 30, 6'0, MS (ortho), 20Cr, ★ 30, 6'1, MD (Radiology) 70Cr, ★ 9885141562.

★ కమ్మ (Divorce) ; 34, 6'0, DM (Gastroentrology), 25Cr, ★ 35, 5'2, MD (GM) Ownhopitals Hyd, ★ 34, 5'11, DM (Nephro), 10Cr, ★ 9885403777.

★ కమ్మ (Residency Doctors) ; 29, 5'8, MD (Internalmedicine), $317K, 10Cr, ★ 32, 5'10, MD (MD) Internal Medicine), $320K, 10Cr, ★ 33, 5'10, MD (Gync & Oncologist) Citizen, 100Cr. ★ 9885141566.

★ కమ్మ ; 26, 5'10, MS (USA), B.Tech (IIIT), Amazon $ 200K, 20Cr, ★ 30, 5'10, MS (USA),sanpchat, $400K, 20Cr, ★ 31, 5'7, MS (USA), Amazon, $ 350K, 50 Cr, ★ 28, 6'0, MS (USA), Google, $ 320K, 15 Cr, ★ 9885141155.

★ కమ్మ ; 27, 5'11, B.Tech (own Business), 120 Cr. ★ 32, 5'6, MBA (Own Business), 150 Cr, ★ 27, 5'9, BBM (Own Business) 100Cr, ★ 32, 6'0, B.E (Bits-Pilani) (Own Business) 100Cr, ★ 9885141566.

★ కమ్మ (Divorce) ; 31, 5'8, MBA, 24L P/A, 25Cr, ★ 32, 6'0, B.Tech, 65L P/A, 10Cr, ★ 32, 6'3, B.Tech, 50L P/A, ★ 32, 5'11, (Own Business), 60 Cr, ★ 9885403777.

★ కమ్మ (Govt) ; 30, 5'8, B.Tech (Gazzeted Officer) ★ 32, 5'9, M.Tech (IIT) (IRTS), 12L P/A, 10Cr, ★ 30, 6'0, (Bank Manager) ★ 30, 5'7, (Group-B Officer), 10 Cr ★ 9885141569.

★ కమ్మ ; 30, 5'9, CA, CS, 40L P/A, 7Cr, ★ 36, 6'0, CA/ICWA, 40LP/A, 5 Cr, ★ 27, 5'7, CA, 25L P/A, 5Cr, ★ 31, 6'0, CA/ICWA, 42L P/A, 20Cr, ★ 32, 5'8, CA/CMA, 30L P/A, 10Cr, ★ 9885141155.

వరుడు కావలెను

★ కమ్మ; 28,5'5. MS (OBG), 100Cr, ★ 29, 5'8, MS (GS), 50Cr, ★ 28, 5'7, MD(GM), 70 Cr, ★ 29, 5'6, MS (OBG, DNB), 25 Cr, ★ 30, 5'4, MD(GM), 10 Cr, ★ 9642586868.

★ కమ్మ; 28,5'7. MD (GM), Own Hospital, 70Cr, ★ 25, 5'5, MD (GM),Own Hospital, 100Cr, ★ 29, 5'6, MD(Pediatrics), 120 Cr, ★ 30, 5'6, MD (GM), Own Hospital, 50 Cr, ★ 9848486191.

★ కమ్మ; 29,5'7. MS (GS), 50Cr, ★ 27, 5'6, MD (GM), 20Cr, ★ 29, 5'4, MS (GS), 30 Cr, ★ 27, 5'5, MBBS, 200 Cr, ★ 28, 5'6, DNB (Nephro), 20 Cr, ★ 30, 5'4, MD (GM), 30Cr, ★ 9885141569.

★ కమ్మ; 25,5'5. B.Tech, (IIIT), 40 L P/A, ★ 28, 5'8, B.Tech (IIIT), 20L P/A, ★ 26, 5'4, B.Tech (NIT), 29L P/A, ★ 27, 5'5, B.Tech, 24L P/A, ★ 30, 5'3, B.Tech, 42L P/A, ★ 9885141562.

★ కమ్మ; 30,5'6. MS (USA) Oracel, $ 240K, 5Cr, ★ 26, 5'3, MS (USA), Google, $ 270K, 6Cr, ★ 31, 5'5, MS (USA), $ 220K ★ 9885141566.

★ కమ్మ; 30,5'5. MS (USA) Amazon, $ 240K, 10Cr, ★ 26, 5'5, MS (USA), $ 140K, 20Cr, ★ 32, 5'7, MS (USA), $ 225K, 10Cr, ★ 26, 5'4, MS (USA), Apple, $ 345K, 15Cr, ★ 9885141155.

★ కమ్మ (Wellsettled Business Families) ; 29, 5'6, B.Tech, 100Cr, ★ 28, 5'7, MS, 50Cr, ★ 32, 5'3, M.Tech, 50 Cr, ★ 30, 5'8, B.Tech, MBA, 40 Cr, ★ 9885403777.

★ కమ్మ (Divorce) ; 32, 5'6, (Own Business), 60Cr, ★ 30, 5'5, B.Tech, 21L P/A, 5Cr, ★ 31, 5'7, MD(GM), 5Cr, ★ 31, 5'5, 15L P/A, 6Cr, ★ 32, 5'2, B.Tech, MBA, 18L P/A, 10 Cr, ★ 9885141563.

★ కమ్మ (Residency Doctors) ; 30, 5'5, MD (GM), (University topper), ★ 26, 5'7, MD (Internal Medicine), ★ 26, 5'6, MD (Internal Medicine), ★ 29, 5'7, MD (Internal Medicine), 50Cr, ★ 9885141562.

★ కమ్మ; 28,5'7. CA, 5Cr, ★ 27, 5'7, CA, 5Cr, ★ 27, 5'6, CA/ICWA, 4Cr ★ 30, 5'3, CA, 12L P/A, 8Cr, ★ 26, 5'6, CA, 24L P/A, 30Cr, ★ 9885403777.

★ కమ్మ; 27,5'5. B.Tech, 24L P/A, 4Cr, ★ 25, 5'3, B.Tech, 5L P/A, 10Cr, ★ 27, 5'2, B.Tech, 10L P/A, 10Cr ★ 28, 5'4, B.Tech, 10L P/A, 10Cr, ★ 28, 5'4, B.Tech, 15L P/A, 2Cr, ★ 9642586868.

అందర్నీ కడుపుబ్బా నవ్వించే డార్లింగ్



నిర్మాతలుగా 'హను-మాన్' చిత్రంతో సూపర్‌హిట్ అందుకున్నారు కె.నిరంజన్‌రెడ్డి, చైతన్య. లేటెస్ట్‌గా ప్రియదర్శి, నభానటేశ్ జంటగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'డార్లింగ్' చిత్రాన్ని నిర్మించారు. 'వై దిస్ కొలవెరీ' అనేది ఉప శీర్షిక. అశ్వనీ రామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 19న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చైతన్య మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు.

'కపుల్స్ మధ్య జరిగే సంఘటనలని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నమే ఈ సినిమా. యూత్, ఫ్యామిలీ ఇలా..ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమాను దర్శకుడు తీర్చిదిద్దారు. ఇందులో కథానాయకుడి పాత్ర చాలా అమాయకంగా.. కథానాయిక పాత్ర చలాకీగా ఉండాలి. ఈ పాత్రలకి ప్రియదర్శి, నభానటేశ్ సరిపోతారని అనిపించి వారిని తీసుకున్నాం. సినిమాలో ఇద్దరి క్యారెక్టర్లకీ సమ ప్రాధాన్యత ఉంటుంది. వినోదంతో పాటు భావోద్వేగాలని సమపాళ్లలో మిక్స్ చేసి తీసిన ఈ సినిమాలో.. హీరో హీరోయిన్ల మధ్యన వచ్చే సన్నివేశాలు అందరినీ కడుపుబ్బా నవ్విస్తాయి. వివేక్ సాగర్ సంగీతం సినిమాకు స్పెషల్ హైలైట్. 'హను-మాన్'కు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్' సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్‌లో ఉంది. ఈ సినిమాలో హనుమంతుడి పాత్రలో ఎవరు నటిస్తారనేది మాత్రం సస్పెన్స్" అని చెప్పారు.

అనాథలే స్టార్స్

సంజయ్ శ్రీరాజ్‌ను హీరోగా, ప్రియా శ్రీనివాస్ హీరోయిన్‌గా నటించిన 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు ధర్మ మాట్లాడుతూ 'నెల్లూరులో చిత్రాన్ని నిర్మించాం. ఓ గల్లీలో నివసించే అనాథలు ఎదుర్కొనే సమస్యలను



చిత్రంలో వివరించాం' అని చెప్పారు. చిత్ర నిర్మాత డాక్టర్ అరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ 'క్రైమ్ డ్రామా చుట్టూ చిత్రకథ నడుస్తుంది. ఇందులో నాలుగు పాత్రలు ప్రముఖంగా ఉంటాయి. అనాథలైన వారి జీవితాలు ఎలా ఎవరి వల్ల మలుపు తిరిగిందో చూపించాం. మాస్ ఆడియన్స్‌కు నచ్చేసినిమా ఇది' అని చెప్పారు.

దర్శకధీరుడిపై డాక్యుమెంటరీ



దర్శకధీరుడు రాజమౌళిపై ఓ డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. రాఘవ్ ఖన్నా దర్శకత్వంలో 'ద మోడరన్ మాస్టర్స్' పేరుతో ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ డాక్యుమెంటరీని నిర్మిస్తోంది. ఆగస్టు 2న ఇది విడుదల కానుంది. దర్శకుడిగా రాజమౌళి ప్రయాణాన్ని.. ఆయన ఇండియన్ సినిమాపై చూపిన ప్రభావాన్ని ఇందులో చూపించనున్నారు. ఈ డాక్యుమెంటరీలో రాజమౌళి గురించి ఆయన బంధుమిత్రులు, దర్శకులు జేమ్స్ కామెరూన్, రుస్సో బ్రదర్స్, హీరోలు రానా, ప్రభాస్ తమ అభిప్రాయాలను తెలియజేయనున్నారు.

బడ్డీ హార్ట్ టచింగ్ సాంగ్



అల్లు శిరీష్ నటించిన తాజా చిత్రం 'బడ్డీ' ఈ నెల 26న విడుదల కానుంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని జ్ఞానవేల్ రాజా, అధన నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకుడు. ఈ సినిమా నుంచి 'చూసాలే నాలో నీ కలనే.. దాచాలే దాచాలే నాలో ఆ కలనే' అంటూ సాగే ఈ హార్ట్ టచింగ్ సాంగ్‌ను సాయి హేమంత్ రాశారు. సంగీత దర్శకుడు హిప్ హాప్ తమిళ స్వరపరిచి ఐరా ఉడిపితో కలసి పాడారు. గాయత్రి భరద్వాజ్, అజ్మల్, అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్‌కుమార్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నేహా జ్ఞానవేల్ రాజా సహ నిర్మాత.

ఆధారాలు సమర్పించండి..



హీరో రాజ్‌తరుణ్‌పై ఫిర్యాదు చేసిన మహిళకు నోటీసులు

సినీ హీరో రాజ్‌తరుణ్ తనను మోసగించాడంటూ ఫిర్యాదు చేసిన లావణ్య అనే మహిళకు నార్సింగ్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలను విచారణ నిమిత్తం తమకు సమర్పించాలని నోటీసులో పేర్కొన్నారు. లావణ్య ఆధారాలు సమర్పిస్తేనే ఈ కేసు దర్యాప్తులో పురోగతి ఉంటుంది. లేదంటే కోర్టు అనుమతితో పోలీసులు కేసును చట్ట ప్రకారం మూసివేస్తారు.

శేఖర్ కమ్ముల చేతుల మీదుగా...



సాయితేజ కల్వకోట, పావని కరణమ్ జంటగా నటిస్తున్న చిత్రం 'శైలం పిలగా'. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ్య చిత్రాన్ని యాడ్ ఫిల్మ్‌మేకర్ ఆనంద్ గుర్రం దర్శకత్వంలో రామకృష్ణ బొదుల నిర్మించారు.శుక్రవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సోడు సోడు' పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ కమ్ముల మాట్లాడుతూ 'ఈ పాటకు మంచి సాహిత్యంతో పాటు ఆకట్టుకునే సంగీతం తోడైంది' అని చెప్పారు. 'పూర్తి స్థాయి కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రమిది" అని నిర్మాత రామకృష్ణ బొదుల తెలిపారు. ఈ పాటకు ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి సాహిత్యం అందించగా, యశ్వంత్ నాగ్‌నారు సంగీతం అందించారు. ఈ చిత్రానికి ఎడిటర్: రవితేజ కుర్మన, డీఓపీ: సందీప్ బొద్దుల.

దిక్సూచి

తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉద్దేశించినకౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. టీజీఈఏపీ సెట్/ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ వస్తే ఇబ్బంది ఏమీ లేదు. కోరుకున్న కాలేజీలో, అనుకున్న బ్రాంచీలో సులువుగా సీటు పొందవచ్చు. మధ్యస్థంగా ర్యాంకు వచ్చిన అభ్యర్థులకే కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఎలా చేస్తే, మంచి కాలేజీలో, కోరుకున్న బ్రాంచీలో సీటు వస్తుందన్నది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురయ్యే ప్రశ్న. ఈ విషయంలో నిపుణుల మాటేమిటో చూద్దాం.

ఇంజనీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ జాగ్రత్తలు



ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలైనప్పుడు ఇరవై నుంచి ముప్పయ్ ఆప్షన్లు పెట్టుకుంటే చాలు అని ఎక్కువమంది విద్యార్థులు అనుకుంటారు. అయితే అది తప్పని కౌన్సెలింగ్ నిర్వాహకులు పదేపదే చెబుతున్నారు. నిజానికి వందల కొద్ది ఆప్షన్లు పెట్టుకునే అవకాశం ఉంది. అలాంటప్పుడు కేవలం కొన్ని ఆప్షన్లు మాత్రమే పెట్టుకుంటే, నష్టం జరిగే అవకాశమే ఎక్కువ. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ర్యాంకు వచ్చినప్పుడు విద్యార్థులు కనీసం రెండు, మూడు వందలు, వీలైతే అంతకన్నా ఎక్కువ ఆప్షన్లు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పకుండా వస్తాయన్న వాటికితోడు, అటూ ఇటూగా రావడానికి అవకాశం బాగా ఉన్న కాలేజీలు, బ్రాంచీలను కూడా ఎంచుకోవాలి. ప్రత్యేకించి మనకు రాదనుకున్న బ్రాంచ్ లేదా కాలేజీకి ఎవరూ ఆప్షన్ పెట్టుకోని పక్షంలో పరిస్థితి అనుకూలిస్తే మనకే దక్కవచ్చు.

అవకాశం ఒక్కసారే: ర్యాంక్ పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ మంచి కాలేజీలు, కోర్సుల విషయంలో రాజీ పడాల్సిన పని లేదు. మనకు నచ్చిన కాలేజీ లేదంటే కోర్సు నుంచి ఆప్షన్లు ఆరంభించవచ్చు. ర్యాంకుల ఆధారంగా మాత్రమే సీట్ల కేటాయింపు ఉంటుంది. అంటే మొదటి ర్యాంక్ తరవాత రెండో ర్యాంక్ క్యాండిడేట్ ఇచ్చుకున్న ఆప్షన్ల ఆధారంగా అలాట్‌మెంట్ ఉంటుంది. ఉదాహరణకు వందో ర్యాంక్ వచ్చిన అభ్యర్థి ప్రత్యేకించి నచ్చిన కాలేజీలను తనిష్టం వచ్చిన రీతిలో పెట్టుకున్నాడని అనుకుందాం. ఆ అభ్యర్థికి ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం సీటు కేటాయింపు జరుగుతుంది. అంటే ఆ వ్యక్తిని వందో అభ్యర్థిగా పరిగణిస్తుంది. తనకు ముందున్న 99 మందికి సీట్ల కేటాయింపు పూర్తయ్యాక ఇతని వంతు వస్తుంది. అప్పుడు సీటు కేటాయింపు ఆ వ్యక్తి పెట్టుకున్న మొదటి ఆప్షన్ నుంచి ఆరంభమవుతుంది. ఆప్షన్ నెంబర్ 1, 2, 3.. అలా మొదలవుతుంది. ఆప్షన్ 30 దగ్గర క్లిక్ కావచ్చు. లేదంటే 200 వద్ద క్లిక్ కావచ్చు. ఆ ఆప్షన్‌గా పెట్టుకున్న కాలేజీ, కోర్సులో సీటు లభిస్తుంది. వందో వ్యక్తిగా మాత్రమే ఆ అభ్యర్థికి కేటాయింపు ఆరంభమవుతుంది. ముఖ్యంగా ఈ వెబ్ కౌన్సెలింగ్‌లో గరిష్ఠంగా ఆప్షన్లకు అవకాశం ఇవ్వడం అందుకోసమేనని గుర్తించాలి. అసలు ఒక్కరూ ఆప్షన్ పెట్టుకోనందున కొన్ని సీట్లు విగిలిపోయాయని చెబుతూ ఉంటారు. అలాగే ఒక్కరు కూడా చేరని కాలేజీలు లేదా బ్రాంచీల వివరాలను కౌన్సెలింగ్ నిర్వాహకులు అధికారికంగానే ప్రకటిస్తుంటారు. ఆ కాలేజీలు లేదా ఆ గ్రూపులు కొన్ని అంత డిమాండ్ లేనివి కావచ్చు. అలాగే డిమాండ్ ఉన్నప్పటికి రాదని కొందరు ఆప్షన్లుగా ఇచ్చుకుని ఉండకపోవచ్చు. కారణం ఏమైనా ఆ సీట్లు మొదటి రౌండ్‌లో మిగిలిపోయాయన్నది వాస్తవం.

మొదటి అవకాశమే మంచిది: ఇలాంటి వెబ్ కౌన్సెలింగ్‌లో తొలి ఎంపికే కీలకం. రెండోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇచ్చినప్పటికీ, అప్పుడు ఛాన్సులు తక్కువ. కేవలం మిగిలిన సీట్లకు మాత్రమే పోటీపడాల్సి వస్తుంది. అందువల్ల మొదటి కౌన్సెలింగ్ సమయంలోనే కొద్దిగా తెలివిగా వ్యవహరించాలి.

లాస్ట్ ఇయర్ కటాఫ్ చూడాలి: కాలేజీలు, సీట్లవారీగా గత ఏడాది కేటాయింపు సమాచారం చూస్తే మంచిది. అయితే ఇది కేవలం గైడింగ్ ఫ్యాక్టర్ మాత్రమే. ఈ ఏడాది కూడా అదే మాదిరిగా కేటాయింపు జరగాలని లేదు. ప్రత్యేకించి ప్రసిద్ధ కాలేజీల్లో మాత్రం ర్యాంకింగ్‌లో కొద్దిగా అటూ ఇటూగా మాత్రమే మారుతుంది.



ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు
రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్
ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 7 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 10 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 12
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 13
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 16
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 17 - 22
- **తరగతులు ప్రారంభం:** జూలై 19 నుంచి
- **వెబ్‌సైట్:** cets.apsche.ap.gov.in/

తెలంగాణ
ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 12 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 6 నుంచి 13 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 15 వరకు
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 15
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 19
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 19 - 23
- **వెబ్‌సైట్:** tgeapcet.nic.in

జయశంకర్ వర్సిటీలో పాలిసెట్ ప్రవేశాలు

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- వ్యవసాయ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణ పాలిసెట్ 2024 (అగ్రికల్చర్ స్ట్రీమ్) ర్యాంక్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి ప్రోగ్రామ్‌లో 60 శాతం సీట్లు కేటాయించారు. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి.

కౌన్సెలింగ్ షెడ్యూల్: తెలంగాణ పాలిసెట్ 2024(అగ్రికల్చర్ స్ట్రీమ్)లో 447 నుంచి 19998 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 10న, 20015 నుంచి 46924 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 11న, 47062 నుంచి 68151 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 12న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. కౌన్సెలింగ్ ప్రక్రియ ఉదయం తొమ్మిదిన్నరకు ప్రారంభమౌతుంది.

- **కౌన్సెలింగ్ వేదిక:** యూనివర్సిటీ ఆడిటోరియం, పీజేటీఎస్ఏయూ క్యాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్
- **ఎంపికైన అభ్యర్థులు చెల్లించాల్సిన ఫస్ట్ సెమిస్టర్ ఫీజు:** యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో రూ.19,460; ప్రైవేట్ అనుబంధ కళాశాలల్లో రూ.22,210.
- **వెబ్‌సైట్:** www.pjtsau.edu.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/r1mnRyKలో చదవండి.



ఈవో రామారావు ఆధ్వర్యంలో అమ్మవారికి తొలిసారె తీసుకెళ్తున్న ఆలయ సిబ్బంది



నిండుకుండలా పోలవరం కాల్వ (ఇన్‌సెట్‌లో) రంగన్నగూడెంలో గోదావరికి పూజలు చేస్తున్న నీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ

గలగలా గోదారి

పట్టిసీమ నుంచి పరుగులు పెడుతున్న గోదావరి

* పోలవరం కాల్వ మీదుగా కొత్తూరు తాడేపల్లి వరకూ..
* నేడు పవిత్ర సంగమానికి..
* ఇప్పటి వరకు 0.8 టీఎంసీల నీరు లిఫ్ట్
* రైతుల మోముల్లో చిగురిస్తున్న ఆశలు
* ప్రకాశం బ్యారేజీకి ఇక జలకళ

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : పట్టిసీమ నుంచి గోదావరి పరవళ్లు తొక్కుతోంది. పోలవరం కాల్వ మీదుగా కృష్ణానదిలో కలిసేందుకు పరుగులు పెడుతోంది. పట్టిసీమ వద్ద ఈనెల 3వ తేదీన 21 పంపులను ఆన్ చేసి వదిలిన నీరు ఆదివారం పవిత్ర సంగమం వద్ద కృష్ణానదిలోకి చేరనుంది. 8500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే, కాల్వల పరిస్థితిని అంచనా వేసుకుని పంపులను ఆన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కృష్ణానదిలోకి 0.8 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టాన్ని, పోలవరం కాల్వ పరిస్థితిని అంచనా వేసుకుని ఆ పంపులను కుదించారు. మొత్తం 17 పంపులు ఇక్కడ పనిచేస్తున్నాయి. ప్రస్తుతం 6018 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి నీరు శనివారం నాటికి విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి వరకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో పవిత్ర సంగమం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది.

రైతుల్లో ఆనందం

పట్టిసీమ నుంచి నీరు వస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగుకు సమాయత్తమవుతున్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే పట్టిసీమ నుంచి నీటిని తీసుకుంది. కాగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు నీరు ఇవ్వలేకపోవడంతో రైతులు అధికారులను నిలదీస్తున్నారు. దీంతో జలవనరుల శాఖ అధికారులు సైతం పట్టిసీమ నీటిపైనే ఆశలు పెట్టుకున్నారు.

తూర్పు డెల్టాకు పండగే..

ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటి సామర్థ్యం 3.07 టీఎంసీలు. ప్రస్తుతం ఇక్కడ రెండు టీఎంసీల నీరే అందుబాటులో ఉంది. ఈ నీటిని కృష్ణాడెల్టా, గుంటూరు జిల్లాలోని పశ్చిమ డెల్టాకు అందజేయాలి. ఈ రెండు జిల్లాల్లోనూ జూన్ ముగిసి జూలై వచ్చిన వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. ఇక బ్యారేజీ వద్ద నీటిమట్టం తగ్గుతున్నప్పుడు ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు ఆ ప్రాజెక్టులోనూ నీటిమట్టం దారుణంగా పడిపోయింది. బ్యారేజీకి దిగువన ఉన్న తూర్పు డెల్టాలో మొత్తం 13.08 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇక్కడ ఖరీఫ్‌లో సాగుకు 155.40 టీఎంసీల నీరు అవసరమవుతుంది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 3.07 టీఎంసీలు, పులిచింతల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 45.77 టీఎంసీలు. ఇందులో ప్రస్తుతం 4 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఈ ఏడాది ఎగువ నుంచి ఇన్‌ఫ్లో రాకపోవడంతో సాగునీటి సమస్య ఏర్పడింది.

తొలిసారె తెస్తిమమ్మా..

ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు ప్రారంభం

* తొలిసారె సమర్పించిన ఆలయ సిబ్బంది
* కనకదుర్గానగర్ నుంచి ఊరేగింపుగా అమ్మ సన్నిధికి..
* వారాహి నవరాత్రులకు శ్రీకారం

8లో..



దుర్గమ్మ ఉత్సవమూర్తి

ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వైదిక సిబ్బంది, పరిపాలన సిబ్బంది, వారి కుటుంబసభ్యులు అమ్మవారికి తొలిసారె సమర్పించారు. కనకదుర్గానగర్ నుంచి ఊరేగింపుగా సారెను తెచ్చి, అమ్మకు సమర్పించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది ప్రత్యేకంగా వారాహి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈనెల 15వ తేదీ వరకూ జరిగే ఉత్సవాలను శనివారం ప్రారంభించారు.



అమ్మ వేషధారణలో చిన్నారి



ఇక ఈజీగా ఇసుక

ఇసుక కొనాలంటే కష్టం.. కష్టమైనా కొందామంటే అసలు దొరుకుతుందా లేదా అనే సందేహం.. రూ.వేలల్లో ఖర్చు చేసినా సమయానికి అందుతుందా లేదా అనే భయం.. ఓపక్క వైసీపీ నాయకుల అనధికారిక తవ్వకాలు.. మరోపక్క లారీలకొద్దీ అక్రమ విక్రయాలు.. ఇసుక విధానంలో ఈ గడ్డు పరిస్థితికి చరమగీతం పాడి, కొత్త విధానానికి టీడీపీ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందరికీ ఈజీ ఉచిత ఇసుక విధానాన్ని సోమవారం నుంచి ప్రారంభించనుంది. ఎక్కడా అక్రమాలకు తావులేకుండా నిర్దేశిత నామమాత్రపు ధరలతో ఇసుకను సులభంగా తీసుకెళ్లేందుకు రాచమార్గాన్ని పరిచింది.

జిల్లాలో ఎనిమిది స్టాక్ యార్డులు

* అందుబాటులో 5,54,384 మెట్రిక్ టన్నులు
* వినియోగదారులు వాహనం సమకూర్చుకుంటే చాలు
* నామమాత్రపు చార్జీలతో ఇసుక తీసుకెళ్లొచ్చు
* చార్జీలు మొత్తం పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లకే..
* గ్రామాల్లో అయితే, ఎండ్లబండిపై తోలుకోవచ్చు
* జిల్లా వినియోగదారులపై భారీగా తగ్గిన భారం

రేపటి నుంచి ఉచిత ఇసుక విధానం అమలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఉచిత ఇసుక విధానం సోమవారం నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా స్టాక్ యార్డుల్లో 5,54,384 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. కాగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నుల ఇసుకే తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇందుకోసం వాహనాన్ని వినియోగదారుడే సమకూర్చుకోవాలి. ఇక స్టాక్ యార్డుల నుంచి ఇసుకను లోడింగ్ చేసే వాహనాల రవాణా చార్జీలను ప్రభుత్వమే నిర్దేశించింది. అంతకంటే ఒక్క పైసా కూడా అదనంగా వినియోగదారుడి నుంచి వసూలు చేయటానికి వీల్లేదు. వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తక్షణం రవాణా వాహన యజమానిపై చర్యలు తీసుకుంటారు.

అందుబాటులో 5,54,384 మెట్రిక్ టన్నుల ఇసుక

జిల్లావ్యాప్తంగా ఎనిమిది స్టాక్ యార్డుల్లో ప్రస్తుతం ఇసుక నిల్వలు అందుబాటులో ఉన్నాయి. మరికొద్ది రోజుల్లో ఈ సంఖ్యను పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. పెండ్యాల స్టాక్ యార్డులో 29,672 మెట్రిక్ టన్నులు, మాగల్లు స్టాక్ యార్డులో 54,549, కొడవటికల్లు స్టాక్ యార్డులో 14,570, అల్లూరుపాడులో 4,560, అనుమంచిపల్లిలో 85,230, పోలంపల్లి స్టాక్ యార్డులో 1,383, కీసర స్టాక్ యార్డులో 2,24,555, మోగులూరు స్టాక్ యార్డులో 1,39,865 మెట్రిక్ టన్నుల మేర ఇసుక అందుబాటులో ఉంది. మొత్తంగా ఎనిమిది స్టాక్ యార్డుల్లో 5,54,384 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది.

వీటిలో ఇసుకను ఉచితంగా పొందవచ్చు. నామమాత్రపు నిర్వహణ ఖర్చు మాత్రమే చెల్లించాలి. ఈ మొత్తం కూడా స్థానిక గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు వెళ్తుంది.

రవాణా చార్జీలూ నామమాత్రమే..

ఇసుక రవాణాకు అవసరమయ్యే వాహనాన్ని వినియోగదారుడే ఏర్పాటు చేసుకోవాలి. రవాణా చార్జీలకు ఒక్క పైసా కూడా అదనంగా చెల్లించనవసరం లేదు. అలాగే, గ్రామాల్లోని ప్రజలు తమ సొంత అవసరాలకు కానీ, కమ్యూనిటీ అవసరాలకు కానీ తమకు అందుబాటులో ఉన్న వాగులు, వంకలు, నదీ ప్రాంతాల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చు. ఎడ్లబండిపై మాత్రమే తీసుకెళ్లే అవకాశం ఉంటుంది.

అంచనా చార్జీలు ఇలా..

జిల్లావ్యాప్తంగా స్టాక్ యార్డుల్లో ఎంత వసూలు చేయాలనే దానిపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. పెండ్యాల్ స్టాక్ యార్డు పరిధిలో టన్ను ఇసుకకు నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.32, ఎస్‌జీఎస్టీ రూ.15, రవాణా చార్జీ రూ.98 కలిపి సుమారు రూ.315 ఖర్చవుతుంది. మాగల్లు ఇసుక యార్డ్ పరిధిలో నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.20, ఎస్‌జీఎస్టీ రూ.11, రవాణా చార్జీ రూ.29 కలిపి మొత్తం టన్నుకు సుమారు రూ.230 అవుతుంది. కొడవటికల్లు ఇసుక యార్డు పరిధిలో టన్నుకు నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.23, ఎస్‌జీఎస్టీ రూ.12, రవాణా చార్జీ రూ.49 కలిపి మొత్తం సుమారు రూ.255 అవుతుంది. అల్లూరుపాడు ఇసుక యార్డు పరిధిలో నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.21, ఎస్‌జీఎస్టీ రూ.14, రవాణా చార్జీ రూ.34 కలిపి మొత్తం సుమారు రూ.235 అవుతుంది. అనుమంచిపల్లి ఇసుక స్టాక్ యార్డు పరిధిలో నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.32, ఎస్‌జీఎస్టీ రూ.15, రవాణా చార్జీ రూ.98 చొప్పున మొత్తం సుమారు రూ.315 అవుతుంది. పోలంపల్లి స్టాక్ యార్డు పరిధిలో టన్నుకు నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.17, ఎస్‌జీఎస్టీ రూ.10, రవాణా చార్జీ రూ.15 కలిపి మొత్తం టన్నుకు సుమారు రూ.210 అవుతుంది. కీసర స్టాక్ యార్డు పరిధిలో టన్నుకు నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.34, ఎస్‌జీఎస్టీ రూ.15, రవాణా చార్జీ రూ.108 కలిపి మొత్తం సుమారు రూ.330 అవుతుంది. మొగులూరు ఇసుక స్టాక్ యార్డు పరిధిలో టన్నుకు నామమాత్రపు ఫీజు రూ.166, సీజీఎస్టీ రూ.21, ఎస్‌జీఎస్టీ రూ.11, రవాణా చార్జీ రూ.39 కలిపి మొత్తం టన్నుకు సుమారు రూ.245 అవుతుంది. కాగా, ఉచిత ఇసుక విధానంపై చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సృజన పాల్గొని ఇసుక విధానం సన్నద్ధత గురించి వివరించారు. మైనింగ్ శాఖ, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, సెబ్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లామని చెప్పారు.

పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

స్టాక్ యార్డుల్లో రోజూ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు

* వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నులు
* నిషేధిత కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

8లో..

జిల్లా ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్



కటౌట్.. సెంచరీ నాటౌట్

నందిగామ రూరల్, జూలై 6 : నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటుచేసిన క్రికెటర్ ధోనీ కటౌట్ చూపరులను ఆకట్టుకుంటోంది. ఎంఎస్ ధోనీ జన్మదినం సందర్భంగా ఇక్కడి అభిమానులు ఏటా కటౌట్ కట్టి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈసారి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది 77 అడుగుల కటౌట్ ఏర్పాటు చేయగా, ఈసారి 100 అడుగులతో ఏర్పాటు చేశారు. ఆదివారం ధోనీ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు బైక్ ర్యాలీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సాయికుమార్, భువన్, మోహన్‌సాయి, సిద్ధు, ప్రేమ్‌సాయి, దినకర్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

నియంత్రణకు కఠిన చట్టాల అమలు

* వ్యసన వ్యతిరేక వాకథాన్‌లో మంత్రి సత్యకుమార్
* భారీగా హాజరైన నగరవాసులు

8లో..



ఎమ్మెల్యేగా నేను...

తన మార్కు అభివృద్ధివైపు యార్లగడ్డ పయనం

ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా గన్నవరంలో అడుగులు

* తొలుత అశోక్ లేల్యాండ్ పునఃప్రారంభంపై దృష్టి
* మల్లవల్లి పారిశ్రామికవాడకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి
* నియోజకవర్గ యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం
* సాగునీటి కోసం రూ1.10 కోట్లతో మోటార్లు
* సొంత డబ్బు పెట్టేందుకు సైతం సిద్ధం

తాను మాటలకే పరిమితమైన రాజకీయ నాయకుడిని కాదని, చేతల మనిషినని నిరూపించుకుంటున్నారు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు. ఎమ్మెల్యేగా గెలిచిన క్షణం నుంచి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిస్తూ తనదైన మార్కు చూపిస్తున్నారు.



నియోజకవర్గ మ్యాప్‌ను పరిశీలిస్తూ అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : గన్నవరంలో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించవచ్చని, కనీసం 15 వేల మంది నియోజకవర్గ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఎన్నికల సమయంలోనే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కార్యాచరణ ప్రారంభించారు. తొలుత మల్లవల్లి పారిశ్రామికవాడపై దృష్టి సారించారు. వైసీపీ హయాంలో ఈ పారిశ్రామికవాడ కళ తప్పింది. ఇక్కడ ప్రధాన సమస్యలను గాలికొదిలేయడంతో పారిశ్రామికవేత్తలు ఇటువైపు చూడటానికి కూడా ఇష్టపడలేదు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి ప్రారంభించిన అశోక్ లేల్యాండ్ వంటి కంపెనీలు సైతం మూతపడ్డాయి. దీంతో వెంకట్రావు ముందుగా మల్లవల్లిపై దృష్టిపెట్టారు. అశోక్ లేల్యాండ్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపారు. కంపెనీ తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తానన్నారు. దీంతో ఆగస్టు నుంచి తిరిగి ఉత్పత్తి ప్రారంభించేందుకు అశోక్ లేల్యాండ్ సిద్ధమవుతోంది.

భూముల ధరలపై దృష్టి

అనంతరం మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌లో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టిపెట్టారు. ఇక్కడ భూముల ధరలు బయట కంటే రెట్టింపు ధరలు పలుకుతుండటం, ఇతర సమస్యలను ఇటీవల 30 మంది పారిశ్రామికవేత్తలు ఎమ్మెల్యేకు వివరించారు. ఆ సమస్యలను పరిష్కరించే దిశగా యార్లగడ్డ కృషి చేస్తున్నారు. గతంలో టీడీపీ హయాంలో ఎకరా రూ.16 లక్షలకు, ఆ తర్వాత రూ.35 లక్షలకు పెరిగింది. వైసీపీ వచ్చాక అడ్డగోలుగా - మిగతా 8లో



ఆరోగ్యానికి 'పెట్'బడి

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జిల్లావ్యాప్తంగా పశు వైద్యశాలల్లో శనివారం పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. రకరకాల జాతి కుక్కలతో పాటు ముద్దులొలికే పెంపుడు పెట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.





అమ్మవారికి ఆషాఢ సారె తీసుకొచ్చిన మహిళలు

ఆషాఢ మహోత్సవాలు ప్రారంభం

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు తొలి సారె సమర్పించిన ఆలయ వైదిక, పరిపాలన సిబ్బంది

▸▸ తొలిరోజు సారె సమర్పణలో పాల్గొన్న 1650మంది భక్తులు

వన్‌టౌన్, జూలై 6: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక ఆషాఢ మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మేళతాళాలు, వేద ఘోష, భక్తుల కోలాహలం మధ్య దుర్గమ్మకు సారె సమర్పణలు ప్రారంభమ య్యాయి. ఆలయ వైదిక సిబ్బంది, పరిపాలన సిబ్బంది కుటుంబసభ్యులతో కలిసి ఆషాఢమాస తొలి సారెను సమర్పించారు. కనకదుర్గానగర్ నుంచి సుగంధ పరిమళద్రవ్యాలు, పసుపుకుంకుమలు, గాజులు, చీరలు, పండ్లు, తీపిపదార్థాలను పళ్లాల్లో పెట్టుకుని ఊరేగింపుగా సారెను తీసుకుని ఇంద్రకీలాద్రిపైకి చేరుకు న్నారు. ఈవో కేఎస్ రామారావు, దేవస్థానం స్థానాచార్యుడు శివప్రసాదశర్మ, ప్రధాన అర్చకుడు దుర్గాప్రసాద్, ముఖ్య అర్చకులు శ్రీనివాసశాస్త్రి, శంకర శాండిల్య, యజ్ఞనారాయణ సారె సమర్పణలో పాల్గొన్నారు. మహామండపం ఆరో అంతస్థులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారి ఉత్సవమూర్తిని ఉంచి పూజలు చేశారు. తొలిరోజు మొత్తం 1650 మంది భక్తులు సారె సమర్ప ణలో పాల్గొన్నారు. ప్రసాద పంపిణీని ఈవో రామారావు పరిశీలించారు.

వారాహి నవరాత్రులు ప్రారంభం

ఆషాఢం సందర్భంగా ఆలయంలో వారాహి నవరాత్రులు ప్రారంభించారు. నవరాత్రులను అంతర్గతంగా అర్చక బృందమే 15వ తేదీ వరకు నిర్వహిస్తోంది.

పట్టుచీరలకు జీఆర్ కోడ్ రశీదులు

దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణలలో వచ్చే పట్టుచీరలకు ఈ ఏడాది నుంచి ప్రత్యేకంగా జీఆర్ కోడ్ రశీదును ఇస్తున్నారు. కార్యక్రమాన్ని అమ్మవారి దర్శనానికి వచ్చిన దేవదాయ కమిషనర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సత్యనారాయణ ప్రారంభిం చారు. భక్తులు తెచ్చిన పట్టుచీరలకు ఈవో కేఎస్ రామారావు జీఆర్ కోడ్ రశీ దులను అందజేశారు.

అమ్మవారిని దర్శించుకున్న శివస్వామి

దుర్గమ్మను తాళ్లాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్‌చంద్ కుటుంబసభ్యులతో వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఈవో తదితరులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. గ్రంధరచయిత పురాణపండ శ్రీనివాస్ రాసిన మంత్రపేటిక పుస్తకాన్ని ధర్మపథం వేదికపై వీణాత్రయం కచేరీకి ముందు వీణాత్రయంతో కలిసి ఈవో రామారావు ఆవిష్కరించారు. వారాహి నవరాత్రుల్లో విశేషార్చనలు చేసే ముత్తైదువలకు గ్రంథాన్ని ఉచితంగా ఇస్తామని తెలిపారు.

విరాళాల సేకరణకు కౌంటర్ ఏర్పాటు చేయాలి

దేవస్థానంలో ఆషాఢసారెలు స్వీకరించే మహామండపం ఆరో అంతస్థులో విరాళాల సేకరణకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. సారె స్వీకరణ సమయంలో దేవస్థానం సిబ్బందిని విరాళాలు తీసుకోమని అడిగితే కొండపైన ఉన్న ఆర్జిత సేవా కేంద్రంలోకి వెళ్లాలని చెబుతున్నారని దీంతో అక్కడకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు.







పూజల్లో పాల్గొన్న భక్తులు

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

▸▸ నియంత్రణకు కఠిన చట్టాల అమలు: మంత్రి సత్యకుమార్

లబ్బీపేట, జూలై 6: మాదక ద్రవ్యాలను కూకటివేళ్లతో పెకిలిం చేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తోందని మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. జగన్నాథ రథయాత్ర-2024 సంద ర్భంగా ఇస్కాన్ విజయ వాడ, ఎర్త్ హీరోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వ్యసన వ్యతిరేక వాకథాన్-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. వాకథాన్‌ను ప్రారంభించిన మంత్రి మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత జీవన శైలిని ప్రోత్సహించ డం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇస్కాన్ సంస్థ మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు యువతకు డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వాకథాన్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడి యం నుంచి పీవీపీ మాల్, నిర్మల కాన్వెంట్, ఆర్‌ఆర్ దర్బార్ మీదుగా తిరిగి స్టేడి యానికి చేరుకుంది. ఇస్కాన్ అధ్యక్షుడు చక్రధారిదాస్, సభ్యులు పాల్గొన్నారు.



వాకథాన్‌లో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

వాసుదేవరెడ్డి, కొడాలి నాని, మాధవీలతారెడ్డిపై కేసు

▸▸ తన తల్లి మరణానికి కారణమయ్యారని గుడివాడవాసి దుగ్గిరాల ప్రభాకర్ ఫిర్యాదు

గుడివాడ: తన తల్లి మరణానికి రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, కృష్ణాజిల్లా పూర్వ జాయింట్ కలెక్టర్ మాధవీ లతారెడ్డి కారణమయ్యారని గుడివాడ ఆటోనగర్‌కు చెందిన దుగ్గిరాల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదుపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. తన తల్లి మరణానికి కారణమయ్యారని, కొడాలి నాని అనుచరులు బెదిరించారని, తన గోడౌన్‌లోని మద్యం కేసులను పగులగొట్టి, తగలబెట్టా రని గతంలో తాను ఫిర్యాదు చేస్తే అప్పుడు పోలీసులు కేసు నమోదు చేయలేదని దుగ్గిరాల ప్రభాకర్ ప్రభాకర్ తెలిపారు. గోడౌన్ అక్రమ తరలింపును ప్రశ్నించినం దుకు తన తల్లి సీతామహాలక్ష్మిని ఆనాటి బేవరేజస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, అప్పటి కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మాధవీలతారెడ్డి, కొడాలి నాని తీవ్రంగా దుర్భాషలాడారని, దీంతో మనస్థాపానికి గురై ఆమె మృతి చెందిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేస్తే సాక్ష్యాధారాలతో రావాలని పోలీసులు ఆదేశించారని తెలిసింది. పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించ డంతో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



మాట్లాడుతున్న దుగ్గిరాల ప్రభాకర్

వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు..రక్షణ కల్పించండి: దుగ్గిరాల

"నాకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయిస్తే, వైసీపీ నేతలు పేర్లు ఎందుకు పెట్టావంటూ రాత్రంతా ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు. వారి బెదిరింపులతో నాకు ప్రాణ భయం పట్టుకుంది. వారి నుంచి రక్షణ కల్పిం చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాస్తా. వారి దృష్టికి సమస్యను తీసుకెళ్తా." అని దుగ్గిరాల ప్రభాకర్ విలేకరులకు తెలిపారు.

ఇరురాష్ట్రాల సీఎంల సమావేశంపై

జగన్ రెడ్డి పెడబొబ్బలు: దేవినేని ఉమా

గొల్లపూడి, జూలై 6: దశాబ్దానికి పైగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సమస్యలు, పునర్విభజన చట్టంలోని అంశాలపై ఇరురాష్ట్రాల సీఎంలు సమావేశమైతే మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పులివెందులలో పెడబొబ్బలు పెడుతున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం గొల్లపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శిశుపాలుడిలా వైసీపీ నూరు తప్పులు చేయబట్టే ప్రజలు ఓటు అనే ఆయుధంతో శిరచ్ఛేదం చేశారన్నారు. బొత్స సత్యనారాయణ, పేర్ని నాని చిలకపలుకులు పలుకుతూ, పరాచికాలు ఆడుతున్నా రన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన పాపాలు, అవినీతి బట్టబయలవుతోందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి నెల్లూరు వెళ్లి మా పిన్నెల్లి మంచోడు ఈవీఎంలు పగలగొడితే తప్పేంటి అంటావా? నీ పరిజ్ఞానం, మానసిక పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు అర్థమైంది కానీ సోకాలు ఆపు జగన్‌రెడ్డీ మందులు సకాలంలో వేసుకుంటే మానసికస్థితి సరిగ్గా ఉంటుందని ఆయన హితవు పలికారు.

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.1.64 కోట్లు

పెనుగంచిప్రోలు, జూలై 6: తిరుపతమ్మ దేవస్థానంలో హుండీలను శని వారం తెరిచి లెక్కించగా రూ.1,64,77,583 నగదు, 83 గ్రాముల మిశ్రమ బంగారం, కేజీ 850 గ్రాముల మిశ్రమ వెండి ఆదాయంగా సమకూరాయని ఆలయ డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్‌నాయుడు తెలిపారు. 97 రోజులకు భక్తులు సమర్పించిన కాను కలని ఆయన పేర్కొన్నారు. లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ వాసు, ధర్మకర్తలు, కార్యాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎస్సైపై తాగుబోతు దాడి

రెడ్డిగూడెం, జూలై 6: రెడ్డిగూడెం ఎస్సై యు.గోవింద్‌పై రంగాపురం గ్రామానికి చెందిన విస్సంపల్లి సాల్మన్ మద్యం మత్తు లో దాడికి పాల్పడ్డాడు. ఈదాడిలో ఎస్సై తలపై స్వల్ప గాయమైంది. శనివారం రాత్రి పోలీసులు కుదప రోడ్డులోకి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు వెళ్లారు. ఆ సమయంలో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న సాల్మన్‌ను పోలీసులు ప్రశ్నిం చారు. అతను వారిని ప్రతిఘటించి తిరగబ డ్డాడు. దీంతో మరింత బలగంతో వచ్చి పోలీసులు అతడ్ని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. స్టేషన్ లోపల అతనికి ఎస్సై గోవింద్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహిస్తుండగా అతను అక్క డున్న కర్రతో ఎస్సై తలపై బలంగా మోదాడు. ఈఘటనపై కేసు నమోదు చేశారు. సమీ పంలో ఉన్న ఓ ప్రైవేట్ వైద్యుని వద్ద ఎస్సై చికిత్స చేయించుకున్నాడు.



తలపైన గాయానికి చికిత్స చేయించుకుంటున్న ఎస్సై యు.గోవింద్

పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేయనున్న స్టాక్‌యార్డులు

▸▸ వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నులు

▸▸ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

▸▸ ఎన్టీఆర్ జిల్లా ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ జి.సృజన

విజయవాడ లీగల్, జూలై 6: "రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలు చేయాలి. అందుకు మైన్స్ అండ్ జియాలజీ, ఇరిగేషన్, రవాణా, పొల్యూషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, సెబ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి." అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. ఉచిత ఇసుక విధానంపై అధికారులతో కలెక్టర్ సృజన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఉచిత ఇసుక విధానాన్ని సజావుగా అమలుచేసేందుకు అధికారు లకు ఆమె దిశానిర్దేశం చేశారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్టాక్‌యార్డులు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని, మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన వినియోగదారులకు ఇసుకను సరఫరా చేయాలని సూచించారు. వినియోగదారులే సొంతంగా వాహనాన్ని సమకూర్చుకో వాలన్నారు. ఇసుక తవ్వకం, లోడింగ్, స్టాక్‌యార్డుకు రవాణా, ర్యాంపు నిర్వహణ, చట్టబద్ధ పన్నులు, లెవీలకు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేయాలని, ఇందులో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని, నేరుగా జిల్లా, మండల పరిషత్‌లు, పంచాయితీలకు వెళ్తుందని తెలిపారు. స్టాక్‌యార్డుల్లో అందుబాటులో ఉన్న ఇసుక వివరాలు డీఎంజీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటా యని తెలిపారు. పర్యావరణ నియంత్రణలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వాయర్లలో పూడిక రూపంలో ఉన్న ఇసు కను వెలికితీసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

అనధికార రవాణా చేస్తే చర్యలు

అవసరమైన దానికంటే ఎక్కువగా ఇసుకను నిల్వ చేసినా, రీసేల్ చేసినా, ఇతర రాష్ట్రాలకు అనధికార రవాణా చేసినా, భవన నిర్మాణానికి కాకుండా ఫిల్లింగ్ లేదా ఇతర ప్రయోజనా లకు ఉపయోగించినా క్రిమినల్ కేసులు లేదా అధిక జరిమానాలు, కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సృజన హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై పోలీస్, సెబ్ విభాగాలతో సమన్వయం చేసుకొంటూ గట్టి నిఘా పెట్టాలని ఆదే శించారు. టెలికాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఏడీ కె.రామస్వామి, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీశంకర్, నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు, తిరువూరు ఆర్డీవో కె.మాధవి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

స్టాక్ యార్డు వద్ద
ధరలు ప్రదర్శించాలి

వీఆర్వో, వీఆర్ఏ, గ్రామ, వార్డు సచివాలయ అధికారు లతో ప్రతి స్టాక్‌యార్డ్‌కు ఇన్‌చార్జిలను నియమించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించారు. స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ(డీఎల్ఎస్‌సీ) నిర్ణయించిన ధరలను యార్డుల వద్ద ప్రదర్శించాలని, వినియోగదా రుల నుంచి డిజిటల్ చెల్లింపులు మాత్రమే స్వీకరించా లని, తప్పనిసరిగా పేమెంట్ రశీదు ఇవ్వాలని సూచిం చారు. వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలి పారు. డిమాండ్, సరఫరాకు అనుగుణంగా ఈ పరిమి తిపై డీఎల్ఎస్‌సీ ఎప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటుం దని తెలిపారు. వినియోగదారుడు ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్, ఇసుక డెలివరీ చిరునామా, వాహనం నంబరును ఇవ్వాలని ఆమె సూచించారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ ఆర్డర్ నదీ ప్రవాహాల నుంచి ఆయా గ్రామ పంచా యతీల పరిధిలోని ప్రజల సొంత అవసరాలకు, కమ్యూ నిటీ పనులకు ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను తీసుకెళ్లచ్చని తెలిపారు. అదీ యాంత్రిక పద్ధతుల్లో కాకుండా మాన్యు వల్ పద్ధతుల్లో మాత్రమే ఇసుకను వెలికితీయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

ఇదీ తేడా!





వైసీపీ ప్రభుత్వంలో కొత్త బైపాస్ రోడ్డు గోతుల్లో ఇరుక్కున్న లారీ, లోడు లారీని బయటకు లాగుతున్న యంత్రం



టీడీపీ కూటమి ప్రభుత్వమొచ్చాక గోతులు పూడుస్తూ మరమ్మతులు చేస్తున్న యంత్రం

వైసీపీ పాలనలో..

ఐదేళ్ల వైసీపీ పాలనలో రహదారుల మరమ్మతులకు చిల్లిగవ్వ కూడా వి దల్చలేదు. పట్టణంలోని కొత్త బైపాస్ రోడ్డు అధ్వానంగా ఉండేది. రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటంతో ట్రాఫిక్‌ను కొత్త బైపాస్ రోడ్డుకు మరల్చారు. దీంతో రహదారి మరింత ఛిద్రమై గుంతలు పెద్దవిగా మారాయి. దీంతో లారీలు, బస్సులు వెళ్లేందుకు కూడా అనువుగా ఉండేది కాదు. ప్రమాదాల బారిన పడి పలువురు ద్విచక్రవాహనదారులు ఆస్పత్రి పాలైన ఘటనలు కోకొల్లలున్నాయి.

టీడీపీ కూటమి ప్రభుత్వమొచ్చాక..

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే రాష్ట్రంలోని రహదారు లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశిం చింది. దీంతో కొత్త బైపాస్ రోడ్డులోని గుంతలకు మోక్షం కలిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో ఆర్ అండ్ బీ అధికారులు రహదారికి మరమ్మ తులు చేపట్టారు. దీంతో వాహనదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

- గుడివాడ

అట్టహాసంగా యార్లగడ్డ విజయోత్సవ ర్యాలీ

ఉంగుటూరు/గుణదల, జూలై 6: గన్నవరం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో వి జయం సాధించిన యార్లగడ్డ వెంకట్రావు విజయోత్సవ యాత్ర శనివారం సాయంత్రం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు రింగ్ నుంచి అట్టహాసంగా ప్రారంభమైంది. రింగ్ వద్ద మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహా నికి యార్లగడ్డ నివాళులర్పిం చారు. అనంతరం కార్లు, బైక్ లపై పెద్దసంఖ్యలో తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యార్లగడ్డ జిందా బాద్ అంటూ నినాదాలు చేస్తుండగా ఓపెన్‌టాప్ వాహనంపై నుంచి ప్రజలకు యార్లగడ్డ అభివాదం చేస్తూ కిక్కిరిసిన జనసందోహం మధ్య ర్యాలీ రింగ్ నుంచి ముందుకు సాగింది. అక్కడి నుంచి ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, కేసరపల్లి, గన్నవరం, చినఅవుటపల్లి, పెదఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టి పాడు, తేలప్రోలు, అంపాపురం, వీరవల్లి గ్రామాల మీదుగా హనుమాన్‌జంక్షన్ వరకు జాతీయరహదారిపై ర్యాలీ దిగ్విజయంగా కొనసాగింది. తమ అభిమాన నాయకుడికి గ్రామగ్రామాన ప్రజలు, కార్యకర్తలు గజమాలలతో ఘనస్వాగతం ప లికారు. మహిళలు హారతులతో నీరాజనాలు పట్టారు. గన్నవరం చేరుకున్న విజ యోత్సవ ర్యాలీకి పార్టీశ్రేణులు టపాసులు పేలుస్తూ, గజమాలలతో ఘనస్వాగతం పలికాయి. స్థానిక గాంధీబొమ్మసెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి యార్లగడ్డ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయరహదారి మీదుగా యాత్ర ముం దుకు సాగింది. పరిసర గ్రామాలనుంచి భారీగా తరలివచ్చిన ప్రజానీకంతోపాటు, ర్యాలీలోని వాహనశ్రేణితో జాతీయరహదారి కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



రామవరప్పాడు రింగ్ సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు

వన్‌టౌన్, జూలై 6: అగ్నివీర్ పథకం ద్వారా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ఉపాధి అధికారి బి.విక్టర్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 శాతం మార్కులతో లెక్కలు, భౌతికశాస్త్రం, ఆంగ్లం సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్(10+2), సైన్స్, ఇతర సబ్జెక్టులతో ఇంటర్మీడియట్, ఇంటర్ ఒకేషనల్, మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా (మెకానికల్, ఎలక్ట్రికల్)ఉత్తీర్ణులై ఉండాలని, శారీరక దారుఢ్యం, వైద్య ప్రమాణాలు సరితూగాలని అగ్నిపథ్ వాయు.సీడీఏసీ.ఇన్ ఆన్ లైన్ లింక్ ద్వారా ఈనెల 8 నుంచి 28 వరకు మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్ రాతపరీక్ష, ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఫిట్‌నెస్‌టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన చేసి ఎంపిక నిర్వహిస్తారని తెలిపారు.

కేడీసీసీబీలో అంతర్జాతీయ సహకార దినోత్సవం

మచిలీపట్నం, జూలై 6(ఆంధ్రజ్యోతి): రైతులకు, ఖాతాదారులకు కేడీసీసీబీ ద్వారా అత్యుత్తమ సేవలందిం చాలని కేడీసీసీబీ సీఈవో శ్యాంమనోహర్ అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంకులో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సప్తవర్ణ సహకార పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. గ్రామీణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం కోసం సహకార సం ఘాలు ఏర్పాటయ్యాయయని, గ్రామీణులకు సేవలు అందిస్తున్నాయని తెలి పారు. రైతులకు సేవలందించ డంతో సహకారసంఘాలు ముందంజలో ఉన్నాయన్నారు. సహకారసంఘాల్లో పనిచేసే ఉద్యోగులంతా సేవాభావంతో పని చేయాలని సూచించారు. ఉద్యో గులు, ఖాతాదారులతో ఆయన సహకార ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కేబీ రంగరాజు అంత ర్జాతీయ సహకార దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. బ్యాంక్ జీఎం బీఎల్ చంద్రశేఖర్, డీజీఎంలు పీజే ఎస్ ప్రభాకర్, పి.వరలక్ష్మి, అధికారులు, ఖాతాదా రులు పాల్గొన్నారు. జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయంలో డీసీవో కె.చంద్రశేఖరరెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.



సహకార పతాకానికి వందనం చేస్తున్న కేడీసీసీబీ సీఈవో శ్యాంమనోహర్,ఉద్యోగులు

ఆక్సిజన్ ప్లాంట్‌కు బడ్జెట్ కేటాయింపులు లేవు

▸▸ జీజీహెచ్ అదనపు డైరెక్టర్, సూపరింటెండెంట్ వెంకటేష్

వన్‌టౌన్, జూలై 6: ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్‌కు ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేవని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అదనపు డైరెక్టర్, సూపరింటెండెంట్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ నిర్వహణ తీరుపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై ఆయన స్పందిం చారు. ఆక్సిజన్ ప్లాంట్‌ను అంటువ్యాధి, మహమ్మారులు విజృంభించినప్పుడే అత్యవసర ప్రయోజనాల కోసం వినియోగిస్తారని తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ కోసం డీఎంఈ ద్వారా బడ్జెట్ కేటాయిస్తారని దానిని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా వినియోగిస్తారని తెలిపారు. ఆక్సిజన్ సరఫరా కోసం రాష్ట్రస్థాయి టెండర్ పిలిచి కాంట్రాక్టర్‌ను ఎంపిక చేశా రని తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ పనిచేయడానికి చాలా పరికరాలు లేవని, 24 గంటలు సేవలందించడానికి ప్రత్యేక అర్హత కలిగిన సాంకేతిక సిబ్బంది లేరని వెంకటేష్ పేర్కొన్నారు.

కిడ్నీ వ్యాధితో వ్యవసాయకూలీ మృతి

ఎ.కొండూరు, జూలై 6: మండలంలోని చీమల పాడు గ్రామానికి చెందిన వ్యవసాయకూలీ కొంగల రవి కుమార్(32) కిడ్నీ వ్యాధికి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రవికుమార్ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యుల సలహాతో మం దులు వాడుతున్నాడు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరిగి సీరం క్రియాటిన్ 10 శాతానికి చేరింది. దీంతో డయాల సిస్ చేయించుకుంటున్నాడు. ఒక్కసారిగా వ్యాధి తీవ్రత పెరగడంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శని వారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తిరు వూరు జనసేన ఇన్‌చార్జి మనుబోలు శ్రీనివాసరావు, సీపీ ఎం నేత ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో
ఏపీఈఏపీ సెట్ కౌన్సెలింగ్

భారతీనగర్: ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో శనివారం ఏపీఈఏపీ సెట్-2024 కౌన్సె లింగ్ నిర్వహించారు. ఎన్‌సీసీ కేటగిరిలో 377 మంది, క్రీడా విభా గంలో 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారంతా సర్టి ఫికెట్లు పరిశీలన చేయించుకున్నట్లు పాలిసెట్ జిల్లా కో-ఆర్డి నేటర్, ప్రిన్సిపాల్ ఎం.విజయసారథి తెలిపారు

ఎమ్మెల్యేగా నేను...

(ఏడో పేజీ తరువాయి)

ఎకరా ధరను రూ.80 లక్షలకు పెంచేయడంతో పారి శ్రామి కవేత్తలు ఇక్కడికి వచ్చేందుకు విముఖత చూపిం చారు. ఈ సమస్యలన్నింటినీ గాడినపెట్టి పారిశ్రామిక వాడలో పరిశ్రమల కళ తీసుకొచ్చేందుకు వెంకట్రావు కృషి చేస్తున్నారు.

రైతుల కోసం రూ.కోటి

బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట గ్రామాలకు గతంలో నాగా ర్జున సాగర్ కాల్వల ద్వారా సాగునీరు అందేది. పోల వరం కుడికాల్వ తవ్వకంతో నియోజకవర్గంలోని మెట్ట గ్రామాల భూములకు సాగునీరు చేరడం లేదు. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని 12,570 ఎకరాల ఆయక ట్టుకు సాగునీరు లేకుండాపోయింది. ఈ సాగునీటి ఇబ్బందులు తొలగాలంటే పోలవరం కాల్వపై మోటార్లు ఏర్పాటు చేయాలి. బాపులపాడులో 57 మోటార్లు, గన్న వరం మండలంలో 63 మోటార్లు, విజయవాడ రూరల్ మండలంలో ఏడు మోటార్లు ఏర్పాటు చేయాలి. కాగా, గన్నవరం మండలంలో నాలుగు చోట్ల రెగ్యులేటర్ నిర్మా ణం జరిగింది. వాటికి అనుసంధానంగా కాల్వల తవ్వకం పనులు చేపట్టాల్సి ఉంది. మొత్తం మీద ఈ పనులకు రూ.1.10 కోట్లు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. వీటిని ప్రభుత్వం నుంచి తీసుకు రావా లని ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు. కానిపక్షంలో సొంత నిధులతో మోటార్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

ఉద్యోగులకు భరోసా

ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి వివిధ శాఖల ఉద్యోగులతో ఎమ్మెల్యే వరుస సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజల కోసం, నియోజక వర్గ అభివృద్ధి కోసం పనిచేయాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. శుక్రవారం విద్యాశాఖ సమీక్షలో ఆసక్తికర అంశాలు చోటుచేసుకున్నాయి. గత ఎమ్మెల్యే హయాంలో తాము బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలు చేసు కునే పరిస్థితి ఉండేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంకట్రావు స్పందిస్తూ ఉద్యోగులు ఎవ రైనా నిర్భీతిగా విధులు చేసుకోవచ్చని, ప్రజలను దృష్టిలో పెట్టుకుని మానవీయకోణంతో విధులు నిర్వహించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	236
చికెన్ స్కిన్‌లెస్	246

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.45

వారాహి అమ్మవారిగా కాళీమాత

కృష్ణలంక, జూలై 6 : త్రిశక్తిపీఠంలోని కాళీమాత అమ్మవారు శనివారం నుంచి ఈ నెల 15 వరకు వారాహి అమ్మవారిగా భక్తులకు దర్శనమిస్తోంది. అందులో భాగంగా శనివారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి వారాహి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితుల నడుమ ఆలయ కమిటీ సభ్యులు కలశ స్థాపన నిర్వహించారు. తదనంతరం పలు రకాలు హోమాలు వేదపండితులు నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.పుల్లయ్య, కొప్పురావూరి జగదీష్ కుమార్, ఆధ్యాత్మిక సలహాదారు భారతుల విజయ్‌కిరణ్, సభ్యులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సీఐ మహేంద్ర

వన్‌టౌన్, జూలై 6: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని ట్రాఫిక్ సీఐ మహేంద్ర సూచించారు. శనివారం బందరురోడ్డులోని డీసీపీ బంగ్లా, పోలీస్ కంట్రోల్ రూమ్‌ల వద్ద ఆయన హెల్మెట్ లేని వాహనదారులను నిలిపి ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పటమట : హెల్మెట్ ధరించని వాహనదారులకు శనివారం ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర 4వ పట్టణ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించిన ద్విచక్రవాహనదారులకు, సీట్‌బెల్ట్ ధరించి కార్లు నడిపే వారికి గులాబి పువ్వులు ఇచ్చామని, ఇక నుంచి ప్రతీ రోజు హెల్మెట్ ధరించే వారికి, సీట్ బెల్ట్ పెట్టుకునే వారికి పోలీస్ శాఖ తరఫున ఆశ్చర్య కరమైన బహుమతులు అందజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఎస్‌ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రామారావు, ఎస్‌ఐ రాజేష్

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

భారతీనగర్, జూలై 6: తూర్పులో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారు. తూర్పు పరిధి 3వ డివిజన్‌లోని శ్రీరామ చంద్రనగర్ కాలనీలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేషన్ అధికారులు కాలనీ పెద్దలతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడవ డివిజన్‌లో ప్రధానమైన గుంట తిప్ప డ్రెయిన్ సమస్యను పరిష్కరించడానికి మొదలు పెట్టిందే స్ట్రామ్ వాటర్ స్కీమ్ అన్నారు. అందులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రూ.450 కోట్లు కేటాయించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎల్‌అండ్‌టీ కంపెనీకి పనులు అప్పగించి సగం మేరకు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. తదుపరి 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎల్‌అండ్‌టీ కంపెనీకి డబ్బులు చెల్లించకుండా కాంట్రాక్టరు పారిపోయేలా చేసిందన్నారు. మళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో ఆ పనులన్నీ వేగంగా జరిగేలా చేస్తామన్నారు. కనకదుర్గానగర్ కాలనీ, గణేష్‌నగర్, కరెన్సీనగర్‌లోని డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్లు మెరుగుపరచడానికి సూమారు రూ.7.80 కోట్ల వ్యయం అవుతుందని కార్పొరేషన్ అధికారులు అంచనా వేశారని, ఆ నిధులు మంజూరయ్యేలా తాను ప్రభుత్వంతో మాట్లాడతానని గద్దె హామీ ఇచ్చారు. ఐలా ఛైర్మన్ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ ఈఈ ప్రభాకర్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, శ్రీ రామచంద్రనగర్ కాలనీ పెద్దలు సీతారామయ్య, కొండయ్య, డి.సుబ్బారావు, నారాయణరావు, గద్దె రమేష్, జి.మోహన్‌రావు, టి.రమేష్, పేరేపి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

అదనపు కమిషనర్ సత్యవతి

చిట్టినగర్, జూలై 6: సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి నమూనాలు తీసుకొని పరీక్షలు జరపాలని అదనపు కమిషనర్ సత్యవతి సంబంధిత అధికారులను ఆదేశించారు. డయేరియా, మలేరియా, డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం వీఎంసీ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా డోర్ టు డోర్ అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. నగర ప్రజలు డయేరియా సంబంధిత ఫిర్యాదుల తెలియజేసేందుకు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్టులలో 24 గంటలు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. డయేరియా సంబంధిత ఫిర్యాదులను 8181960909 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలిజేయాలన్నారు. 0866-2422515, 08662427485, 08662424172, 0866-2422400కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని అదనపు కమిషనర్ తెలియజేశారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ సురేష్‌బాబు పాల్గొన్నారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం నిధులతో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, చేపట్టనున్న పనులపై అధికారులు చర్చించారు.

శేషసాయిలో హ్యాండ్ టు హ్యాండ్ ఎక్స్‌పో



విజయవాడ, జూలై 6: నగరంలోని బందరురోడ్డులో ఉన్న శేషసాయి కల్యాణవేదికలో హ్యాండ్ టు హ్యాండ్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ పేరిట సంప్రదాయ వస్త్రాల అమ్మకాలు జరుగుతున్నాయి. ఈనెల 4న ప్రారంభమైన ఈ అమ్మకాలు ఈనెల 8 వరకూ ప్రతిరోజూ ఉదయం 11 నుంచి రాత్రి 8.30 గంటల వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. విభిన్న రంగులు, నమూనాలతో వస్త్రాలు, గృహోపకరణాలను విక్రయిస్తున్నారు. సిల్క్ మార్క్ ధ్రువీకరించిన సిల్క్ ఉత్పత్తులు ఇక్కడ ప్రత్యేకత. వీటితో పాటు వివాహాది శుభకార్యాలకు అవసరమైన చీరలు, సల్వార్‌లు, టాప్‌లు, కాటన్ వస్త్రాలు, పోచంపల్లి, కళంకారీ, కోల్‌కతా, భాగల్‌పురి ప్రింట్లు, బనారస్ సిల్క్, పోచంపల్లి కాటన్, వెంకటగిరి, ఉప్పాడ పట్టు చీరలు, కాంచీపురం నుంచి బంగారం వెండి జరీ చీరలు అందుబాటులో ఉన్నాయి. అనేక రకాల దుప్పట్లు, సల్వార్ మెటీరియల్స్, జైపూర్ నుంచి కుర్తీలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్‌లో బెడ్ షీట్లు, రాజస్థాన్ తలపాగాలు, కాటన్ షర్టులు కూడా అందుబాటులో ఉన్నాయి.

గొల్లపాలెంగట్టు రిజర్వాయర్‌కు మరమ్మతులు నిర్వహించాలి

చిట్టినగర్, జూలై 6: గొల్లపాలెంగట్టు ప్రాంతంలో మంచినీటి రిజర్వాయర్‌కు మరమ్మతులు నిర్వహించాలని కార్పొరేటర్ బోయి సత్యబాబు అన్నారు. శనివారం గొల్లపాలెంగట్టు ప్రాంతంలోని రిజర్వాయర్‌ను వాటర్ సప్లయ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ శ్లాబ్ బలహీనపడి పెచ్చులు ఊడిపోతుందన్నారు. రిజర్వాయర్ ప్రాంతంలో వాల్ నిర్మాణం చేయాలని కోరారు. పలువురు సీపీఎం నాయకులు, వాటర్ సప్లయ్ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు

చిట్టినగర్, జూలై 6: ప్రపంచ జూనోసిస్ దినాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ, పశుసంవర్ధకశాఖ, జిల్లా జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయిబాబా సత్సంగ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్, భవానీపురం ఐరన్‌యార్డు ప్రాంతాల్లో వీధి, పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ సురేష్‌బాబు, యానిమల్ హెల్త్- వన్-హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.రమ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్, సాయిబాబా సత్సంగ సేవా సమితి సభ్యులు మేకా కృష్ణ, శేఖర్, జీవకారుణ్య సంస్థ భవానీపురం ఛైర్మన్ మురాల వెంకటేశ్వర రావు, సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రత్నావళి

పల్లాకు టీడీపీ నేతల అభినందనలు



గవర్నర్‌పేట, జూలై 6: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును 23వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి నేతృత్వంలో శనివారం టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. పల్లా శ్రీనివాసరావును పూలమాలతో సత్కరించి, శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. 23వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు చింతా దుర్గారావు, జిల్లా సహాయ కార్యదర్శి కె. కోటి, సూర్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



అజిత్‌సింగ్‌నగర్, జూలై 6 : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం 59వ డివిజన్ దళితమార్గ్‌లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి చల్లగాలి అనిల్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నేతలు చింతపల్లి శ్రీనివాసరావు, వేల్పుల రాజేష్, టి. కొండలరావు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎంలో అగ్నిప్రమాదాలపై మాక్‌డ్రిల్

పటమట, జూలై 6 : స్థానిక ఎన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. విజయవాడ మున్సిపల్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఫైర్ ఆఫీసర్ ఎం.రాజా, వర్క్ ఇన్‌స్పెక్టర్ కొడాలి వంశీ నేతృత్వంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

భవానీపురం, జూలై 6 : 43వ డివిజన్ ఊర్మిళానగర్ రెడ్డికాలనీలో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ ప్రవహిస్తున్న విషయాన్ని గమనించిన స్థానిక టీడీపీ నాయకులు ఎం. ఆత్మారామ్, గాలీషాలు విద్యుత్‌శాఖ ఏఈ రామలింగేశ్వరరావుకకు శనివారం ఉదయం ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. ఆయన హుటాహుటిన విద్యుత్‌శాఖ సిబ్బందిని పంపించి విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంలో చెట్లను నరికించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

బొండా జగన్మోహనరావుకు అవార్డులు



విద్యాధరపురం, జూలై 6: విజయవాడ భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బొండా జగన్మోహనరావుకు సూర్యచంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ బంగారు నంది అవార్డును బహూకరించింది. దీంతో పాటు కోల్‌కత్తాకు చెందిన డ్రీమ్‌పెయింట్ బ్రష్ సంస్థ పినాకిల్ హనర్ అవార్డును కూడా ఆయన గెలుచుకున్నారు. ఈ అవార్డులను ఆయన కొరియర్ ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాకరమైన అవార్డులు తనకు రావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గిరిజన జీవితాలపై సామాజిక అంశాలను ప్రతిబింబిస్తూ తాను గీసిన చిత్రాలకు ఇప్పటికే 200కు పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయని పేర్కొన్నారు.

నలంద విద్యానికేతన్‌లో విద్యార్థి నేతల ప్రమాణ స్వీకారం



గవర్నర్‌పేట, జూలై 6: నలంద విద్యానికేతన్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్ వింగ్) కె. చక్రవర్తి 2024-25 విద్యాసంవత్సరానికి కొత్తగా ఎన్నికైన ప్రైమరీ, సెకండరీ విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థులకు బ్యాడ్జీలు ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. ఎన్నికైన హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్, క్లాస్ మోనిటర్స్ తమ విధులను బాధ్యతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు నిర్వహించిన సంగీత వాయిద్యాల సమ్మేళనం, స్వాగత నృత్యాలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాదల పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూట్రిషన్, ఓటీసీ వ్యాపారం బలోపేతంపై



డాక్టర్ రెడ్డీస్ ఫోకస్

వ్యాక్సిన్లు, కీలక మాలిక్యూల్స్ కోసం భాగస్వామ్యాలు

2023-24 వార్షిక నివేదికలో వెల్లడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): డాక్టర్ లేబొరేటరీస్.. వచ్చే ఐదేళ్ల కాలంలో తన ఔషధ పోర్టుఫోలియోను మరింత పటిష్ఠం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి భారత్‌లో ఓవర్ ది కౌంటర్ (ఓటీసీ) వ్యాపారాన్ని బలోపేతం చేయటంతో పాటు వ్యాక్సిన్లు, కీలకమైన మాలిక్యూల్స్ కోసం కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేయటంపై దృష్టి పెట్టనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ తన 2023-24 వార్షిక నివేదికలో వెల్లడించింది. భవిష్యత్ హెల్త్‌కేర్ ట్రెండ్స్‌కు తగ్గట్టుగా ఆయా ప్రాంతాలకు ప్రాధాన్యతను ఇవ్వటంతో పాటు అందుకు అనుగుణంగా వ్యాపార విధానాలను రూపొందించనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ చైర్మన్ కే సతీష్ రెడ్డి, సంస్థ కో చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ వార్షిక నివేదికలో వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే కీలకమైన మాలిక్యూల్స్ (ఎన్‌సీఈ, ఎన్‌బీఈ, కార్-టీ), డిజిటల్ థెరాప్యుటిక్స్ (వేరబుల్స్, యాప్స్), కన్స్యూమర్ హెల్త్‌కేర్ (న్యూట్రిషన్, ఓటీసీ వెల్‌నెస్)పై పెట్టుబడులు పెట్టడం ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్‌లో కంపెనీ మరింత వృద్ధి పథంలోకి సాగటానికి ఇవి కీలకంగా ఉంటాయని భావిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నెస్లే ఇండియాతో కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయటం కూడా ఇందులో భాగమేనని వారన్నారు. నెస్లే భాగస్వామ్యంతో అంతర్జాతీయంగా పేరొందిన న్యూట్రిషనల్ హెల్త్ సొల్యూషన్స్‌ను డాక్టర్ రెడ్డీస్ భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ భాగస్వామ్యం భారత్‌లో కంపెనీ న్యూట్రిషన్, ఓటీసీ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేస్తుందని డాక్టర్ రెడ్డీస్ అంచనా వేస్తోంది. అంతేకాకుండా రానున్న రోజుల్లో మరిన్ని బలమైన భాగస్వామ్యాలను ఏర్పాటు చేయటంతో పాటు కొత్తగా పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో కంపెనీ పోర్టుఫోలియోను పటిష్ఠం చేసుకోవాలని భావిస్తోంది.

ఐదేళ్లలో 150 కోట్ల మంది రోగులకు దరి చేరేలా: 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి 150 కోట్ల మంది రోగులకు తమ ఔషధాలు దరి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ప్రస్తుతం 70.4 కోట్ల మంది రోగులకు కంపెనీ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. కాగా కంపెనీ కీలక వ్యాపారాలైన యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రిడియెంట్స్ (ఏపీఐ), జెనరిక్స్, బ్రాండెడ్ జెనరిక్స్, బయోసిమిలర్స్ విభాగాలను మరింత పటిష్ఠం చేయనున్నట్లు పేర్కొంది.

త్వరలో యూఎస్ మార్కెట్లోకి రిటుక్సిమాబ్ బయోసిమిలర్: రుమటాయిడ్ ఆర్థరైటిస్, ప్రాణాంతక లింఫోసైటిక్ లుకేమియా వ్యాధి చికిత్సలో వినియోగించే రిటుక్సిమాబ్ బయోసిమిలర్‌ను అమెరికా మార్కెట్లోకి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఈ ఔషధానికి సంబంధించి అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యూఎస్ ఎఫ్‌డీఏ) నుంచి కంప్లీట్ రెస్పాన్స్ లెటర్ అందుకున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ఎఫ్‌డీఏ లేవనెత్తిన అన్ని అంశాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయనున్నట్లు పేర్కొంది.

అంకాలజీ పోర్టుఫోలియోపై దృష్టి: వర్ధమాన దేశాల మార్కెట్లో మరింతగా పట్టును చేజిక్కించుకునే ఉద్దేశంతో అంకాలజీ, బయోసిమిలర్స్ విభాగంలో కొత్త ఔషధాలను విడుదల చేయటంతో పాటు ప్రస్తుత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై దృష్టిని కేంద్రీకరించనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ తెలిపింది. ఇందులో భాగంగానే క్యాన్సర్ ఔషధం టోరిపాలిమాబ్‌ను భారత మార్కెట్లోకి తీసుకువచ్చేందుకు ఇక్కడి నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే రష్యా, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా మార్కెట్లలో కార్యకలాపాలను విస్తరించటంపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించింది.

ఈ ఏడాది ప్రథమార్ధంలో ప్రమోటర్ల వాటాల విక్రయ విలువ

6 నెలల్లో రూ.87,400 కోట్లు

ఐదేళ్లలో ఇదే అత్యధికం: కోటక్



ముంబై: లిస్టెడ్ కంపెనీల్లో ప్రమోటర్లు వాటాలు విక్రయించే ట్రెండ్ ఊపందుకుంది. ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో 37 కంపెనీల ప్రమోటర్లు 10.5 బిలియన్ డాలర్ల (1,050 కోట్ల డాలర్లు=రూ.87,400 కోట్లు) విలువైన షేర్లను విక్రయించారని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ తాజా నోట్‌లో వెల్లడించింది. ఐదేళ్లలో ఇదే అత్యధికమని రిపోర్టులో పేర్కొంది. ఈ ఏడాది టీసీఎస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో), ఇండస్ టవర్స్, ఎంఫసిస్ ప్రమోటర్ల వాటాల విక్రయాలే మొత్తం విలువలో దాదాపు సగానికి సమానమని తెలిపింది. అంతేకాదు, ఈ ఏడాదిలో ప్రమోటర్ల వాటాల విక్రయాలు 2023లో నమోదైన 12.4 బిలియన్ డాలర్ల (రూ.లక్ష కోట్లు) స్థాయిని మించిపోవచ్చని అంటోంది.

తగ్గిన ప్రమోటర్ల వాటాలు

గత ఏడాది డిసెంబరు చివరినాటికి బీఎస్ఈ 200 సూచీలోని కంపెనీల్లో ప్రమోటర్ల వాటా 42.1 శాతంగా నమోదు కాగా.. ఈ ఏడాది మార్చి త్రైమాసికం చివరినాటికల్లా 38.8 శాతానికి తగ్గిందని కోటక్ నివేదిక తెలిపింది. అయితే, ఈ కంపెనీల్లో ప్రమోటర్లు విక్రయించిన షేర్లలో చాలావరకు వాటాను దేశీయ మ్యూచువల్ ఫండ్స్ దక్కించుకున్నాయని వెల్లడించింది.

ప్రమోటర్ల వాటాల విక్రయాలకు కారణాలు

- స్టాక్ మార్కెట్ ర్యాలీతో కంపెనీలో వారి వాటా విలువ గణనీయంగా పెరగడం
- వ్యాపార విస్తరణ అవసరాలు
- సెబీ విధించిన కనీస పబ్లిక్ వాటా నిబంధనలు
- రుణ భారం తగ్గించుకునేందుకు..
- ప్రమోటర్ కుటుంబ హోల్డింగ్స్‌లో సర్దుబాటు
- వ్యక్తిగత అవసరాలు
- వ్యూహాత్మక వాటా సర్దుబాట్లు

ఆందోళనకరమా..?

కంపెనీలో ప్రమోటర్ అధిక వాటా కలిగి ఉండటం ఆ కంపెనీపై విశ్వాసానికి ప్రతీక. అయితే, ఆధునిక ఆర్థిక ప్రపంచంలో అవసరాలతో పాటూ వ్యూహాలూ మారుతున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు. చాలా వరకు ప్రమోటర్లు వాటా విక్రయించిన సందర్భాల్లో ఆ వాటాలను దేశీయ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లే కొనుగోలు చేశారు. అది మార్కెట్లో కంపెనీకి సానుకూల సంకేతమే అవుతుందని ఆనంద్ రాఠీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ డైరెక్టర్, ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్ హెడ్ ప్రశాంత్ రావు అన్నారు. ప్రమోటర్లు స్వల్ప మొత్తంలో (4-5 శాతం) వాటాలు విక్రయించడం ఆ కంపెనీ భవిష్యత్ పట్ల ఆందోళన చెందాల్సిన విషయమేమీ కాదని అన్నారు.

శ్రీరామ్ లైఫ్ నుంచి డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్

ప్రైవేట్ రంగంలోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తమ కస్టమర్లకు రిటైర్మెంట్ అనంతరం సైతం నిలకడగా ఆదాయం అందించడం లక్ష్యంగా డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్‌ను తీసుకువచ్చింది. ఏడాదికి రూ.60,000 నుంచి యాన్యుటీ ప్లాన్ ప్రారంభం అవుతుంది. ప్లాన్‌లో చేరడానికి ఎంట్రీ వయోపరిమితి 40-75 సంవత్సరాలు. డిఫర్డ్ కాలపరిమితి 5-10 సంవత్సరాలుంటుంది. ఆ తర్వాత యాన్యుటీ చెల్లింపులు ప్రారంభమవుతాయి. ఈ ప్లాన్ కొనుగోలు ధరపై రాబడి (రిటర్న్ ఆన్ పర్చేజ్ ప్రైస్) ప్రయోజనం అందిస్తుంది. దీనివల్ల ప్రారంభ సమయంలోనే ఏదైనా ఊహించి ప్రాణాంతక వ్యాధికి గురైనా లేదా మరణించినా పెట్టుబడికి రక్షణ కలుగుతుంది.

డిఫర్మెంట్ గడువు ముగిసిన అనంతరం పాలసీదారుడు గుండెపోటుకు గురైనా లేదా మరణించినా ఆ వ్యక్తి ఇన్వెస్ట్ చేసిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందచేస్తారు. డిఫర్మెంట్ కాలంలో మరణించినట్టయితే మొత్తం కొనుగోలు ధరపై 125 శాతం డెత్ బెనిఫిట్‌గా అందచేస్తారు.

అదానీ వర్సెస్ బిర్లా

ఈ రెండు గ్రూప్‌ల మధ్య సి'మంట'



వ్యాపార విస్తరణ, మార్కెట్‌పై పట్టు కోసం దక్షిణాదిలో పోటాపోటీగా కంపెనీల కొనుగోళ్లు

దేశీయ సిమెంట్ రంగంలో గడిచిన కొన్నేళ్లలో కొనుగోళ్లు, టేకోవర్ల ట్రెండ్ ఊపందుకుంది. ముఖ్యంగా దక్షిణాదిలో కొనుగోళ్ల విషయంలో ప్రధానంగా రెండు కంపెనీల మధ్యనే పోటీ నడుస్తోంది. ఒకటి గౌతమ్ అదానీకి చెందిన అదానీ సిమెంట్స్, మరొకటి కుమార మంగళం బిర్లాకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్. వ్యాపార విస్తరణతో పాటు మార్కెట్‌పై పట్టుకోసం ఇరు వర్గాలు పోటాపోటీగా దక్షిణాదిలోని సిమెంట్ కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయి. అల్ట్రాటెక్ ఈ మధ్యనే ఇండియా సిమెంట్స్‌లో 23 శాతం వాటాను రూ.1,900 కోట్లకు కొనుగోలు చేయగా.. అంతకు కొన్ని వారాల క్రితం అదానీ సిమెంట్‌లో భాగమైన అంబుజా సిమెంట్.. హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్‌లో 100 శాతం వాటాను రూ.10,420 కోట్లకు చేజిక్కించుకుంది. అంతకంటే ముందే అల్ట్రాటెక్.. టీకే బిర్లా గ్రూప్‌నకు చెందిన కేశోరామ్ సిమెంట్‌ను హస్తగతం చేసుకుంది. బిర్లాకు చెందిన అల్ట్రాటెక్ దేశంలోనే అతిపెద్ద సిమెంట్ కంపెనీగా ఉంది. కాగా, స్విట్జర్లాండ్‌కు చెందిన సిమెంట్ దిగ్గజం హోల్సిమ్ నుంచి అంబుజా సిమెంట్స్, ఏసీసీలో మెజారిటీ వాటాను 1,050 కోట్ల డాలర్లకు కొనుగోలు చేయడం ద్వారా 2022లో అదానీ గ్రూప్ సిమెంట్ తయారీ రంగంలోకి ప్రవేశించింది. తద్వారా దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ కంపెనీగా అవతరించింది. అప్పటి నుంచే మార్కెట్‌లో అగ్రస్థానం కోసం బిర్లా, అదానీ మధ్య పోటీ ప్రారంభమైంది. అది సిమెంట్ రంగంలో కొనుగోళ్లు, విలీనాల ట్రెండ్‌కు బాటలు వేసింది. ఉత్పత్తి సామర్థ్యంతోపాటు మార్కెట్ వాటా పెంపు కోసం ఈ రెండు కంపెనీలు వ్యూహాత్మక కొనుగోళ్లకు పాల్పడుతున్నాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

ఓరియంట్ సిమెంట్‌పై బిర్లా కన్ను: కుమార మంగళం బిర్లా తన బంధువైన సీకే బిర్లాకు చెందిన ఓరియంట్ సిమెంట్‌ను సైతం కొనుగోలు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది. దక్షిణ, పశ్చిమ భారత మార్కెట్లపై ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రలో మరింత పట్టుసాధించేందుకు అల్ట్రాటెక్‌కు ఈ డీల్ దోహదపడనుంది. ఓరియంట్ సిమెంట్‌కు ఒక్కో షేరుకు రూ.350-375 వరకు చెల్లించేందుకు అల్ట్రాటెక్ ముందుకొచ్చిందని, ఈ లెక్కన ఓరియంట్ మార్కెట్ విలువ రూ.7,300-7,800 కోట్లవుతుందని ఓ ఆంగ్ల దినపత్రిక కథనం పేర్కొంది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	73,800 ▲	67,650 ▲	99,300 ▲
ముంబై	72,640 ▲	66,538 ▲	90,709

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



7వ తేదీ			
హైదరాబాద్	525	విజయవాడ	545
వరంగల్	527	గోదావరి	545
చిత్తూరు	573	విశాఖపట్నం	560
		దజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్	114	విజయవాడ	123
వరంగల్	114	గుంటూరు	123
కరీంనగర్	114	ఒంగోలు	123
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	127
కర్నూలు	114	నెల్లూరు	127
విశాఖపట్నం	124	అనంతపురం	123
గోదావరి	123		

ఐసీఐసీఐ లొంబార్డ్ ఎలివేట్

ఏఐ పవర్డ్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టిన సంస్థ

సాధారణ బీమా సేవల సంస్థ ఐసీఐసీఐ లొంబార్డ్ ఇండస్ట్రీలో తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత హెల్త్ ఇన్సూరెన్స్ పథకం 'ఎలివేట్'ను ప్రవేశపెట్టింది. ఆధునిక ఫీచర్లు, యాడ్-ఆన్స్‌తో కూడిన ఈ ప్లాన్.. ఆధునిక జీవనశైలి, ఊహించని వైద్య అత్యవసరాలు, పెరుగుతున్న వైద్య ఖర్చులు వంటి అవరాలను తీర్చేలా పాలసీదారులకు వ్యక్తిగత పరిష్కారాలను అందించనుందని కంపెనీ పేర్కొంది. పరిమితి లేని సమ్ ఇన్సూర్డ్, క్లెయిమ్ అమౌంట్, అస్యూరెన్స్‌తో పాటు పవర్ బూస్టర్ యాడ్-ఆన్, రీసెట్ బెనిఫిట్ వంటి ఫీచర్లు ఈ పథకానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఐసీఐసీఐ లొంబార్డ్ వెల్లడించింది.

ఏజిస్ ఫెడరల్ లైఫ్ గోల్డెన్ ఇయర్స్ పెన్షన్ ప్లాన్

ఏజిస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్.. సరికొత్త పెన్షన్ ఫండ్‌ను తీసుకువచ్చింది. బ్లూచిప్ పెన్షన్ ఫండ్‌తో కలిపి గోల్డెన్ ఇయర్స్ పెన్షన్ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. పదవీ విరమణ అనంతరం పాలసీదారుల భవిష్యత్ ఆర్థిక అవసరాలను తీర్చే విధంగా ఈ ప్లాన్‌ను రూపొందించినట్లు వెల్లడించింది. ఇది యూనిట్ లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్ ప్లాన్. క్లాసిక్, గోల్డెన్ వేవర్ ప్రీమియం ఆప్షన్స్‌తో పాలసీదారులు ఈ ఫండ్‌ను ఎంపిక చేసుకోవచ్చు. అలాగే మంచి ట్రాక్ రికార్డు కలిగిన బ్లూచిప్ స్టాక్స్‌తో పాటు మెరుగైన రిటర్నులు అందిస్తున్న షేర్లలో బ్లూచిప్ పెన్షన్ ఫండ్ ద్వారా పెట్టుబడులు పెట్టనుంది.

స్పోర్ట్స్

తొలి టీ20లో భారత్ ఓటమి

చాంపియన్లకు ఝలక్

నేడే రెండో మ్యాచ్

సాయంత్రం 4.30 నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..



రజా (3/25)

జింబాబ్వే ఘన విజయం

హరారే: టీ20 వరల్డ్‌కప్ టైటిల్ జోష్‌లో ఉన్న టీమిండియాకు బలహీన జింబాబ్వే గట్టి షాకే ఇచ్చింది. తమ బ్యాటర్లు విఫలమైనా.. స్వల్ప స్కోరును కాపాడుకునే క్రమంలో ఆతిథ్య జట్టు బౌలర్లు చిరస్మరణీయ ప్రదర్శన కనబర్చారు. అంతేనా.. మెరుపు ఫీల్డింగ్‌తోనూ ఆకట్టుకోగలిగారు. దీంతో అంతగా అంతర్జాతీయ అనుభవం లేని గిల్ సేన 13 పరుగుల తేడాతో ఓడింది. పొట్టిఫార్మాట్‌లో అజేయంగా దూసుకెళుతున్న భారత జట్టుకు ఈ ఏడాదిలో ఇదే తొలి ఓటమి. ఐపీఎల్‌లో దుమ్మురేపిన ఆటగాళ్లు ఇక్కడ పూర్తిగా తేలిపోగా.. అటు జింబాబ్వేలో ఆరుగురు బౌలర్లు కూడా వికెట్లు తీయడం విశేషం. వీరి ధాటికి 8మంది భారత బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట భారత బౌలర్లు సత్తా చాటడంతో జింబాబ్వే 20 ఓవర్లలో 9 వికెట్లకు 115 రన్స్ చేసింది. క్లైవ్ మదండె (29 నాటౌట్), డియాన్ మైర్స్ (23), బెన్నెట్ (22), మధెవెరె (21) రాణించారు. స్పిన్నర్లు రవి బిష్ణోయ్‌కు 4, వాషింగ్టన్ సుందర్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో భారత్ 19.5 ఓవర్లలో 102 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ గిల్ (31), సుందర్ (27), అవేశ్ (16) మినహా అంతా నిరాశపరిచారు. చటార, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాలకు మూడేసి వికెట్లు దక్కాయి. భారత్ నుంచి రియాన్ పరాగ్, అభిషేక్ శర్మ, ధ్రువ్ జురెల్ అరంగేట్రం చేశారు.



గిల్

తేలిపోయారు: 116 పరుగుల లక్ష్య ఛేదనే కావడంతో భారత్ అవలీలగా గెలుస్తుందనుకున్నా.. బరిలోకి దిగిన బ్యాటర్లు అనూహ్యంగా తడబడ్డారు. జింబాబ్వే బౌలర్లను ఎదుర్కొనే క్రమంలో పేలవ షాట్లకు మూల్యం చెల్లించుకున్నారు. తొలి ఐదు ఓవర్లలోనే అభిషేక్ (0), రుతురాజ్ (7), పరాగ్ (2), రింకూ (0) పెవిలియన్ చేరడంతో జట్టు 22/4 స్కోరుతో కష్టాల్లో పడింది. ఓవైపు గిల్ పోరాడాలని చూసినా మరో ఎండ్‌లో సహకారం లేకపోయింది. తొలి 7 ఓవర్లలో జట్టు 30 డాట్ బాల్స్ ఆడిందంటేనే పరుగుల వేటలో ఎలా వెనుకబడిందో అర్థం చేసుకోవచ్చు. ఇక, 11వ ఓవర్‌లో గిల్ వెనుదిరగడంతో జట్టు కోలుకోలేకపోయింది. ఆఖర్లో అవేశ్, సుందర్ పోరాటం ఫలితాన్నివ్వలేకపోయింది.

టీ20ల్లో తక్కువ స్కోరుకే ఆలౌటవడం గత ఎనిమిదేళ్లలో భారత్‌కిదే తొలిసారి.

1

టీ20ల్లో భారత్‌పై తక్కువ స్కోరును కాపాడుకున్న జట్టుగా జింబాబ్వే. అలాగే టీమిండియా వరుస 12 టీ20 విజయాలకు బ్రేక్ పడింది.

స్పిన్నర్లు కట్టడి చేశారు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వేను స్పిన్నర్లు బిష్ణోయ్, సుందర్ సమర్థవంతంగా అడ్డుకున్నారు. అయితే రెండో ఓవర్‌లోనే వికెట్ కోల్పోయినా.. బెన్నెట్, ఓపెనర్ మధెవెరె నిలకడగా ఆడడంతో పవర్‌ప్లేలో జట్టు 40/2 స్కోరుతో నిలిచింది. కానీ ఆ తర్వాత స్పిన్నర్ల ధాటికి పరుగుల కోసం ఇబ్బంది పడక తప్పలేదు. మిడిలార్డర్‌లో మైర్స్, రజా (17) ఎక్కువసేపు నిలవలేకపోయారు. చివర్లోనూ బిష్ణోయ్ జోరు చూపి 2 వికెట్లు తీశాడు. అయితే ఆఖరి వికెట్‌కు చటార (0 నాటౌట్) సహకారంతో మదండె అజేయంగా జోడించిన 25 రన్స్ వీరి గెలుపులో కీలకంగా మారాయి. కాగా, రెండో మ్యాచ్ ఆదివారమే జరుగనుంది.

స్కోరుబోర్డు

జింబాబ్వే: మధెవెరె (బి) బిష్ణోయ్ 21; ఇన్నోసెంట్ (బి) ముకేశ్ 0; బెన్నెట్ (బి) బిష్ణోయ్ 22; సికందర్ రజా (సి) బిష్ణోయ్ (బి) అవేశ్ 17; మైర్స్ (సి అండ్ బి) సుందర్ 23; క్యాంప్‌బెల్ (రనౌట్) 0; మదండె (నాటౌట్) 29; మసకద్జ (స్టంప్) జురెల్ (బి) సుందర్ 0; జోంగ్వే (ఎల్బీ) బిష్ణోయ్ 1; ముజరబాని (బి) బిష్ణోయ్ 0; చటార (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 20 ఓవర్లలో 115/9. వికెట్ల పతనం:** 1-6, 2-40, 3-51, 4-74, 5-74, 6-89, 7-89, 8-90, 9-90. **బౌలింగ్:** ఖలీల్ 3-0-28-0; ముకేశ్ 3-0-16-1; బిష్ణోయ్ 4-2-13-4; అభిషేక్ 2-0-17-0; అవేశ్ 4-0-29-1; సుందర్ 4-0-11-2.

భారత్: అభిషేక్ (సి) మసకద్జ (బి) బెన్నెట్ 0; గిల్ (బి) రజా 31; రుతురాజ్ (సి) ఇన్నోసెంట్ (బి) ముజరబాని 7; పరాగ్ (సి సబ్) మవుటా (బి) చటార 2; రింకూ (సి) బెన్నెట్ (బి) చటార 0; జురెల్ (సి) మధెవెరె (బి) జోంగ్వే 6; సుందర్ (సి) ముజరబాని (బి) చటార 27; బిష్ణోయ్ (ఎల్బీ) రజా 9; అవేశ్ (సి) రజా (బి) మసకద్జ 16; ముకేశ్ (బి) రజా 0; ఖలీల్ (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 19.5 ఓవర్లలో 102 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-0, 2-15, 3-22, 4-22, 5-43, 6-47, 7-61, 8-84, 9-86, 10-102. **బౌలింగ్:** బెన్నెట్ 1-1-0-1; మసకద్జ 3-0-15-1; చటార 3.5-1-16-3; ముజరబాని 4-0-17-1; జోంగ్వే 4-0-28-1; సికందర్ రజా 4-0-25-3.

మహిళల రెండో టీ20 నేడు
భారత్ X దక్షిణాఫ్రికా
రాత్రి 7 గం. నుంచి స్పోర్ట్స్ 18లో

ఆసియాకప్ జట్టులో అరుంధతి



ముంబై: మహిళల టీ20 ఆసియాకప్ బృందంలో తెలుగు క్రికెటర్ అరుంధతి రెడ్డికి చోటు దక్కింది. ఈనెల 19 నుంచి శ్రీలంకలో జరిగే ఈ టోర్నీలో ఆడే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. 15 మందితో కూడిన భారత బృందానికి హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. డిఫెండింగ్ చాంపియన్ భారత్ తొలి మ్యాచ్‌ను 19న పాకిస్థాన్‌తో, 21న యూఏఈతో, 23న నేపాల్‌తో ఆడనుంది. భారత్ ఈ ట్రోఫీని ఇప్పటిదాకా ఏడుసార్లు గెలవడం విశేషం.

నాలుగో ర్యాంకర్‌కు షాకిచ్చి..



కెనడా ఓపెన్ సెమీస్‌లో రజావత్

కాల్గరీ (కెనడా): భారత యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ కెనడా ఓపెన్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. క్వార్టర్స్‌లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ ఆండర్స్ ఆంటోన్సెన్ (డెన్మార్క్)కు షాకిచ్చి సంచలనం సృష్టించాడు. 39వ ర్యాంకరైన రజావత్ 21-11, 17-21, 21-19తో ఆంటోన్సెన్‌పై నెగ్గాడు. మహిళల డబుల్స్ క్వార్టర్స్‌లో గాయత్రీ-ట్రీసా జాలీ జోడీ ఓటమిపాలైంది.

స్పానిష్ గ్రాండ్ ప్రీ విజేత వినేశ్

మాడ్రిడ్: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఒలింపిక్స్‌కు ముందు అదరగొట్టింది. స్పెయిన్‌లో జరిగిన స్పానిష్ గ్రాండ్ ప్రీ రెజ్లింగ్ టోర్నీలో విజేతగా నిలిచింది. మహిళల 50 కిలోల విభాగం ఫైనల్లో వినేశ్ 10-5తో మరియా తుమెరెకోవా (రష్యా)ను చిత్తుచేసి స్వర్ణ పతకం అందుకుంది.



కఠిన సమయాలు నిరంతరం ఉండవు..

హార్దిక్‌కు మద్దతుగా నీతా అంబానీ వ్యాఖ్య



ముంబై: టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా హీరోలు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్‌లకు అనంత్ అంబానీ-రాధిక మర్చంట్ సంగీత్ వేడుకలో ఘన స్వాగతం లభించింది. ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్‌లో కీలక ఆటగాళ్లయిన రోహిత్, హార్దిక్, సూర్యలను నీతా అంబానీ వేదికపైకి ఆహ్వానిస్తూ ఆ ముగ్గురు క్రికెటర్ల ఘనతను కొనియాడారు. అయితే హార్దిక్ పాండ్యా గురించి చెబుతూ ఆమె తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 'కఠిన సమయాలు నిరంతరం ఉండవు. వాటికి ఎదురొడ్డి నిలిచిన వారే ముందుకు సాగుతారు' అని హార్దిక్‌నుద్దేశించి నీతా అంబానీ అన్నారు. గత ఐపీఎల్‌లో రోహిత్ స్థానంలో ముంబై కెప్టెన్‌గా నియమితుడైన హార్దిక్‌ను టోర్నీ ఆసాంతం ఫ్యాన్స్ గేలి చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు హార్దిక్ వ్యక్తిగత జీవితంపైనా పుకార్లు వచ్చాయి. భార్య స్టాన్కోవిక్ హార్దిక్ నుంచి విడిపోయిందనే వార్తలూ వచ్చాయి. ఈ నేపథ్యంలో హార్దిక్‌కు మద్దతుగా నీతా అంబానీ ఆ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు.



ఫైనల్లో పంకజ్ ఓటమి

ఆసియా బిలియర్డ్స్ చాంప్ ధ్రువ్

రియాద్: ఆసియా బిలియర్డ్స్ చాంపియన్‌షిప్‌లో హ్యాట్రిక్ టైటిల్ కొట్టాలన్న స్టార్ క్యూయిస్ట్ పంకజ్ ఆడ్వాణీ కల భగ్నమైంది. ఫైనల్లో పంకజ్‌కు భారత్‌కే చెందిన ధ్రువ్ సిత్వాలా షాకిచ్చి టైటిల్ ఎగరేసుకుపోయాడు. శనివారం జరిగిన తుదిపోరులో ధ్రువ్ 5-2తో పంకజ్‌ను ఓడించి విజేతగా నిలిచాడు.

పోర్చుగల్, స్విట్జర్లాండ్ షూటౌట్



ఫ్రాన్స్ ఆటగాళ్ల విజయానందం

సెమీస్‌లో ఫ్రాన్స్, ఇంగ్లండ్

యూరోకు రొనాల్డో వీడ్కోలు



రొనాల్డో

హాంబర్గ్: ఉత్కంఠభరిత పెనాల్టీ షూటౌట్‌లో పోర్చుగల్ గుండె పగిలింది. సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో యూరోపియన్ చాంపియన్‌షిప్ ప్రయాణం ఓటమితో ముగిసింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఫ్రాన్స్ 0-0 (5-3)తో పోర్చుగల్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. నిర్ణీత, అదనపు సమయాల్లో ఇరుజట్లూ గోల్ చేయడంలో విఫలం కావడంతో మ్యాచ్ ఫలితం పెనాల్టీ షూటౌట్‌కు దారి తీసింది. ఫ్రెంచ్ టీమ్ ఐదు కిక్‌లకు ఐదు గోల్‌లోకి పంపగా.. పోర్చుగల్ ఆటగాడు జావో ఫెలిక్స్ కొట్టిన మూడో కిక్ గోల్ పోస్టుకు తగిలి బయటకు పోయింది. ఐదో కిక్‌ను థియో హెర్నాండెజ్ గోల్‌గా మలచడంతో ఫ్రెంచ్ జట్టు సంబరాలు చేసుకొంది. సెమీస్‌లో స్పెయిన్‌తో ఫ్రాన్స్ తలపడనుంది. ఒకరకంగా పోర్చుగల్ తరఫున 39 ఏళ్ల రొనాల్డోకు ఇదే చివరి అంతర్జాతీయ మ్యాచ్‌గా భావిస్తున్నారు. వయసు రీత్యా వరల్డ్‌కప్ వరకు అతడు జట్టులో కొనసాగడం అనుమానమే. ఓటమి తర్వాత తీవ్రంగా బాధపడుతున్న సహచరులను రొనాల్డో ఓదార్చాడు. మరో వెటరన్ 41 ఏళ్ల పెపెకు కూడా దాదాపుగా ఇదే చివరి మెగా టోర్నీ. దీంతో అతడు రొనాల్డోను పట్టుకొని విలపించాడు. అంతిమంగా 'సాకర్ ఎంతో క్రూరమైంది' అని పెపె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

ఇక్కడా ఉత్కంఠే..: గత టోర్నీ రన్నరప్ ఇంగ్లండ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన ఉత్కంఠభరిత క్వార్టర్‌ఫైనల్లో ఇంగ్లండ్ 1-1 (5-3)తో స్విట్జర్లాండ్‌ను పెనాల్టీ షూటౌట్‌లో ఓడించింది.


గుకేష్, ప్రజ్ఞానందకు నిరాశ

కరువానాకు 'సూపర్‌బెట్' టైటిల్

బుచారెస్ట్ (రొమేనియా): టైబ్రేక్‌లో భారత టీనేజ్ గ్రాండ్ మాస్టర్లు గుకేష్, ప్రజ్ఞానందను ఓడించిన డిఫెండింగ్ చాంప్ ఫాబినో కరువానా (అమెరికా) సూపర్‌బెట్ క్లాసిక్ టైటిల్‌ను నిలబెట్టుకొన్నాడు. అలీ రెజా రెండో స్థానంలో, గుకేష్ మూడు, ప్రజ్ఞానంద నాలుగో స్థానంలో నిలిచారు. క్లాసిక్ 9వ, ఆఖరి రౌండ్‌లో కరువాన ఓడగా.. గుకేష్, ప్రజ్ఞానంద, అలీ రెజా (ఫ్రాన్స్) తమ గేమ్‌లను డ్రాగా ముగించారు. దీంతో ఈ నలుగురు తలో 4.5 పాయింట్లతో సంయుక్తంగా టాప్‌లో నిలిచారు. ఫలితంగా విజేతను నిర్ణయించడానికి నిర్వహించిన టైబ్రేక్‌లో గుకేష్, ప్రజ్ఞానంద, అలీ రెజాపై మూడు గేమ్‌లూ నెగ్గిన కరువానా టైటిల్‌ను సొంతం చేసుకొన్నాడు.

స్వియటెక్ అవుట్

వింబుల్డన్



స్వియటెక్



యులియా

లండన్: వింబుల్డన్‌లో ఆరోరోజు అతిపెద్ద సంచలనం నమోదైంది. మహిళల హాట్‌ఫేవరెట్, ప్రపంచ నెంబర్‌వన్ స్వియటెక్ మూడో రౌండ్లోనే ఇంటిబాట పట్టింది. యులియా పుతిన్‌త్సెవా (కజకిస్థాన్) 3-6, 6-1, 6-2తో ఐదు గ్రాండ్‌స్లామ్‌ల విజేత స్వియటెక్ (పోలెండ్)ను కంగుతినిపించి ఈ వేదికపై తొలిసారి ప్రీక్వార్టర్స్ చేరింది. ఇక 21వ సీడ్ స్విటోలినా (ఉక్రెయిన్) 6-1, 7-6(4)తో 10వ సీడ్, రెండుసార్లు ఫైనలిస్టు ఓన్స్ జెబ్యూర్ (ట్యునీషియా)ను చిత్తుచేసి నాలుగోరౌండ్‌లో అడుగుపెట్టింది. 13వ సీడ్ ఒస్టాపెంకో 6-1, 6-3తో బెర్నార్డ పెరాపై, 17వ సీడ్ కలిన్స్కయా 7-6 (4), 6-2తో 15వ సీడ్ సంసొనోవాపై గెలిచి ప్రీక్వార్టర్స్ చేరారు. పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ జానిక్ సిన్నర్ 6-1, 6-4, 6-2తో కెక్‌మనోవిక్‌పై, 4వ సీడ్ జ్వెరెవ్ 6-4, 6-4, 7-6 (15)తో కామెరూన్ నోరీపై విజయాలతో ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించారు. ఇక, పురుషుల డబుల్స్‌లో భారత స్టార్ రోహన్ బోపన్న పోరాటం ముగిసింది. రెండోరౌండ్లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 3-6, 6-7 (7)తో జర్మనీ జంట జెబెన్స్-ఫ్రాంజెన్ చేతిలో ఓడింది.



సచిన్

సచిన్‌కు ఘన స్వాగతం: జ్వెరెవ్-నోరీ మధ్య సెంటర్ కోర్టులో జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌కు సచిన్ టెండూల్కర్ విచ్చేశాడు. ఈ సందర్భంగా స్టాండ్స్‌లోని ప్రేక్షకులు నిలుచొని పెద్దగా చప్పట్లు చరుస్తూ టెండూల్కర్‌ను స్వాగతించారు.

సండే సెలబ్రిటీ



మా ప్రభాస్ కోహినూర్ వజ్రం

ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా 'కల్కి 2898 ఏడీ' చిత్రం గురించే చర్చ. ఓ పాన్ వరల్డ్ సబ్జెక్ట్‌ను ఎన్నుకుని, పురాణాలను ముడిపెడుతూ రూపొందించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా ప్రభంజనం సృష్టిస్తోంది. కొన్ని నెలలుగా పెద్ద సినిమాలు లేక వెలవెలబోతున్న థియేటర్లు 'కల్కి' రాకతో కళకళలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ నటుడు కృష్ణంరాజు సతీమణి, హీరో ప్రభాస్ పెదతల్లి **శ్యామలాదేవి** ఈ చిత్ర విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ కొన్ని ఆసక్తికరమైన అంశాలను 'నవ్య'తో పంచుకున్నారు.

'కల్కి' విజయాన్ని ఎలా ఆస్వాదిస్తున్నారు?

చాలా ఆనందంగా ఉంది. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం మొదటి నుంచీ ఉంది. సినిమా చూసి ప్రపంచవ్యాప్తంగా ప్రభాస్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఇదో అద్భుతమైన సినిమా అని అందరూ ప్రశంసిస్తుంటే గర్వంగా ఉంది. ఈ సినిమా కోసం మా ప్రభాస్ ఎంత హార్డ్ వర్క్ చేశాడో నాకు తెలుసు. ఆ కష్టానికి అద్భుతమైన ఫలితం దక్కడం ఆనందంగా ఉంది. మరో విషయం ఏమిటంటే .. అశ్వనీదత్‌గారి బేనర్‌లో కృష్ణంరాజుగారు నటించారు. 'అడవిసింహాలు' వంటి అద్భుతమైన హిట్ ఇచ్చారు. అటువంటి బేనర్‌లో ప్రభాస్ కూడా నటించడం మా ఆనందానికి మరో కారణం.

నలభై ఏళ్ల క్రితం కృష్ణంరాజు 'కల్కి' పేరుతో ఒక సినిమా ప్రారంభించి, మధ్యలో ఆపేశారు కదా!

అవునండీ. మా గోపీకృష్ణా బేనర్ మీద ఆ చిత్రాన్ని రాజుగారు ప్రారంభించారు. సంగీత దర్శకుడిగా కీరవాణికి అదే తొలి సినిమా కావాలి. అప్పట్లో ఓ అద్భుతమైన పాటను ఆయన రికార్డ్ చేశారు కూడా. 'కల్కి' సినిమా ఎందుకు ఆగిపోయిందో నాకు తెలీదు కానీ ఇప్పుడు అదే పేరుతో మా అబ్బాయి ప్రభాస్ సినిమా రావడం, అది సూపర్ హిట్ కావడం మా అందరికీ సంతోషకరమైన విషయం.

ఈ చిత్రం షూటింగ్‌కు కృష్ణంరాజు వెళ్లేవారా?

కొన్నిసార్లు వెళ్లారు. కొంత సేపు అక్కడ గడిపి, అక్కడున్న వాళ్లందరితోనూ మాట్లాడి ఇంటికి తిరిగి వచ్చాక నాతో.. "కల్కి' చాలా పెద్ద హిట్ అవుతుంది. చిత్ర పరిశ్రమలో ప్రవేశించిన 20 ఏళ్లకే ప్రభాస్ మరే ఇతర హీరో సాధించలేని ఘన విజయాలు సాధించాడు. ఇంకా అభివృద్ధి లోకి వస్తాడు. మన వంశానికి గొప్ప పేరు తెస్తాడు" అని చెప్పి మురిసిపోయేవారు. ఆయన నమ్మకాన్ని ప్రభాస్ నిలబెట్టాడు. బాబుతో 'భక్త కన్నప్ప' చిత్రం తీయాలని రాజుగారు అనుకొనేవారు. 'కన్నప్ప అంటే పెద్ద బాజీగారే (కృష్ణంరాజును పెద్ద బాజీ అని ప్రభాస్ పిలుస్తారు) కదా. ఆయన్ని మించి నేను నటించగలనా' అనే వాడు. బాబు వరుస సినిమాల వల్ల 'భక్త కన్నప్ప' తీయలేకపోయాం. ఇప్పుడు మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాన్ని అద్భుతంగా తీస్తుండడం, అందులో బాబు ఓ ముఖ్య పాత్ర పోషించడం ఆనందంగా ఉంది.

'కల్కి' సినిమా గురించి మీకు మొదటి రిపోర్ట్ ఎక్కడ నుంచి వచ్చింది?

మా పెద్దమ్మాయి సినిమా చాలా బాగుందంటూ మొదట ఫోన్ చేసి చెప్పింది. ఆ వెంటనే అమెరికా నుంచి ప్రభాస్ అభిమాని ఒకరు ఫోన్ చేసి 'బ్లాక్‌బస్టర్ మూవీ' అని చెప్పాడు. తెల్లారే ఈ ఫోన్లు రావడంతో ఇక అప్పటి నుంచి ఎప్పుడు తెల్లారుతుందా... థియేటర్‌లో జనం మధ్య కూర్చుని సినిమా ఎప్పుడు చూస్తానా అనిపించింది. సినిమా రిలీజ్ రోజున బాబు ఇక్కడే ఉన్నాడు. ఆయనకి ఎన్నో ఫోన్లు, అభినందనలు. సాయంత్రం నేను ఫోన్ చేసి అభినందించాను. పై నుంచి చూస్తూ మీ పెద్ద బాజీ ఎంత ఆనందిస్తుంటారో' అని చెప్పగానే బాబు కూడా 'దీనికంతా కారణం పెద్దబాజీనే కదా.. అంతా ఆయనే చూసుకుంటారు' అని ఎమోషనల్ అయ్యాడు. ఇలా ప్రతి విషయంలోనూ వాళ్ల పెద్దనాన్నను ప్రభాస్ గుర్తు చేసుకుంటూనే ఉంటాడు. వాళ్ల నాన్నగారన్నా, పెద్ద నాన్నగారన్నా అతనికి ఎంతో అభిమానం. గౌరవం. ఆ తర్వాత ప్రభాస్ అమ్మగారితో మాట్లాడాను. 'బాబు ప్రభంజనం సృష్టించాడు' అనగానే ఆవిడ కూడా ఎంతో పొంగిపోయారు. తల్లిగా నాకు, పెద్దతల్లిగా మీకు ఆనందకరమైన విషయం కదా ఇదన్నారు.

సలార్, కల్కి.. ఇలా ప్రభాస్ వరుస హిట్స్‌తో మీ ఫ్యామిలీ ఎలా ఫీలవుతోంది?

ప్రభాస్ అభిమానులు ఎంత ఆనందంగా ఉంటే మా కుటుంబానికి అంత సంతోషం. ప్రజల ఆదరణ, ఫ్యాన్స్ సంతోషమే కదా మాకు కావాల్సింది. ఫ్యాన్స్ ఏది కోరుకుంటున్నారో బాబు అది ఇవ్వగలిగాడు.

ఈ సినిమా థియేటర్ దగ్గర ఉంచిన 'బుజ్జి' (కారు)ను ఎక్కి మీరు బాగా ఎంజాయ్ చేసినట్లున్నారు!

రాజమౌళిగారు రూపొందించిన 'బాహుబలి' చిత్రంలో ఏనుగు సీన్ బాగా హైలైట్ అయింది. ఆ సినిమా తర్వాత ఏనుగు అంటే నాకు ప్రత్యేక అభిమానం ఏర్పడింది. ఏనుగు బొమ్మ డిజైన్ల చీరలు కడుతుంటాను. నా మెళ్లో కూడా ఏనుగు బొమ్మ ఉన్న గొలుసే ఉంది. అలాగే 'కల్కి' సినిమాతో బుజ్జి కారుకు అంత పాపులారిటీ వచ్చింది. ఆ కారు నిన్న భీమవరం వెళ్లింది. అక్కడి జనం దాన్ని ఎక్కడానికి బారులు తీరారు. ఆ కారు ఎక్కే ఛాన్స్ ఇవ్వమని నాకు ఒకటే ఫోన్లు. అలాగే ఈరోజు వైజాగ్ వెళ్లింది. అక్కడ కూడా రెస్పాన్స్ బాగుంది. సినిమాలో ఒక కారుకి అంత ఇంపార్టెన్స్ ఇవ్వడం, అందులో ప్రభాస్ ఎక్కడం జనంలో క్రేజీ అయింది. అందుకే నేను కూడా ఆ కారు ఎక్కి ఎంజాయ్ చేశా. ఇంకో విషయం... ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్‌గారి నటన అద్భుతం. అశ్వత్థామ పాత్రను ఆయన పోషించిన తీరు చూస్తుంటే కృష్ణంరాజు గారు ఉంటే ఇటువంటి పాత్రను పోషించి ఉండేవారు కదా' అనిపించింది. పౌరాణిక పాత్రలు అంటే రాజుగారికి ఎంతో ఇష్టం. అమితాబ్‌గారు ఆ పాత్ర చేయడం సినిమాకు చాలా ప్లస్ అయింది. 'కురుక్షేత్రం' సినిమాలో రాజుగారు కర్ణుడి పాత్ర పోషించారు. 'కల్కి' సినిమాలో ప్రభాస్ మళ్లీ ఆ పాత్రలో కనిపించడం ఆనందం కలిగించింది. రథం మీద నుంచి కిందకు దిగుతూ ప్రభాస్ చూసిన చూపు చూడగానే రాజుగారు గుర్తుకు వచ్చారు. మైండ్ బ్లోయింగ్ సీన్ అది. ఆనందం పట్టలేక నేను కూడా చప్పట్లు కొట్టాను. మా అబ్బాయి అని కాదు కానీ ప్రభాస్ కోహినూర్ వజ్రం. గొప్ప వ్యక్తిత్వం అతనిది.

ప్రభాస్ సినిమా షూటింగ్ అంటే రకరకాల వంటల రుచి చూపిస్తుంటారని అందరూ అంటారు. ఈ అలవాటు ఎలా వచ్చింది?

మా ఫ్యామిలీలో అందరికీ అదే అలవాటు. రాజుగారి నాన్నగారి రోజుల నుంచి ఇది మొదలైంది. అక్కడి నుంచి రాజుగారు, ఆ తర్వాత ప్రభాస్.. ఇలా కంటిన్యూ అవుతోంది. ఏ రకం వాళ్లు ఇష్టపడతారో తెలీదు కనుక అన్ని రకాల వంటకాలు చేయించి పెడుతుంటారు ప్రభాస్. అలాగే ఒక్కోసారి ఎదుటి వాళ్లకు ఏది ఇష్టమో తెలుసుకుని ఆ వంటకాన్ని ప్రత్యేకంగా తయారు చేయిస్తుంటారు. ఇలా అందరికీ పెట్టడం, తిన్న తర్వాత వాళ్లు బాగుందని మెచ్చుకుంటే సంతోషించడం రాజుగారికి అలవాటు. దాన్నే ప్రభాస్ ఫాలో అవుతున్నాడు.

అల్లూరి సీతారామరాజు పాత్ర ప్రభాస్ చేసే ఆలోచన ఏమన్నా ఉందా?

ఇటీవల నేను భీమవరం వెళ్లినప్పుడు చాలా మంది అడిగారు... గతంలో కృష్ణంరాజుగారు అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని తీయాలని ప్లాన్ చేసి, మానేశారు. ఆ తర్వాత కృష్ణగారు ఆ సినిమా తీసి అద్భుతంగా నటించారు. ఎంతో పేరు తెచ్చుకున్నారు. ఆ సినిమా వచ్చి 50 ఏళ్లు దాటాయి. ఇప్పుడు ఆ పాత్రలో ప్రభాస్‌ను చూడాలనివుంది.. అని. బాబుకి కూడా ఆ పాత్ర చేయాలని మనసులో ఉంది కానీ వరుసగా ప్రాజెక్ట్స్‌తో చాలా బిజీగా ఉన్నాడు. సమయం చూసి మీ కోరికను ప్రభాస్‌కు చెబుతా.. అని వారితో అన్నాను.

గోపీకృష్ణా బేనర్ మీద మళ్లీ సినిమాలు తీసే ఆలోచన ఉందా?

ఉందండీ. మా పెద్దమ్మాయి నిర్మాతగా మారింది. రాజుగారు ఉండగానే పాపతో కొన్ని సినిమాలు తీయాలని ప్లాన్ చేశారు. ఆయన మరణంతో అది వాయిదా పడింది. అందరి సహకారంతో సొంతంగా సినిమాలు చేస్తాం. మా రెండో పాప 'కల్కి' చిత్రానికి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసింది.

ప్రభాస్ ఫ్యామిలీకి ఎక్కువ సమయం కేటాయిస్తుంటారా?

ప్రభాస్ ఫ్యామిలీ మ్యాన్. తను ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఎప్పుడన్నా ఒక రోజు ఖాళీ దొరికితే చాలు వాళ్ల చెల్లెళ్లని పిలిపించుకుని వారితో సరదాగా గడుపుతాడు. నాతో ఫోన్లో మాట్లాడతాడు. అలాంటి అబ్బాయిని మనం చూడం. ఈ రోజు ప్రభాస్ అంటే ప్రపంచం, ప్రపంచం అంటే ప్రభాస్. అంతకుమించి నేను చెప్పను.

'కల్కి' ప్రాజెక్ట్ గురించి కృష్ణంరాజు ఏమని చెప్పేవారు?

దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రతిభ మీద రాజుగారికి ఎంతో నమ్మకం. 'ఎవడే సుబ్రహ్మణ్యం' చిత్రంలో ఆయన నటించారు. చాలా దగ్గరుండి అతన్ని గమనించారాయన. నాగీ ఆలోచనా విధానం, టేకింగ్ ఆయన్ని ఆకట్టుకున్నాయి. 'నాగీ చాలా గొప్ప దర్శకుడు అవుతాడు' అని రాజుగారు అప్పుడే చెప్పారు. అందుకే 'కల్కి' సినిమా నాగీ దర్శకత్వంలో తీస్తున్నట్లు అశ్వనీదత్‌గారు చెప్పగానే రాజుగారు ఎంతో సంతోషించారు. 'నాగీ మంచి స్టోరీ తయారు చేశాడు. అందులో ప్రభాస్ నటిస్తే బాగుంటుంది. మీరు ఒక మాట బాబుకి చెప్పాలి' అని అశ్వనీదత్‌గారు ఆయన్ని అడిగారు. నాగీ ప్రతిభ, అశ్వనీదత్ గారితో ఉన్న స్నేహం కారణంగా వెంటనే ప్రభాస్‌కి ఫోన్ చేసి చెప్పారు రాజుగారు. ఆ తర్వాత ప్రభాస్ కథ వినడం, అతనికి నచ్చడంతో ఈ ప్రాజెక్ట్ మొదలైంది.



● వినాయకరావు

ఫొటోలు : రాజ్‌కుమార్



అలనాటి కథ

మరపురాని గ్రీకు జ్ఞాపకాలు

కొన్ని సంఘటనలు మన మనసులపై చెరగని ముద్ర వేస్తాయి. అలాంటి ఒక సంఘటనే- శేషేంద్రతో నా గ్రీసు ప్రయాణం. అనేక రకాల మలుపులు తిరిగిన ఈ ప్రయాణాన్ని నేను ఎప్పటికీ మర్చిపోను.

ఒక రోజు హఠాత్తుగా శేషేంద్రకు యూరోపియన్ కల్చరల్ సెంటర్ నుంచి గ్రీసులోని డెల్ఫిలో - "భారత దేశంలోని పూర్వకవులు' అనే అంశంపై ప్రసంగించటానికి ఒక ఆహ్వానం వచ్చింది. శేషేంద్రకు క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దంలో నివసించిన కాళిదాసు అంటే చాలా ఇష్టం. అందువల్ల తను కాళిదాసుపై ప్రసంగించాలని నిర్ణయించుకున్నాడు. మేము ఏథెన్స్‌కు ప్రయాణమయ్యాం. మమల్ని ఎయిర్‌పోర్టులో అన్నా డీ వారుస్, పెబ్లో అనే మా స్నేహితులు రిసీవ్ చేసుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎక్రోపోలిస్ కట్టడం ఎదురుగా ఉన్న ఒక హోటల్‌లో మమల్ని ఉంచారు. ఆ రోజు రాత్రి ప్లాజా కాపోలిలో డిన్నర్ చేశాం.. గోట్ చీజ్, ఆలీవ్స్ వంటి అనేక గ్రీకు వంటకాలతో రుచికరమైన భోజనం చేశాం. ఆ మర్నాడు ఉదయం మేమందరం కారులో డెల్ఫికి వెళ్లాలి.

ఉదయాన్నే నేను లేచి ఎక్రోపోలీస్ మీదుగా సూర్యోదయాన్ని చూశాను. నేను బయటకు వెళ్లేసరికి శేషేంద్ర నిద్ర లేవలేదు. నేను తిరిగి వచ్చి నావి, శేషేంద్రవి బట్టలు సర్దాను. ఈ లోపులో శేషేంద్ర లేచిన అలికిడి వినిపించింది. "త్వరగా లే.. మనం వెళ్లిపోవాలి" అని లోపలి నుంచి అరిచాను. బయటకు వచ్చి చూసేసరికి శేషేంద్ర లేవటానికి ఇబ్బంది పడుతున్నాడు. నాకు అలా ఎందుకు ఉన్నాడో అర్థం కాలేదు. తన దగ్గరకు వెళ్తే- "అప్పుడే ఉదయం అయిందా?" అని అడిగాడు. తనెందుకు అలా అడుగుతున్నాడో నాకు అర్థం కాలేదు. "కిటికీలో నుంచి సూర్యోదయం చూడు. ఎంత బావుందో.." అన్నా. తను వెంటనే- "నాకు కనిపించటం లేదు" అన్నాడు. నేను మరింత దగ్గరగా వెళ్లి శేషేంద్రను భుజాలు పట్టుకొని కుదిపి "ఏమైంది" అని అడిగాను. "ఏమో నాకు అర్థం కావటం లేదు.." అన్నాడు. "ఇంకొంచెం సేపు పడుకుంటావా" అని అడిగాను. "లేదు.. వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లాలి.. నాకు ఏమి కనబడటం లేదు" అన్నాడు. నాకు గుండె ఆగినంత పనిఅయింది. ఒక్క క్షణం ఏం చేయాలో తెలియలేదు. వెంటనే తేరుకొని - నా స్నేహితు






రాలు అన్నాకు ఫోన్ చేసి- జరిగింది చెప్పా. ఆ రోజు మాతో డిల్ఫికి అన్నా కూడా రావాలి. అందుకోసం తను తయారవుతోంది. నేను చెప్పింది విన్న తర్వాత తను వెంటనే బయలుదేరి వచ్చేసింది. ఒక వైపు శేషేంద్రతో- "డాక్టర్ వస్తున్నాడు.. సుగర్ పెరిగి ఉంటుంది.. అంతకన్నా ఏం లేదు" అని చెబుతున్నా.. కానీ మరో వైపు

నా బుర్రలో- శేషేంద్రకు కళ్లు ఎందుకు కనిపించటం లేదు.. ఏదైనా పెద్ద జబ్బా.. తనకి కళ్లు కనిపించకపోతే- సెమినార్‌లో ఎలా మాట్లాడతాడు.."- ఇలా వెయ్యి ఆలోచనలు తలెత్తాయి. ఈ లోపులో అన్నా తలుపుకొట్టింది. లోపలికి వచ్చి- "ఎలా ఉన్నారు?" అని శేషేంద్రను పలకరించింది. శేషేంద్ర వెంటనే తనను డాక్టరు దగ్గరకు తీసుకువెళ్లమని అడిగాడు. రోడ్డు అవతల క్లీనిక్స్ ఉన్నాయని అన్నా బదులుఇచ్చింది. మేము వెంటనే రోడ్డు అవతల ఉన్న క్లీనిక్‌కు బయలుదేరాం.

క్లీనిక్‌కు వెళ్లి డాక్టర్ కోసం వెయిట్ చేయటం మొదలుపెట్టాం. అరగంట.. గంట.. ఇలా సమయం గడుస్తోంది. కానీ డాక్టర్ రావటం లేదు. డాక్టర్ వచ్చి చూస్తే ఏం జరిగిందో తెలుస్తుందనే మా ఆతృతను వాళ్లు పట్టించుకోవటం లేదు. ఇక లాభం లేదని అన్నా లోపలకి వెళ్లి గట్టిగా అరవటం మొదలుపెట్టింది. వెంటనే అక్కడ ఉన్న స్టాఫ్‌కు పరిస్థితి అర్థమయింది. వెంటనే మమల్ని డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్లారు. శేషేంద్ర కళ్లు పరీక్షించిన తర్వాత- డ్రాప్స్ రాసి ఇచ్చాడు. ప్రతి రోజు మూడు సార్లు వేయమన్నాడు. కంటి చూపు వస్తుందో రాదో- 'నో గ్యారంటీ' అన్నాడు. మేము రూమ్‌కు వచ్చేసరికి- మమల్ని డిల్ఫికి తీసుకువెళ్లటానికి పాల్వోస్ అనే మరో స్నేహితుడు వచ్చాడు. మేమందరం డెల్ఫికి ప్రయాణం ప్రారంభించాం. కానీ నా మనసులో రకరకాల ఆలోచనలు. మేము సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకుంటే చాలని దేవుడిని ప్రార్థించటం మొదలుపెట్టాను. డెల్ఫికి వెళ్లిన తర్వాత- శేషేంద్రకు ఆరోగ్యం బావుండకపోవటంతో- తన తరపున నేను పార్టీలకు వెళ్లాల్సి వచ్చేది.

శేషేంద్ర ప్రసంగించాల్సిన రోజు రానే వచ్చింది. మొత్తం ఆడిటోరియం అంతా శ్రోతలతో నిండిపోయింది. శేషేంద్ర ప్రసంగ పాఠాన్ని గ్రీకు భాషలో అనువాదం చేయటానికి ముందే ఇచ్చాం. అయితే శేషేంద్ర చదవలేడు కాబట్టి అనర్గళంగా ప్రసంగించటం ప్రారంభించాడు. తన ప్రసంగానికి విపరీతమైన స్పందన వచ్చింది. అందరూ శేషేంద్రను చుట్టుముట్టారు. కొందరు మహిళలైతే శేషేంద్ర కట్టుకున్న పొందూరు ఖద్దరు పంచెను ముట్టుకొని మరీ చూశారు. వారికి - 'ఆ శారీ'- చాలా నచ్చింది. ఆ మర్నాడు మేము మళ్లీ ఆథెన్స్‌కు బయటదేరాం. మార్గ మధ్యంలో ఒక చిన్న నీటి ప్రవాహం కనిపించింది. అక్కడ నీళ్లు తాగి- భగవంతుడిని ఏదైనా కోర్కె కోరుకుంటే- అది తీరుతుందని స్థానికుల నమ్మకం. నేను శేషేంద్ర కళ్లు బాగుపడాలని దేవుడిని ప్రార్థించాను.. తనకు నయం అయితే మరో సారి గ్రీకు వస్తానని మొక్కాను. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే తిరుపతి, కాళహస్తికి వెళ్లాం. కాళహ



స్తిలో మా పూర్వీకులు కట్టించిన గుడి ఉంది. అక్కడకు వెళ్లి దేవుడిని ప్రార్థించాను. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత - శేషేంద్ర చూపు మెరుగుపడటం ప్రారంభమయింది. ఆ తర్వాత కొద్ది కాలానికి తనకు పూర్తిగా చూపు వచ్చేసింది.

ఆ తర్వాత ఏడాది మళ్లీ మేమిద్దరం గ్రీసుకు వెళ్లాం. అక్కడ యానిస్ రిటోస్, నికిఫోరస్ వ్రటకోస్ వంటి ప్రఖ్యాత రచయితలను కలుసుకున్నాం. యానిస్ రిటోస్ ఎంత పాపులర్ రచయిత అంటే- ఆయనను కలుసుకోవటానికి ఏడాది ముందు అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చింది. రెండో సారి వెళ్లినప్పుడే- శేషేంద్ర రాసిన 'నా దేశం నా ప్రజలు'- గ్రీకు అనువాదం విడుదలయింది. దీనికి నికిఫోరస్ వ్రటకోస్ ముందు మాట రాశారు. ఈ పర్యటనలోనే చెక్ రిపబ్లిక్ రాష్ట్రపతి అయిన ప్రముఖ రచయిత వకల్ హోవెల్‌ను కలుసుకున్నాం. ఆయన తాను రాసిన పుస్తకాలను సంతకం చేసి ఇచ్చారు.

● రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

గ్రీసులో ప్రజలు నాటకాలకు మంచి ప్రాధాన్యత ఇస్తారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అనేక నాటకాలు గ్రీకుభాషకు చెందినవే! నేను గ్రీసుకు వెళ్లినప్పుడు జరిగిన ఒక సంఘటన గురించి చెబుతాను. అక్కడ ఉన్న ఒక యాంఫీ థియేటర్‌లో ప్రపంచప్రఖ్యాతి చెందిన రచయిత అరిస్టోఫెన్ రాసిన 'బర్డ్స్ అనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నారట. ప్రదర్శన జరుగుతుండగా హఠాత్తుగా వాన పడటం మొదలయిందిట. మన దగ్గర అయితే వాన పడితే నాటంక చూడకుండా చెల్లాచెదురు అయిపోతారు. కానీ అక్కడి ప్రేక్షకులు కదలకుండా ఆ నాటకాన్ని చూశారట. ఈ విషయం తెలిసి నాకు చాలా ఆశ్చర్యం అనిపించి- "వానను లెక్క చేయకుండా నాటకాన్ని ఎందుకు చూశారు?' అని నాటకానికి హాజరయిన ఒకరిద్దరిని అడిగాను. "వాన వస్తుంది.. పోతుంది.. కానీ బర్డ్స్ నాటకాన్ని చూసే అవకాశం చాలా అరుదుగా వస్తుంది" అని వారు చెప్పిన సమాధానం నాకు ఇప్పటికీ గుర్తుంది. అక్కడి వారు నాటకం పట్ల అంత శ్రద్ధను చూపిస్తే- సమావేశాలకు వెళ్లిన మన రచయితలు కొందరు మాత్రం - వాన పడే అవకాశం ఉందనే సాకుతో నాటకానికి వెళ్లనే లేదు!

సంక్రాంతికి సిద్ధంకండి!

తెలుగు వారికి సంక్రాంతి చాలా పెద్ద సినీ పండుగ. ఈ పండుగకు ముందుగానే అందరూ సిద్ధమవుతూ ఉంటారు. వచ్చే ఏడాది సంక్రాంతికి అప్పుడే పెద్ద సినిమాలు రెడీ అయిపోతున్నాయి.

థియేటర్లు అవే.. ప్రేక్షకులు వారే.. కానీ ఆ థియేటర్లలో ప్రేక్షకులను ఆకర్షించటానికి పెద్ద స్టార్స్ అందరూ పోటీ పడుతూ ఉంటారు. ఇంకా ఐదు నెలలు ఉన్నా- ఇప్పటికే ఇండస్ట్రీలో సంక్రాంతి పోటీ ప్రారంభమయిపోయింది. వచ్చే సంక్రాంతికి మెగా స్టార్ చిరంజీవి 'విశ్వంభర' విడుదలకు సిద్ధం అవుతోంది. దీనికి సంబంధించిన డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ కార్యక్రమాలు ఈ మధ్యనే ప్రారంభమయ్యాయి. ఏడు లోకాల కథగా అందరూ పేర్కొంటున్న ఈ సినిమాపై చాలా అంచనాలున్నాయి. ఈ సినిమాకు పోటీగా వెంకటేష్ హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఒక సినిమా రానుంది. గత వారమే షూటింగ్ ప్రారంభమయింది. వాస్తవానికి ఈ కథను చిరంజీవికి ముందు చెప్పారని.. ఆయన అంగీకరించకపోవటంతో - ఈ కథ వెంకటేష్ దగ్గరకు వెళ్లిందనే వార్తలు జోరుగా వినిపించాయి. ఏది ఏమైనా సైంధవ తర్వాత మార్కెట్ స్లంప్‌లో ఉన్న వెంకటేష్ కెరీర్ మరి కొద్ది కాలం కొనసాగటానికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పాలి. ఈ రెండు సినిమాలకు పోటీగా బాబీ దర్శకత్వంలో బాలకృష్ణ సినిమా కూడా సంక్రాంతికే విడుదల కానుంది. వీటితో పాటుగా సూపర్‌హిట్ టాక్ పొందిన శతమానం భవతి సీక్వెల్ శతమానం భవతి 2 కూడా సంక్రాంతికే విడుదల అవుతుందని ప్రకటించారు. ఇక తమిళ సూపర్‌స్టార్ అజిత్ తీస్తున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా సంక్రాంతికి సిద్ధమవుతోంది.

ఈ సినిమాలన్నీ థియేటర్లలో విడుదల అవుతాయి.. కానీ ఓటీటీల పరిస్థితి ఏమిటనే విషయమే చాలా మందిని వేధిస్తున్న ప్రశ్న. ఈ ఏడాది ఓటీటీ ప్లాట్‌ఫాంలు సినిమాలు కొనుగోలు చేయటం తగ్గించేశాయి. తమ వద్ద బడ్జెట్లు లేవని అంతరంగిక సమావేశాల్లో వారి ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. కల్కి, పుష్ప-2, ఇండియన్, గేమ్ ఛేంజర్ వంటి పెద్ద పెద్ద సినిమాలకు



ఎక్కువ బడ్జెట్లు పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందనేది ఒక వాదన. దీనికి కూడా ఒక కారణముంది. ఓటీటీ ఒక సినిమాకు- థియేటర్ల నుంచి, ఓవర్‌సీస్ మార్కెట్ నుంచి, శాటిలైట్ (టీవీలు) నుంచి, మ్యూజిక్ రైట్స్ నుంచి ఆదాయం లభించేది. వీటి ఆధారంగా బడ్జెట్స్ నిర్ణయమయ్యేవి. శాటిలైట్‌కు ఎక్కువ ఆదాయం వచ్చేది కాబట్టి- ఆ మొత్తం హీరో రెమ్యూనిరేషన్‌గా నిర్ణయించుకొనేవారు. ఓటీటీలు రంగ ప్రవేశం చేసిన తర్వాత ఈ లెక్కలలో మార్పులు వచ్చాయి. సినిమాలకు- ఓటీటీల నుంచి వచ్చే ఆదాయం.. థియేటర్ల నుంచి వచ్చే ఆదాయం ప్రధాన వనరుగా మారింది. పెద్ద సినిమాలను ప్రకటించిన వెంటనే ఓటీటీలు ముందుకు వచ్చి కొనుగోలు చేస్తున్నాయి. దీనితో ఓటీటీలు ఇచ్చే అడ్వాన్స్ హీరో రెమ్యూనిరేషన్‌గా నిర్ణయయింది. దీనితో హీరోల రెమ్యూనిరేషన్స్ విపరీతంగా పెరిగిపోయాయి. వీటితో పాటు సినిమా నిర్మాణం చేసే రోజుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిపోయింది. అంతే కాకుండా హీరోలు అవుట్‌డోర్ షూటింగ్‌లకు రావటం మానేశారు. దీనితో హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో సెట్టింగ్‌లు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు హైదరాబాద్‌లో ఏ లోకేషన్‌లోనైనా సినిమా షూటింగ్ చేయటానికి కనీస అద్దె 50వేల రూపాయల దాకా ఉంది. ఒక సినిమా వంద రోజులు షూటింగ్ చేయాలంటే 50 లక్షల రూపాయల కేవలం లోకేషన్‌కు మాత్రమే చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలా నిర్మాణ వ్యయాలు బాగా పెరిగిపోవటం వల్ల ఎక్కువ థియేటర్లలో ఒకే సారి విడుదల చేసి రెండు మూడు రోజుల్లో తాము పెట్టిన పెట్టుబడి వెనక్కి తీసుకోవాలనే ఉద్దేశంలో ఎక్కువ మంది నిర్మాతలు ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా బాగా వ్యాప్తి చెందిన తర్వాత - ఒక్క చెడు రివ్యూ ప్రత్యక్షమయినా- దాని ప్రభావం కలెక్షన్లపై పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో - సినిమాలు తీయటం.. వాటిని విడుదల చేయటం కష్టమని చాలా మంది భావిస్తున్నారు. చిన్న నిర్మాతల పరిస్థితి అయితే చాలా కష్టంగా ఉంది. ప్రస్తుతం- ఓటీటీలు చాలా అరుదుగా చిన్న సినిమాలను నేరుగా కొనుగోలు చేస్తున్నాయి. చాలా సినిమాలను పే పర్ వ్యూ పద్ధతిలో రిలీజ్ చేస్తున్నాయి. దీని వల్ల చిన్న నిర్మాతలకు కొంత భరోసా ఉన్నా లాభాలు వచ్చే పరిస్థితి అయితే లేదు. ఈ పరిస్థితే కొనసాగితే వచ్చే ఏడాది సినిమాల సంఖ్య తగ్గిపోతుందని ఇన్‌సైడర్స్ అభిప్రాయపడుతున్నారు. ●

నవ్య **'దృశ్యం పేజీ'** లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/09S1oCv లో చదవండి.

23న కేంద్ర బడ్జెట్



» జూలై 22 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జూలై 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశాల రెండో రోజు, జూలై 23న 2024-25 ఏడాదికి గాను కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు పార్లమెంట్ ఉభయసభల షెడ్యూల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా ఫిబ్రవరిలో బడ్జెట్‌ను ప్రకటిస్తుంది. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు పూర్తి కావడంతో ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను మంత్రి నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా ఇప్పటికే రికార్డులకెక్కిన నిర్మలా ఇప్పటిదాకా ఆరు బడ్జెట్లను సమర్పించారు. ఇప్పటివరకు మొరార్జీ దేశాయ్ వరుసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు.

హత్రాస్ కేసులో ప్రధాన నిందితుడు మధుకర్ అరెస్టు

నోయిడా, జూలై 6: హత్రాస్ తొక్కిసలాట కేసులో ప్రధాన నిందితుడైన దేవప్రకాశ్ మధుకర్ (42) పోలీసులకు చిక్కాడు. హత్రాస్ ప్రత్యేక పోలీసు బృందం శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీలో అతడిని అరెస్టు చేసింది. ఈ నెల 2న యూపీలోని హత్రాస్ జిల్లా ఫుల్‌రాయిలో భోలే బాబా సత్సంగ్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి ప్రధాన నిర్వాహకుడు మధుకరే. అతనే ఆ కార్యక్రమానికి అనుమతి తీసుకున్నాడు. హత్రాస్ జిల్లాలోని సికందర్‌రావు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో కూడా అతనొక్కడినే నిందితుడిగా పేర్కొన్నారు. భోలే బాబా కార్యక్రమాలకు నిధులు సమీకరించడం కూడా మధుకరే చేస్తుంటాడని గుర్తించామని హత్రాస్ ఎస్పీ నిపుణ్ అగర్వాల్ తెలిపారు. 2010 నుంచి ఉపాధి హామీ పథకంలో కాంట్రాక్ట్ జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మధుకర్ కొన్నేళ్లుగా భోలే బాబా సంస్థ కోసం పనిచేస్తున్నాడు. శనివారం అతడిని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించింది.



మధుకర్

వారిని వదిలిపెట్టొద్దు: భోలే బాబా

హత్రాస్ తొక్కిసలాటపై శనివారం భోలే బాబా తొలిసారి స్పందించారు. కార్యక్రమంలో గందరగోళం సృష్టించిన వారిని వదిలిపెట్టొద్దని ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. "జూలై 2 జరిగిన ఘటన నన్ను ఎంతో బాధించింది. మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటాం. క్షతగాత్రులను ఆదుకుంటాం" అని భోలే బాబా అన్నారు.

లోకం తీరు



ఎంపీ మాగుంట తప్పుడు వాంగ్మూలం



» మాట మార్చగానే ఆయన కొడుక్కు బెయిల్
» దాని ఆధారంగానే కేజ్రీవాల్ అరెస్టు
» వీడియో సందేశంలో సునీతా కేజ్రీవాల్

న్యూఢిల్లీ, జూలై 6: ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇచ్చిన తప్పుడు వాంగ్మూలం ఆధారంగానే మద్యం కుంభకోణంలో తన భర్తను ఈడీ అరెస్టు చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. శనివారం ఓ వీడియో సందేశంలో మాట్లాడిన ఆమె... ఢిల్లీలో ఓ చారిటబుల్ ట్రస్టుకు భూ కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రిని కలిశానని మార్చి 16, 2021లో ఈడీకి తెలిపిన శ్రీనివాసులు రెడ్డి... తదనంతరం కుమారుడు మాగుంట రాఘవ అరెస్టయి జైలుకు వెళ్లడంతో మాట మార్చారని పేర్కొన్నారు. స్వయంగా కేజ్రీవాలే పది మంది ముందే తనను లిక్కర్ వ్యాపారంలోకి అడుగుపెట్టామని కోరారని, ఆప్‌కు రూ. 100 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని జూలై 17, 2023లో అదే ఈడీకి తప్పుడు వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. "అంత మంది ముందు ఎవరైనా డబ్బులు అడుగుతారా?" అని ప్రశ్నించారు. ఆయన అలా మాట మార్చగానే... కుమారుడు రాఘవకు బెయిల్ దొరికిందని సునీతా ఆరోపించారు. ఎంపీ మాట మార్చారని దాన్ని బట్టే స్పష్టమవుతోందన్నారు. ఈడీ, సీబీఐలను అడ్డంపెట్టుకొని కేజ్రీవాల్‌ను, ఆమ్ ఆద్మీ పార్టీని ప్రధాని మోదీ అంతం చేయాలని చూస్తున్నారన్నారు. సీఎంకు ప్రజలు మద్దతివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాగా, తిహాడ్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మెడికల్ రికార్డులను పరిశీలించేందుకు, ఆయన తరపున వైద్యుల్ని సంప్రదించేందుకు సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు అనుమతినిచ్చింది.

'అగ్నిపథ్' వయోపరిమితి పెంపునకు సిఫారసు!

న్యూఢిల్లీ, జూలై 6: అగ్నిపథ్ అభ్యర్థుల వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50% మందిని కొనసాగించాలని సాయుధ దళాలు కేంద్రానికి సిఫారసు చేయనున్నాయి. సైనికుల్లో పోరాట సామర్థ్యాలను పెంచే దిశగా ఈ మార్పులను సూచించాలని నిర్ణయించినట్లు సీనియర్ సైనిక అధికారులు వెల్లడించారు. గరిష్ఠ వయోపరిమితిని ప్రస్తుతం ఉన్న 21 ఏళ్ల నుంచి 23 ఏళ్లకు పెంచడం ద్వారా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు త్రివిధ దళాల్లో సాంకేతిక ఉద్యోగాలు పొందడానికి అవకాశాలు పెరుగుతాయన్నారు. 50% మందిని కొనసాగించడం వల్ల కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో సిబ్బంది కొరతను అధిగమించవచ్చన్నారు. కాగా, ఆగ్రా వైమానిక కేంద్రం షాఘంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఓ అగ్నివీర్ బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ప్రయాణికులంతా ఎక్కారు.. పైలెట్లు లేరు

» 12 గంటల పాటు నిలిచిపోయిన స్పైస్‌జెట్ విమానం

బెంగళూరు, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ నుంచి బెంగళూరు రావాల్సిన విమానం పైలెట్ల కొరత కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో టేకాఫ్ కాకుండానే నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు విమానంలో 12గంటలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ గడపాల్సి వచ్చింది. బెంగళూరు రావాల్సిన ఎస్‌జీ 8151 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం రాత్రి 7.40 టేకాఫ్ కావాల్సి ఉంది. కానీ ఢిల్లీలో ఎంత సేపటికీ కదల్లేదు. రాత్రి ఆహారం, ఇతర కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రయాణికులు ఆకలితో అలమటించారు. సోషల్ మీడియా ద్వారా స్పైస్‌జెట్ సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరు విమానాశ్రయానికి శనివారం ఉదయం చేరుకున్న ప్రయాణికులు అక్కడే స్పైస్‌జెట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, విమానాన్ని చీకట్లో నిలిపివేశారన్నారు. పైలెట్ల కొరత వల్ల ఇలా జరిగినట్లు ఎయిర్‌లైన్స్ సంస్థ తెలిపింది..

ఏపీకి ఐఏఎస్ రాజమౌళి

» మూడేళ్ల డిప్యుటేషన్‌కు కేంద్రం సమ్మతి
» సీఎంవోలో ఆయనకు కీలక బాధ్యతలు
» కేరళ కేడర్ అధికారి కృష్ణతేజకీ లైన్ క్లియర్

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పేషీలోకి మరో కీలక అధికారి రాబోతున్నారు. ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ ఎ.వి. రాజమౌళి సోమవారం రిపోర్టు చేయనున్నారు. ఇప్పటికే అపాయింట్‌మెంట్స్ కేబినెట్ కమిటీ ఆయన డిప్యుటేషన్‌కు సమ్మతి తెలిపింది. ఆయన రాబోయే మూడేళ్ల పాటు ఏపీలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. కొత్త ప్రభుత్వం రాగానే ఆయనను తమ రాష్ట్రానికి కేటాయించాలంటూ డీవోపీటీకి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో కేంద్రం ఆయనను డిప్యుటేషన్‌పై పంపించేందుకు అంగీకరించింది. 2003 బ్యాచ్‌కు చెందిన రాజమౌళి, గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో డిప్యుటేషన్‌పై పని చేశారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా ఉండే ఆయన సీఎంవో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు కూడా ఆయన సీఎంవోలోనే విధులు నిర్వహించనున్నారు. ఆయన రాకతో సీఎంవో అధికారుల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటికే ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర ఉన్నారు. అలానే ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్న, అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా విధులు నిర్వహిస్తున్నారు. నాలుగో అధికారిగా సీఎంవోలోకి రాజమౌళి చేరనున్నారు. కాగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వినతి మేరకు ఏపీకి రాబోతున్న కృష్ణతేజకు కూడా దాదాపు లైన్ క్లియర్ అయింది. కేరళ ప్రభుత్వం ఆయనను రిలీవ్ చేసేందుకు ఆమోదం తెలిపింది. కేంద్రం కూడా ఆయనను ఏపీకి పంపించేందుకు సమ్మతించింది. ఈ మేరకు సోమవారం అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదించనుంది. ఆయన బుధ, గురువారాల్లో ఏపీలో రిపోర్టు చేయననున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శాఖల్లో కీలక అధికారిగా ఆయన కొనసాగే అవకాశం ఉంది.

నీట్ యూజీ కౌన్సెలింగ్
ఈ నెలాఖరులో!



షెడ్యూలే ప్రకటించలేదు, వాయిదా ఎక్కడిది?

» నిరవధికంగా వాయిదా వార్తల్ని ఖండించిన కేంద్రం
» రోజుకో వార్తతో భవిష్యత్తుపై విద్యార్థుల్లో భయం
» ఇతర కోర్సుల్లో కూడా చేరలేమని అనుమానం

న్యూఢిల్లీ, హైదరాబాద్ జూలై 6(ఆంధ్రజ్యోతి): నీట్ యూజీ కౌన్సెలింగ్‌పై గందరగోళం నెలకొంది. నీట్ యూజీ జాతీయ కోటా కౌన్సెలింగ్ నిరవధికంగా వాయిదా పడిందని శనివారం వార్తలు వెలువడ్డాయి. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని దాఖలైన పిటిషన్లను ఇటీవల సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎలాంటి అడ్డంకులు లేకపోయినా కౌన్సెలింగ్‌ను ఎందుకు నిరవధికంగా వాయిదా వేస్తున్నారని అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఆశ్చర్యపోయారు. అయితే, ఈ వార్తలను కేంద్ర ఆరోగ్య శాఖ ఖండించింది. అసలు కౌన్సెలింగ్ తేదీలే ప్రకటించలేదని, అలాంటప్పుడు వాయిదాకు అవకాశం ఎక్కడని ప్రశ్నించింది. గత మూడేళ్లుగా ఎప్పుడూ జూలై మొదటి వారంలో కౌన్సెలింగ్ ప్రారంభం కాలేదని గుర్తు చేసింది. 2021 నీట్ కౌన్సెలింగ్ 2022 జనవరిలో జరిగిందని, 2022 కౌన్సెలింగ్ అదే ఏడాది అక్టోబరులో జరిగిందని, 2023 కౌన్సెలింగ్ అదే ఏడాది జూలై 20న మొదలైందని ప్రస్తావించింది. ఈ విద్యా సంవత్సరానికి నీట్ యూజీ కౌన్సెలింగ్ తేదీలను జూలై మూడో వారంలో ఖరారు చేస్తామని, పీజీ కౌన్సెలింగ్ తేదీలను ఆగస్టు రెండో వారం తర్వాత ఖరారు చేస్తామని గత నెలలోనే జాతీయ వైద్య కమిషన్ చెప్పిందని కేంద్ర ఆరోగ్య శాఖ గుర్తు చేసింది. వాటికి అనుగుణంగా మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ షెడ్యూల్‌ను ప్రకటిస్తుందని చెప్పింది. సుప్రీంకోర్టు విచారణను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం చేపట్టనున్నారు. కాగా, కొన్ని వైద్య కళాశాలలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, తొలిదశ కౌన్సెలింగ్‌కే ఆ సీట్లు అందుబాటులో ఉండేట్లు చూస్తామని జాతీయ వైద్య కమిషన్ వర్గాలు వెల్లడించాయి. నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని డిమాండ్లు ఊపందుకుంటుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువేమీ లేకుండా రద్దు చేయడం వల్ల నిజాయితీతో పరీక్ష రాసిన లక్షల మంది అభ్యర్థులు ఇబ్బందుల పాలవుతారని చెప్పింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నీట్ పరీక్షను రద్దు చేసి, మరింత పారదర్శకంగా నిర్వహించాలని శనివారం డిమాండ్ చేశారు. నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు నిర్వహించాలని కోరారు.

విద్యార్థుల్లో టెన్షన్

నీట్‌పై రోజుకో రకంగా వస్తున్న వార్తలతో రాష్ట్ర విద్యార్థుల్లో ఒకరకమైన భయాందోళనలు నెలకొన్నాయి. ఒకవేళ నీట్ రద్దు అయితే ఎలా అన్న టెన్షన్ వారిలో నెలకొంది. మెడిసిన్‌లో సీటు రాకపోతే ఇతర కోర్సులకు వెళ్లాలనేకునే విద్యార్థులు పెద్దసంఖ్యలో ఉన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే కొద్దీ ఇతర కోర్సుల్లో చేరే అవకాశం కూడా కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మే 5న జరిగిన నీట్ పరీక్షలకు తెలంగాణ నుంచి 77,849 మంది హాజరు కాగా 47,371 మంది(60 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కేవలం 58 శాతమే ఉత్తీర్ణత సాధించగా...ఈ మారు అది రెండు శాతం మేరకు పెరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి 56 మెడికల్ కాలేజీలుండగా.. వాటిలో 8515 ఎంబీబీఎస్ సీట్లున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా 6 వైద్య కళాశాలలు

దేశవ్యాప్తంగా 113 కళాశాలలకు దరఖాస్తులు

ఎన్ఎంసీ జాబితా విడుదల

హైదరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 6 వైద్య కళాశాలలు రాబోతున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే 3 కళాశాలలు రానున్నాయి. పాడేరు, మదనపల్లి, ఆదోనిలలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు, చిత్తూరులోని తిరుపతిలో అన్నాగౌరి వైద్య కళాశాల, పులివెందులలో వైయస్సార్ వైద్య కళాశాల, చిత్తూరులోనే ఆర్వీఎస్ కళాశాల కోసం దరఖాస్తులు వచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ తెలిపింది. పొరుగు రాష్ట్రం తెలంగాణలో కొత్తగా 11 వైద్య కళాశాలలు రాబోతున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే 8 కళాశాలలు రానున్నాయి. గద్వాల, మెదక్, ములుగు, మహేశ్వరం, నర్సంపేట, కుత్బుల్లాపూర్, యాదాద్రి భువనగిరి, నారాయణపేటలో ప్రభుత్వ వైద్య కళాశాలల కోసం దరఖాస్తులు వచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ వెల్లడించింది. ప్రైవేటులో నిజామాబాద్ నుంచి సిస్ట క్రిస్టియన్ వైద్య కళాశాల, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జాఫర్‌ఘడ్‌లో నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరువు సమీపంలోని చిట్కుల్‌లో రాజరాజేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా మొత్తం 113 వైద్య కళాశాలలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు వచ్చినట్లు ఎన్ఎంసీ పేర్కొంది.

స్వేచ్ఛా వాణిజ్యాన్ని కొలిక్కి తెద్దాం

» భారత్-యూకే ప్రధానుల అంగీకారం



న్యూఢిల్లీ, జూలై 6: భారత్-బ్రిటన్ దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) వీలైనంత త్వరగా కొలిక్కి తెచ్చే దిశగా పని చేయాలని ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. యూకే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కియర్ స్టార్మర్‌కు మరోసారి అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ.. త్వరలో భారత పర్యటనకు రావాలంటూ ఆయన్ను ఆహ్వానించారు. శనివారం ఉదయం స్టార్మర్‌కు మోదీ ఫోన్ చేసి మాట్లాడారు. ఇరు దేశాల్లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎఫ్‌టీఏపై నిలిచిపోయిన చర్చలను కొనసాగించాలని ఇరువురు ప్రధానులు నిర్ణయించినట్లు భారత విదేశాంగశాఖ ఓ ప్రకటనలో వివరించింది.

లేబర్‌పార్టీ మేనిఫెస్టోలో మా స్కీములు.. అందుకే విజయం: స్టాలిన్

చెన్నై, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తన నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం గత మూడేళ్లుగా అమలు చేస్తున్న మూడు పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం వల్లనే ఇంగ్లాండులో లేబర్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో 1-5వ తరగతి దాకా చదివే పిల్లలకు 'సీఎం అల్పాహార పథకం', ప్లస్-2 (12వ తరగతి) చదివే విద్యార్థులకు ప్రతిభాపాటవాలపై శిక్షణలందించే 'నాన్ ముదల్వన్ పథకం', నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చే 'కలైంజర్ కనవు ఇల్ల దిట్టమ్' (కలైంజర్ డ్రీమ్ హౌస్ ప్రాజెక్ట్) పథకాన్ని లేబర్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చటం వల్ల అక్కడి ప్రజాభిమానం పొందిందని అన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపై సీపీఎం ఆత్మ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 6: ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ బలంగా ఉన్న కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఓటమి పాలవడంపై సీపీఎం పార్టీ ఆత్మ విశ్లేషణ చేసుకుంది. జూన్ 28,29,30వ తేదీల్లో న్యూఢిల్లీలో భేటీ అయిన ఆ పార్టీ ముఖ్య నేతలతో కూడిన సెంట్రల్ కమిటీ ఓటమికి గల కారణాలను విశ్లేషించింది. ముఖ్యంగా తమ పార్టీకి ప్రథమ మద్దతుదారులైన శ్రామిక, పేద, మధ్యతరగతి వర్గాలు తమకు దూరం కావడానికి గల కారణాలను కమిటీ పరిశీలించింది. ఆ నివేదికను శనివారం విడుదల చేసింది. కేరళలో అధిక శాతం మైనారిటీలు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకూడదనే ఉద్దేశంతో ఇండియా కూటమికి మద్దతుగా నిలిచారని, అలాగే యువత ఎన్నికలకు దూరంగా ఉండడం కూడా ఆ రాష్ట్రంలో తమ పార్టీని దెబ్బకొట్టిందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లో పార్టీ వ్యవస్థ బలహీనం కావడంతో అక్కడ ఓటమి చెందినట్లు నిర్ధారించింది. ఆ రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ఉనికే లేదని, 12 నుంచి 14% బూత్‌లలో పార్టీకి ఏజెంట్లే లేరని పేర్కొంది. అలాగే తృణముల్ కాంగ్రెస్ ప్రకటించిన పథకాలతో పేద వర్గాలు తమ నుంచి దూరంగా జరిగాయని నిర్ధారించింది. త్రిపురలో బీజేపీ గిరిజన రాజకీయాలు పురిగొల్పినందువల్లే ఓటమి చెందినట్లు పేర్కొంది. ఆయా రాష్ట్రాలతో పాటు దేశంలోని మిగతా చోట్ల క్యాడర్‌ను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ కమిటీ ఓ తీర్మానం చేసింది.

అయోధ్యలో బీజేపీతో పాటు రామాలయ ఉద్యమాన్నీ ఓడించాం

» గుజరాత్‌లోనూ ఆ పార్టీకి అయోధ్య గతే
» అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ఓడిపోతుంది
» ఇది తథ్యం.. రాసిపెట్టుకోండి: రాహుల్



అహ్మదాబాద్, జూలై 6: అయోధ్యలో బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా.. అద్వాణీ ప్రారంభించిన రామాలయ ఉద్యమాన్ని ఇండియా కూటమి నీరుగార్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లో కూడా బీజేపీకి అయోధ్యలో పట్టిన గతే పడుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ కచ్చితంగా ఓడిపోతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం రాహుల్‌గాంధీ గుజరాత్ పీసీసీ(జీపీసీసీ) కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. "అయోధ్యలో బీజేపీ అభ్యర్థి ఓడిపోతారని ఎవరైనా ఊహించారా.. వారణాసీలో మోదీకి అంతతక్కువ మెజారిటీ వస్తుందనుకున్నారా. అలాగే.. గుజరాత్‌లో కూడా మార్పు రానుంది" అని వ్యాఖ్యానించారు. గుజరాత్ ప్రజలు భయపడవద్దన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభలో చేసిన 'హిందూ' వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు ఇటీవల జీపీసీసీ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. కార్యాలయంలో కొద్ది భాగం ధ్వంసమైంది. ఈ నేపథ్యంలోనే ఆయనశనివారం గుజరాత్‌లో పార్టీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. "వాళ్లు(బీజేపీ) మన ఆఫీసును ధ్వంసం చేశారు. మనల్ని బెదిరించాలని చూశారు. కానీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారి ప్రభుత్వమే ధ్వంసం కాబోతోంది. ఇది తథ్యం. రాసిపెట్టుకోండి" అని అన్నారు. అయోధ్య ప్రజలు మోదీపై ఆగ్రహంతో ఉన్నారని రాహుల్ ఈ సందర్భంగా చెప్పారు. ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూములకు సంబంధించి రైతులకు అక్కడి ప్రభుత్వం ఇంకా పరిహారం చెల్లించలేదన్నారు. మోదీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో తొలుత అయోధ్యలోనే పోటీ చేయాలని భావించారని, కానీ ఓడిపోతారన్న సమాచారం ఉండటంతో ఆ ఆలోచనను విరమించుకొని వారణాసీలో పోటీ చేశారని చెప్పారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం అనంతరం రాహుల్ గాంధీ.. గుజరాత్ గడిచిన రెండుమూడేళ్లలో జరిగిన పెద్ద పెద్ద ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబ సభ్యులను కలిశారు. రాజ్‌కోట్ గేమింగ్ జోన్ ప్రమాదం, 2022లో మోర్బీ బ్రిడ్జి కూలిన ఘటన, వడోదరలో పడవ మునిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను రాహుల్ కలిసి మాట్లాడారు. వారి సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు.

ఇరాన్ అధ్యక్షుడిగా పెజెష్కియాన్



టెహ్రాన్, జూలై 6: ఇస్లామిక్ రిపబ్లిక్ దేశమైన ఇరాన్‌లో సంస్కరణవాది డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్ (69) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మే నెలలో అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలవడంతో ఇరాన్‌లో ఎన్నికలు నిర్వహించారు. శుక్రవారం పోలింగ్ జరగ్గా.. 3 కోట్ల మందిపైగా ఓటు వేశారు. శనివారం ఫలితాలను వెల్లడించారు. పెజెష్కియాన్‌కు 1.60 కోట్ల ఓట్లు, ఇబ్రహీం జలీలీకి 1.30 కోట్ల ఓట్లు వచ్చాయి. పెజెష్కియాన్ 28 లక్షల ఓట్ల తేడాతో జలీలీని ఓడించారు. ఇరాన్‌లో అధ్యక్ష ఎన్నికలకు తొలుత జూన్ 28న పోలింగ్ జరిగింది. అయితే, 6.1 కోట్ల మంది ఓటర్లలో 40 శాతం మంది మాత్రమే హక్కు వినియోగించుకున్నారు. దేశం ఎదుర్కొంటున్న పరిస్థితుల పట్ల ఆగ్రహంతోనే ఇలా చేశారని తెలుస్తోంది. మొదటి రౌండ్‌లో పెజెష్కియాన్‌కు 42 శాతం, జలీలీకి 39 శాతం ఓట్లే వచ్చాయి. ఇరాన్ ఎన్నికల చట్టాల ప్రకారం పోలైన ఓట్లలో 50 శాతం పైగా వచ్చినవారే విజేతలు. లేదంటే.. టాప్-2లో ఉన్న ఇద్దరి మధ్య వారం తర్వాత మళ్లీ ఎన్నిక నిర్వహిస్తారు. దీనినే రన్ ఆఫ్ పోలింగ్ (రెండోసారి బ్యాలెట్) అంటారు. ఈసారి పెజెష్కియాన్ మెజారిటీ సాధించారు. గుండె వైద్య నిపుణుడైన ఈయనకు సంస్కరణవాదిగా పేరుంది. అత్యంత వివాదాస్పద 'హిజాబ్ ధారణ తప్పనిసరి' నిబంధనను సరళం చేస్తానని, ఆర్థిక ఆంక్షలను ఎత్తివేసేలా.. పశ్చిమ దేశాలతో సంబంధాలను మెరుగుపరుస్తానని తన ప్రచారంలో హామీ ఇచ్చారు. పెజెష్కియాన్.. 1954లో ఇరాన్‌లోని పశ్చిమ అజర్‌బైజాన్‌లో జన్మించారు. ఈయన తల్లి కుర్దు కాగా, తండ్రిది ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని అజర్ బైజాన్. 1980 నుంచి 8 ఏళ్లు ఇరాక్‌తో జరిగిన యుద్ధంలో వైద్యుడిగా సేవలందించారు. నాలుగుసార్లు ఎంపీగా గెలిచారు. వైద్య శాఖ మంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

జగన్ రోత పత్రికలో అసత్య రాతలు

» క్యాప్ జెమినీ చెన్నై వెళ్లిపోయిందట
» కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఏనాడూ ముందుకు రాని కంపెనీ
» అయినా నిస్సిగ్గుగా దుష్ప్రచారం
» గత ప్రభుత్వంలోనే పరిశ్రమల పరార్
» టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాకే ఆసక్తి చూపుతున్న పెట్టుబడిదారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖ ఐటీపై వైసీపీ విషం


ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయినా వైసీపీ పద్ధతి మారలేదు. విషప్రచారం చేయడం మానుకోలేదు. కొత్త ప్రభుత్వంపైన, విశాఖపట్నంలో ఐటీ రంగంపైన విషం చిమ్ముతోంది. జగన్ రోత పత్రికలో అసత్య కథనాలు వండివారుస్తూ పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టిస్తోంది. 'క్యాప్ జెమినీ' అనే ఐటీ కంపెనీ విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లిపోయిందని జగన్ పత్రిక శనివారం తప్పుడు కథనాన్ని ప్రచురించింది. ఆ కంపెనీ కార్యాలయమే విశాఖపట్నంలో లేదు. అసలు విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తానని ఏనాడూ ముందుకు రాలేదు. గత వైసీపీ ప్రభుత్వం గానీ, విశాఖలోనే ఉండే నాటి ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గానీ ఏనాడూ ఈ విషయం ప్రకటించలేదు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెల కూడా పూర్తికాకముందే టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడి పెట్టుబడిదారులు పారిపోతున్నారని, క్యాప్ జెమినీ కూడా ఆ విధంగానే చెన్నై వెళ్లిపోయిందని అసత్య కథనం ప్రచురించింది. టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోంది. ఇంకా వైసీపీ ప్రభుత్వంలోనే పాలకుల దెబ్బకు పెట్టుబడిదారులు ఇటువైపు చూడలేదు. పైగా గత ప్రభుత్వ విధానాలతో విసిగి ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్ఎస్‌బీసీ వంటి ఎన్నో కంపెనీలు తరలిపోయాయి.

ఆ మూడు రావాలనుకున్నా...

విశాఖపట్నానికి ఐటీ రంగంలో ఉన్న అనుకూలతలను చూసి టీసీఎస్, హెచ్‌సీఎల్, క్యాప్ జెమినీ సంస్థలు ఇన్ఫోసిస్ లాగే శాటిలైట్ సెంటర్లు పెట్టాలని భావించాయి. గత రెండేళ్లుగా అనువైన భవనాల కోసం వెదుకుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం వారికి ఎటువంటి సాయం చేయలేదు. హెచ్‌సీఎల్ సంస్థ ఐటీ పార్కులో మిలీనియం టవర్స్ పక్కనే ఉన్న ఎక్స్‌టీ గ్లోబల్ టెక్నాలజీస్ భవనాన్ని ఎంపిక చేసుకుంది. అయితే అది ఎస్ఈజెడ్ పరిధిలో ఉండడంతో వెనక్కి తగ్గింది. టీసీఎస్ ఇంకా భవనం వేటలో ఉంది. క్యాప్ జెమినీ కూడా అదే పనిలో ఉంది. అయితే చెన్నైలో చాలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన సెంటర్‌ను 4రోజుల క్రితం 5వేల సీట్లతో విస్తరించేందుకు శంకుస్థాపన చేపట్టింది. దీన్ని పట్టుకొని వైసీపీ క్యాప్ జెమినీ చెన్నై వెళ్లిపోయిందంటూ దుష్ప్రచారం ప్రారంభించింది.

అంతా.. బూటకపు ప్రచారం

జగన్ ప్రభుత్వం తన పాలనలో ఒక్క కొత్త కంపెనీని కూడా విశాఖపట్నం తీసుకురాలేదు. అయినా 'బీచ్ ఐటీ కాన్సెప్ట్' అనే పేరును వాడుకలోకి తెచ్చి ఐటీని అభివృద్ధిని చేస్తున్నట్టు లేని గొప్పలు ప్రచారం చేసుకున్నారు. గడచిన ఐదేళ్లలో కేవలం రెండే రెండు కంపెనీలు విశాఖలో ఏర్పాటయ్యాయి. అందులో ఒకటి ఇన్ఫోసిస్. అది కూడా ప్రభుత్వ పాలసీని చూసో, వారు ఇస్తామన్న రాయితీలకు ఆశపడో రాలేదు. ఉత్తరాంధ్రలో పనిచేస్తున్న ఆ సంస్థ ఉద్యోగుల కోసం ఒక శాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విశాఖపట్నాన్ని ఎంచుకుంది. వారికి సరైన భవనం కూడా వైసీపీ ప్రభుత్వం చూపించలేకపోతే వారే సొంతంగా సమకూర్చుకున్నారు. భవిష్యత్తులో దానిని డెవలప్‌మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. ఇందులో ఐటీ మంత్రి అమర్‌నాథ్ ప్రమేయం ఇసుమంత కూడా లేదు. ఇకపోతే ర్యాండ్‌స్టాడ్ పేరుతో మరో కంపెనీ ఇసుకతోట జంక్షన్‌లో ఏర్పాటైంది. ఇది ఐటీ కంపెనీ కాదు. వివిధ సంస్థలకు ఉద్యోగులను సమకూర్చే సంస్థ. ప్రారంభంలో 150 మంది ఉంటే ఇప్పుడు 30 మంది కూడా లేరు. ఈ రెండు తప్ప బీచ్ ఐటీ కాన్సెప్ట్ గేలానికి ఒక్క కంపెనీ కూడా చిక్కలేదు. కేంద్ర ప్రభుత్వం బీపీఓ సంస్థలకు అమలు చేస్తున్న ఐడీపీఎస్ పథకం ఉపయోగించుకొని డబ్ల్యూఎన్ఎస్, పాత్ర, టెక్ మహీంద్ర వంటి సంస్థలు అదనంగా వేయి నుంచి పదిహేను వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఇవన్నీ పాత సంస్థలు. కేంద్రం ఇచ్చిన రాయితీని ఉపయోగించుకొని విస్తరణకు వెళ్లాయి. ఇందులో వైసీపీ ప్రభుత్వం పాత్ర వీసమెత్తు కూడా లేదు. ఇక, వైసీపీ ప్రభుత్వం ఐటీ కంపెనీలకు ఎటువంటి రాయితీలూ ఇవ్వలేదు. ఒక పాలసీని తయారు చేసి అద్భుతం అని ప్రకటించింది. అయితే దానికి ఎలా దరఖాస్తు చేయాలి? ఎవరిని సంప్రదించాలి? వంటి విషయాలను ఐటీ సంస్థలకు తెలియజేయలేదు. దాంతో ఒక్కరూ దరఖాస్తు చేయలేకపోయారు. అంతకు ముందు టీడీపీ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రాయితీ బకాయిలు రూ.180 కోట్లు ఇదిగో ఇస్తాం... అదిగో ఇస్తాం అంటూ ఐదేళ్లు గడిపేశారు. కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే రాయితీలు ఇచ్చుకున్నారు. ఆ పాలసీ కూడా ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎటువంటి ఐటీ పాలసీ లేదు.



చంద్రబాబు రాకతో జోష్

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక లోకేశ్ ఐటీ శాఖను తీసుకొని కొత్త పాలసీ రూపకల్పనకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఐటీ శాఖను తీసుకున్నారని ప్రకటించగానే ఐటీ వర్గాల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఐటీ అభివృద్ధిలో తండ్రి చంద్రబాబు నాయుడు బాటలో పనిచేస్తారని ఐటీ వర్గాలు విశ్వసిస్తున్నాయి. పలు రాష్ట్రాలు, విదేశాల నుంచి విశాఖపట్నంలో ఐటీ కంపెనీల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తూ ఎంక్వయిరీలు కూడా చేస్తున్నారని ఐటాప్ ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ ఛైర్మన్ నారాయణ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపులకు చార్జీలుండవు



- డిస్కమ్ యాప్స్, వెబ్‌సైట్ ద్వారా ఫోన్‌పే, జీపే వంటివి చేసుకోవచ్చు
- సీపీడీసీఎల్ సీఎండీ చక్రధరబాబు

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): విద్యుత్తు వినియోగదారులు నెలవారీ బిల్లులను ప్లేస్టోర్‌లోని డిస్కమ్ యాప్స్ లేదా డిస్కమ్‌ల వెబ్‌సైట్‌ల ద్వారా చెల్లించవచ్చని, ఇందుకు ఎలాంటి అదనపు చార్జీలూ ఉండవని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ కేవీఎస్ చక్రధరబాబు వెల్లడించారు. పేటీఎం, ఫోన్‌పే జీపేతో సహా ఇతర యూపీఐ యాప్ ద్వారా బిల్లులు నేరుగా చెల్లించే విషయమై ఆర్‌బీఐ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయమై శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌బీఐ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పాత విధానంలోనే నేరుగా ఫోన్‌పే, పేటీఎం, జీపేల ద్వారా వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు వీలుగా బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ సంప్రదింపులు కొలిక్కివచ్చేవరకు ఏపీసీపీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌లు, ఈ డిస్కమ్‌ల ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా బిల్లులు చెల్లించాలని కోరారు. వీటి ద్వారా ఫోన్‌పే, పేటీఎం, జీపేలలో బిల్లులు చెల్లించుకోవచ్చని స్పష్టం చేశారు. ఇలా చేసినా అదనపు రుసుములు ఉండవని, అదనపు చార్జీలు ఉంటాయనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌తో సహా ఈఆర్‌ఓ, ఎస్‌సీఎం ఏజెన్సీలు, ఆర్‌ఎస్‌డీపీ, ఈపే, మీసేవ, తపాలెట్ కౌంటర్‌లలోనూ చెల్లించవచ్చని పేర్కొన్నారు.

'కప్పట్రాళ్ల' హత్యకేసు దోషులు నిర్దోషులు

- ఆదోని కోర్టు తీర్పును రద్దు చేస్తూ హైకోర్టు కీలక తీర్పు
- 17 మందికి జీవిత ఖైదు నుంచి విముక్తి

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు హత్య కేసులో దోషులను నిర్దోషులుగా ప్రకటిస్తూ శుక్రవారం హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. కర్నూలు జిల్లా, కప్పట్రాళ్ల గ్రామం ఫ్యాక్షన్ గొడవల్లో 11 మందికి మృతికి కారణమైన పలువురికి జీవిత ఖైదు విధిస్తూ ఆదోని కోర్టు విధించిన శిక్షను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. కర్నూలు జిల్లా, దేవనకొండ మండలం, కప్పట్రాళ్ల గ్రామంలో పాలెగారి వెంకటప్పనాయుడు, మాదాపురం మద్దిలేటి నాయుడు కుటుంబాల మధ్య 1995 నుంచి ఫ్యాక్షన్ గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2008 మే 17న వాహనాలతో ఢీకొట్టి, బాంబులు విసిరి వేటకొడవళ్లతో నరికి పాలెగారి వెంకటప్పనాయుడు, అతడి అనుచరులను అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ గొడవల్లో మొత్తం 11మంది మృతి చెందారు. ఈ వ్యవహారంలో మద్దిలేటి నాయుడుతో పాటు మరికొంతమంది పై హత్య, ఇతర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన ఆదోని రెండో అదనపు జిల్లా సెక్షన్ కోర్టు హత్యా నేరం నిరూపణ కావడంతో 2014 డిసెంబరు 10న 17మందికి జీవిత ఖైదు విధించింది. మరికొందరికి వివిధ సెక్షన్ల కింద శిక్ష ఖరారు చేసింది. ఆ వెంటనే ఈ తీర్పును సవాల్ చేస్తూ దోషులు హైకోర్టులో అప్పీళ్లు వేశారు. ఈ అప్పీళ్ల పై ఇటీవల తుది విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం శుక్రవారం నిర్ణయాన్ని వెల్లడించింది. అప్పీల్‌దారులను నిర్దోషులుగా ప్రకటించింది. అప్పీలుదారుల తరఫున సీనియర్ న్యాయవాదులు ప్రద్యుమ్న కుమార్ రెడ్డి, పిన.వీరారెడ్డి, న్యాయవాదులు చల్లా అజయ్‌కుమార్, డి.కోదండరామిరెడ్డి, కైలాసనాథరెడ్డి వాదనలు వినిపించారు.

చురుగ్గా రుతుపవనాలు

- నేడు అక్కడక్కడ భారీ వర్షాలు

విశాఖపట్నం, జూలై 6(ఆంధ్రజ్యోతి): దక్షిణ కోస్తాకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. ఇంకా బంగాళాఖాతం నుంచి తేమగాలులు భూఉపరితలంపైకి వీస్తున్నాయి. వీటి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారడంతో కోస్తా, రాయలసీమల్లో శనివారం తెల్లవారుజాము నుంచి అనేకచోట్ల వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరకోస్తాలో తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

చేతికి ఇసుకంటకుండా!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిమ ఇన్‌ఫ్రా, జీసీకేసీ సంస్థలు చిక్కుల్లో పడకుండా ఆయన భారీ స్కెచ్చే వేశారు. ఈ అక్రమాలపై రేపు ఎవరైనా తీగలాగితే.. గనుల శాఖ జిల్లా స్థాయి అధికారుల వద్దే డొంక కదులుతుంది.. వారిపైనే భారం పడుతుంది. ఇదీ.. వెంకటరెడ్డి వేసిన స్కెచ్!! డైరెక్టర్ సార్ చెప్పారంటూ.. అనుమతులు ఇచ్చేసిన జిల్లా గనుల అధికారులు(డీఎంజీవో)లకు కూడా తెలియనంతగా ఈ అక్రమాలు సాగించడం.. ఈ స్కెచ్ వెనుక ఉన్న కీలక కుట్ర. దీంతో ఇప్పుడు ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి వీరంతా బలి కానున్నారు.

ఏం జరిగిందంటే?

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను జగన్ సర్కారు 2021లోనే ప్రైవేటుకు కట్టబెట్టిన సంగతి తెలిసిందే. తొలుత 2021 మే నుంచి 2023 మే వరకు జేపీ వెంచర్స్‌కు కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆ తర్వాత 18 జిల్లాల్లో తవ్వకాలను తెలంగాణకు చెందిన ప్రతిమ ఇన్‌ఫ్రాకు, మరో 8 జిల్లాల్లో తవ్వకాలను చెన్నైకి చెందిన జీసీకేసీకి కాంట్రాక్టు ఇచ్చారు. నిబంధనల ప్రకారం కాంట్రాక్టు దక్కించుకున్న ఆ రెండు సంస్థలే ఇసుక తవ్వకాలకు గనుల శాఖ నుంచి అనుమతి, రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ(సియా) నుంచి పర్యావరణ అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) నుంచి కన్సెంట్ ఆఫ్ ఆపరేషన్(సీటీఓ), కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్(సీటీఈ)లు తీసుకోవాలి. దీనికి అవసరమైన ఫీజులు, సెక్యూరిటీ డిపాజిట్లు, బ్యాంక్ గ్యారంటీలు ఆ కంపెనీలే ప్రభుత్వ సంస్థలకు చెల్లించాలి. అయితే, ఇవన్నీ జగన్ అస్మదీయ కంపెనీలు కావడంతో వాటిపై ఆర్థిక భారం పడకుండా చూడాలని ప్రభుత్వ పెద్దలు గీతోపదేశం చేశారు. దీంతో గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న వెంకటరెడ్డి భారీ స్కెచ్ సిద్ధం చేసి.. పెద్దల మన్ననలు పొందారు.

ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వ సొమ్ము

మైనింగ్, పర్యావరణ అనుమతులు(ఈసీ), పీసీబీ ఇచ్చే సీటీఈ, సీటీఓలను గనుల శాఖ జిల్లా అధికారుల(డీఎంజీవో)పేరిట దరఖాస్తు చేయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రీచ్‌ల్లో మాన్యువల్ మైనింగ్(మనుషులతో ఇసుక తవ్వించడం) అనుమతి కోసం ఆయా జిల్లాల డీఎంజీవోలతో సియాకు, పీసీబీకీ, గనుల శాఖలకు దరఖాస్తులు పెట్టించారు. ఇలా ఒక్కో రీచ్‌కు రూ.25 వేలు రెమ్యునరేషన్ చార్జీలు, రూ.లక్ష బ్యాంకు గ్యారంటీ, రూ.20 వేల వరకు దరఖాస్తు ఫీజు కింద అధికారులే చెల్లించేలా ప్లాన్ వేశారు. అయితే, ఇది అధికారులు సొంతంగా భరించలేరు కాబట్టి, ఏపీఎండీసీ నుంచి రూ.3.42 కోట్లను వాడుకున్నారు. ఈ మేరకు గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న వెంకటరెడ్డి ఏపీఎండీసీ ఎండీకి తనకు తానే లేఖలు రాసుకుని నిధులు మళ్లించారు. ఆ తర్వాత ఆయా జిల్లాల డీఎంజీవోల పేరిటే అనుమతులు తీసుకున్నారు. అధికారుల పేరిట తీసుకున్న లీజుల్లో 18 జిల్లాల్లో ప్రతిమ ఇన్‌ఫ్రా ఇసుక తవ్వకాలు చేపట్టింది. మరో 8 జిల్లాల్లో జీసీకేసీ కంపెనీ తవ్వకాలు సహా అమ్మకాలు చేస్తోంది.

ఆ రెండు కంపెనీల అక్రమాలు!

మాన్యువల్ మైనింగ్ పేరిట అనుమతులు తీసుకొని ఆ రెండు కంపెనీలు భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టారు. సగటున 2 టన్నుల సామర్థ్యం ఉన్న జేసీబీలను వినియోగించి ఇసుకను తోడేశారు. ఒక మీటర్ వరకే తవ్వాల్సిన చోట 4-5 మీటర్ల లోతు వరకు తవ్వకాలు చేపట్టారు. పర్యావరణాన్ని గుల్లచేశారు. ఇవేవో 'ఆంధ్రజ్యోతి' చెబుతున్నవి కావు. స్వయంగా కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖల శాస్త్రవేత్తల బృందం జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ)కి, రాష్ట్ర హైకోర్టు, సుప్రీం కోర్టుకు ఇచ్చిన నివేదికల్లో పేర్కొన్న అక్షర సత్యాలు. నదీ ప్రవాహ గమనాన్ని మార్చేలా రీచ్‌ల్లో కిలోమీటర్ పొడవున తవ్వకాలు చేశారని కూడా నివేదించారు. ఈ రెండు కంపెనీలు అక్రమ తవ్వకాలు చేశాయని ఎన్జీటీ తేల్చింది. ఈ నేపథ్యంలో ఆయా నివేదికలు ఇప్పుడు సుప్రీం కోర్టుకు చేరాయి.

బలయ్యేది డీఎంజీవోలే

అధికారుల పేరిట అనుమతులు పొందిన రీచ్‌ల్లో ఆ రెండు కంపెనీలు అక్రమ తవ్వకాలు జరిపాయని నిగ్గు తేలింది. కాబట్టి, అవి చేసిన అక్రమాలకు తొలుత చర్యలు ఎదుర్కొనబోయేది గనుల శాఖ జిల్లాల అధికారులే. ఎందుకంటే మైనింగ్, పర్యావరణం, సీటీఈ, సీటీఓ అనుమతులు వారిపేరిటే ఉన్నాయి. కాబట్టి కోర్టు ముందు వారు దోషులుగా నిలబడాల్సి వస్తుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఇక్కడ మరో కీలకమైన అంశం ఏంటంటే... అనుమతులు పొందిన వారే అక్రమ తవ్వకాలు జరగకుండా, పర్యావరణ విధ్వంసం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ మేరకు ఆదేశాలు ఉన్నాయి. కానీ, ఆ రెండు కంపెనీలు పర్యావరణ విధ్వంసం చేశాయి. నదుల ప్రవాహ గతి మారేలా తవ్వకాలు చేశాయి. ఆ రెండు కంపెనీలు నదులను అక్రమంగా తోడేస్తుంటే.. జిల్లా అధికారులు ఏం చేశారని కోర్టు ప్రశ్నించే అవకాశం ఉంది. అక్రమ తవ్వకాలను ఎందుకు అడ్డుకోలేకపోయారు? అన్న కోణంలో బాధ్యులెవరంటే కంపెనీలకన్నా ముందు అధికారులే ముందువరసలో ఉంటారు. ఇందులో ఎక్కడా తన పాత్ర కనబడకుండా, జిల్లా స్థాయి అధికారులను ఇరికించేలా వెంకటరెడ్డి చాలా వ్యూహాత్మకమైన స్కెచ్ వేశారని న్యాయవాద వర్గాలు సైతం చెబుతున్నాయి.

ఏటీఎంలా.. ఎండీసీ!

రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్‌ను గనుల శాఖ ఎండీ వెంకటరెడ్డి ఏటీఎంలా వాడుకున్నారనే విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగింది గమనించినా.. ఇది వాస్తవమేనని స్పష్టమవుతోంది. అధికారుల పేరిట మైనింగ్ అనుమతుల కోసం చేసిన ఖర్చును ఎండీసీ ఖాతా నుంచి గనుల శాఖకు దారి మళ్లించారు. గనుల శాఖ డైరెక్టర్‌గా ఆయనే ప్రతిపాదన ఇవ్వడం, ఆపై ఎండీసీ ఎండీగా ఆయనే దాన్ని ఆమోదించడం చిటికెలో చేసేశారు. మళ్లీ రీయింబర్స్ చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు రూపాయి కూడా ఎండీసీకి తిరిగి ఇవ్వలేదు. కంపెనీల నుంచి వసూలు చేయాల్సిన ఫీజును ఎండీసీతో కట్టించడమే ఆయన చేసిన తీవ్రమైన తప్పిదమని అధికారవర్గాలు చెబుతున్నాయి.


పోలవరంలో నిర్మాణంలో ఉన్న దిగువ కాఫర్ డ్యాం స్లూయిజ్

శరవేగంగా దిగువ కాఫర్ డ్యాం స్లూయిజ్ పనులు

- రెండ్రోజుల్లో గేట్ల అమరిక పూర్తి!

పోలవరం జూలై 6: పోలవరం ప్రాజెక్టు దిగువ కాఫర్ డ్యాం స్లూయిజ్ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాష్ట్ర భారీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇటీవల పోలవరం ప్రాజెక్టును పరిశీలించి దిగువ కాఫర్ డ్యాం వద్ద సీపేజీ జలాలు బయటకు పంపేందుకు నిర్మిస్తున్న స్లూయిజ్ పనులను వేగవంతం చేయాలని, వరద ఉధృతి పెరగక మునుపే పూర్తిచేసి గోదావరి జలాలు కాఫర్ డ్యాంల మధ్యకు చేరుకోనివ్వకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. దీంతో స్లూయిజ్ నిర్మాణం పనులు వేగవంతం చేసినట్లు ఈఈ పాండురంగయ్య శనివారం తెలిపారు. కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అప్రూవల్స్ మేరకు పనులు ప్రారంభించామని.. రానున్న రెండ్రోజుల్లో స్లూయిజ్ గేట్ల అమరిక పనులు పూర్తవుతాయని, గోదావరి జలాలు కాఫర్ డ్యాంల మధ్యకు వచ్చే అవకాశాలు లేవని చెప్పారు. సీపేజీ జలాలను బయటకు పంపడానికి ఏడాది క్రితం ప్రారంభించిన స్లూయిజ్ పనులు నత్తనడకన నడిచాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన తర్వాత పనులు ఊపందుకుని అప్పుడే గేట్లు బిగించే వరకూ వచ్చింది. రెండ్రోజుల్లో ఇది పూర్తయితే స్పిల్‌వే బ్యాక్ వాటర్.. కాఫర్ డ్యాంలోకి రాకుండా నివారించవచ్చు, డీవాటరింగ్ ద్వారా కాఫర్ డ్యాం నడుమ సీపేజీ జలాలను తొలగించవచ్చని.. తద్వారా ఎర్త్‌కం రాక్‌ఫిల్ డ్యాం, డయాఫ్రం వాల్ పనులకు ఎలాంటి ఆటకం ఉండదని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

మళ్లీ మంచిరోజులు!

(మొదటి పేజీ తరువాయి)

ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలకు అనుసంధానం చేసే అవుటర్ రింగ్‌రోడ్డుకు బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించవచ్చని వెల్లడించాయి. ఈస్ట్రన్ బైపాస్, విజయవాడలో ఫ్లైఓవర్ తదితర నిర్మాణాలకు కూడా నిధులు లభించే అవకాశాలున్నాయని తెలిపాయి. 23న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. సీఎం చంద్రబాబు ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు ఈ ప్రతిపాదనలపై నిర్మలా సీతారామన్, మంత్రి నితిన్ గడ్కరీతో చర్చలు జరిపారు. అమరావతి రాజధాని అభివృద్ధికి సహాయం చేయాలని, పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధుల మంజూరు చేయాలని, వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించాలని కోరారు. ఈ మూడింటికి బడ్జెట్‌లో ఆయా శాఖల కింద నిధుల కేటాయింపు ఉండే అవకాశాలున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కానీ, కీలక ప్రాజెక్టుల అమలుకుకానీ మాజీ సీఎం జగన్ గత అయిదేళ్ల దృష్టి పెట్టలేదని, నిధులు కూడా కోరలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పుడు చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి ఏమేమి కావాలో నిర్దిష్టంగా ప్రతిపాదనలు సమర్పించినందు వల్ల కేంద్రం చర్యలు తీసుకునే అవకాశాలున్నాయని వెల్లడించాయి. గతంలో రాష్ట్రాభివృద్ధికి కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు తమవద్ద సమాచారం ఉందని అధికారులు తెలిపారు.

జగన్ నిర్లక్ష్యం

పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తిచేసేందుకు జగన్ ఏ మాత్రం శ్రద్ధ చూపలేదని, కేంద్ర జలశక్తి శాఖే చొరవ తీసుకుని కొన్ని చర్యలు తీసుకున్నదని అధికార వర్గాలు తెలిపాయి. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లలో సీపేజీల గురించి జగన్ విస్మరించారని, తద్వారా డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కూడా గత ప్రభుత్వ అలసత్వమే కారణమని ఒక అధికారి తెలిపారు. నిజానికి లైడార్ సర్వే చేయించి, మరో 16 వేలమందికి పైగా నిర్వాసితులున్నారని గుర్తించింది కూడా కేంద్రమేనని చెప్పారు. నిపుణులను త్వరితగతిన నియమించి నివేదిక తెప్పించే విషయంలో జగన్ కేంద్రంపై ఎలాంటి ఒత్తిడి తేలేదని, మీనమేషాలు లెక్కపెట్టడం వల్ల అంతలో ఎన్నికల కోడ్ వచ్చిందని, అంతర్జాతీయ నిపుణులు రాలేకపోయారని తెలిపారు. జూన్ 4న టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరంపై దృష్టి సారించడం, నిపుణులు రంగంలోకి దిగడం కొత్త ప్రభుత్వ ప్రాధాన్యాలను స్పష్టం చేస్తోందని ఓ అధికారి అన్నారు.

బాబుకు, జగన్‌కు ఇదీ తేడా...

గత ప్రభుత్వంలో జగన్ పలుసార్లు ఢిల్లీ వచ్చినా ఎక్కువగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాను కలుసుకుని వ్యక్తిగత కేసులు, సమస్యల గురించే ప్రస్తావించారు కానీ ఇతర మంత్రులను కలుసుకోలేదని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ చంద్రబాబు మొదటి పర్యటనలోనే తనకూ జగన్‌కూ ఉన్న వ్యత్యాసాన్ని స్పష్టం చేశారని వివరించారు. అప్పటి ఆర్థికమంత్రి బుగ్గన తప్ప మరే ఇతర మంత్రులూ ఢిల్లీ రాలేదని, ఆయనా అప్పులపైనే దృష్టి సారించారని తెలిపారు. వైసీపీకి గతంలో 21 మంది ఎంపీలున్నా ఏనాడూ రాష్ట్ర ప్రాజెక్టులపై ఢిల్లీలో అధికారులను కలుసుకోలేదన్నారు. సీఐఐ, ఫిక్కీ వంటి వాణిజ్య పారిశ్రామిక సమాఖ్యలను జగన్ కలుసుకున్న దాఖలాలు లేవు. అదే... చంద్రబాబు పలు వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్యల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రాష్ట్ర కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, విదేశీ రాయబారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

రేపటి నుంచి ఉచిత ఇసుక

- బుకింగ్, చెల్లింపులు అంతా ఆన్‌లైన్‌లోనే..
- 83 రీచ్‌ల పరిధిలో 43 లక్షల టన్నుల ఇసుక
- ప్రతిమ, జీసీకేసీల నుంచి పూర్తిగా స్వాధీనం
- ప్రైవేటుగా ఇసుక అమ్మకాలపై నిషేధం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)



రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించడానికి రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన విధివిధానాలు రూపొందించిన ప్రభుత్వం... ఈ నెల 8వ తేదీ (సోమవారం) ఉదయం నుంచే ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఉత్తర్వుల ఫైలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం కోసం వెళ్లింది. సీఎం ఆమోదించిన వెంటనే ఉచిత ఇసుక అమలు ఉత్తర్వు(జీవో) వెలువడనుందని గనుల శాఖ తెలిపింది. ఈ విధానంలో వినియోగదారులు గనుల శాఖకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, ఇసుకను మనుషులతో తవ్వి తీయించి, లారీల్లో లోడ్ చేయించి, తిరిగి డిపోలకు తరలించినందుకు గనుల శాఖకు కొంత ఖర్చవుతుంది. దీన్నే నిర్వహణ (ఆపరేషనల్) వ్యయంగా పిలుస్తారు. రీచ్‌లు, డిపోలకు మధ్య ఉండే దూరాన్ని బట్టి ఈ ఫీజులను ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీ1-కేటగిరీ ఇసుక రీచ్‌లే ఉన్నాయి. వీటిల్లో యంత్రాలను ఉపయోగించరు. మనుషులే ఇసుక తవ్వి ట్రాక్టర్ లేదా లారీల్లో లోడ్ చేస్తారు. దీనికయ్యే ఖర్చులతో పాటు రీచ్ నుంచి డిపోకు ఇసుకను తరలించడానికి అయ్యే రవాణా చార్జీలను కూడా వినియోగదారులే భరించాలి. జిల్లా కలెక్టర్లు, గనుల శాఖ అధికారులతో కూడిన జిల్లా ఇసుక కమిటీలు ఈ ఫీజులను నిర్ణయించనున్నాయి.

డిపోల్లో ఇసుక నిల్వల తనిఖీ

రాష్ట్ర వ్యాప్తంగా 83 బీ1-కేటగిరీ రీచ్‌ల పరిధిలో ఇసుక డిపోలున్నాయి. ఇవి 18 జిల్లాల్లో ప్రతిమ ఇన్‌ఫ్రా, 8 జిల్లాల్లో జీసీకేసీ కంపెనీల నియంత్రణలో ఉన్నాయి. ఆ కంపెనీల ప్రతినిధుల సమక్షంలో గనుల శాఖ అధికారులు ఇసుక నిల్వలను తనిఖీ చేశారు. మొత్తం 43 లక్షల టన్నుల ఇసుక ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వాటిని శనివారం రాత్రికల్లా గనుల శాఖకు పూర్తిగా స్వాధీనం చేసినట్లు తెలిసింది. డిపోల్లో ఉన్న ఈ ఇసుకను సోమవారం నుంచి ప్రజలకు ఉచితంగా అందించనున్నారు. రోజుకు ఒక్కొక్కరికి సగటున 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా చేయాలని విధివిధానాల్లో పొందుపరిచారు. ప్రజలే నేరుగా డిపో వద్దకు లారీ, ట్రాక్టర్, ఎడ్ల బండి వంటి వాహనాలు తీసుకొని వచ్చి ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఇసుక అవసరం ఉన్నవారు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకునే ఏర్పాటు కూడా చేయనున్నారు. నిర్వహణ చార్జీలు, ఇంకా గ్రామ పంచాయతీలకు ఇచ్చే రూ.88 ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించేలా నిబంధన తీసుకురానున్నారు. డిపో పరిధిలో గ్రామ, వార్డు సెక్రటేరియట్ల సిబ్బంది సేవలను వినియోగించుకుంటారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం తదితర యాప్‌ల ద్వారా ఫీజు చెల్లింపులు జరిపేలా జిల్లాల వారీగా ప్రత్యేక బ్యాంకు ఖాతాలు సిద్ధం చేస్తారు. ఇదిలాఉంటే, ఉచిత ఇసుక విధానంలో ప్రైవేటు అమ్మకాలను నిషేధించనున్నట్లు తెలిసింది. ఇసుక అవసరం ఉన్నవారు నేరుగా తమ ఆధార్ కార్డు, ఫోన్ నంబరు వివరాలను జతచేసి డిపో ఇన్‌చార్జి వద్ద ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి. గృహ నిర్మాణరంగం, ప్రభుత్వ అవసరాల కోసమే ఇసుక ఇవ్వనున్నారు. ఉచితంగా ఇసుక తీసకెళ్లి ప్రైవేటుగా డిపోలు ఏర్పాటుచేసుకొని అమ్మడానికి వీల్లేకుండా నిబంధనలు తీసుకొస్తారు. ఉచిత ఇసుక దుర్వినియోగం కాకుండా, మరోసారి మాఫియా ముఠాలు విజృంభించకుండా వీటిని ప్రతిపాదించినట్లు తెలిసింది.

కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

ఇసుక విధివిధానాలపై సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్లు, గనుల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో ఇసుక లభ్యత, ఉచిత ఇసుక విధానంపై మాట్లాడారు. ప్రతిమ ఇన్‌ఫ్రా, జీసీకేసీ ప్రతినిధులు కూడా హాజరైనట్లు తెలిసింది. రీచ్‌లు, స్టాక్‌పాయింట్లలో తమ నియంత్రణలో ఉన్న ఇసుకను గనుల శాఖకు అప్పగించామని కంపెనీల ప్రతినిధులు నివేదించినట్లు సమాచారం. తమ బకాయిలు చెల్లించి కాంట్రాక్టు సెటిల్ చేస్తే స్వచ్ఛందంగా తప్పుకుంటామని, ఈ మేరకు ఆ కంపెనీలు లేఖలు సమర్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. వీటిని డీఎంజీ పరిధిలోని న్యాయవిభాగం పరిశీలన చేస్తోంది. కాంట్రాక్టు టెర్మినేషనా... లేక కంపెనీలే వైదొలుగుతున్నట్లుగా సెటిల్ చేయాలా అనేదానిపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకుంటారని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

రైల్వే ప్రాజెక్టులకు అవినీతి చెదలు!

- వంతెన నిర్మాణ పనులకు లంచం డిమాండ్
- డీఆర్‌ఎం సహా ఐదుగురు రైల్వే అధికారులు అరెస్టు

గుంతకల్లు, జూలై 6: రైల్వే ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిన డీఆర్‌ఎం సహా ఐదుగురు రైల్వే ఉన్నతాధికారులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. వీరికి లంచం ఇచ్చిన ఇద్దరు కాంట్రాక్టర్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని శనివారం కర్నూలు కోర్టుకు తరలించారు. రైల్వేలో భద్రత కేటగిరీ కింద గతిశక్తి ప్రాజెక్టును చేపట్టిన కేంద్రం... ఎన్నికలకు ముందు దీనికి రూ.వందల కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో అనంతపురం జిల్లా గుంతకల్లు డివిజన్‌కు రూ.350 కోట్ల వరకూ వచ్చాయి. డివిజన్ పరిధిలోని వివిధ వంతెనల పునర్నిర్మాణానికి వీటిని వినియోగించాల్సి ఉంది. ఈ పనులకు టెండర్లు పిలవగా.. దాదాపు రూ.60 కోట్లతో నిర్మించాల్సిన వంతెనల కాంట్రాక్టును పీలేరుకు చెందిన సత్యనారాయణ దక్కించుకున్నారు. ఫ్రైజ్ బిడ్డరుగా ఉన్న సత్యనారాయణ, పనులను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చారు. అలా వంతెన నిర్మాణ పనుల కాంట్రాక్టు తీసుకున్న సబ్ కాంట్రాక్టర్లు రమేశ్‌రెడ్డి, రహ్మతుల్లా.. యాక్సెప్టెన్సీ లెటర్ కోసం గుంతకల్లు డీఆర్‌ఎం కార్యాలయంలో సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్(సీనియర్ డీఎఫ్‌ఎం) కె. ప్రదీప్‌బాబును సంప్రదించారు. ఈ పని చేయడం కోసం ఆయనకు కొంచెం లంచం కూడా ఇచ్చారు. అయినా పని జరక్కపోవడంతో మరోమారు సీనియర్ డీఎఫ్‌ఎం వద్దకు వెళ్లారు. ఆయన మరింత లంచం డిమాండ్ చేయడంతో సీబీఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వేలో అవినీతి అధికారులను పట్టుకునేందుకు సీబీఐ అధికారులు వారం క్రితం గుంతకల్లుకు వచ్చారు. నాలుగు రోజుల పాటు డీఆర్‌ఎం కార్యాలయంపై నిఘా పెట్టారు. సబ్ కాంట్రాక్టర్ల నుంచి గురువారం లంచం తీసుకుంటున్న సమయంలో దాడి చేసి సీనియర్ డీఎఫ్‌ఎం కె.ప్రదీప్‌బాబును, ఇంజనీరింగ్ విభాగం ఓఎస్ బాలాజీ, గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు ఆఫీసు అకౌంట్స్ అసిస్టెంట్ లక్ష్మీపతిరాజును అదుపులోకి తీసుకున్నారు. వీరిని డీఆర్‌ఎం కార్యాలయంలో విచారించారు. వీరితో పాటు మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకుని విచారించి, వారి ప్రమేయం లేదని తెలిసి వదలిపెట్టినట్లు సమాచారం. కాగా లంచం ఇచ్చే సమయంలో సబ్ కాంట్రాక్టర్లతో ప్రదీప్‌బాబు మాట్లాడిన ఫోన్ కాల్స్‌ను రికార్డు ఎవిడెన్సుగా చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉందని భావిస్తున్న డీఆర్‌ఎం వినీత్ సింగ్‌ను వీడియో కాన్ఫరెన్స్ నుంచి బయటకు రప్పించి మరీ అదుపులోకి తీసుకున్నారు. డీఆర్‌ఎం, డీఎఫ్‌ఎం ఇళ్లల్లో శుక్రవారం సోదాలు చేసి, పెద్ద మొత్తంలో నగదు, బంగారు నగలు, ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గురువారం నుంచి శనివారం వరకూ సుదీర్ఘంగా విచారించారు. డీఆర్‌ఎం వినీత్ సింగ్, నెల కిందట ఇక్కడ నుంచి బదిలీ అయిన సీనియర్ డీఈఎన్ (కో-ఆర్డినేషన్) అక్కిరెడ్డి, సీనియర్ డీఎఫ్‌ఎం ప్రదీప్ బాబు, ఇంజనీరింగ్ విభాగం ఓఎస్ బాలాజీ, గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు ఆఫీసు అకౌంట్స్ అసిస్టెంట్ లక్ష్మీపతిరాజుతో పాటు గతంలో వారికి లంచం ఇచ్చిన నేరం కింద సబ్ కాంట్రాక్టర్లు రమేశ్ రెడ్డి, రహ్మతుల్లాపైనా కేసు నమోదు చేశారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం శనివారం వీరిని కర్నూలులోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుపరిచారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నిందితులను కర్నూలు జిల్లా జైలుకు తరలించారు. ఈ దాడుల్లో సీబీఐ ఢిల్లీ ఏసీ-3 విభాగానికి చెందిన డీఎస్పీ జైకుమార్ భారతీయ, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీకి వీర భక్తులు..

గుంతకల్లు డివిజనల్ డీఈఎన్ (కో-ఆర్డినేషన్) హోదాలో నెల కిందటి వరకూ పనిచేసిన అక్కిరెడ్డికి, సీనియర్ డీఎఫ్‌ఎం ప్రదీప్ బాబుకు వైసీపీ అంటే వల్లమాలిన అభిమానం. ఈ అవ్యాజమైన ప్రేమతో పనులను వైసీపీ అనుకూలురైన కాంట్రాక్టర్లకు వచ్చేలా ఉడత సాయాలు చేసినట్లు సమాచారం. అధికారులమన్న ధ్యాస లేకుండా ఆ పార్టీకి కొమ్ముకాశారన్న ఆరోపణలు ఉన్నాయి. టెండర్ల సమయంలోనే కాంట్రాక్టర్లు పోటీపడకుండా అడ్డుపడి, అస్మదీయులకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గుంతకల్లు డివిజన్‌లోని పలువురు కాంట్రాక్టర్లకు వీరి వ్యవహారం కంటగింపుగా మారినట్లు సమాచారం. ఆ అసంతృప్తే కాంట్రాక్టర్లలో ఇలా బైటపడిందని డీఆర్‌ఎం కార్యాలయంలో చెప్పుకుంటున్నారు. గుంతకల్లులోని ధర్మవరం గేటు వద్ద ఆర్‌యూబీ వంతెన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మార్చిలో హాజరై.. స్టేజీ ఎక్కి మరీ వైసీపీ భజన చేశారు. వీరిలో ఒకరు ఎన్నికల తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, ఆ కార్యక్రమానికి హాజరు కావడానికి పాసు కూడా తెప్పించుకున్నట్లు తెలిసింది.

చంద్రబాబూ.. హెచ్చరిస్తున్నా!

- దాడులు ఆపండి
- పులివెందులలో ఇలాంటి సంప్రదాయం లేదు: జగన్


కడప ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్


జగన్ రాకతో అంబులెన్స్‌లను రోడ్డుపైనే ఆపేయడంతో రోగుల అవస్థలు

కడప, జూలై 6(ఆంధ్రజ్యోతి): 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడూ.. వైసీపీ కార్యకర్తలపై దాడులు ఆపండి.. ఈసారి నేను కోరడం లేదు.. హెచ్చరిస్తున్నా..' అని మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ వ్యాఖ్యానించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ శనివారం కడప జిల్లాకు వచ్చారు. శుక్రవారం వేంపల్లెలో జరిగిన దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్త అజయ్‌కుమార్‌రెడ్డిని ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వేంపల్లె వద్ద 20 ఏళ్ల యువకుడిని ఎందుకు నిర్దాక్షిణ్యంగా కొట్టారో కూడా తెలియదన్నారు. ఆ వెంటనే మాట మార్చి.. ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేశాడనే వేంపల్లెకు వచ్చి కొట్టారన్నారు. ఇది వరకు పులివెందులలో ఇటువంటి సంప్రదాయం లేదని, ఎన్నికల్లో ఓటు వేయని వాళ్లని కొట్టే కార్యక్రమం ఎప్పుడూ జరగలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భయాందోళన కలిగిస్తున్నారని, దీంతో ఏం సాధిస్తారని ప్రశ్నించారు. 'మీరు వేసే ఈ బీజం, చేసే ఈ చెడు సంప్రదాయం రేపు మళ్లీ టీడీపీ కార్యకర్తలకు చుట్టుకుంటుంది' అని హెచ్చరించారు. 'అధికారంలో ఎల్లకాలం మీరే ఉండరు. చంద్రబాబు చేస్తున్న ఈ అన్యాయాలు.. శిశుపాలుని పాపాలు పండినట్లుగా పండుతా ఉన్నాయి. ఈ చెడు సంప్రదాయం ఆయనకే చుట్టుకుంటుంది. ఈ దెబ్బలుతిన్న ప్రతి ఒక్కరు ఇదే మళ్లీ అటువైపు చేసేందుకు మీయంతట మీరే బీజం వేస్తున్నారు. నాయకులుగా ఉన్నవారు ఇలాంటివి ప్రోత్సహించకూడదు. ఇది కరెక్ట్ సంప్రదాయం కాదు. పిల్లలకు సరిగా బ్యాగులు సప్లై కాలేదు. ఏ వ్యవస్థ సరిగా లేదు. రైతుభరోసా అందక రైతులు అల్లాడుతున్నారు. అమ్మఒడి జరగలేదు. అక్కచెల్లెమ్మలకు ఇస్తామన్న నెలకు రూ.1,500, ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి రూ.3,000కోసం వారందరూ ఎదురుచూస్తున్నారు' అన్నారు. కాగా, మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో రిమ్స్‌కు వచ్చిన జగన్ గంటపాటు అక్కడే ఉండటంతో రోగులను పోలీసులులోనికి అనుమతించలేదు. 108 వాహనాల్లో వచ్చిన రోగులనూ అనుమతించకపోవడంతో ఆ వాహనాల్లోనే ఉండిపోయారు. బాధ భరించలేకున్నవారిని స్ట్రెచర్‌లో ఆస్పత్రిలోనికి తీసుకెళ్లారు. ఆసుపత్రి ప్రాంగణంలో కూడా సీఎం సీఎం అంటూ గట్టిగా కేకలువేస్తూ వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించాయి.

వైఎస్ వారసత్వం కోసం షర్మిల పోటీ!

- ఘనంగా జయంతి నిర్వహణకు సన్నాహాలు

అమరావతి, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజకీయ వారసత్వం కోసం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి మాజీ సీఎం జగన్‌తో ఢీ అంటే ఢీ అంటున్నారు. సోమవారం(8న) ఆయన జయంతిని గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకాగాంధీ, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు, సీపీఐ నేత కె.నారాయణ, సీపీఎం నేత బీవీ రాఘవులును ఆహ్వానించారు. వీరితో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కూడా పిలువనున్నారు. ఆమె ఆలోచనలకు భిన్నంగా తండ్రి జయంతిని జగన్ ఇడుపులపాయ సమాధికే పరిమితం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పటి మాదిరిగా పెద్దగా హడావుడి చేయకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ప్రజావేదిక కూల్చివేత మా తప్పే

మాజీ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం, జూలై 6: ప్రజావేదిక వంటి కట్టడాలు కూలదోయడం వంటి కొన్ని తప్పులను నాడు తమ ప్రభుత్వం తెలిసో, తెలియకో చేసిందని మాజీ విప్, అనకాపల్లి జిల్లా చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అంగీకరించారు. అందుకే ప్రజలు తమను ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడ కూర్చోబెట్టారని చెప్పారు. శనివారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, వైసీపీ కార్యాలయాల కూల్చివేత చర్యలతో కూటమి ప్రభుత్వం కూడా అవే తప్పులకు పాల్పడటం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే వైసీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగుతున్నారని, ఇది మంచి పరిణామం కాదన్నారు. వైసీపీ కార్యాలయాలను కూల్చివేయడం, కార్యకర్తలపై దాడులకు దిగడం సరికాదని హితవు పలికారు.

వైసీపీ కారుచౌకగా ఆగ్రోస్ స్థలాన్ని కొట్టేసింది

- దాన్ని తిరిగి సంస్థకు ఇప్పించండి... ఉద్యోగుల లేఖ

అమరావతి, కర్నూలు, జూలై 6(ఆంధ్రజ్యోతి): కర్నూలు నడిబొడ్డున, వాణిజ్య పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న రైల్వేస్టేషన్ రహదారిలోని ఐదురోడ్ల కూడలి (ఫైవ్ రోడ్స్ జంక్షన్)లో వైసీపీ కార్యాలయం నిర్మాణానికి కారుచౌకగా లీజుకిచ్చిన ఏపీ ఆగ్రోస్ స్థలాన్ని తిరిగి తమ సంస్థకు అప్పగించాలని ఆగ్రోస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు వ్యవసాయ మంత్రి, ఆగ్రోస్ ఎండీకి లేఖలు రాసింది. కర్నూలులోని 95-2బీ సర్వే నం.లోని 1.60 ఎకరాల భూమిని గత ప్రభుత్వం 2023, ఫిబ్రవరి 16న జీవో నం.55 ద్వారా వైసీపీ జిల్లా అధ్యక్షుడి పేరుతో 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. రూ.100 కోట్ల విలువైన ఈ భూమికి ఏడాదికి రూ.1,000 మాత్రమే లీజు చెల్లించాలని పేర్కొంది. ఇందులో ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్, అప్పటి ఎండీ కృష్ణమూర్తి కీలకంగా వ్యవహరించారని ఉద్యోగ వర్గాలు చెప్తున్నాయి. 1979లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులోని ఈ స్థలాన్ని రైతు శిక్షణ కేంద్రం కోసం ఆగ్రోస్‌కు కేటాయించింది. అప్పటినుంచి ఖాళీగా ఉన్న ఈ భూమిపై వైసీపీ నేతలు కన్నేసి, పార్టీ కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నారు. వైసీపీ నేతలు కొట్టేసిన ఆగ్రోస్ స్థలాన్ని స్వాధీనం చేసుకుని, ఆగ్రోస్‌కు అప్పగించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

పదవిని వదలని నేత

వైసీపీ ప్రభుత్వంలో ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్‌గా నియమితులైన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన వైసీపీ నేత నవీన్ నిశ్చల్ ప్రభుత్వం మారినా రాజీనామా చేయకుండా పదవిని పట్టుకొని వేలాడుతున్నారు. కర్నూలులో రూ.కోట్ల విలువైన స్థలాన్ని వైసీపీ కార్యాలయానికి కారుచౌకగా కట్టబెట్టడంలో కీలకంగా వ్యవహరించిన ఆయన... తన పదవిని కాపాడుకోవటానికి పార్టీ ఫిరాయించేందుకు తెరవెనుక ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. టీడీపీ లేదా జనసేన పార్టీలోకి చేరి, తిరిగి ఆగ్రోస్ పదవిని కైవసం చేసుకోవాలన్న వ్యూహంలో ఉన్నట్లు తెలిసింది.

సీఎంల భేటీ శుభపరిణామం

▸▸ చట్ట ప్రకారం ఏపీ, టీజీ వాటాలు పంచుకోవాలి: సత్యకుమార్



అమరావతి, న్యూఢిల్లీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాలు రెండూ ఆస్తులు, ఆదాయ వనరులు, హక్కులు పంచుకోవాలని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యానించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మతో కలసి విలేకరులతో మాట్లాడారు. విభజన సమస్యల పరిష్కారానికి ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో సమావేశం కావడం శుభ పరిణామం అని అన్నారు.అన్యాయం జరిగిన రాష్ట్రంవైపు కొంతైనా సానుకూలంగా ఉంటే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. సీఎంల భేటీపై ఢిల్లీ ఏపీ భవన్‌లో బీజేపీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రమేశ్ నాయుడు, అధికార ప్రతినిధి జయప్రకాశ్ మాట్లాడుతూ, 'ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఒకరి ఇంటికి మరోకరు వెళ్లి చేపల పులుసు తిన్నారు. కానీ రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదు' అని ఎద్దేవా చేశారు.

సీఎంల భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి: బొత్స

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): 'రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు... చంద్రబాబు, రేవంత్‌రెడ్డిల భేటీ నేపథ్యంలో పారదర్శకత కోసం, ప్రజలకు వాస్తవాలు తెలియడానికి సీఎంల సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలి' అని వైసీసీ నేత బొత్స సత్యనారాయణ సూచించారు. శనివారం ఎక్స్ వేదికగా ఆయన ఈ విధంగా స్పందించారు. కాగా, 'తెలుగు న్యూస్ చానళ్ల బ్రేకింగ్ వార్తలు చూస్తుంటే సీఎంల సమావేశంలో ఇద్దరి డిమాండ్లు తీరాలంటే రెండు రాష్ట్రాల పునరేకీకరణే ఏకైక మార్గంగా కనిపిస్తోంది' అని మరో మాజీ మంత్రి పేర్ని నాని ట్వీట్‌చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్రంగా తప్పుపట్టారు. కేసీఆర్, వైఎస్ జగన్ ముఖ్యమంత్రులుగా ఉన్న కాలంలో వారిద్దరి మధ్య హైదరాబాద్, తాడేపల్లి జరిగిన సమావేశాలకు సంబంధించిన సమాచారమంతా గోప్యంగా ఉంచిన విషయాన్ని ప్రశ్నిస్తున్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 'భలే జోకులేస్తున్నారు బొత్స గారూ.. పారదర్శకత గురించి మీరు, జగన్ మాట్లాడితే నవ్విపోతారు... వద్దులెండీ...? నో ఏపీ ఇన్ సేఫ్ హ్యాండ్స్, డోన్ట్ వర్రీ' అని అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి స్పందిస్తూ.. ఆవేశపడకు బొత్సా... అంటూ జగన్, కేసీఆర్‌కు సాగిలబడిన తీరును ఉదాహరణల సహితంగా వివరించారు. కాగా పచ్చ కామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. జగన్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు.

డీసీసీబీ సీఈవో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్(డీసీసీబీ)ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈవో) పోస్టులకు 2024-25 ప్యానల్ ఇయర్ ఎంపికకు ఆప్కాబ్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్దేశించిన అర్హతలున్న వారు దరఖాస్తును ఈనెల 20లోగా ఎండీ, ఆప్కాబ్, విజయవాడకు అందజేయాలని పేర్కొంది. ఇన్‌సర్వీస్ అభ్యర్థులు కూడా 20లోగా సరైన చానల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, యజమాని సిఫారసు లేఖలు 26లోపు అందాలని పేర్కొంది. రాష్ట్రంలోని 13 డీసీసీబీల్లో ఎక్కడైనా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసింది.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి: సీపీఐ

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రం తిరిగి కోలుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కేంద్ర ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విజయవాడలో, ఏలూరు జిల్లా నూజివీడులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి మేధోమథన సమాలోచనలో మీడియాతో మాట్లాడారు.

టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసు.. మరో ఇద్దరి అరెస్టు

మంగళగిరి సిటీ, జూలై 6: మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి దాడిలో పాల్గొన్నారన్న ఆరోపణలపై తియ్యగూర గోపిరెడ్డి, లంకా అబ్బినాయుడు అనే ఇద్దరిని మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం రాత్రి మంగళగిరి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో సుమారు 63 మందిపై కేసు నమోదైనట్టు సమాచారం.

రుషికొండ రాజ్‌మహల్‌కు నోటీసులు

▸▸ నవంబరు నుంచి విద్యుత్ బకాయి 60 లక్షలు చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు జారీ

విశాఖపట్నం, జూలై 6(ఆంధ్రజ్యోతి): రుషికొండపై నాటి సీఎం జగన్ కుటుంబం కోసం నిర్మించిన రాజ్‌మహల్‌కు విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన ఈ రాజ్‌మహల్‌కు వాడిన విద్యుత్‌కు సంబంధించి రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలి. ఈ రాజ్‌మహల్‌కు రెండు హెచ్‌టీ విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నారు. ఒకదానికి (వీఎస్‌పీ2335) నెలకు సగటున రూ.80 వేలు, మరో సర్వీస్(వీఎస్‌పీ2322)కు నెలకు సగటున రూ.7 లక్షలు బిల్లు వస్తోంది. ఈ భవనాల్లో ఎవరూ ఉండకపోయినా విద్యుద్దీపాలతో ధగధగలాడిస్తున్నారు. దాంతో రోజుకు రెండు వేల యూనిట్ల విద్యుత్ కాలుతోంది. గత ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది మే నెల వరకు రెండు సర్వీసులకు కలిపి రూ.54.52 లక్షల బిల్లు బకాయి ఉన్నట్టు ఈపీడీసీఎల్ అధికారులు తేల్చారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ఇదివరకే కథనం వచ్చింది. అధికారులు తాజాగా రాజ్‌మహల్‌కు నోటీసు ఇచ్చి పదిహేను రోజుల్లో చెల్లించాలని సూచించారు. దీనికి జూన్ నెల బిల్లు మరో రూ.6 లక్షలు కలిపి మొత్తం రూ.60 లక్షలు చెల్లించాల్సి ఉంది.

శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణతో సంపద సృష్టి

▸▸ గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాపులు

▸▸ గార్బేజ్ టు గోల్డ్ ప్రదర్శనలను ప్రారంభించిన పవన్ కల్యాణ్



వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన చిత్ర ప్రదర్శనను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

అమరావతి, జూలై 6(ఆంధ్రజ్యోతి): వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చని, ఘన ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుధ్య సమస్యలను అధిగమించవచ్చని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఘన ద్రవ వనరుల నిర్వహణ(ఎస్ఎల్ఆర్ఎం) ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో 'గార్బేజ్ టు గోల్డ్' పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించగా దానిని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. స్థానికసంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతోందని, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయని పవన్ తెలిపారు. ఇందులో అనుభవమున్న నిపుణులతో ఒక వర్క్‌షాపు నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు. ఈ విధమైన వర్క్‌షాపుల ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయని, పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు.



హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ మంత్రులు అనగాని, జనార్దన్, దుర్గేశ్



సీఎం చంద్రబాబును సత్కరించి పుస్తకం అందజేస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



విభజన సమస్యలపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లోకి వస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు

ముందడుగు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమైన సమావేశం రాత్రి 7.45 గంటల వరకు కొనసాగింది. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలు, ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(ప్రొటోకాల్) హర్కర వేణుగోపాలరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్ర నుంచి చంద్రబాబుతో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రోడ్లు-భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. బాబు ప్రజాభవన్‌కు రాగానే.. రేవంత్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు బహూకరించారు. రేవంత్, మల్లు భట్టి విక్రమార్కలకు చంద్రబాబు వేంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహూకరించారు. భేటీ ముగిశాక భట్టి విక్రమార్క, అనగాని సత్యప్రసాద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. విభజన అంశాలపై లోతుగా చర్చించినట్లు తెలిపారు. 'నిజానికి విభజనకు సంబంధించిన చాలా సమస్యలు గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదు. వీటన్నిటిపై త్వరితగతిన చర్చించుకుని, ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. విభజన చట్టంలో పొందుపరచిన అంశాలు, ఇతరత్రా పరిష్కారానికి నోచుకోని అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అయితే... ఈ సమస్యలన్నింటికీ సమాధానాలు, పరిష్కారాలు వెంటనే దొరుకుతాయని అనుకోలేదు. పరిష్కార మార్గాలకు, విధానపరమైన నిర్ణయం తీసుకోవడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే సీఎంలు కూలంకషంగా చర్చించుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. విభజన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులతో కూడిన కమిటీని వేయాలని నిర్ణయించాం. రెండు వారాల్లోగా ఈ కమిటీ సమావేశమై, వారి స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలపై చర్చిస్తుంది. ఈ కమిటీ స్థాయిలో పరిష్కారంకాని సమస్యలు ఏవైనా ఉంటే.. రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాల నిర్ణయించాం. మంత్రుల కమిటీ కూడా సమావేశాలు నిర్వహించి, వారి స్థాయిలో సమస్యలను చర్చిస్తుంది. ఇది చర్చించి, పరిష్కరించే అంశాలను ముఖ్యమంత్రులిద్దరూ ఆమోదిస్తారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే సీఎంల స్థాయిలో మళ్లీ సమావేశాలు నిర్వహించుకుని పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం' అని భట్టి తెలిపారు. అన్ని అంశాలను చర్చించడానికే ఈ రెండు కమిటీలు వేస్తున్నామని స్పష్టం చేశారు. సీఎంల సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నట్లు చెప్పారు. వివిధ సరిహద్దుల నుంచి రకరకాల డ్రగ్స్ వస్తున్నాయని.. వీటి నియంత్రణ కోసం ఇరు రాష్ట్రాల అదనపు డీజీ స్థాయి అధికారులతో సమన్వయ కమిటీ వేయాలని నిశ్చయించామని.. ఈ మహమ్మారి నుంచి రెండు రాష్ట్రాలను కాపాడాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ఎవరి మనోభావాలూ దెబ్బ తినకుండా పరిష్కారం: అనగాని

మంత్రి అనగాని మాట్లాడుతూ.. ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా విభజన అంశాలను పరిష్కరించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. 'ఇద్దరు సీఎంలు సమావేశమైన ఈ రోజు తెలుగు జాతి హర్షించే మంచి రోజు. ఇప్పటికే తెలంగాణను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సహచర మంత్రులు పని చేస్తున్నారు. అయితే... తెలుగువారు ఎక్కడున్నా సుభిక్షంగా ఉండాలని భావించి మా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యల పరిష్కారానికి సమావేశమవుదామంటూ రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఆ మేరకు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై కూలకంషంగా చర్చించి, మంత్రులు, అధికారుల అభిప్రాయాలను తీసుకున్నాం. ఎవరి మనోభావాలు దెబ్బ తినకూడదని, అందరి భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యలను సానుకూలంగా, సత్వరంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించాం. అందులో భాగంగానే అధికారులు, మంత్రుల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశాం. విభజన సమస్యలే కాకుండా.. రాబోయే రోజుల్లో మంచి వాతావరణాన్ని సృష్టించడానికి తరచుగా ముఖ్యమంత్రులు కలవాలని నిర్ణయించారు. రెండు వారాల్లో వారిద్దరూ హర్షించే విధంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నాం. తెలుగు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ హర్షించే విధంగా ఈ విభజన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తాం. అలాగే తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా ఉండాలన్న తపనతో రేవంత్‌రెడ్డి, ఆయన సహచర మంత్రులు పని చేస్తున్నారు. అక్కడ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్స్ నియంత్రణకు ఆరుగురు మంత్రులతో ఓ సబ్ కమిటీ వేశాం. అక్కడ స్కూల్ బ్యాగుల్లో గంజాయి దొరుకుతున్న పరిస్థితులున్నాయి. రెండు చోట్లా డ్రగ్ కల్చర్‌కు లింకు ఉంది. ఎందుకంటే అక్కడ గంజాయి ఉత్పత్తి అయి ఇక్కడకు వస్తోందని రేవంత్‌రెడ్డి ఆందోళనతో ఉన్నారు. అందుకే అదనపు డీజీ స్థాయి అధికారులతో కమిటీ వేశాం' అని వివరించారు.

చిన్న చిన్న సమస్యలపై పేచీలు వద్దు!

▸▸ ఐదు 'విలీన' గ్రామాలు తెలంగాణకు!

▸▸ కేంద్రానికి ఉమ్మడి లేఖ రాసేందుకు సీఎంల అంగీకారం

▸▸ ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల,పురుషోత్తమపట్నం తమకివ్వాలని కోరిన రేవంత్‌రెడ్డి

▸▸ పరిష్కరించుకోవాల్సిన అంశాలు 70

▸▸ అవసరమైతే ఢిల్లీకి వెళ్దాం: సీఎంలు

(హైదరాబాద్-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లోని ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలన్న అంశంపై రెండు రాష్ట్రాల సీఎంల నడుమ అంగీకారం కుదిరినట్లు తెలిసింది. ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తమపట్నంలను తమకు ఇచ్చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థించినట్లు సమాచారం. ఈ విషయమై కేంద్ర హోంశాఖకు ఉమ్మడి లేఖ రాయాలని ఇరువురు సీఎంలు అంగీకరించినట్లు సమాచారం. అలాగే రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు, భావోద్వేగాలకు ఇబ్బంది లేకుండా విభజన సమస్యలను పరిష్కరించుకోవాలని వారు నిర్ణయించారు. చిన్న చిన్న సమస్యలపై పేచీ పడకూడదని.. పూర్తి సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకుందామన్న నిశ్చయానికి వచ్చారు. ముందుగా

ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా పరిష్కరించుకుందాం: బాబు

కొన్ని సమస్యలను పరిష్కరించి, రెండు రాష్ట్రాల్లో సానుకూల వాతావరణం ఏర్పరచాలని అభిప్రాయపడ్డారు. అధికారుల స్థాయిలో, మంత్రుల స్థాయిలో, తమ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే.. కేంద్రం వద్దకు వెళ్లి తేల్చేయాలని అనుకున్నారు. శనివారమిక్కడి ప్రజాభవన్‌లో రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, అధికారులతో గంటా 45 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. రెండు రాష్ట్రాల నడుమ పరిష్కరించుకోవలసిన 70 అంశాలను సీఎంలిద్దరూ గుర్తించారు. అయితే వీటిలో మూడొంతులకుపైగా సమస్యలు.. అంటే 50 వరకు ఉన్నత స్థాయి అధికారుల స్థాయిలో పరిష్కారమయ్యేవనని.. మిగతా 20 అంశాలను మంత్రుల కమిటీ పరిష్కరించాలని నిర్ణయించారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే... కేంద్రం వద్దకు వెళ్దామన్న ఆలోచనకు వచ్చారు. ఇప్పటికే తాము కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వాములమని, ఈ దృష్ట్యా కేంద్రం వద్దకు వెళ్లాల్సి వస్తే.. తానే తీసుకెళ్తానని రేవంత్‌రెడ్డికి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇందుకు ఆయన కూడా అంగీకరించారు. 'నాకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు తెలుసు. ఎవరి మనోభావాలనూ దెబ్బతీయవద్దు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకూడదు. ఇరు రాష్ట్రాల పూర్తి సమ్మతితో సమస్యలను పరిష్కరించుకుందాం' అని చంద్రబాబు చెప్పారు. దీంతో ఈ సమస్యల పరిష్కారానికి మంత్రులు, అధికారుల స్థాయిలో రెండు కమిటీలు వేద్దామని రేవంత్‌రెడ్డి ప్రతిపాదించగా.. ఆంధ్ర సీఎం ఆమోదం తెలిపారు. ఈ కమిటీల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను సీఎంలుగా తాము ఆమోదించాలని నిర్ణయానికి వచ్చారు. రెండు వారాల్లో అధికారుల కమిటీ భేటీ కావాలని చెప్పారు. ఈ కమిటీ తమ పరిధిలోని 50 సమస్యలపై చర్చించి, పరిష్కరిస్తుంది. ముందుగా రెండు సమస్యలనైనా పరిష్కరించి ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. 2 రాష్ట్రాల్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత మంత్రుల కమిటీ కూడా సమావేశమవుతూ సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఒకేసారి సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకోవద్దని, ఒక్కోదానిని నెమ్మదిగా పరిష్కరించుకుంటూ పోవాలని భావించారు. సమస్యలు పరిష్కారం కావన్న వాతావరణం ఉండకూడదన్నారు. విభజన సమస్యలు సకాలంలో పరిష్కారం కాక.. ఇప్పటికే రెండు రాష్ట్రాలూ చాలా నష్టపోయాయని, ఇక సాగదీయవద్దని అభిప్రాయపడ్డారు.

సచివాలయ టవర్స్‌పై స్టడీ

▸▸ చెన్నై ఐఐటీ, వరంగల్ నిట్‌కు బాధ్యతలు

▸▸ అమరావతిలో టీడీపీ హయాంలో టవర్స్ బేస్‌మెంట్ పూర్తి

▸▸ జగన్ ఉన్న ఐదేళ్లూ నీళ్లలో నానిన పునాదులు

▸▸ టవర్స్ దుస్థితిపై చలించిపోయిన బాబు

▸▸ దానిపై అధ్యయనానికి సిద్ధమైన సీఆర్డీఏ



విజయవాడ, జూలై 6(ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానికి శాశ్వత సచివాలయంగా రూపుదిద్దుకునే జీఏడీ టవర్స్ నిర్మాణాల పరిస్థితిని అంచనా వేసేందుకు సీఆర్డీఏ పూనుకుంది. జీఏడీ టవర్స్ బేస్‌మెంట్ సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు చెన్నై ఐఐటీ, వరంగల్ నిట్‌కు పరిశీలనా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. మొత్తం 5 బ్లాకులను 4 యూనిట్లుగా విభజించి సచివాలయ టవర్స్ పరిశీలన కోసం ఈ సంస్థలకు అప్పగించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే వాటితో సీఆర్డీఏ సంప్రదింపులు జరిపింది. వారం రోజుల్లో బాధ్యతల అప్పగింత ప్రక్రియ పూర్తి కానుంది. ఈ సంస్థలు ఒక నెల రోజుల్లో తమ నివేదికను అందిస్తాయి. ఆ నివేదిక ఆధారంగా జీఏడీ టవర్స్ విషయంలో ముందుకు వెళ్లాలని సీఆర్డీఏ భావిస్తోంది. అలాగే, ఇదే విషయమై మరో రెండు సంస్థలతో కూడా సంప్రదింపులు చేయనుంది. అమరావతి రాజధాని పనులను ఇటీవల పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు....జీఏడీ టవర్ల దుస్థితిని చూసి చలించిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఆర్‌డీఏకు జీఏడీ టవర్ల విషయంలో చర్యలపై ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో సీఆర్‌డీఏ కమిషనర్ భాస్కర్....జీఏడీ టవర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంజనీరింగ్ అధికారులతో ఈ అంశాలపై సమీక్ష జరిపారు. చీఫ్ ఇంజనీర్ (సీఈ) శివప్రసాద్ రాజుకు దీనిపై ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఇంజనీరింగ్ అధికారులు తదుపరి ప్రక్రియను చాలా వేగవంతంగా చేపడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ రాజధాని విధ్వంస చర్యల కారణంగా నిర్మాణంలో ఉన్న జీఏడీ టవర్స్ పనులు ఆగిపోయాయి. గత ఐదేళ్లుగా పునాదులు నీళ్లలో నానుతున్నాయి. ఎంత మేరకు డ్యామేజీ జరిగిందో తెలియదు. ఇలాంటి పరిస్థితులలో ఇక్కడ పనులు మొదలుపెట్టడం ఇప్పటికిప్పుడు వీలుకాని పరిస్థితి. కాబట్టి ఈ నిర్మాణాల పటిష్ఠతను తెలుసుకునేందుకు సీఆర్‌డీఏ అధికారులు.... ఐఐటీ, ఎన్ఐటీ సంస్థలను పిలిపిస్తున్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.



కూరగాయల లారీని జెండా ఊపి ప్రారంభిస్తున్న బోడె ప్రసాద్

టీటీడీ నిత్యాన్నదానానికి కూరగాయల వితరణ

పెనమలూరు, జూలై 6: టీటీడీ నిత్యాన్నదానానికి పోరంకికి చెందిన మండవ శ్రీనివాస్, పిడికిటి రవి దంపతులు కూరగాయలను వితరణగా పంపించారు. కూరగాయల వాహనానికి శనివారం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సర్వమంగళ కైంకర్యాలతో శుభప్రదంగా పూజలు చేసి జెండా ఊపి పంపించారు. టీడీపీ సీనియర్ నేత అనుమోలు ప్రభాకర రావు, వెలగపూడి శంకరబాబు, సునిత, వెంకట్రాం పాల్గొన్నారు.



అర్ధరాత్రి విద్యుత్ సిబ్బందిని నిలదీస్తున్న స్థానికులు

విద్యుత్ సరఫరా తీరుపై జనాగ్రహం

- పాయకాపురం సబ్ స్టేషన్ వద్ద అర్ధరాత్రి ఆందోళన
- ఏఈ తీరుపై స్థానికుల అసహనం

పాయకాపురం, జూలై 6: కొంతకాలంగా విద్యుత్ సరఫరా జరుగుతున్న తీరుపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నిత్యం ఏదో ఒక సమయంలో గంట నుంచి 2 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా 2 గంటల పాటు నిలిచిపోవటంతో ప్రజలు పెద్ద ఎత్తున విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు చేరుకుని సిబ్బందిని నిలదీశారు. ఏఈ, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నిత్యం విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న నున్న రూరల్ పోలీసులు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని స్థానికులకు సర్ది చెప్పి అక్కడి నుంచి పంపేశారు. చిన్నపాటి వర్షం పడినా సరఫరా నిలిపేస్తున్నారని దీనికి తోడు మరమ్మతుల పేరుతో వారంలో రెండు నుంచి 3 రోజులు అనధికారికంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు. పై అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని వారు కోరారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మొగల్రాజపురం, జూలై 6: విద్య నేర్పి సమాజంలో ఉన్నత స్థానంలో ఉంచిన కళాశాలను, ఉపాధ్యాయులను మరచిపోకుండా 25 ఏళ్ల తరువాత మళ్లీ అదే కళాశాలకు వచ్చి స్మార్ట్ తరగతి గదుల ఏర్పాటుకు సహాయం అందించిన పూర్వ విద్యార్థుల స్ఫూర్తి అభినందనీయమని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ అన్నారు. కళాశాలకు సంబంధించి 1994-95 బీ ఫార్మసీ విద్యార్థులు శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఆర్ఎన్ఎస్ రమేష్, పూర్వ అధ్యాపకులు హాజరయ్యారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో ఏర్పాటైన స్మార్ట్ క్లాస్‌ను ప్రారంభించారు. ఈ క్లాస్ రూంకు కళాశాల పూర్వ ప్రిన్సిపాళ్లు డాక్టర్ కేపీఆర్ చౌదరి, డాక్టర్ గరికపాటి దేవలరావుకు అంకితం చేశారు. అనంతరం పూర్వ అధ్యాపకులకు సన్మానం చేశారు. అలనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. ఈ సమ్మేళనానికి సహకరించిన కొమ్మారెడ్డి సుష్మ, గౌతమ్ భరద్వాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, అల్యూమినీ కమిటీ కార్యదర్శి డాక్టర్ బి. అనుపమను ఇతర సభ్యులను పూర్వ విద్యార్థులు అభినందించారు.



హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రామారావు

హెల్మెట్‌ధారణపై అవగాహన

పటమట, జూలై 6: హెల్మెట్ ధరించని వాహనదారులకు శనివారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 4వ పట్టణ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ రామారావు మాట్లాడుతూ హెల్మెట్ ధారణతో ప్రమాదాల బారి నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చునని, ముఖ్యంగా యువత తమ వెనుక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉంటారన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించిన ద్విచక్రవాహనదారులకు, సీట్‌బెల్ట్ ధరించి కార్లు నడిపే వారికి గులాబీ పువ్వులు ఇచ్చామని, ఇక నుంచి ప్రతి రోజు హెల్మెట్ ధరించేవారికి, సీట్‌బెల్ట్ పెట్టుకునే వారికి పోలీస్ శాఖ తరఫున ఆశ్చర్యకరమైన బహుమతులు అందజేస్తామని ట్రాఫిక్ సీఐ రామారావు తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ రాజేష్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గానం చేస్తున్న కస్తూరి గోపాలరావు

ఘనంగా బాలమురళీకృష్ణ జయంతి

విజయవాడ కల్చరల్, జూలై 6: నిష్ణాతులైన కళాకారులకు మంగళంపల్లి బాలమురళీకృష్ణ పేరుతో ఇచ్చే జాతీయ అవార్డును ప్రభుత్వం మళ్లీ తీసుకురావాలని ప్రముఖ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ శిష్యుడు డీవీ మోహన్ కృష్ణ కోరారు. స్వరఝరి సంస్థ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 94వ జయంతి సత్యనారాయణపురంలోని శృంగేరి శారద పీఠ పరిపాలత శివరామకృష్ణ క్షేత్ర శ్రవణ సదన వేదికపై శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ 16ఏళ్లకే 72 మేలకర్తలలో కృతులు రాసిన ఏకైన సంగీత విద్వాంసుడు బాలమురళీకృష్ణ అని, ఆయన తెలుగు వారు కావడం తెలుగు జాతి చేసుకొన్న అదృష్టమన్నారు. వర్ణాలు, తిల్లానాలు, కృతులు వందలాదిగా రచించి సంగీత లోకాన్ని మైమరిపించారన్నారు. బాలమురళీకృష్ణ వాగ్గేయకారుడులుగా, జంతగాత్ర విద్వాంసులుగా ప్రసిద్ధికెక్కారన్నారు. మల్లాది రవికుమార్, కస్తూరి గోపాలరావు, కార్తిక త్రివేణి, వేమూరి వెంకట విశ్వనాథ్, లంక తేజస్విలు బాలమురళీకృష్ణ రచించిన కీర్తనలను గానం చేసి ప్రేక్షకులను అలరించారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం

- మంత్రి సత్యకుమార్ యాదవ్



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జూలై 6: రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు సాగుతోందని, పేదలకు అవసరమైన వైద్య సదుపాయాల కల్పనకు దాతలు సహకరించాలని రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి వై సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం పెనమలూరు మండలం యనమలకుదురులో కొత్తగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పట్టణ ఆరోగ్య కేంద్రం)ను రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని పలు విభాగాల వార్డులు, అధునాతన పరికరాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ మాదిరిగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణ ప్రక్రియలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములవుతూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యత పేదల ఆరోగ్యమేనని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నాయని, రాబోయే ఐదేళ్లలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతి నలుగురిలో ఒకరు బీపీ, షుగరు వ్యాధుల బారిన పడుతున్నారని, వాటిపట్ల అశ్రద్ధ చేయకుండా గ్రామాల్లోనే అందుబాటులో ఉన్న వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకొని ముందునుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు 24గంటలూ అందుబాటులో ఉండేవిధంగా చూడాలని మంత్రిని కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సహకరించిన ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ పద్మావతి, డీఎంహెచ్‌వో గీతాబాయి, వెలగపూడి ట్రస్టు వ్యవస్థాపకులు రాజకుమార్, వైద్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ల సమస్యలను పరిష్కరించండి: ప్రభుత్వ వైద్యుల సంఘం

వన్‌టౌన్: చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు శనివారం సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. తొలుత మంత్రిని కలిసి వైద్యుల బృందం ఆయనకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. డీఎంఈ వైద్యుల యూజీసీ, పీఆర్‌సీ 2016 బకాయిల గురించి, వైద్యారోగ్య శాఖ, వైద్యావిధాన్ పరిషత్ వైద్యులకు కాలానుగుణ వేతనాల పెంపు, పదోన్నతుల సమస్యలను పరిష్కారించాలన్నారు. ఉద్యోగుల సీనియారిటీకి ఆటంకంగా మారి అడ్డగోలు పదోన్నతులకు వీలు కల్పించే జీవో 103ను రద్దు చేయాలన్నారు. బోధనాసుపత్రులలో సిబ్బంది కొరత తీరేందుకు ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలని సూచించారు. వైద్యారోగ్యశాఖ, డీఎంఈలో ఉన్నట్టుగా వైద్యా విధాన్ పరిషత్‌లోనూ విభాగాధిపతులుగా వైద్యులనే నియమించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో వైద్యులు ఐ.బాబ్జి శ్యామ్‌కుమార్, పి.రత్నబాబు, మోదిని వెంకట్రావు, లీలాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యధిక సభ్యులు మద్దతు గల గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని కోరారు.



మంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

ఘనంగా విజేత సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం





జ్యోతి వెలిగించి మార్కెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మార్కెట్‌ను పరిశీలిస్తున్న గద్దె

భారతీనగర్, జూలై 6: గత 25ఏళ్లుగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు అందిస్తూ అందరి ఆదరణ పొందుతున్న విజేత సూపర్ మార్కెట్ మరో శాఖ శనివారం ఘనంగా ప్రారంభమైంది. కరెన్సీనగర్ ఆయుష్ హాస్పిటల్ రోడ్డులో 113వ విజేత సూపర్ మార్కెట్‌ను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శనివారం ప్రారంభించారు. అమ్మ హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ ఎ.లోకేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. విజేత సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురకొండ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ 1999లో సూపర్ మార్కెట్ రంగంలో మొదటి బ్రాంచ్ స్థాపించి మార్కెట్ రంగంలో అడుగుపెట్టామన్నారు. అప్పటి నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో వినియోగదారులకి 25ఏళ్లుగా అత్యున్నతమైన, నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నామన్నారు. నేడు విజేత సూపర్ మార్కెట్ ఒక బ్రాండుగా నిలిచిందన్నారు. విజేత సూపర్ మార్కెట్‌ను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కష్టమర్లకు, తమకు అండగా నిలిచిన డిస్ట్రిబ్యూటర్స్‌కు, అన్ని విధాలా సహకరించిన కుటుంబ సభ్యులకు, ఉద్యోగ సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. విజేత సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురకొండ జగన్మోహన్ రావు, ఆయన సతీమణి కృష్ణవేణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి బొత్సపై విచారణ జరపాలి

- టీడీపీ నేత కొట్టేటి

విద్యాధరపురం: విద్యాశాఖ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణపై విచారణ జరపాలని పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్‌టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ పాలనలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ, ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ విద్యాకానుక పేరిట కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు. వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. టెండర్లు నిర్వహించకుండానే రూ.772 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను పాత వారికే అప్పగించారన్నారు. బొత్స సత్యనారాయణ, ప్రవీణ్ ప్రకాష్‌పై విచారణకు ఆదేశించాలని ప్రస్తుత విద్యాశాఖ మంత్రికి, సీఎంకు విజ్ఞప్తి చేశారు.

ఏపీలో ముగిసిన వైసీపీ శకం

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల

గవర్నర్‌పేట: రాష్ట్రంలో వైసీపీ శకం ముగిసిందని, జగన్ మళ్లీ సీఎం అవుతాడని కలలో మాత్రమే భావించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దేరంగుల ఉదయ్ కిరణ్ అన్నారు. శనివారం నగరంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతే వైసీపీకి పట్టిందని, మాట ఇచ్చి మడమ తిప్పిన జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఎన్నడూ క్షమించరన్నారు. జగన్‌ను నమ్మి వైసీపీ కార్యకర్తలు, నేతలు జీవితాలను నాశనం చేసుకున్నారని, అప్పులపాలై రోడ్డున పడ్డారన్నారు. నామినేటెడ్ పదవులు ఆశ చూపి సజ్జల రామకృష్ణారెడ్డి, చల్లా మధుసూదనరెడ్డి, విజయసాయి రెడ్డి, ధనుంజయరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి వైసీపీ నేతల నుంచి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.

స్ఫూర్తిలో చిత్రకళ ప్రత్యేక శిక్షణ తరగతులు

విజయవాడ కల్చరల్: అతి ప్రాచీనమైన చిత్రకళా ఔన్నత్యాన్ని కాపాడుకొనేందుకు, చిత్రకళ ప్రాముఖ్యతను, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొనే విధానాలను తెలియపరిచేందుకు నగరానికి చెందిన స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. చిత్రలేఖనంలో తర్ఫీదు పొందుతూ డ్రాయింగ్‌లో లోయర్ మరియు హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు (టీసీసీ) హాజరవ్వాలనుకొనేవారు, అలాగే గుంటూరులో జరిగే టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (టీటీసీ) కోర్సులో సబ్జెక్టులకి సంబంధించిన ముందస్తు శిక్షణ పొందాలనుకొనేవారు స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్‌లో సంప్రదించవచ్చన్నారు.

చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమే పట్టిసీమ

- పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం ఘనత టీడీపీదే: ఆళ్ల



గోదావరి జలాలకు రంగన్నగూడెం వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్న సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ, సర్పంచ్ కసుకుర్తి రంగామణి

హనుమాన్‌జంక్షన్ రూరల్, జూలై 6: కృష్ణాడెల్టాలోని లక్షల ఎకరాలకు సకాలంలో సాగునీరందించేందుకు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని సాగునీటి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. రంగన్నగూడెంలో పోలవరం కుడికాలువ 130వ కిలోమీటరు వద్ద గోదావరి జలాలకు రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా జలహారతి ఇచ్చారు. దేశంలోనే నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీదేనన్నారు. పట్టిసీమ ద్వారా 2015లో గోదావరి జలాలను అందివ్వడం ద్వారా 13లక్షల ఎకరాల్లోని వ్యవసాయ, ఆక్వా రంగాల నుంచి కోట్లాది రూపాయల ఆదాయం రావడంతో పాటు దేశ జీడీపీలోనే 2వస్థానంలో నిలిచామన్నారు. గత వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్ విధ్వంసంతో పాటు పట్టిసీమ పంపులను గాలికొదిలేసి రైతుల జీవితాలతో ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అవసరాల కోసం కృష్ణా జలాలను కూడా నిల్వ చేయకుండా వృథాచేసిన అసమర్థ ప్రభుత్వం వైసీపీదేనని ఎద్దేవా చేశారు. నారుమడులు సిద్ధం చేసుకుంటూ, వెదజల్లిన రైతులు 2వ తడికి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో పట్టిసీమ ద్వారా సకాలంలో నీరందించినందుకు యావత్ రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విన్నపం మేరకు మెట్టప్రాంత రైతులకు మోటార్ల ద్వారా సాగునీరందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ జలహారతిలో పోలవరం కుడికాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరెటి హనుయమ్మ, సర్పంచ్ కసకుర్తి రంగామణి, ఉపసర్పంచ్ బెజవాడ కృష్ణారావు, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తుమ్మల దశరథరామయ్య, మొవ్వా శ్రీనివాసరావు, వేణుబాబు, దోనవల్లి శ్రీహరి, మొవ్వా వేణుగోపాల్, కనకవల్లి శేషగిరిరావు, కొలుసు గంగాజలం, కసుకుర్తి వెంకటశాస్త్రులు, రైతులు, పంచాయతీ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు అందుబాటులో కూరగాయల ధరలు

- వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ కమిషనర్ శేఖర్‌బాబు

పటమట, జూలై 6: కూరగాయలు ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ కృషి చేస్తుందని ఆ శాఖ కమిషనర్ శేఖర్‌బాబు అన్నారు. తూర్పులోని పటమట, ఏపీసీ కాలనీల్లోని రైతుబజార్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కూరగాయలను పరిశీలించి, ధరలు గురించి వినియోగదారులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో వినియోగదారులకు అనుకూలంగా, రైతులకు లాభదాయకంగా ఉండే ధరలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. రేట్లు ఎక్కువగా ఉన్న టమోటాలను చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి ఇప్పటి వరకు 1.50 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేసి రైతుబజార్ల ద్వారా తక్కువ ధరలకు విక్రయించినట్టు వెల్లడించారు. ఉల్లిపాయాలను మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి తక్కువ ధరలకు అందించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. నిత్యావసర ధరలు జాతీయ సగటు ధర కంటే తక్కువగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారని, ఆ దిశగానే రేట్లు ఉంచామన్నారు. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్లు దివాకర్, ఝాన్సీరాణి, లావణ్య, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. మంగమ్మ, ఎస్టేట్ అధికారి కరుణాకర్ పాల్గొన్నారు.



రైతుబజార్‌ను పరిశీలిస్తున్న శేఖర్‌బాబు

కొత్తచట్టాలపై ప్రాసిక్యూటర్లకు అవగాహన

- వీడియో కాన్ఫరెన్సులో బైరా రామకోటేశ్వరరావు



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న బైరా రామకోటేశ్వరరావు

విజయవాడ లీగల్, జూలై 6: జూలై 1 నుంచి కొత్తగా వచ్చిన చట్టాలపై రాష్ట్రంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్సు ద్వారా అవగాహన కల్పించారు. శనివారం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సమావేశ మందిరం నుంచి రాష్ట్రంలోని అందరు ప్రాసిక్యూటర్స్‌కు నూతన చట్టాల పట్ల ఉన్న అవగాహన తెలుసుకొని సలహాలు, సూచనలు ఇచ్చి అనుమానాలు నివృత్తి చేశారు. 13 జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు, 450 మంది టెన్యూర్, క్యాడర్‌కు చెందిన ఏపీపీలు పాల్గొన్నారు. వీరితో పాటు 13 జిల్లాలకు చెందిన కోర్టు మానిటరింగ్ సిస్టం సిబ్బంది పాల్గొన్నారు. జూలై 1కి ముందు కేసు నమోదు చేసినా, కోర్టులో విచారణ ఉన్నా, నేరం జరిగిన కేసుల్లో పాత చట్టాల ప్రకారం ప్రకారమే విచారణ, దర్యాప్తు చేయాలని బైరా తెలిపారు. జూలై 1న తర్వాత నేరం జరిగి నమోదైన కేసుల్లో మాత్రమే కొత్త చట్టాలు వర్తిస్తాయని రామకోటేశ్వరరావు ప్రాసిక్యూటర్స్‌కు తెలిపారు. జూలై 1 తర్వాత నేరస్థుడు నేరం చేసిన సొమ్ముతో స్థిరాస్తులు కొన్నట్టయితే ఆ స్థిరాస్తిని దర్యాప్తు అధికారి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అనుమతితో కోర్టులో పిటీషన్ దాఖలు చేసి అటాచ్‌మెంట్ చేసి జిల్లా మెజిస్ట్రేట్ అనుమతితో అమ్మి బాధితుడికి దామాషా పద్ధతిలో పంపకం చేయొచ్చని, దానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాయింట్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ లాం అజయ్ ప్రేమ్‌కుమార్, వనమాల సుబ్బలక్ష్మమ్మ పాల్గొన్నారు.

కొత్త చట్టాలతో మహిళలకు రక్షణ మెరుగు

- జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వనమాల సుబ్బలక్ష్మమ్మ



విజయవాడ లీగల్, జూలై 6: కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలులోకి తెచ్చిన కొత్త చట్టాలతో మహిళలకు మరింత రక్షణతో పాటు పోలీసులు, న్యాయవ్యవస్థ పరంగా అనేక హక్కులు సంక్రమించాయని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వనమాల సుబ్బలక్ష్మమ్మ తెలిపారు. ఆంధ్రజ్యోతితో ఆమె మాట్లాడుతూ అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు కేసు నమోదు చేయాలన్నారు. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారితో పాటు 15ఏళ్లలోపు పిల్లలు, 60ఏళ్ల మించి వయస్సున్నవారు పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరంలేదన్నారు. వారు తాము నివసిస్తున్న చోటు నుంచే పోలీసుల సాయం పొందవచ్చన్నారు. సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలన్నారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులను, రోగులను మూడేళ్లలోపు శిక్షపడే కేసుల్లో డీఎస్పీ అనుమతి లేకుండా అరెస్టు చేయరాదన్నారు. యువతులను, మహిళలను ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసిన వారికి సెక్షన్ 69 అనే ప్రత్యేకమైన సెక్షన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ఏడేళ్ల శిక్షను విధించడం జరుగుతుందన్నారు. మొత్తం మీద నూతన చట్టాల వలన బాలలు, యువతులు, మహిళలకు మరింత రక్షణ పెరగడంతో పాటు నిందితులకు కఠిన శిక్షలు పడే అవకాశం వుందని 'వనమాల' తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి పూర్తి సహకారం

వన్‌టౌన్, జూలై 6: రాష్ట్రంలో చంద్రబాబు ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అమరావతి విభాగం నేతలు ప్రకటించారు. శనివారం నగరంలోని సహకార భవనంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఫణిపేర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మేరకు తీర్మానం చేసినట్టు పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో క్షేత్రస్థాయిలో సహకార ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారని, ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం అమలుకు ఉదయం 6 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట ఇబ్బందులు పెట్టారన్నారు. సంబంధిత ఉద్యోగులు నెలజీతంలో రూ.15 నుంచి రూ.20వేల ప్రయాణ ఖర్చులను భరించాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి టీఏ రూపంలో రూపాయి కూడా రాలేదని విమర్శించారు. కేంద్ర సంస్థ ఎన్‌సీడీసీ నుంచి రూ.139కోట్ల మేరకు ఐసీడీపీ నిధులు వచ్చినా జిల్లాలకు విడుదల చేయలేదని, 22 నెలల పాటు జీతాలివ్వలేదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌లో తలెత్తిన సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపిన ఏపీజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావుకు ధన్యవాదాలు తెలిపారు.



ప్రసంగిస్తున్న ఫణిపేర్రాజు, సురేష్ నాయుడు తదితరులు

పలు పదవులకు ఎన్నికలు

కిందటి నెలలో పదవీవిరమణ పొందిన సంఘం జనరల్ సెక్రటరీ స్థానంలో గుంటూరు జిల్లాకు చెందిన జి.సురేష్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాశం జిల్లాకు చెందిన కే.వెంకటేశ్వర్లు, జోనల్ సెక్రటరీగా అన్నమయ్య జిల్లాకు చెందిన ఎం.శ్యామ్ ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజమహేంద్రవరానికి చెందిన వి.సత్యనారాయణ, హెడ్ ఆఫీస్‌కు చెందిన కే.శివయ్య, కార్యదర్శులుగా హెడ్ ఆఫీస్‌కు చెందిన కే.రాజు, అనకాపల్లి జిల్లాకు చెందిన బి.గీతావాణి, క్యాడర్ సెక్రటరీలుగా కే.సుభాష్‌చంద్ర ఆజాద్, జి.హుస్సేన్ బాషా ఎన్నికయ్యారు. కే.భావనారుషి, కోటేశ్వరరావులతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సంగీత ఆరాధనోత్సవాలు ప్రారంభం



విజయవాడ కల్చరల్, జూలై 6: సంగీత సద్గురువర్యుల ఆరాధన ఉత్సవాలు శనివారం సాయంత్రం సత్యనారాయణపురం రామకోటి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీవారి శిష్య ప్రశిష్య బృందం ఆధ్వర్యంలో 6నుంచి 10వరకు 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ ప్రారంభించారు. సద్గురువర్యులు సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రులు, గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుకు గురుపూజ నిర్వహించి ప్రారంభించారు. బు ర్ర శ్రీ సాయి రాధాకృష్ణ కార్తీక్, బీవీఎస్ కృష్ణ, భమిడిపాటి శ్రీలలిత, బి. విద్యాసాగర్, వివిఎల్ తులసి విశ్వనాథ్ (రాజమండ్రి) కచేరీలు రసరమ్యం గా జరిగాయి. ఆదివారం ఉదయం 9గంటలకు సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి విరచిత గణరాగం పంచరత్నం కృతుల గోష్టిగాను నిర్వహించనున్నట్టు సుధాకర్ పేర్కొన్నారు. అనంతరం యథావిధిగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు కచేరీలు జరుగుతాయన్నారు.

కమ్యూనిస్టు యోధులే రామోజీకి స్ఫూర్తి

- సీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభలో తుమ్మల
- సామాజిక ఉద్యమకారుడు రామోజీ: కూనంనేని



సీఆర్ ఫౌండేషన్ నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సీపీఐ జాతీయ నాయకుడు కె.నారాయణ తదితరులు

హైదరాబాద్ సిటీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహనీయుల స్ఫూర్తితో, వామపక్ష భావజాలంతో రామోజీరావు వ్యాపార సంస్థలను నిర్వహించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చండ్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ (సీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన తుమ్మల మాట్లాడుతూ పత్రికాధిపతిగా రామోజీ నిర్వహించిన పాత్రను శ్లాఘించారు. ప్రజాహితం తప్ప ఆయన ఏ రోజూ ప్రభుత్వాల పక్షాన నిలిచినవాడు కాదని కొనియాడారు. ప్రజా వ్యతిరేక పాలకుల దగ్గర ఆయన ఎన్నడూ తలవంచలేదన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రామోజీరావు పైకి పెట్టుబడిదారుడిగా కనిపించినా, ఆయన ఓ సామాజిక ఉద్యమకారుడు అని అభివర్ణించారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టీలో నేర్చుకున్న విలువలే ఆయనను మహామనిషిగా తీర్చిదిద్దాయన్నారు. పత్రికా నిర్వాహకుడిగా రామోజీరావు తెలుగు సమాజానికి విలువైన సేవలు అందించారని సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కొనియాడారు. సభాధ్యక్షుడిగా వ్యవహరించిన సీపీఐ జాతీయ నాయకుడు కె.నారాయణ మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ వృద్ధాశ్రమంగా పేరున్న సీఆర్ ఫౌండేషన్ నిర్మాణం వెనుక రామోజీ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అందుకే ఆయన సంస్మరణ సభను తాము ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పి.శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూత్రనాళాలు సన్నబడుతున్నాయ్

- రోడ్డు ప్రమాదాలు, ఇన్‌ఫెక్షన్లు కారణం
- ఇటీవల పెరిగిన ఈ శస్త్రచికిత్సల సంఖ్య
- యూరాలజీ సదస్సులో వైద్యుల వెల్లడి
- వివిధ రాష్ట్రాలు, దేశాల వైద్యుల హాజరు



యూరాలజీ సదస్సులో పాల్గొన్న వైద్యులు

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): మూత్రనాళాలు సన్నబడిపోతున్నాయని, దాంతో శస్త్రచికిత్స చేసి సరిచేయాల్సి వస్తోందని, ఈ తరహా ఆపరేషన్లు ఇటీవల కాలంలో బాగా పెరిగాయని వైద్య నిపుణులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్ల వల్ల మూత్రనాళాలు సన్నబడుతున్నాయని వారు వివరించారు. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో యూరాలజీ సదస్సు శనివారం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైంది. యూరేత్రా పేరుతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సదస్సుకు 8 దేశాలతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 800 మందికి పైగా యూరాలజిస్టులు హాజరయ్యారు. మూత్రనాళ పునర్నిర్మాణ శస్త్రచికిత్సల్లో సరికొత్త ప్రక్రియలపై సదస్సులో చర్చించారు. మూత్రనాళాలు సన్నబడే అవకాశాలు పురుషుల్లో ఎక్కువగా ఉంటాయని, ఇటీవల మహిళలు, పిల్లల్లోనూ ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. మూత్రనాళాలు సన్నబడి మూత్రవిసర్జన తగ్గడం, దానివల్ల సమస్యలు వచ్చినప్పుడు శస్త్రచికిత్స అవసరమవుతుందన్నారు. గతంలో మూత్రనాళాలు సన్నబడటానికి గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులు ప్రధాన కారణంగా కనిపించేవని, గత రెండు దశాబ్దాలుగా అవగాహన పెరగడంతో ఈ సమస్య 30 నుంచి 40 శాతం వరకు తగ్గిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు, ఇన్ఫెక్షన్ల వల్ల మూత్రనాళ పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు ఎక్కువగా చేయాల్సి వస్తోందన్నారు. యూరాలజిస్టు డాక్టర్ భవతేజ్ ఎన్ గంటి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఫ్రాక్చర్లు అయినప్పుడు మూత్రనాళాలు కూడా దెబ్బతింటాయని, అలాంటప్పుడు కొన్ని నెలలు వేచి ఉండి, తర్వాత సరిచేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ కాలం పాటు ఆస్పత్రిలో ఉన్నప్పుడు క్యాథటర్స్ అమర్చడం, ఇతర వ్యాధుల వల్ల కూడా మూత్రనాళాలు సన్నబడుతున్నాయన్నారు. ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో వెయ్యికి పైగా శస్త్రచికిత్సలు చేశామని తెలిపారు. గతంలో ఏడాదికి 50 ఆపరేషన్లు చేసేవాళ్లమని, ఇప్పుడు 200 నుంచి 250 వరకు చేస్తున్నామన్నారు. 'మూత్రనాళ పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు సంక్లిష్టమైనవి. వీటిలో వైఫల్యాల రేటు ఎక్కువ. రోగుల కోణం నుంచి చూసినప్పుడు పెరుగుతున్న డిమాండుకు, నిపుణులైన సర్జన్లకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాల్సిన అవసరముంది. నిపుణుల నుంచి నేర్చుకుని శిక్షణ పొందడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దేశంలో మూత్రనాళ శస్త్రచికిత్సల్లో అగ్రగణ్యులుగా పేరొందిన డాక్టర్ సంజయ్ కులకర్ణి (పుణె), డాక్టర్ గణేష్ గోపాలకృష్ణన్ (కోయంబత్తూరు), ఐఎస్‌బీ హైదరాబాద్ మాజీ డీన్ అజిత్ రంగ్నేకర్ తదితరులు మాట్లాడారు.

పెరుగుతున్న గోదావరి నీటి మట్టం

- 'పోలవరం' 48 గేట్ల ద్వారా నీరు విడుదల



పోలవరం, జూలై 6: పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు ఎగువన కొండవాగులు, గోదావరి ఉపనదులైన శబరి, మంజీర, ప్రాణహిత, ప్రవర, పర్ణ, సీలేరు నదుల జలాలు గోదావరిలో కలుస్తుండడం వలన నీటి మట్టం పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం 15.177 మీటర్లుగా ఉందని.. 48 గేట్ల ద్వారా 49,441 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని సీడబ్ల్యూసీ సిబ్బంది తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 26.470 మీటర్లు, దిగువన 16.480 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యాంకి ఎగువన 26.520 మీటర్లు, దిగువన 15.340 మీటర్లు నీటి మట్టం నమోదైనట్టు వెల్లడించారు.

పట్టిసీమ నుంచి 6,018 క్యూసెక్కుల నీరు విడుదల

పోలవరం, జూలై 6: పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి 6,018 క్యూసెక్కుల గోదావరి జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలవకు విడుదల చేసినట్లు పట్టిసీమ ఎత్తిపోతల పథకం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పెద్దిరాజు శనివారం తెలిపారు. పట్టిసీమ వద్ద గోదావరి నీటి మట్టం 14.750 మీటర్లకు చేరుకుందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 12 పంపులు 17 మోటార్లతో నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. ఈ నెల నాలుగో తేదీ నుంచి ఐదో తేదీ వరకూ 0.8460 టీఎంసీల నీటిని విడుదల చేసినట్టు వెల్లడించారు. గోదావరి నీటి మట్టం కృష్ణా డెల్టా నీటి అవసరాల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపుల సంఖ్య పెంచి నీటి పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో అడ్డగోలుతనం

- వైసీపీ హయాంలో పదోన్నతుల్లో ఇష్టారాజ్యం
- వీరభక్త అధికారులకు వరుస పదోన్నతులు
- ఓ డీఈఈ కేడర్ అనతికాలంలో సీఈగా..
- సుప్రీం, హైకోర్టు మార్గదర్శకాలు బేఖాతర్
- ఐదేళ్లూ భయంతో నోరెత్తని బాధిత ఉద్యోగులు
- కూటమి ప్రభుత్వం రావడంతో ఫిర్యాదులు
- వైసీపీ అస్మదీయ అధికారుల భారీ అవినీతి
- భారీ విల్లాలు, బహుళ అంతస్థుల భవనాలపై విచారణ జరిపించాలని కాంట్రాక్టర్ల వినతి
- డిప్యూటీ సీఎం పవన్‌కు ఫిర్యాదుల వెల్లువ



తాడేపల్లి సమీప కుంచనపల్లిలో కొనుగోలు చేసిన విల్లా



అనంతపురంలో ఓ భవనం, నిర్మాణంలో ఉన్న మరో భవనం



తెలంగాణలో మొయినాబాద్‌లోని గెస్ట్‌హౌస్

(విజయవాడ-ఆంధ్రజ్యోతి)

గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్)లో వైసీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా పదోన్నతులు కల్పించారు. సీనియారిటీని తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులకు ప్రమోషన్ ఇచ్చారు. వైసీపీకి వీరవిధేయులుగా ఉన్నవారికి నాటి ప్రభుత్వ పెద్దల సిఫార్సులతో అతి తక్కువ కాలంలోనే పదోన్నతుల మీద పదోన్నతులు కల్పించారు. సంస్థను అవినీతి మేతగా మార్చేశారు. పదోన్నతుల విషయంలో అన్యాయం జరుగుతున్నా అప్పట్లో ఏ ఒక్క అధికారి కూడా ఎదిరించలేకపోయారు. బాధిత అధికారులు కోర్టును ఆశ్రయించినా ఖాతరు చేయకుండా అయినవాళ్లకు అడ్డగోలుగా పోస్టుల సంతర్పణ చేశారు. ఐదేళ్లు మౌన వేదన అనుభవించిన అధికారులు కూటమి ప్రభుత్వం రావటంతో జరిగిన అన్యాయాలపై గొంతెత్తుతున్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ పెద్దల అండదండలతో తమకు తీరని అన్యాయం చేసిన వైసీపీ వీరవిధేయ అధికారులపై తాజాగా డిప్యూటీ సీఎం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు బాధిత అధికారులు ఫిర్యాదులు చేశారు. పలువురు కాంట్రాక్టర్లు కూడా అవినీతి అధికారులపై విచారణకు ఆదేశించాలని ఫిర్యాదులు చేశారు. దీన్నిబట్టి గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని వైసీపీ పెద్దలు అవినీతి మేతతో ఎంతగా నిర్వీర్యం చేశారో, వ్యవస్థను ఎంత భ్రష్టుపట్టించారో అర్థమవుతుంది.

వైసీపీ పెద్దల సిఫారసుతో...

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందిన ఫిర్యాదుల మేరకు.. విజయవాడ గొల్లపూడిలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ పోస్టును సీనియారిటీ జాబితాలో లేని వ్యక్తికి నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టారు. ఈఎన్‌సీ కార్యాలయంలో నాలుగు చీఫ్ ఇంజనీర్ (సీఈ) పోస్టులు ఉన్నాయి. ఈఎన్‌సీతో పాటు మరో మూడు సీఈ పోస్టులు ఉన్నాయి. అదనపు సీఈ పోస్టు అవసరం లేదు. కానీ డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఒక డీఈఈకి చీఫ్ ఇంజనీర్ (సీఈ)గా పదోన్నతి ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాస్తవానికి చీఫ్ ఇంజనీర్ల (సీఈ) పోస్టులకు రోస్టర్ లేదు. ఈఎన్‌సీతో కలిపి నలుగురు చీఫ్ ఇంజనీర్లు ఉండగా.. దొడ్డి దారిన ఐదో చీఫ్ ఇంజనీర్‌గా వైసీపీ ప్రభుత్వ పెద్దలు సిఫార్సు చేసిన డీఈఈని తెరమీదకు తీసుకు వచ్చారు. ఆ వ్యక్తి డీఈ కేడర్ అయినా వైసీపీ పెద్దలతో తనకున్న పలుకుబడితో ఇన్‌చార్జి ఈఈ, ఎస్ఈ, సీఈలుగా పలు సందర్భాలలో పని చేశారు. ఆయన కంటే ఎక్కువ సీనియారిటీ గల వారు చాలామంది ఉన్నా.. వారందరిని పక్కన పెట్టి మరీ పదోన్నతి కల్పించారు. ఆయనను రిజర్వేషన్ల ప్రాతిపదికన నియమించినట్టు వైసీపీ వీరవిధేయ ఉన్నతాధికారులు వాదించారు. రిజర్వేషన్ల ప్రాతిపదికనే ఆయనకు పదోన్నతి కల్పిస్తే, అదే రిజర్వేషన్ల ప్రకారం సీనియారిటీ ఉన్న పలువురు అధికారులకు న్యాయం చేయాలి కదా? వారికెందుకు న్యాయం చేయలేదన్నది ఇక్కడ ప్రశ్న. రిజర్వేషన్ల ప్రాతిపదికనే ఆ డీఈఈకి పదోన్నతి కల్పించారను కుంటే.. ఆ దామాషా ప్రకారం ఇప్పటికే పదోన్నతులు కల్పించారు. రిజర్వేషన్ల దామాషా పూర్తయితే ఆ పేరుతో అదనపు పదోన్నతులు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు గతంలో జర్నయిల్ సింగ్ అనే వ్యక్తి వేసిన కేసులో నిర్దేశించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ వీరభక్త అధికారికి నిబంధనలకు విరుద్ధంగా ఈఎన్‌సీ పదోన్నతి అందుకునేలా సీనియారిటీని కూడా కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. డీఈఈకి అతి తక్కువ సమయంలో ఈఈ, ఎస్ఈ, సీఈగా పదోన్నతులు కల్పించారు. ఈఎన్‌సీగా పదోన్నతిగా పొందేందుకు కూడా లైన్ క్లియర్ చేశారు. ఓ అధికారికి ఇలా సీనియారిటీ కల్పించటం ఎక్కడైనా ఉంటుందా? ఎంత రిజర్వేషన్లు చూసుకున్నా ఇలాంటి విధానం ఎక్కడైనా ఉంటుందా? అని బాధిత అధికారులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో ఎస్సీ, ఎస్టీ పదోన్నతులకు సంబంధించి సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందిగా నిర్దేశించింది. గత వైసీపీ ప్రభుత్వం తెలివిగా ఈ అంశాన్ని తాత్సారం చేయటం కోసం ఐఏఎస్ అధికారులతో కమిటీని నియమించింది. ఆ కమిటీ ఇప్పటి వరకు ఎలాంటి నివేదికా ఇవ్వలేదు.

కోర్టు ఆదేశాలు బేఖాతర్

ఆర్‌డబ్ల్యూఎస్‌లో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవటంతో బీసీ, ఓసీ ఉద్యోగుల సంఘాలు 2020లో హైకోర్టును ఆశ్రయించాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పదోన్నతులు అమలు చేయాలని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. హైకోర్టు ఆదేశాలను కూడా వైసీపీ ప్రభుత్వం ఖాతర్ చేయలేదు. తమకు అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో సీనియారిటీ ఉన్న 20 మంది పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు మళ్లీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలు జారీ చేసిన ప్రతిసారీ అమలు చేస్తున్నట్టుగా ఉత్తర్వులు ఇవ్వటం, ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వటం తప్పితే.. పదోన్నతుల విషయంలో మళ్లీ పాత తంతునే పాటిస్తున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ జీఓలు, గెజిట్ నోటిఫికేషన్ల ప్రకారం ఆర్అండ్‌బీ వంటి మిగిలిన ఇంజనీరింగ్ విభాగాలలో తమకు అన్వయించుకుని అమలు చేస్తుండగా.. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్‌లలో మాత్రం అమలు చేయటం లేదు.

అడ్డగోలుగా చెల్లింపులు

వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా తమకు అనుకూలంగా పనిచేసిన ఏఈఈలకు డీఈ, ఈఈ పోస్టులను కట్టబెట్టారని, అడ్డగోలుగా ఎంబుక్‌లను రికార్డు చేయించి బిల్లులు చెల్లింపులకు పాల్పడారని బాధిత అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్‌ను పూర్తిగా అవినీతిమయంగా మార్చేశారని, శాఖను భ్రష్టుపట్టించారని తమకు న్యాయం చేయాల్సిందిగా పవన్ కల్యాణ్‌కు అభ్యర్థించారు.

అవినీతిపై విచారణ జరిపించండి

వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరభజన చేస్తూ వారి పాపంలో భాగస్వామ్యం పంచుకున్న అవినీతి అధికారులు ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టుకున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పలువురు కాంట్రాక్టర్లు ఫిర్యాదులు చేశారు. అవినీతి సొమ్ముతో అక్రమ సౌధాలు నిర్మించుకున్నారని, విల్లాలు, భారీ బహుళ అంతస్థుల భవనాలను కట్టిస్తున్నారని తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించాల్సిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఆ దిశగా దృష్టి సారిస్తున్నట్టు సమాచారం. ఓ అధికారి భారీగా అవినీతికి పాల్పడ్డారని, పలు ప్రాంతాల్లో బహుళ అంతస్థుల భవనాలు కట్టుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

పని ఇప్పిస్తామని పడుపు వృత్తిలోకి..

- యువతుల దుస్థితిపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్
- వెంటనే చర్యలకు రాష్ట్రాలు,యూటీలకు నోటీసు
- బిచ్చగాళ్ల రక్షణ, పునరావాసానికి జాతీయ విధానం
- కేంద్రం, రాష్ట్రాలకు హక్కుల కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, జూలై 6 : పని ఇప్పిస్తామని చెప్పి, యువతులను బలవంతంగా పడుపు వృత్తిలోకి దించుతున్న వైనంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. దీనిపై తమకు అందుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపింది. నిజనిజాలు నిగ్గు తేల్చాలంటూ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కమిషన్ కోరింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. రాంచీ (బిహార్), ఝార్ఖండ్‌లో ఈ నెల ఒకటో తేదీన హోటళ్లు, లాడ్జీలపై దాడులు చేసి అరెస్టులు చేసినప్పుడు చాలామంది మహిళలు తమను బలవంతంగా పడుపు వృత్తిలోకి లాగారని తెలిపారని వివరించింది. కొన్ని అసాంఘిక శక్తులు తమకు పని ఇప్పిస్తామని నమ్మించి ఈ సాలెగూడులోకి తెచ్చి పడేశాయని చెప్పినట్టు వార్తలు వస్తున్నాయన్నారు. ఆ వార్తలు నిజమే అయితే, వెంటనే చర్యలు చేపట్టాలని ఆ నోటీసులో కమిషన్ కోరింది. కాగా, బిచ్చగాళ్ల రక్షణ, పునరావాసం కోసం జాతీయ విధానం రూపొందించాలని ప్రభుత్వాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ సిఫారసు చేసింది. దేశవ్యాప్తంగా ఎంత మంది ఇటువంటివారు ఉన్నారనే సమాచారంతో జాతీయ స్థాయిలో డేటాబేస్‌ను ఏర్పాటుచేయాలని కూడా తన ప్రతిపాదనల్లో కోరింది. వీటిపై వీలైనంత త్వరగా జాతీయ సమగ్ర విధానం అవసరమని అభిప్రాయపడింది. భిక్షం ఎత్తాల్సిన పని లేని పరిస్థితులను సృష్టించేలా, ఆ వృత్తిలోని వారు మెరుగైన జీవితం గడపేలా ప్రణాళికలు తయారుచేయాలని కేంద్రం, రాష్ట్రాలను కోరింది. ఇప్పటికే పలు సంస్కరణలు, పథకాలు, కార్యక్రమాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నా, బిచ్చగాళ్ల సమస్య పెరుగుతుండటం పట్ల కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కొన్ని గణాంకాలను కమిషన్ ప్రస్తావించింది. 2011 జనాభాలెక్కల ప్రకారం 4.13 లక్షలమంది భిక్షగాళ్లు దేశంలో ఉన్నారని తెలిపింది. ఈ సమస్యకు జాతీయస్థాయిలో పరిష్కారం వెతకాల్సిన తక్షణ అవసరాన్ని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించింది.

ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడి

ఇద్దరు హైదరాబాదీల మృతి

గోపేశ్వర్, జూలై 6: ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి.. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికుల ప్రాణాలను బలిగొన్నాయి. శనివారం బద్రీనాథ్ జాతీయ రహదారిపై కర్ణప్రయాగ్‌కు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సత్యనారాయణ(50), నిర్మల్ షాహి(36) అనే యాత్రికులు బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకునేందుకు వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా.. కొండచరియలు విరిగి వారిపై పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. బండరాళ్లను తొలగించి వారి మృతదేహాలను వెలికితీసినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీవర్షాలు కురుస్తుండడంతో బద్రీనాథ్ జాతీయ రహదారిపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడి రాకపోకలకు ఆటంకం కలుగుతున్నట్లు చెప్పారు.

కెనడాలో ఇళ్ల సంక్షోభం

- భారీగా పెరిగిన అద్దెలు.. కొందామన్నా.. అదేమోత
- నగరాలకు దూరమవుతున్న వలసదారులు, విద్యార్థులు
- కొందరు పొరుగు దేశాలకు.. మరోవైపు పెరిగిన నిరుద్యోగం
- 29 నెలల గరిష్ఠస్థాయికి సూచీ
- కెనడాలో 326% పెరిగిన ఇండియన్స్



న్యూఢిల్లీ, జూలై 6: విద్యార్థులు, వృత్తి నిపుణులకు గమ్యస్థానంగా ఉన్న కెనడాలో ఇళ్ల సంక్షోభం తలెత్తింది. ఇళ్ల అద్దెలతోపాటు లీజుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. పోనీ ఒక ఇల్లు కొనేద్దాంలే! అనుకున్నా అవి కూడా అలానే ఉన్నాయి. దీంతో విద్యార్థులు, వలసదారులు కెనడా శివారు ప్రాంతాలకు తరలిపోతున్నారు. మరికొందరు ఈ అద్దెల ధరలు భరించలేక దేశాన్నే విడిచిపెట్టేస్తున్నారు. ఎక్కువ మంది అల్‌బెర్టా ప్రావిన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. మరికొందరు అమెరికాకు వలస పోతున్నారు. ఇళ్ల ధరలను భరించలేక కెనడాను వదిలేస్తున్న వారి సంఖ్య 28%గా ఉందని ఆంగస్ రీడ్ ఇనిస్టిట్యూట్(ఏఆర్ఐ) తన నివేదికలో పేర్కొంది. ఇటీవల కెనడాకు వచ్చిన 39% మంది సహా 42% మంది కెనడాకు చెందిన వారు కూడా అద్దెల ధరలు భరించలేక శివారు ప్రాంతాలకు తరలి పోతున్నట్టు నివేదిక వివరించింది. ఫలితంగా కెనడా ఇమేజ్ ప్రభావితమవుతోందని పేర్కొంది. ప్రధానంగా ఖరీదైన నగరాలుగా పేరున్న వాటిలో ఇళ్ల ధరలు, అద్దెలు కూడా నింగినంటాయి. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి ఇళ్ల అద్దెల ద్రవ్యోల్బణం 7.8 శాతానికి చేరింది. దీంతో ఇళ్ల అద్దెలు మండిపోతున్నాయని స్థానికులు తెలిపారు. ఎన్నో ఆశలతో కెనడాకు వస్తున్న వలస దారులు ఇక్కడ నివసించేందుకు సౌకర్యవంతమైన పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నివేదికలోని కీలక అంశాలు ఇవీ..

- ప్రస్తుతం ఉన్న ఇళ్ల అద్దెలు పెరగడంతో వాటిని ఖాళీ చేయాలని 28% మంది నిర్ణయించుకున్నారు.
- గత పదేళ్లుగా కెనడాలోనే ఉంటున్నవారిలో 39 శాతం మంది వలసదారులు ఇతర ప్రాంతాలకు తరలిపోయారు.
- ప్రతి 10 మంది కెనడా వాసుల్లో ముగ్గురు ఇళ్ల ధరలు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- పట్టణ ప్రాంతాలైన గ్రేటర్ టొరంటో ఏరియా, మెట్రో వాంకోవర్ నగరాల్లోని చాలా మంది ప్రజలు ఇక్కడి ఇళ్ల అద్దెలు భరించలేక అల్‌బెర్టా వంటి సౌకర్యవంతమైన ప్రావిన్స్‌కు తరలిపోయేందుకు సిద్ధమవుతున్నారు.
- టొరంటోలోని 44 శాతం మంది నివాసితులు నగరాన్ని వదిలి పెట్టేయాలని నిర్ణయించారు. మరో 22 శాతం మంది కూడా ఇదే ఆలోచనతో ఉన్నారు.
- వాంకోవర్ నగరంలో నివసిస్తున్న వారిలో 33 శాతం మంది నివాసితులు కూడా ఇళ్ల అద్దెల ధరలు పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- ఇతర నగరాల కంటే కూడా.. అల్‌బెర్టా, అట్లాంటిక్ కెనడాల్లో పరిస్థితి అనుకూలంగా ఉందని కెనడియన్లు అభిప్రాయపడుతున్నారు.
- 42 శాతం మంది ప్రజలు పొరుగు దేశాల్లో కొత్త ఇళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎక్కువ మంది అమెరికా సహా ఇతర దేశాలవైపు చూస్తున్నారు.
- కెనడా దేశీయులు కూడా ఇళ్ల అద్దెలు, లీజుల ధరలు పెరిగిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో 12% మంది ఇతర దేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.
- కెనడాకు వలసదారులు పెరిగిపోయిన కారణంగా ఇళ్ల సంక్షోభం ఏర్పడిందని 44.5 శాతం మంది కెనడియన్లు అభిప్రాయపడుతున్నారు.
- భారత దేశం నుంచి కెనడాకు వెళ్లిన వారు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడ్డారు. అయితే.. ఏటా వీరి సంఖ్య పెరిగిపోతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.
- కెనడాలో 2013 నాటికి 32,828 మంది ఉన్న భారతీయుల సంఖ్య పదేళ్లలో 2023 నాటికి 1,39,715కి చేరింది. అంటే.. 326 శాతం పెరిగింది.
- కెనడా అధికారిక లెక్కల ప్రకారం 62,410 మంది అంతర్జాతీయ విద్యార్థులు శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు.

29 నెలల గరిష్ఠానికి నిరుద్యోగం

కెనడా ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఉద్యోగ కల్పన ఒడిదుడుకుల్లో పడింది. గత నెల జూన్‌లో 1400 మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇదే సమయంలో నిరుద్యోగ సూచి 29 నెలల గరిష్ఠాన్ని(6.4%) నమోదు చేసింది. వాస్తవానికి మే నెలలోనే మార్కెట్ నిపుణులు నిరుద్యోగం 6.3 శాతానికి పెరుగుతుందని అంచనా వేశారు. కానీ, వారి అంచనాలు దాటి మరీ నిరుద్యోగం నమోదైంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఉద్యోగ కల్పన కష్టసాధ్యంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువతలో నిరుద్యోగ రేటు 0.9 శాతం నుంచి 13.5 శాతానికి చేరిందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు.. నియామకాలపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ ఏడాది మేలో గంటల ప్రాతిపదికన ఉద్యోగుల వేతనాన్ని 5.2% నుంచి 5.6 శాతానికి పెంచారు. ఈ వేతనాల పెంపు నియామకాలపై ప్రభావం చూపిందని చెబుతున్నారు.

పెళ్లి.. చాలా కాస్ట్‌లీ గురూ!

- ఈ ఏడాది అంచనా 10.85 లక్షల కోట్లు
- అమెరికాలో కంటే భారత్‌లో రెట్టింపు వ్యయం

న్యూఢిల్లీ, జూలై 6: ప్రతి మనిషి జీవితంలో ఒకే ఒక్కసారి జరిగే వేడుక పెళ్లి. తల్లిదండ్రులు తమ హోదాకు తగినట్టు ఖర్చుకు వెనుకాడకుండా పిల్లల వివాహాలను వైభవంగా జరిపిస్తారు. పేదలు కూడా అప్పు చేసైనా ఉన్నంతలో చేస్తారు. ధనవంతులైతే కోట్లకు కోట్లు ఖర్చు చేసేస్తారు. మన దేశంలో ఈ మధ్యకాలంలో పెళ్లిళ్ల కోసం చేస్తున్న ఖర్చు బాగా పెరిగిపోతోంది. జెఫరీజ్ గ్రూప్ నివేదిక ప్రకారం... ఈ ఏడాది మన దేశంలో పెళ్లిళ్లకు అయ్యే ఖర్చు దాదాపు రూ.10.85 లక్షల కోట్లు ఉండొచ్చని అంచనా! భారతీయులు ఆహారం, కిరాణ సరుకుల కోసం చేసే వ్యయం తర్వాత పెళ్లిళ్లకు చేసే ఖర్చు రెండో స్థానంలో ఉంది. పిల్లల చదువు కోసం చేసే ఖర్చు కంటే పెళ్లిళ్లకు రెట్టింపు చేస్తున్నారు. భారతీయులు సగటున ఓ పెళ్లికి రూ.12 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఈ నెలలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. అక్టోబరు-డిసెంబరు మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతాయి. దాదాపు 90 శాతం వివాహాలు పెద్దలు కుదిర్చినవే.

ప్రత్యేకతలు

ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో ఏటా దాదాపు 80 లక్షల నుంచి కోటి వివాహాలు జరుగుతాయి. అమెరికాతో పోలిస్తే భారత్‌లో వివాహాలకు రెట్టింపు ఖర్చు చేస్తారు. చైనాతో పోలిస్తే మాత్రం భారత్‌లోనే ఖర్చు తక్కువ.

కొత్త ట్రెండ్

సాధారణంగా వధువు సొంతూరులోనో లేదా వధూవరుల కుటుంబాలకు అనుకూలమైన చోట వివాహ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇటీవల కాలంలో వివాహ సంప్రదాయంలో కొత్త ట్రెండ్ మొదలైంది. డబ్బున్న వారు గోవా, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, అండమాన్స్ వంటి ప్రాంతాలకు వెళ్లి అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు చేసుకుంటున్నారు.

ఉపాధి

పెళ్లిళ్ల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది. కేటరింగ్, డెకరేషన్, గిఫ్టులు, ఫొటోగ్రాఫర్స్, ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్స్ పెయింట్స్ ట్రావెల్, ప్లానర్స్ తదితరాలకు భారీగా ఖర్చు చేస్తారు. పెళ్లి బడ్జెట్‌లో ఎక్కువగా బంగారు ఆభరణాలకు ఖర్చు చేస్తారు.

పసికందును నేలకేసి కొట్టి.. కాలితో తొక్కి..

- ఏకాంతానికి భంగం కలిగించాడని చంపేసిన ఉన్మాది
- చూస్తూ మిన్నకుండిపోయిన తల్లి




మృతి చెందిన దినేష్

చిత్తూరు రూరల్, జూలై 6: ఏకాంతానికి భంగం కలిగిస్తున్నాడనే కోపంతో ఓ ఉన్మాది.. కన్నబిడ్డలాంటి చిన్నారిని నేలకేసి కొట్టి చంపేశాడు. చిత్తూరు రూరల్ మండలంలోలో శుక్రవారం ఈ దారుణం వెలుగు చూసింది. బీఎన్ఆర్ పేట ఎస్ఐ వెంకట సుబ్బమ్మ కథనం మేరకు.. తవణంపల్లి మండలం కృష్ణాపురానికి చెందిన శిరీష(24) మూడు నెలల క్రితం భర్తతో గొడవపడి ముగ్గురు పిల్లలతో కలిసి చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లికి చేరింది. అక్కడి కోళ్ల ఫారంలో పనిచేస్తోంది. అప్పటికే ఆమె కృష్ణాపురానికి చెందిన ప్రదీప్(34)తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. అతడికి పెళ్లై పిల్లలున్నా శిరీష కోసం తరచూ దిగువమాసాపల్లికి వచ్చేవాడు. శుక్రవారం ఇద్దరూ ఏకాంతంగా ఉండగా.. శిరీష ఏడాదిన్నర వయసున్న కొడుకు దినేష్ పెద్దగా ఏడవసాగాడు. దీంతో ఏకాంతానికి భంగం కలిగిస్తున్నాడనే కోపంతో ఊగిపోయిన ప్రదీప్.. ఆ చిన్నారిని నేలకేసి కొట్టి, కాళ్లతో తొక్కి చంపాడు. అడ్డుకోవాల్సిన తల్లి నిశ్చేష్టురాలై అలా చూస్తూ ఉండిపోయింది. విషయం బయటికి పొక్కితే తమ అక్రమ బంధం బయటపడుతుందని భావించిన శిరీష.. నిర్జీవంగా పడి ఉన్న దినేష్‌ను చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లింది. బిడ్డ కిందపడిపోయాడు చూడాలని కోరింది. వైద్యులు పరీక్షించి.. మృతి చెందాడని నిర్ధారించాక విషయాన్ని తన అన్నకు ఫోన్ ద్వారా తెలిపింది. దినేష్ ఒంటిపై ఉన్న గాయాలను చూసిన ఆమె అన్న, అనుమానంతో బీఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం దినేష్‌కు అంత్యక్రియల సమయంలో శిరీష మిగిలిన బిడ్డలను వారి మామయ్య అడగ్గా జరిగిన ఘోరాన్ని చెప్పేశారు. దీంతో పోలీసులు ప్రదీప్‌ను అరెస్టు చేసి, కేసు నమోదు చేశారు.

వేధిస్తున్నాడని జైలుకు పంపితే..

బెయిల్‌పై వచ్చి చంపేశాడు

- అనకాపల్లిలో బాలిక దారుణ హత్య
- స్కూల్‌కు వెళ్లేదారిలో ఆమెకు తీవ్ర వేధింపులు
- ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో అతడిని అరెస్టుచేసి జైలుకు పంపిన పోలీసులు
- పదిరోజుల క్రితం బెయిల్‌పై బయటకు..
- ఇంట్లోకి చొరబడి కత్తితో నరికి ఘాతుకం



సురేశ్ (ఫైల్)

రాంబిల్లి, జూలై 6: బాలికపై వేధింపులకు పాల్పడుతున్నాడని అతడిని జైలుకు పంపితే బెయిల్‌పై బయటకు వచ్చి ఘాతుకానికి పాల్పడ్డాడు. అన్నెంపున్నెం ఎరుగని ఆ బాలికను అతి దారుణంగా హత్యచేశాడు. ఈ ఘటన శనివారం సాయంత్రం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో చోటుచేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..హత్యకు గురైన బాలికది రాంబిల్లి మండలంలోని కొప్పుగొండుపాలెం గ్రామం. గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన రాంబిల్లి హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. పాఠశాలకు వెళుతున్న ఆమెను కశింకోటకు చెందిన సురేశ్ వెంటాడి వేధిస్తుండేవాడు. తరచూ గ్రామానికి వస్తుండేవాడు. సురేశ్ వ్యవహారం తెలిసి బాలిక తల్లిదండ్రులు రెండు నెలల క్రితం రాంబిల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సురేశ్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. సుమారు పది రోజుల క్రితం బెయిల్‌పై బయటకు వచ్చాడు. రోజూ మాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన బాలిక సాయంత్రం ఇంటికి చేరుకుంది. ఆ సమయానికి తల్లిదండ్రులు ఇంకా ఇంటికి రాలేదు. నాయనమ్మ ఉన్నప్పటికీ బయటకు వెళ్లింది. అయితే అప్పటికే సురేశ్ లోపల మాటు వేసి ఉన్నాడు. ఆమె ఇంట్లోకి వెళ్లగానే సురేశ్ తలుపులు వేసి ఆమెను కత్తితో అతి దారుణంగా హత్య చేశాడు. ఈలోగా బాలిక నాయనమ్మ ఇంటికి వచ్చింది. తలుపులు వేసి ఉండడంతో వాటిని తట్టింది. లోపల ఉన్న సురేశ్ తలుపు తీసి ఆమెను తోసేసి పారిపోయాడు. సమాచారం అందుకున్న పరవాడ డీఎస్పీ సత్యనారాయణ, రాంబిల్లి, అచ్యుతాపురం సీఐలు వచ్చి బాలిక మృతదేహాన్ని పరిశీలించి, విచారణ జరిపారు. సురేశ్‌పై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు, త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీఎస్పీ సత్యనారాయణ వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి

నవ్య | దృశ్యం

ఆదివారం • 7 జూలై 2024

సమంతకు క్షమాపణలు



ఆరోగ్య సలహాలను సోషల్ మీడియాలో అందించినందుకు సమంతపై సిరియాక్ అబ్బీఫిలిప్స్ (లివర్ డాక్టర్) అనే డాక్టర్ సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ విమర్శలకు బదులిస్తూ సమంత కూడా వివరణ ఇచ్చారు. సమంతను విమర్శించినందుకు శనివారం సమంతకు సారీ చెప్పి.. ఆమెకు వైద్యం చేసిన డాక్టర్ జాకర్స్ మోసగాడు అని ఆయన పేర్కొన్నారు. "సమంతను బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోగలను. ఆమె ఈ సమస్య నుంచి మరింత త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. ఆమె పోస్ట్‌పై నేను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెబుతున్నాను. ఈ విషయంలో తప్పంతా ఆమెకు వైద్యం అందించి.. ఇటువంటి హానికరమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయమని సిఫార్సు చేసిన డాక్టర్ జాకర్స్‌దే. ఆయన అందరికీ చెప్పుకున్నట్లు ఎంబీబీఎస్ చేసిన డాక్టర్ కాదు. ఆయన ఓ ప్రకృతి వైద్యుడు. ఆయనపై పలు కేసులు కూడా ఉన్నాయి. అందుకే ఆ డాక్టర్ చెప్పిన సూచనలను పోస్ట్ చేసిన సమంతను తప్పుబట్టాను" అని వివరించారు.



ప్రాణం పోయుంటే ఎవరిది భాద్యత

సమంత పెట్టిన ఆరోగ్య చిట్కాలపై బాడ్మింటన్ ప్లేయర్ గుత్తా జ్వాల సీరియస్ అయ్యారు. "ఇటువంటి ఆరోగ్య సూత్రాలు అందించి ప్రజలకు మేలుచేయాలనుకుంటున్న సెలబ్రిటీల ఉద్దేశం మంచిదే. కానీ ఈ సూచనల వల్ల ఎవరికైనా ఆరోగ్యం దెబ్బతింటే దానికి బాధ్యత టిప్స్ అందించిన వ్యక్తి తీసుకుంటారా..లేదా ఆ వ్యక్తికి ఈ టిప్స్ అందించిన డాక్టరా?" అని ఎక్స్‌లో ప్రశ్నించారు.

ఓటీటీలు మునుపటిలా...



ఒకప్పుడు వరుసగా సినిమాలు చేసిన తాప్సీ. తన రూటు మార్చి సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి కొన్ని హిట్ చిత్రాలను ఖాతాలో వేసుకున్న ఆమె ఇటీవలే 'డుంకీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. తాప్సీ లేటెస్ట్‌గా 'ఫిర్ ఆయా హసీనా దిల్‌రుబా' చిత్రంలో నటించారు. 'ట్వల్త్ ఫెయిల్' సినిమా ఫేమ్ విక్రాంత్ మాసీ ఇందులో కథానాయకుడిగా నటించారు. 2021లో విడుదలైన 'హసీనా దిల్‌రుబా' చిత్రానికి ఇది సీక్వెల్. త్వరలోనే ఓటీటీలో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె మీడియాతో పలు విషయాలను పంచుకున్నారు.

"కొన్నాళ్ళుగా చిన్న సినిమాలకు పెద్దదిక్కుగా ఓటీటీ సంస్థలుండేవి. థియేటర్లలో రిలీజ్ కాలేని చిత్రాలు నేరుగా ఓటీటీలో రిలీజై ప్రేక్షకులను ఆకట్టుకునేవి. కానీ ఇప్పుడు ఓటీటీ సంస్థలు సైతం రూటు మార్చాయి. చిన్న చిత్రాలను మునుపటిలా తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. స్టార్ కాస్టింగ్ లేని చిన్న చిత్రాల కోసం ప్రత్యేకంగా ప్రమోషన్లను నిర్వహించాలని.. వీటికి చాలా డబ్బులు ఖర్చు అవుతుందని వెనుకడుగు వేస్తున్నాయి. అలాగే, ఆ చిత్రాలను ముందుగా థియేటర్లలో రిలీజ్ చేశాకే.. ఓటీటీలోకి తీసుకుంటామని షరతులు పెడ్తున్నాయి. ఈ నిర్ణయం చిన్న సినిమాలపై చాలా ప్రభావం చూపిస్తోంది" అని చెప్పారు.



కొత్త సినిమాల ప్రకటనలు వచ్చిందే తడవు.. హీరో, దర్శకుడు తర్వాత ప్రేక్షకుల దృష్టంతా ఆ సినిమాలో నటించబోయే కథానాయికపైనే. కొత్త సినిమా ప్రకటించినప్పటి నుంచే కథానాయికగా నటించబోయే హీరోయిన్ల గురించి వార్తలు షికారు చేస్తాయి. కారణాలేమైనా వాటిలో కొన్ని కాంబినేషన్లు మాత్రమే చివరకు సెట్టవుతాయి. ఈ కోవలో ప్రస్తుతం ఇండస్ట్రీలో, ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్న సరికొత్త కాంబినేషన్లు ఇవే.



కొత్త జోడీ ఖాయమేనా?





తొలిసారి జోడీ కుదిరేనా

'ఉప్పెన' చిత్రంతో ఉవ్వెత్తున ఎగసిన కృతి శెట్టి కెరీర్ ఆ తర్వాత మాత్రం అనుకున్న విధంగా ముందుకు సాగలేదు. వరుస చిత్రాలు నిరాశపరిచాయి. స్టార్‌డమ్ చేతికి అందినట్టే అంది చేజారింది. ఇటీవలే శర్వానంద్ సరసన నటించిన 'మనమే' సైతం చేదు ఫలితాన్నే అందించింది. కొన్నాళ్ల క్రితమే తమిళ, మలయాళ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన కృతి అక్కడా సినిమాలు చేస్తూ బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె తమిళంలో మూడు చిత్రాలు చేస్తున్నారు. కార్తీ సరసన 'వా వాత్తియార్'లో నటిస్తున్నారు. ఇది చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వం వహిస్తున్న 'లవ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్' చిత్రంలో నటిస్తున్నారు కృతి. అగ్రహీరో జయం రవి సరసన 'జీనీ'లోనూ కథానాయికగా నటిస్తున్నారు. ఇప్పుడు మరో అరుదైన అవకాశం కృతికి దక్కిందంటున్నాయి పరిశ్రమ వర్గాలు. దుల్కర్ సల్మాన్ సరసన ఆమె కథానాయికగా నటించబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ ఓ సినిమా చేస్తున్నారు. ఇందులో నటుడు రానా కీలకపాత్రలో నటించడంతో పాటు నిర్మిస్తున్నారనేది ఇండస్ట్రీ టాక్. ఇందులో కృతీశెట్టిని కథానాయికగా ఎంచుకున్నారని, త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని భావిస్తున్నారు.





నయన్ ప్లేస్‌లో శామ్?

అగ్రకథానాయికగా టాలీవుడ్‌లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన సమంత కెరీర్‌ను మయోసైటిస్ వ్యాధి దెబ్బకొట్టింది. హీరోయిన్‌గా అవకాశాలకు కొదువ లేకపోయినా అనారోగ్యం నుంచి కోలుకునేందుకు ఆమె విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. గతేడాది 'ఖుషీ', 'శాకుంతలం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చినా, అవి రెండూ డిజాస్టర్‌లుగా మిగిలాయి. ప్రస్తుతం ఆమె తన సొంత బేనర్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని ప్రకటించారు. బయట సినిమాలేవీ అంగీకరించలేదు. అయితే సమంత నటించబోయే సినిమాలు అంటూ పరిశ్రమలో కొన్ని పేర్లు వినిపిస్తున్నాయి. ఆమె త్వరలో మలయాళ చిత్రం చేయబోతున్నారనే మాట వినిపిస్తోంది. మమ్ముట్టితో సమంత జతకట్టబోతున్నారట. నటుడు, దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఈ సినిమాలో గతంలో నయనతారను కథానాయికగా తీసుకున్నారు. కానీ తర్వాత ఏవో కారణాల వల్ల ఆమె తప్పుకున్నారు. ఆ స్థానంలో సమంతను తీసుకోవాలనే ఆలోచనతో చిత్రబృందం చర్చలు జరుపుతోంది. ఒకవేళ సమంత అంగీకరిస్తే ఆమెకు ఇది తొలి మలయాళ చిత్రం అవుతుంది. అలాగే ఈ ఏడాది సమంత బాలీవుడ్ ఎంట్రీ సైతం ఖాయం అంటున్నాయి పరిశ్రమ వర్గాలు. ఇటీవలే 'డంకీ' చిత్రంతో అలరించిన షారూఖ్‌ఖాన్, దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కలయికలో మరో ప్రాజెక్ట్ ఓకే అయింది. ఇందులో షారూఖ్‌ఖాన్ సరసన సమంతను కథానాయికగా ఎంపిక చేసినట్లు సమాచారం. మంచి అవకాశం కావడంతో సమంత కూడా అంగీకరించారని అంటున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్తుంది.




కొత్త జంట

తను చేసే ప్రతి సినిమా ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉండాలని భావించే కొద్దిమంది కథానాయికల్లో సాయిపల్లవి ఒకరు. ప్రస్తుతం తెలుగులో నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో ఆమె నటిస్తున్నారు. ఈ ఏడాది సాయిపల్లవి బాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్న 'రామాయణ్'లో ఆమె సీతాదేవి పాత్రను పోషిస్తున్నారు. అలాగే ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్ సరసన ఓ చిత్రంలో నటిస్తున్నారు. తమిళంలో శివకార్తికేయన్‌కు జోడీగా 'అమరన్' చిత్రంలో నటిస్తున్నారు. ఇప్పుడు ఆమె మరో తెలుగు సినిమాకు 'ఎస్' చెప్పారని టాలీవుడ్ టాక్. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవిని తీసుకునేందుకు చిత్రబృందం ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కే చక్కని ప్రేమకథా చిత్రమిది. తన పాత్ర నచ్చడంతో సాయిపల్లవి కూడా సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

మహరాజ దర్శకుడితో

గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లో పాగా వేశారు నయనతార. ఆ సినిమా హిందీ పరిశ్రమలో సైతం కథానాయికగా ఆమె డిమాండ్ పెంచిందనే చెప్పాలి. అయితే ప్రస్తుతం ఆమె దక్షిణాది చిత్రాలపైనే దృష్టి సారించారు. ఇప్పుడు మరో సినిమాలో ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. విజయ్‌సేతుపతి హీరోగా 'మహరాజ' చిత్రాన్ని తెరకెక్కించి సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు దర్శకుడు నిథిలన్ స్వామినాథన్. ఇప్పుడు ఆయన తన కొత్త ప్రాజెక్ట్ కోసం నయనతారను కథానాయికగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ హీరోయిన్ ఓరియంటెడ్ మూవీలో నయనతార శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారట. ప్రస్తుతానికి కథా చర్చలు జరుగుతున్నాయి. నయనతార ఈ సినిమాను అంగీకరించే అవకాశముందని కోలీవుడ్ టాక్. ప్రస్తుతం నయనతార యశ్ సరసన 'టాక్సిక్' చిత్రంలో నటిస్తున్నారు. ఇవి కాకుండా ఆమె నటిస్తున్న పలు తమిళ, మలయాళ చిత్రాలు వివిధ దశల్లో ఉన్నాయి.






హిందీ చిత్రంలో మృణాల్?

'సీతారామం' చిత్రంతో కథానాయికగా తెలుగు ప్రేక్షక హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు మృణాల్ ఠాకూర్. ఆ తర్వాత తెలుగులో నాని సరసన 'హాయ్ నాన్న', విజయ్ దేవరకొండతో 'ది ఫ్యామిలీ స్టార్' చిత్రాలు చేసినా అంతగా ఆదరణ పొందలేదు. ఇటీవలే 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు సినిమాలు ఏవీ లేవు. 'పూజా మేరీ జాన్' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు మృణాల్.

ఇప్పుడు మరో బాలీవుడ్ ప్రాజెక్ట్‌కు ఆమె పచ్చజెండా ఊపారని తెలుస్తోంది. సంజయ్ దత్, అజయ్ దేవగణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్' చిత్రానికి సీక్వెల్ రాబోతోంది. ఇందులో మృణాల్ ఠాకూర్‌ను కథానాయికగా ఎంపిక చేశారని బాలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్ర కావడంతో ఆమె కథ వినగానే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.







ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
రిసీవర్	వెబ్‌సిరీస్	జూలై 10
వైల్డ్ వైల్డ్ పంజాబ్	హిందీ చిత్రం	జూలై 10
వైకింగ్స్: వాల్‌హల్లా 3	వెబ్‌సిరీస్	జూలై 11
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
కమాండర్ కరణ్ సక్సేనా	హిందీ సిరీస్	జూలై 08
మాస్టర్‌మైండ్	వెబ్‌సిరీస్	జూలై 10
అగ్నిసాక్షి	తెలుగు సిరీస్	జూలై 12
షో టైమ్	వెబ్‌సిరీస్	జూలై 12
సోనీ లివ్		
36 డేస్	హిందీ సిరీస్	జూలై 12
లయన్స్ గేట్ ప్లే		
డాక్టర్ డెత్	వెబ్‌సిరీస్	జూలై 12
జియో సినిమా		
పిల్	హిందీ సిరీస్	జూలై 12
ఆపిల్ టీవీ ప్లస్		
సన్నీ	వెబ్‌సిరీస్	జూలై 10
మీ	వెబ్‌సిరీస్	జూలై 12
మనోరమా మ్యాక్స్		
మందాకిని	మలయాళ చిత్రం	జూలై 12



బిల్లాలో నటించనన్న జయలలిత

అమితాబ్ నటించిన 'డాన్' సినిమాని తమిళంలో 'బిల్లా' పేరుతో రీమేక్ చేశారు. రజనీకాంత్, శ్రీప్రియ జంటగా నటించిన ఈ చిత్రం 1980లో విడుదలైంది. అయితే ఇందులో కథానాయిక పాత్రకు మొదట జయలలితనే అనుకొన్న విషయం, ఆమె అందుకు తిరస్కరించిన వైనం చాలామందికి తెలీదు. ఈ విషయాన్ని జయలలితే ఓ సందర్భంలో స్వయంగా వెల్లడించారు. 1980 మే 25 నాటి 'సండే' పత్రికలోని 'ఖాస్‌బాత్' శీర్షికలో జయలలిత మళ్లీ సినిమా ఛాన్సుల కోసం ప్రయత్నిస్తున్నారని వార్త రాశారు. దానిపై జయలలిత ఘాటుగా స్పందిస్తూ ఆ పత్రికకు ఓ లేఖ రాశారు. 'రజనీకాంత్ హీరోగా నిర్మాత బాలాజీగారు నిర్మించిన 'బిల్లా' చిత్రంలో హీరోయిన్‌గా నటించమని మొదట నన్నే అడిగారు. నేను కాదన్న తర్వాతే శ్రీప్రియను బుక్ చేశారు. కళ్లు చెదిరే పారితోషికం ఆఫర్ ఇచ్చినా నేను ఒప్పుకోలేదు. సినిమా కెరీర్ మీద నాకు ఆసక్తి సన్నగిల్లింది. దేవుడి దయవల్ల నేను ఆర్థికంగా బాగానే ఉన్నాను. మిగిలిన జీవితంలో కూడా మహారాణిలా బతకగలను' అని ఆ లేఖలో స్పష్టం చేశారు జయలలిత. చెప్పినట్లుగానే ఆవిడ తదనంతర కాలంలో మహారాణిలానే బతికారు.

అభినయంతోనే రాణించారు

తెలుగు సినిమా కథానాయికల్లో సౌందర్యది ప్రత్యేక స్థానం. గడచిన రెండు దశాబ్దాల కాలంలో తెలుగు చిత్రపరిశ్రమకు లభించిన అరుదైన నటి. హీరోయిన్ అనగానే పరిశ్రమలో కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఇక్కడ అందాలు ప్రదర్శిస్తేనే నాయికగా కొనసాగుతారు. లేకపోతే ఇంటి దారి పట్టక తప్పదు అంటుంటారు. అయితే ఆ విషయంలో సౌందర్యకు మినహాయింపు లభించింది. ఎక్స్‌పోజింగ్ జోలికి పోకుండా కేవలం అభినయంతోనే రాణించవచ్చని ఆమె నిరూపించారు. అగ్రస్థానం అందుకున్నారు. కన్నడ చిత్రపరిశ్రమ నుండి తెలుగులోకి వచ్చారు సౌందర్య. ఆమె తండ్రి సత్యనారాయణ రచయిత, దర్శకుడు, నిర్మాత కూడా. తెలుగులో ఆమె అంగీకరించిన తొలి సినిమా 'రైతు భారతం'. ఈ సినిమాలో హీరో కృష్ణ మరదలిగా, భానుచందర్ సరసన నటించారు. ఈ చిత్ర నిర్మాణ సమయంలోనే ఆమెకు 'మనవరాలి పెళ్లి' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. రైతు భారతం చిత్ర నిర్మాణంలో జాప్యం జరగడంతో మనవరాలి పెళ్లి మొదట విడుదలైంది.

సౌందర్య అసలు పేరు సౌమ్య. ఆమె గురించి విని రైతు భారతంలో బుక్ చేయడానికి ఆ చిత్ర దర్శకుడు త్రిపురనేని శ్రీప్రసాద్ బెంగళూరు వెళ్లారు. సౌమ్య ఇంటికి వెళ్లి ఆమెను చూసారు. ఆయనకు నచ్చడంతో ఆమె తండ్రి సత్యనారాయణతో మాట్లాడారు. సౌమ్య పేరు బాగానే ఉందా.. మార్చమంటారా అని అడిగారు సత్యనారాయణ. ఏదన్నా మూడు అక్షరాల పేరు బాగుంటుందేమో.. సావిత్రి, వాణిశ్రీ లా గుర్తింపు పొందడానికి.. అన్నారు శ్రీప్రసాద్. వెంటనే సత్యనారాయణ ఏవో లెక్కలు వేసి జాతకం ప్రకారం సౌందర్య అని పెడితే బాగుంటుంది..మీరేం అంటారు అని అడిగారు. బాగుంది. మంచి పేరు..అన్ని భాషలకు సరిపోతుంది అన్నారు శ్రీప్రసాద్. ఆ తర్వాత 5 వేలు అడ్వాన్స్ ఇచ్చారు. ఆ డబ్బు తీసుకొంటూ రేపటి అగ్ర నటికి మీరు ఇప్పుడు అడ్వాన్స్ ఇచ్చారు. మా అమ్మాయి జాతకం ఇప్పుడే చెబుతున్నాను వినండి. తను అగ్ర హీరోలందరి సరసన నటిస్తుంది. 8 ఏళ్ళు చాలా బిజీగా ఉంటుంది. 2004లో ఆమె కెరీర్ ఎండ్ అవుతుంది అని చెప్పారు సత్యనారాయణ. కూతురు మీద, ఆమె జాతకం మీద ఆయనకు అంత నమ్మకం. సత్యనారాయణ చెప్పినట్లే జరిగింది. అయితే కెరీర్ ఎండ్ అవుతుంది అని చెప్పారు కానీ 2004 ఏప్రిల్ 17న సౌందర్య జీవితం ముగుస్తుందని మాత్రం ఎవరూ ఊహించలేదు.



తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. టీజీ ఈఏపీ సెట్/ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ వస్తే ఇబ్బంది ఏమీ లేదు. కోరుకున్న కాలేజీలో, అనుకున్న బ్రాంచీలో సులువుగా సీటు పొందవచ్చు. మధ్యస్థంగా ర్యాంకు వచ్చిన అభ్యర్థులకే కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఎలా చేస్తే, మంచి కాలేజీలో, కోరుకున్న బ్రాంచీలో సీటు వస్తుందన్నది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురయ్యే ప్రశ్న. ఈ విషయంలో నిపుణుల మాటేమిటో చూద్దాం.

వెబ్ కౌన్సెలింగ్ జాగ్రత్తలు



తెలంగాణ

ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 12 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 6 నుంచి 13 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 15 వరకు
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 15
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 19
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 19 నుంచి 23 వరకు

సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 26
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 27
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 27 నుంచి 28 వరకు
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 28
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 31
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు

ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** ఆగస్టు 8
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** ఆగస్టు 9
- **వెబ్ ఆప్షన్స్:** ఆగస్టు 9 నుంచి 10 వరకు
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** ఆగస్టు 10
- **సీట్ల అలాట్‌మెంట్:** ఆగస్టు 13
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** ఆగస్టు 13 నుంచి 15 వరకు

సెంట్రలైజ్డ్ ఇంటర్నల్ స్లయిడింగ్ షెడ్యూల్

- **వెబ్ ఆప్షన్స్:** ఆగస్టు 21 నుంచి 22 వరకు
- **ఫ్రీజింగ్ ఆప్షన్స్:** ఆగస్టు 22
- **సీట్ల అలాట్‌మెంట్:** ఆగస్టు 26
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** ఆగస్టు 27 నుంచి 28 వరకు
- **స్పాట్ అడ్మిషన్స్ గైడ్‌లైన్స్ విడుదల:** ఆగస్టు 28
- **వెబ్‌సైట్:** tgeapcet.nic.in

ఆంధ్రప్రదేశ్

ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 7 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 10 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 12
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 13
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 16
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 17 నుంచి 22 వరకు
- **తరగతులు ప్రారంభం:** జూలై 19 నుంచి నుంచి
- **వెబ్‌సైట్:** https://cets.apsche.ap.gov.in/

ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలైనప్పుడు ఇరవై నుంచి ముప్పయ్ ఆప్షన్లు పెట్టుకుంటే చాలు అని ఎక్కువమంది విద్యార్థులు అనుకుంటారు. అయితే అది తప్పని కౌన్సెలింగ్ నిర్వాహకులు పదేపదే చెబుతున్నారు. నిజానికి వందల కొద్ది ఆప్షన్లు పెట్టుకునే అవకాశం ఉంది. అలాంటప్పుడు కేవలం కొన్ని ఆప్షన్లు మాత్రమే పెట్టుకుంటే, నష్టం జరిగే అవకాశమే ఎక్కువ. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ర్యాంకు వచ్చినప్పుడు విద్యార్థులు కనీసం రెండు, మూడు వందలు, వీలైతే అంతకన్నా ఎక్కువ ఆప్షన్లు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పకుండా వస్తాయన్న వాటికితోడు, అటూ ఇటూగా రావడానికి అవకాశం బాగా ఉన్న కాలేజీలు, బ్రాంచీలను కూడా ఎంచుకోవాలి. ప్రత్యేకించి మనకు రాదనుకున్న బ్రాంచ్ లేదా కాలేజీకి ఎవరూ ఆప్షన్ పెట్టుకోని పక్షంలో పరిస్థితి అనుకూలిస్తే మనకే దక్కవచ్చు. ఇది చీకట్లో రాయి ఎంతమాత్రం కాదు... అవకాశాన్ని అందిపుచ్చుకోవడమే.

అవకాశం ఒక్కసారే!

ర్యాంక్ పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ మంచి కాలేజీలు, కోర్సుల విషయంలో రాజీ పడాల్సిన పని లేదు. మనకు నచ్చిన కాలేజీ లేదంటే కోర్సు నుంచి ఆప్షన్లు ఆరంభించవచ్చు. ర్యాంకుల ఆధారంగా మాత్రమే సీట్ల కేటాయింపు ఉంటుంది. అంటే మొదటి ర్యాంక్ తరవాత రెండో ర్యాంక్ క్యాండిడేట్ ఇచ్చుకున్న ఆప్షన్ల ఆధారంగా అలాట్‌మెంట్ ఉంటుంది. ఉదాహరణకు వందో ర్యాంక్ వచ్చిన అభ్యర్థి ప్రత్యేకించి నచ్చిన కాలేజీలను తనిష్టం వచ్చిన రీతిలో పెట్టుకున్నాడని అనుకుందాం. ఆ అభ్యర్థికి ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం సీటు కేటాయింపు జరుగుతుంది. అంటే ఆ వ్యక్తిని వందో అభ్యర్థిగా పరిగణిస్తుంది. తనకు ముందున్న 99 మందికి సీట్ల కేటాయింపు పూర్తయ్యాక ఇతని వంతు వస్తుంది. అప్పుడు సీటు కేటాయింపు ఆ వ్యక్తి పెట్టుకున్న మొదటి ఆప్షన్ నుంచి ఆరంభమవుతుంది. ఆప్షన్ నెంబర్ 1, 2, 3.. అలా మొదలవుతుంది. ఆప్షన్ 30 దగ్గర క్లిక్ కావచ్చు. లేదంటే 200 వద్ద క్లిక్ కావచ్చు. ఆ ఆప్షన్‌గా పెట్టుకున్న కాలేజీ, కోర్సులో సీటు లభిస్తుంది. వందో వ్యక్తిగా మాత్రమే ఆ అభ్యర్థికి కేటాయింపు ఆరంభమవుతుంది. ముఖ్యంగా ఈ వెబ్ కౌన్సెలింగ్‌లో గరిష్ఠంగా ఆప్షన్లకు అవకాశం ఇవ్వడం అందుకోసమేనని గుర్తించాలి. ఇక్కడే ఒక ఉదాహరణ. ఏటా ఇది వింటూ ఉంటాం. అసలు ఒక్కరూ ఆప్షన్ పెట్టుకోనందున కొన్ని సీట్లు మిగిలిపోయాయని చెబుతూ ఉంటారు. అలాగే ఒక్కరు కూడా చేరని కాలేజీలు లేదా బ్రాంచీల వివరాలను కౌన్సెలింగ్ నిర్వాహకులు అధికారికంగానే ప్రకటిస్తుంటారు. ఆ కాలేజీలు లేదా ఆ గ్రూపులు కొన్ని అంత డిమాండ్ లేనివి కావచ్చు. అలాగే డిమాండ్ ఉన్నప్పటికీ రాదని కొందరు ఆప్షన్లుగా ఇచ్చుకుని ఉండకపోవచ్చు. కారణం ఏమైనా ఆ సీట్లు మొదటి రౌండ్‌లో మిగిలిపోయాయన్నది వాస్తవం. మార్కెట్లో మంచి పేరున్న యూనివర్సిటీ కాలేజీల్లో సీట్లు మిగిలిపోయాయి అంటే ఎలా అర్థం చేసుకోవాలో చెప్పండి. అభ్యర్థులు సరిగ్గా ఆప్షన్లు ఇచ్చుకోనందువల్లే ఆ పరిస్థితి దాపురిస్తోంది.

మొదటి అవకాశమే మంచిది

ఇలాంటి వెబ్ కౌన్సెలింగ్‌లో తొలి ఎంపికే కీలకం. రెండోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇచ్చినప్పటికీ, అప్పుడు ఛాన్స్‌లు తక్కువ. కేవలం మిగిలిన సీట్లకు మాత్రమే పోటీపడాల్సి వస్తుంది. అందువల్ల మొదటి కౌన్సెలింగ్ సమయంలోనే కొద్దిగా తెలివిగా వ్యవహరించాలి. ఉదాహరణకు ఒక విద్యార్థికి 25,000 ర్యాంక్ వచ్చిందని అనుకుందాం. తను ఎంపిక చేసుకున్న కాలేజీ లేదా బ్రాంచ్‌కు సంబంధించి తనకు తనకంటే ముందు ఎంతమంది అదే ఆప్షన్ ఇచ్చారన్న విషయం అస్సలు తెలియదు. ఎవరు దేన్ని ఎంచుకుంటున్నారన్న విషయం అంతకంటే తెలియదు. అలాగే విద్యార్థినులకు సీట్ల కేటాయింపులో మూడో వంతు రిజర్వేషన్ ఉంది. ఆ కేటాయింపు అన్నది ఓపెన్ మొదలుకుని వివిధ రిజర్వేషన్ల వరకు వర్తిస్తుంది. ఒక కాలేజీ ప్రత్యేకించి ఒక బ్రాంచ్‌లో వంద సీట్లు ఉన్నాయనుకుంటే, తప్పనిసరిగా అన్నిచోట్లా రిజర్వేషన్ ఇచ్చుకుంటూ, మొత్తం 33 సీట్లు కేటాయించాలి.

లాస్ట్ ఇయర్ కటాఫ్ చూడాలి

కాలేజీలు, సీట్లవారీగా గత ఏడాది కేటాయింపు సమాచారం చూస్తే మంచిది. అయితే ఇది కేవలం గైడింగ్ ఫ్యాక్టర్ మాత్రమే. ఈ ఏడాది కూడా అదే మాదిరిగా కేటాయింపు జరగాలని లేదు. ప్రత్యేకించి ప్రసిద్ధ కాలేజీల్లో మాత్రం ర్యాంకింగ్‌లో కొద్దిగా అటూ ఇటూగా మాత్రమే మారుతుంది.



ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు
రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- వ్యవసాయ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణ పాలిసెట్ 2024(అగ్రికల్చర్ స్ట్రీమ్) ర్యాంక్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించే రెండేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, రెండేళ్ల డిప్లొమా ఇన్ ఆర్గానిక్ కల్చర్, మూడేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి ప్రోగ్రామ్‌లో 60 శాతం సీట్లు కేటాయించారు. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. ఈ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జనరల్, ఈడబ్ల్యూఎస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల అభ్యర్థులకు ఉద్దేశించారు. ఎన్‌సీసీ, సీఏపీ, స్పోర్ట్స్, పీహెచ్‌సీ కేటగిరీల అభ్యర్థులకోసం త్వరలో మరో నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు.

జయశంకర్ వర్సిటీలో పాలిసెట్ ప్రవేశాలు



కౌన్సెలింగ్ షెడ్యూల్: తెలంగాణ పాలిసెట్ 2024(అగ్రికల్చర్ స్ట్రీమ్)లో 447 నుంచి 19998 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 10న, 20015 నుంచి 46924 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 11న, 47062 నుంచి 68151 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 12న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. కౌన్సెలింగ్ ప్రక్రియ ఉదయం తొమ్మిదిన్నరకు ప్రారంభమౌతుంది.

కౌన్సెలింగ్‌కు తీసుకురావాల్సిన పత్రాలు: ఆన్‌లైన్ దరఖాస్తు కాపీ, పదో తరగతి సర్టిఫికెట్, తెలంగాణ పాలిసెట్ 2024(అగ్రికల్చర్ స్ట్రీమ్) ర్యాంక్ కార్డ్&హాల్ టికెట్, నాలుగోతరగతి నుంచి పదోతరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, నాన్ మున్సిపల్ ఏరియా స్టడీ సర్టిఫికెట్, టీసీ, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, సోషల్ స్టాటస్ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్.

ముఖ్య సమాచారం

- **కౌన్సెలింగ్ వేదిక:** యూనివర్సిటీ ఆడిటోరియం, పీజేటీఎస్ఏయూ క్యాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్
- **ఎంపికైన అభ్యర్థులు చెల్లించాల్సిన ఫస్ట్ సెమిస్టర్ ఫీజు:** యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో రూ.19,460; ప్రైవేట్ అనుబంధ కళాశాలల్లో రూ.22,210.
- **వెబ్‌సైట్:** www.pjtsau.edu.in

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఎంబీఏ స్కాలర్‌షిప్



ముంబైలోని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్- ఎంబీఏ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. నిర్దేశిత కళాశాలల్లో ఎంబీఏ/తత్సమాన కోర్సు చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించేందుకు దీనిని ఉద్దేశించారు. కళాశాలల వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మొత్తం 350 మందికి అవకాశం కల్పిస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో పార్టిసిపేటింగ్ కళాశాలలు: ఐబీఎస్-హైదరాబాద్, ఐఎంటీ-హైదరాబాద్, ఎన్ఐఏఈఎం-హైదరాబాద్, ఎస్ఐబీఎం-హైదరాబాద్, ఐపీఈ-హైదరాబాద్, ఐఐఎం-విశాఖపట్నం

అర్హత: అభ్యర్థులు 2023-24 విద్యా సంవత్సరంలో నిర్దేశిత కళాశాలలో రెండేళ్ల ఎంబీఏ/తత్సమాన ప్రోగ్రామ్‌లో అడ్మిషన్ పొంది ప్రస్తుతం మొదటి ఏడాది చదువుతూ ఉండాలి. ఏడాది వ్యవధి గల ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ప్రోగ్రామ్, రెండేళ్ల కంటే ఎక్కువ/తక్కువ వ్యవధిగల ఎంబీఏ/పీజీడీఎం ప్రోగ్రామ్‌లు, డిస్టెన్స్ ప్రోగ్రామ్‌లు చేస్తున్నవారు; సంస్థ ఉద్యోగుల పిల్లలు దరఖాస్తుకు అనర్హులు. అభ్యర్థి వయసు దరఖాస్తు నాటికి 35 ఏళ్లలోపు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం ఏడాదికి ఆరు లక్షలు మించకూడదు.

ఎంపిక: అభ్యర్థులను డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, ఆన్ గ్రౌండ్ స్క్రీనింగ్‌ల ద్వారా షార్ట్‌లిస్ట్ చేస్తారు. సంస్థ నిబంధనల ప్రకారం అభ్యర్థుల తుది జాబితా రూపొందిస్తారు.

స్కాలర్‌షిప్: ఏడాదికి రూ.లక్ష చొప్పున రెండేళ్లు స్కాలర్‌షిప్ అందిస్తారు. అంటే స్కాలర్‌షిప్ కింద ట్యూషన్ ఫీజును కళాశాల అకౌంట్‌లో జమచేస్తారు. మొదటి ఏడాది కోర్సు పూర్తిచేసి రెండో ఏడాదికి ప్రమోట్ అయితేనే స్కాలర్‌షిప్ కొనసాగిస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు లేదు.
- అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు డిగ్రీ సర్టిఫికెట్, అడ్మిషన్ లెటర్, ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితరాలను అప్‌లోడ్ చేయాలి.
- **వెబ్‌సైట్:** https://idfcfirstbank.com

హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు

జాబ్ కార్నర్

హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్... ఒప్పంద ప్రాతిపదికన దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 63

1. హిందీ ట్రాన్స్‌లేటర్: **1 పోస్టు**
2. ఏరియా సేల్స్ మేనేజర్/అసిస్టెంట్ రీజనల్ మేనేజర్/డిప్యూటీ మేనేజర్: **22 పోస్టులు**
3. బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్-5/సర్వీస్ ఎగ్జిక్యూటివ్: **11 పోస్టులు**
4. బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్-3, 4: **27 పోస్టులు**
5. ఏరియా సేల్స్ మేనేజర్: **2 పోస్టులు**

విభాగాలు: కన్స్యూమర్ బిజినెస్ డివిజన్, సేల్స్ అండ్ సర్వీస్(వెండింగ్ బిజినెస్ డివిజన్), ఫార్మా డివిజన్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

జీతం: నెలకు హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టుకు రూ.9000 - రూ.18,000; బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ - 4 పోస్టులకు రూ.11,000 - రూ.22,000; బిజినెస్ ఎగ్జిక్యూటివ్-5, ఏరియా సేల్స్ మేనేజర్‌కు రూ.11,500 - రూ.23,000; అసిస్టెంట్ రీజనల్ మేనేజర్‌కు రూ.13,000 - రూ.30,000; డిప్యూటీ మేనేజర్ పోస్టుకు రూ.14,000 - రూ.32,500.


ఉద్యోగ స్థానం: తమిళనాడు, కేరళ, గోవా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్.

దరఖాస్తు: పోస్టు/ఈమెయిల్ ద్వారా జూలై 17లోపు దరఖాస్తులు పంపించాలి.

చిరునామా: డీజీఎం(హెచ్ఆర్), హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్, హాల్‌భవన్, 26/4 వెలచేరీ- తంబరం మెయిన్ రోడ్, పళ్లికరనై, చెన్నై.

వెబ్‌సైట్: www.lifecarehll.com/

లిటిల్స్



క్రమశిక్షణ

ఒక రాజ్యంలోని నలుదురు రాకుమారులు దేవ శర్మఅనే గురువు ఆశ్రమంలో విద్యాభ్యాసం చేసేవారు. వారి గురువు వారికి ఒక పాఠం బోధించి, ఆ పాఠం బాగా నేర్చుకున్న తరువాతే మరొక పాఠం చదవమనేవాడు.ఇవి ఆ రాకుమారులకు నచ్చేది కాదు.వారు ఒకేసారి నాలుగైదు పాఠాలు కొంచెంకొంచెం చదువుకునే వారు. ఒక రోజు గురువుగారువారికి ఒక పని అప్ప జెప్పారు.ఆ ఆశ్రమంలో వచ్చే వేసవి కోసం ఒక బావిని తవ్వడమే ఆ పని, గురువుగారి మాట ప్రకారం నలుగురు పలుగు పార పట్టుకుని, బావి తవ్వేందుకు బయల్దేరారు. కాసేపటి తరువాత గురువు గారు వచ్చి అప్పటి దాకా తవ్విన చోటు వదిలేపి మరో కొత్త ప్రదేశంలో బావిని తవ్వమని చెప్పాడు అలా నాలుగైదు చోట్ల తవ్వివిసుగు చెందిన రాకుమారులు గురువు గారూ అలా అక్కడ కొంచెం ఇక్కడ కొంచెం తవ్వుతూ ఉంటే మంచినీళ్లబావి ఎప్పటికి పూర్తి అవుతుంది' అని అడిగారు ఆ మాటలు విన్నగురువుగారు 'ఎందుకు కాదు? 'మీరు ప్రతిదినం అదొక విషయం ఇదొక విషయం కొద్దికొద్దిగా చదువుతుంటే, మీకు చదువు వచ్చినట్లే ఇది కూడా' అన్నాడు. ఆ మాట విన్న రాకుమారులకు ఎందుకు గురువుగారు వారికి ఆ పరీక్ష పెట్టారో అర్థమయ్యిఆ రోజునుండి గురువుగారి మాటప్రకారం ఒకపాఠం పూర్తిగా నేర్చుకున్న తరువాతే మరో పాఠం నేర్చుకుని విద్యావంతులయ్యారు రాకుమారులు.

దారి కనుక్కోండి




6 తేడాలు గుర్తించండి!



ఎవి ఎన్ని



సరైన నీడ ఏది?



డైలీ సుడోకు - 352

1	4		2		8			
		5	6					
				5	4			7
	6		4				5	3
	1	8				6	9	
3	5				9		8	
4			3	1				
					6	3		
			8		5		6	1

సుడోకు - 351 సమాధానం

3	8	5	4	2	1	6	9	7
9	4	7	8	6	3	5	1	2
6	1	2	7	5	9	8	3	4
2	9	1	3	7	5	4	8	6
4	3	8	6	1	2	7	5	9
7	5	6	9	4	8	1	2	3
5	2	4	1	9	6	3	7	8
1	6	3	2	8	7	9	4	5
8	7	9	5	3	4	2	6	1

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.